'ప్రాజెక్టులు పూర్తి చేసి శాశ్వత వనరుల ద్వారా రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ నిర్మించాలి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14 వెల: ₹ 6.50

సంపుటి: 18 సంచిక: 274

గురువారం 25-12-2025

పాఠకులు, ఏజెంట్లు, ప్రకటనకర్తలు, శ్రేయోభిలాషులకు సాక్షి క్రిస్మస్ శుభాకాంక్షలు

SIMULTANEOUSLY PRINTED AT GUNTUR | MANGALAGIRI | VIJAYAWADA | CHENNAI | DELHI | BANGALORE | HYDERABAD | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAMAHENDRAVARAM | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

ఒకే రోజు 22 సెంచరీలు

విజయ్ హజారే ట్రోఫీలో పరుగుల వరద పారింది. ఒకేరోజు రికార్డు స్థాయిలో 22 సెంచరీలు నమోదయ్యాయి.

వివరాలు 12లో ▸

30 మంది భారతీయుల అరెస్టు

తమ దేశంలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్న 30 మంది భారతీయులను అరెస్ట్ చేసినట్లు అమెరికా వెల్లడించింది.

వివరాలు 6లో ▸

చేతులు కలిపిన ఠాక్రే సోదరులు

మహారాష్ట్రలో ఉద్ధవ్ ఠాక్రే, రాజ్ ఠాక్రేలు బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కలిసి పోటీ చేయనున్నారు.

వివరాలు 6లో ▸



ఆరావళికి రక్షణ

ఆరావళి పర్వత పరిధిలో కొత్తగా మైనింగ్ లైసెన్సులు జారీ చేయవద్దని సంబంధిత రాష్ట్రాలను కేంద్రం ఆదేశించింది.

వివరాలు 6లో ▸

న్యూస్‌రీల్

డైట్ విద్యార్థి ఆత్మహత్య

విజయనగరం జిల్లా నెల్లిమర్ల సమీపంలోని వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాల విద్యార్థి కూనేటి మహేష్ (22) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కళాశాల సమీపంలో ఉన్న వసతి గృహంలోని రీడింగ్ రూమ్‌లో ఉరివేసుకుని చనిపోయాడు.

వివరాలు 14లో ▸

ఊపిరిపై పన్నేంటి?

దేశ రాజధానిలో గాలి పీల్చడమే గండంగా మారిన వేళ.. ఢిల్లీ హైకోర్టు కేంద్రం, జీఎస్‌టీ కౌన్సిల్‌పై నిప్పులు చెరిగింది. ప్రాణాలను కాపాడే 'ఎయిర్ ప్యూరిఫైయర్ల'పై 18 శాతం పన్ను వసూలు చేయడంపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.

వివరాలు 6లో ▸

అయోధ్య రామాలయానికి బంగారు రామయ్య

అయోధ్యలోని రామాలయానికి బంగారు రామయ్య విగ్రహం విరాళంగా అందింది. రూ.30 కోట్ల విలువైన బంగారు, వజ్రాలతో కూడిన ఈ విగ్రహాన్ని బెంగళూరుకు చెందిన కళాకారిణి జయశ్రీ ఫణీశ్ స్వయంగా రూపొందించి అందజేశారు.

వివరాలు 5లో ▸

వక్ఫ్ భూములు చేజారుతున్నాయ్

గుంటూరు జిల్లాలో వక్ఫ్ భూములు చేజారుతున్నాయి. ఈ ఏడాది మే లో ప్రత్తిపాడు మండలం కొత్తమల్లాయపాలెం 232–1 సర్వే నంబర్‌లోని 226.78 ఎకరాలు, 232–2 సర్వే నంబర్‌లోని 7 ఎకరాలు మొత్తం 233.18 ఎకరాలను ఇండస్ట్రియల్ పార్కు కోసం తీసుకునేందుకు చర్యలు చేపట్టారు.

వివరాలు 5లో ▸

నేటి గుడ్లు & చికెన్ గుంటూరు జోన్ ధరలు

12 గుడ్ల రిటైల్ ధర ₹96	ఫారం దగ్గర లైవ్ బర్డ్	140 కిలో	డ్రెస్డ్ స్కిన్‌తో	242 కిలో
	రిటైల్ లైవ్ బర్డ్	167 కిలో	స్కిన్ లెస్	276 కిలో

Conditions Apply

వినియోగదారుల శ్రేయస్సు దృష్ట్యా జారీచేయడమైనది

ఊరు చేరని యూరియా!

మళ్లీ 'కట్ట' కట..

చంద్రబాబు సర్కారు అలసత్వంతో రబీలోనూ రైతన్నకు తప్పని తిప్పలు

కొనసాగుతున్న ఖరీఫ్ కష్టాలు.. దారి మళ్లిస్తున్న అధికార పార్టీ నేతలు

- మార్కెట్‌లో కట్ట ధర రూ.350-రూ.500
- పురుగు మందులు, కాంప్లెక్స్ ఎరువులను బలవంతంగా అంటగడుతున్న డీలర్లు
- ఏ పంటకూ గిట్టుబాటు ధరలు దక్కక.. అదునుకు యూరియా అందక అన్నదాతల అగచాట్లు

2 లో

శ్రీకాకుళం జిల్లా బూర్జ గ్రామంలో యూరియా కోసం ఇటీవల బారులు తీరిన రైతులు

పల్నాడు జిల్లా జమ్మలమడక గ్రామంలో టీడీపీ నాయకులు సోమవారం అక్రమంగా యూరియా తరలించేందుకు యత్నిస్తుండగా అన్నదాతలు అడ్డుకుని ఆందోళనకు దిగారు.

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

నంద్యాల జిల్లా మిడుతూరు మండలం చింతపల్లి గ్రామానికి మూడు రోజుల క్రితం 240 యూరియా బస్తాలొచ్చాయి. ఒక్కొక్కరికి రెండు బస్తాల చొప్పున 50 మంది రైతులకు వంద బస్తాలు పంపిణీ చేయగా.. మిగిలిన 140 బస్తాలను స్థానిక టీడీపీ నేతలు దారి మళ్లించారు.

సాహో ఇస్రో.!

వరుసగా 9వ సారి బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం3-ఎం6 సూపర్ సక్సెస్

విజయవంతంగా కక్ష్యలోకి చేరిన బ్లూ బర్డ్ బ్లాక్-2 ఉపగ్రహం

- ఉపగ్రహాల నుంచి నేరుగా మొబైల్ ఫోన్లకు కనెక్టివిటీ లక్ష్యం
- 6,499 కిలోల అడ్వాన్స్‌డ్ కమ్యూనికేషన్స్ శాటిలైట్ బ్లూ బర్డ్ బ్లాక్-2
- ఇస్రో ప్రయోగాల్లో ఇదే అత్యంత బరువైనది
- శాస్త్రవేత్తల్లో హర్షాతిరేకాలు.. ప్రధాని మోదీ అభినందనలు
- ఈ విజయం ఆత్మవిశ్వాసాన్ని పెంచిందన్న ఇస్రో చైర్మన్ డాక్టర్ వి. నారాయణన్

10 లో

తిరుపతి జిల్లా సతీష్ ధవన్ స్పేస్ సెంటర్ షార్‌లోని రెండో ప్రయోగవేదిక నుంచి నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళుతున్న ఎల్‌వీఎం3-ఎం6 భారీ ఉపగ్రహ వాహకనౌక

వైఎస్ జగన్ హయాంలోని 2019-20 నుంచి 2023-24 మధ్య ఏపీ ట్రాన్స్‌కో ఆదా రూ.1878.18 కోట్లు అంటూ ఏపీఈఆర్‌సీ ఆదేశాల్లో స్పష్టం చేసిన భాగం.



1,059.75 Crores. This total includes prior adjustments, with Rs 1132.31 (Rs 510 Cr in RST for FY25 and Rs 622.32 Cr in FPPCA Order for FY24) tariff revenue being passed on to DISCOMS based on the Commission's true-down amounts shown in the RST Order for FY2024-25 and the FPPCA Order for FY2023-24. However, **the Commission's estimate of the True down amount is Rs 305.01 crores** (Rs 148.20 crores plus Rs 156.81 crores), excluding Rs 1132.31 crores. If all adjustments, such as Rs 1132.31 crores discussed above and Rs 440.86 crores towards the 3rd control period true-up, are included, the total true-down amount for the Transmission Business of APTRANSCO works out to **Rs 1878.18 crores**.

వైఎస్ జగన్ సర్కారు విద్యుత్ సంస్కరణలతో..

రూ.5,253 కోట్లు ఆదా

గత ప్రభుత్వ చర్యలతో ట్రూడౌన్ రూపంలో చేకూరిన భారీ ప్రయోజనం

- 2019-24 మధ్య నిర్వహణ ఖర్చులు భారీగా తగ్గించిన విద్యుత్ సంస్థలు
- ఆ ఐదేళ్లలో ఏపీ ట్రాన్స్‌కో ఖర్చుల్లో రూ.1,878.18 కోట్లు మిగులు.. రూ.3,374.75 కోట్ల ఆదా
- వార్షిక ఆదాయ వ్యయ నివేదిక (ఏఆర్‌ఆర్)లో సర్దుబాటు
- బిల్లులో రూ.196 కోట్లు వెనక్కిచ్చిన ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్
- ఆ మేరకు రాష్ట్ర ప్రజలపై తప్పిన విద్యుత్ చార్జీల భారం

2లో

బ్లాక్ స్పాట్స్..

డేంజర్ బెల్స్

- రాష్ట్ర రహదారులపై 787 ప్రమాదకర ప్రదేశాలు
- పట్టించుకోని చంద్రబాబు ప్రభుత్వం
- బ్లాక్ స్పాట్ల వల్లే వాహనదారుల ప్రాణాలు పోతున్నాయి
- పోలీసు శాఖ నివేదిక

14 లో

రోడ్డెక్కితే సురక్షితంగా గమ్యం చేరతామా? లేదా? అనేది ఇప్పుడు రాష్ట్రంలో మిలియన్ డాలర్ల ప్రశ్న. కారణం.. రహదారుల అస్తవ్యస్త నిర్మాణం, పొంచి ఉన్న ప్రమాద ప్రాంతాలే. దీంతో రాష్ట్రంలోని రహదారులు నిత్యం రక్తమోడుతున్నాయి. వాటిల్లో ఎక్కువ ప్రమాదాలు కొన్ని ప్రాంతాల్లోనే జరుగుతున్నా చంద్రబాబు ప్రభుత్వంలో ఎలాంటి కదలికా లేదు.

స్టీల్‌ప్లాంట్‌లో మూడో విడత వీఆర్‌ఎస్!

1,000 మంది ఉద్యోగులను సాగనంపేందుకు రంగం సిద్ధం

ఆంధ్రుల హక్కు ప్రైవేటీకరణ దిశగా మరింత వేగంగా అడుగులు

- అయినా, అదేమీ లేదంటూ చంద్రబాబు ప్రభుత్వం నాటకాలు
- తాజాగా మూడో విడత స్వచ్ఛంద ఉద్యోగ విరమణకు ప్రతిపాదనలు
- ఇప్పటికే రెండు దఫాల్లో 1,590 మంది ఉద్యోగులు ఇంటికి..
- మిగిలిన వారికి సకాలంలో జీతాలివ్వకుండా పొమ్మనకుండా పొగ

3లో

పసుపు పోస్టింగులు

- సోషల్ మీడియా, కన్సల్టెంట్ల పేరుతో టీడీపీ వారికి పోస్టులు
- ఖజానా నుంచి వేతనాల రూపంలో కోట్లాది రూపాయలు
- తాజాగా ఏపీ డిజిటల్ మీడియా పేరుతో ఇద్దరు ప్రచార కన్సల్టెంట్లు
- నెలకు ఒక్కొక్కరికి రూ.75 వేలు వేతనం
- ఇప్పటికే మంత్రుల పేషీల్లో 44 మంది సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్స్
- అలాగే, బాబు ప్రచారానికి 85 మంది రెండేళ్ల పాటు నియామకం
- పీ-4 పేరుతో 175 మంది టీడీపీ వారికి ఉపాధి

2లో

ముంచనున్న మంచు!

ఫక్తు ఎడారి దేశమైన సౌదీ అరేబియాలో మంచు తుఫాన్. ఎవరూ ఊహించని ఈ పరిణామం ఇప్పుడు గుబులు రేపుతోంది. భూ వాతావరణ వ్యవస్థలోనే అవాంఛనీయమైన మౌలిక మార్పులు భారీ స్థాయిలో చోటు చేసుకుంటున్నాయని చెప్పేందుకు ఇది ప్రబల సాక్ష్యమని పర్యావరణవేత్తలు చెబుతున్నారు. దీని నుంచి ముఖ్యంగా భారత్ నేర్చుకోవాల్సిన పాఠాలు చాలా ఉన్నాయంటున్నారు.

6లో

సునీత సాహసం

భూమికి వందల కిలోమీటర్ల ఎత్తులో చక్కర్లు కొడుతున్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం(ఐఎస్ఎస్) లోపల పనిచేయడమే ఎంతో సాహసంతో కూడిన పని. ఇక ఐఎస్ఎస్ ఆవల విధులు నిర్వర్తించడమంటే కత్తిమీద సామే. అలాంటి పనిని అలవోకగా చేసి భారతీయ మూలాలున్న మహిళా వ్యోమగామి సునీతా విలియమ్స్ అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తారు.

6లో

కాసులతో బేరం..

పదోన్నతులు ఘోరం

ఇంటర్ విద్యలో సీనియర్లకు అన్యాయం.. జూనియర్లు, అర్హత లేనివారికి అందలం

- డీఐఈవోలు, ఆర్ఐవోఎస్‌ల పదోన్నతుల్లో అక్రమాలు
- సీనియారిటీ లిస్టులో ముందున్న వారిని పక్కనబెట్టిన వైనం

సాక్షి, అమరావతి: ఇంటర్మీడియెట్ విద్యాశాఖలో మరో అక్రమ బాగోతం బయటపడింది. ఇంతకు ముందు ఉద్యోగుల సాధారణ బదిలీల్లో డబ్బులిచ్చిన వారికి పట్టణాల్లో పోస్టింగ్‌లు కట్టబెట్టిన అధికారులు.. బోర్డు ఆదేశాలు లేకుండానే డబ్బులు తీసుకుని గెస్ట్ ఫ్యాకల్టీ నియామకాలు చేపట్టారు. తాజాగా సీనియారిటీని కాదని అర్హత లేనివారికి, జూనియర్లకు పదోన్నతుల ద్వారా స్థాయీ బాధ్యతలు కట్టబెట్టడం వివాదాస్పదంగా మారింది. బోర్డు అధికారులు విడుదల చేసిన సీనియారిటీ జాబితాను సైతం పట్టించుకోకుండా అత్యంత జూనియర్లకు జిల్లా ఇంటర్మీడియెట్ విద్యా అధికారులు (డీఐఈవో)గాను, ప్రాంతీయ తనిఖీ అధికారులు (ఆర్ఐవో)గాను పూర్తి అదనపు బాధ్యతలు కట్టబెట్టడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జరిగిన తప్పులను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా సరిదిద్దలేదని, తమ అభ్యర్థనలను కనీసం పరిగణనలోకి తీసుకోవడం లేదని అర్హతగలిగిన సీనియర్లు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఏడాది క్రితమే జాబితా విడుదల

గతేడాది డిసెంబర్‌లో జూనియర్ కాలేజీల్లో ప్రిన్సిపాల్స్‌గా ఉన్న 340 మందితో సీనియారిటీ జాబితా విడుదల చేశారు. డీఐఈవో, ఆర్ఐవో పోస్టుల్లో ఏర్పడే ఖాళీల్లో సీనియారిటీ ప్రకారం వీరినే నియమించాల్సి ఉంది. అయితే,

మిగతా 14వ పేజీలో ▶

కొత్త జట్టుకై జల్లెడ..!

- కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబిన్‌కు తోడుగా పార్టీలో యువరక్తం నింపేందుకు బీజేపీ కసరత్తు
- దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన 100 మంది నేతల గుర్తింపు
- జాతీయ జట్టులో సగటు వయస్సు 50–53 ఏళ్లు ఉండేలా చూసుకుంటున్నట్లు చర్చలు
- 2047 వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రెండు దశాబ్దాలకు నాయకత్వాన్ని సిద్ధం చేస్తున్న పార్టీ

6 లో

ఊరు చేరని యూరియా!

మళ్లీ 'కట్ట'కట

చంద్రబాబు సర్కారు అలసత్వంతో రబీలోనూ రైతన్నకు తప్పని తిప్పలు

ఈ సీజన్‌లోనూ యూరియా కోసం రైతులకు తప్పని పాట్లు

సాక్షి, అమరావతి: ఖరీఫ్‌లో కట్ట యూరియా కూడా దొరకక అన్నదాతలు పడరాని పాట్లు పడ్డారు. పొలం పనులు వది లేసి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పరుగులు తీశారు. ఒకపక్క సీజన్‌లో పెట్టుబడి సాయం అందక.. ఉచిత పం టల బీమాకు దూరమై.. ఇన్‌పుట్ సబ్సిడీ ఎగిరిపోయి.. దిగు బడులు దిగజారి.. ఏ పంటకూ గిట్టుబాటు ధరలు దక్కక.. మరోపక్క కనీసం ఎరువులు కూడా సమకూర్చలేని చంద్ర బాబు సర్కారు అసమర్థతతో నిలువు దోపిడీకి గురయ్యారు. ఇంత జరిగినా ఈ ప్రభుత్వంలో కనీసం చలనం లేకపోవడం .. కనీసం ఈ సీజన్‌లో అయినా తగిన ప్రణాళికతో యూరియా పంపిణీ చేయాలన్న ఆలోచన లేకుండా పోవడం రైతన్నలను కలవరపరుస్తోంది. ప్రస్తుతం రబీలో కూడా యూరియా కష్టాలు అన్నదాతను వెంటాడు తూనే ఉన్నాయి. చంద్రబాబు సర్కారు నిర్వాకం తో కట్ట యూరియా బ్లాకులో రూ.350 నుంచి రూ.500 పెట్టి కొనాల్సిన అగత్యం దాపురించిం దని రైతులు వాపోతున్నారు. పైగా యూరియా ఇవ్వాలంటే.. నానో యూరియా, కాంప్లెక్స్ ఎరు వులు, పురుగు మందులు బలవంతంగా అంటగడు తున్నారు. సరిహద్దు జిల్లాలకు చెందిన రైతులైతే రవాణా చార్జీలు పెట్టుకుని పొరుగు రాష్ట్రాలకు వెళ్లి యూరియా కొను క్కోవాల్సి వస్తోందంటున్నారు. సొసైటీలకు చేరే అరకొర నిల్వలను అధికార టీడీపీ నేతలు దొడ్డిదారిన పక్కదారి పట్టిస్తున్నా చంద్రబాబు సర్కారు చేష్టలుడిగి చూస్తుండటం పట్ల సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రబీ సీజన్‌లో యూరియా కష్టాలపై 'సాక్షి' గ్రౌండ్ రిపోర్టు ఇదీ..!

సాక్షి గ్రౌండ్ రిపోర్ట్

వరి, జొన్న, మొక్కజొన్నకే ఎక్కువగా..

రబీ సీజన్ ప్రారంభమై దాదాపు మూడు నెలలు గడిచింది. ఈ సీజన్‌లో సాగు విస్తీర్ణం 51.75 లక్షల ఎకరాలు కాగా ఇప్పటి వరకు 25.19 లక్షల ఎకరాల్లో పంటలు సాగయ్యాయి. డిసెం బర్ 23 నాటికి వరి 5.60 లక్షల ఎకరాల్లో సాగవగా, శనగ 6.67 లక్షల ఎకరాలు, మొక్కజొన్న 4 లక్షల ఎకరాలు, మినుము 3.77 లక్షల ఎకరాల్లో సాగైంది. వరి, జొన్న, మొక్కజొన్న పంటలకే యూరియా ఎక్కువగా అవసరం. ఈ సీజన్‌లో వరికి ఎకరాకు 125 కేజీలు, మొక్కజొన్నకు 200 కేజీలు, జొన్నకు 80 కేజీల చొప్పున యూరియా అవసరం. మూడు నాలుగు దఫాల్లో దీన్ని మొక్కలకు అందించాల్సి ఉంటుంది. సీజన్ ఆరంభం నుంచి యూరియా కొరత రైతులను పట్టి పీడిస్తోంది. రబీ సీజ న్‌కు 9.38 లక్షల టన్నుల యూరియా అవసరమని ప్రభుత్వం అంచనా వేసింది. ప్రస్తుతం 5.83 లక్షల టన్నులు అందుబా టులో ఉంచగా, ఇప్పటికే 3.93 లక్షల టన్నుల యూరియా అమ్మకాలు జరిగినట్లు చెబుతున్నారు. ప్రస్తుతం వరి, జొన్న, మొక్కజొన్న పంటలకు మొదటి విడతగా యూరియా వేయాల్సి ఉంది. శ్రీకాకుళం, విజయనగరం, నంద్యాల, తిరు పతి, పల్నాడు, గుంటూరు, బాపట్ల జిల్లాల్లో యూరియా కొరత ఎక్కువగా ఉంది.

టోకెన్లతో తిప్పలు

ఖరీఫ్‌లో మాదిరిగా రబీలో కూడా యూరియా దొరకకపో వడం రైతన్నలను కుంగదీస్తోంది. సొసైటీలు, రైతు సేవా కేంద్రాలకు ఎప్పుడు వస్తుందో.. ఎప్పుడు ఖాళీ అయిపో తుందో అంతుబట్టని దుస్థితి నెలకొంది. కట్ట యూరియా కోసం పడరాని పాట్లు పడుతున్నారు. స్టాక్ వచ్చిందని తెలియగానే పెద్ద ఎత్తున రైతులు సొసైటీలకు చేరుకోవడం తో సీరియల్ నంబర్లతో టోకెన్లు ఇచ్చి పంపించేస్తున్నారు. చెప్పిన సమయానికి వెళ్లినా సరే ఇంకా రాలేదు.. రేపు, మాపు అంటూ తిప్పించుకుంటున్నారు.

దారి మళ్లిస్తున్న టీడీపీ నేతలు

నంద్యాల జిల్లా పాములపాడులో వారం క్రితం రెండు లారీల యూరియా వచ్చింది. ఒక్కో రైతుకు రెండు బస్తాలిచ్చారు. ఆ తర్వాత ఇప్పటి వరకు యూరియా రాలేదు. దీంతో అదునుకు యూరియా దొరక్క రైతులు బ్లాకులో కొనుగోలు చేస్తున్నారు. ప్రైవేటు డీలర్ల వద్ద బస్తా రూ.350 నుంచి రూ.500 చొప్పున కొంటున్నారు. పురుగు మందులు, కాంప్లెక్స్ ఎరువులు, నానో యూరియాను బలవంతంగా అంటగడుతున్నారని రైతులు వాపోతున్నారు. యూరియాతో సహా ఎరువుల్లో సింహభాగం ఆర్‌ఎస్‌కేలు, పీఏసీఎస్‌లను కాదని ప్రైవేటు వ్యాపారుల వద్దకే చేరుకుంటున్నాయి. బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతున్నాయి. ఏపీలో యూరియా పెద్దఎత్తున దారి మళ్లుతున్నట్టు కేంద్ర ప్రభుత్వ కార్యదర్శి గతంలో పేర్కొనడం గమనార్హం. ప్రభుత్వ పర్యవేక్షణ కొరవడటం, అధికార పార్టీ నేతల అండదండలతో యూరియా దారి మళ్లుతోంది. సారా, బీర్ల తయారీతో పాటు పెయింట్, వార్నిష్, ప్లైవుడ్, యాడ్–బ్లూ ద్రావణం, పశువుల దాణా, కోళ్లు, చేపలు, రొయ్యల మేత తయారీ, కల్తీ పాల తయారీలో యూరియాను విచ్చలవిడిగా వాడుతున్నారు.

పక్కదారి పడుతున్న యూరియాపై దృష్టి సారించాలి

స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్

సాక్షి, అమరావతి: పక్కదారి పడుతున్న యూరియాపై దృష్టి సారించాలని వ్యవసాయ శాఖ స్పెషల్ సీఎస్ బుడితి రాజశేఖర్ కోరారు. జేసీలు, వ్యవసాయ, మార్క్‌ఫెడ్ అధికారులతో బుధవారం ఆయన మంగ ళగిరి నుంచి వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడారు. అధిక వినియోగం, పంట కాలానికి మొత్తంగా ఒకేసారి కొనుగోలు చేయటం, అవసరానికి మించి ముందుగా కొని నిల్వ చేసుకోవడం వంటి విషయాల పట్ల రైతు లకు అవగాహన కల్పించాలన్నారు. సేంద్రియ ఎరువు లతో సాగు ద్వారా యూరియా వినియోగం తగ్గించేలా చూడాలన్నారు. పక్కదారి పడుతున్న యూరియాపై దృష్టి సారించాలన్నారు. వ్యవసాయశాఖ డైరెక్టర్ మన జీర్ జిలానీ సమూన్ మాట్లాడుతూ కొన్ని జిల్లాల్లో యూరియా అధిక ధరలకు అమ్మటం మొక్కుబడి తని ఖీలు వంటి అంశాలపై వార్తలు వస్తున్నాయన్నారు.

ఎకరానికి 10 బస్తాలు నష్టపోయా..

వరి కోశాక నెల క్రితం మూడు ఎకరాలు జొన్న సాగు చేశా. ప్రస్తుతం 15 బస్తాలు యూరియా అవసరం. అడిగితే రేపు మాపు అంటున్నారు. ఖరీఫ్‌లో సక్రమంగా యూరియా వేయకపోవడంతో ఎకరానికి దాదాపు 10 బస్తాలు దిగుబడి తగ్గిపోయింది. రబీలో కూడా యూరియా అందకపోతే జొన్న దిగుబడి తగ్గుతుంది.
– తాడికొండ శ్రీనుబాబు, కుచ్చెళ్లపాడు, వేమూరు మండలం, బాపట్ల జిల్లా

ఏడాది మొత్తం అవస్థలే..

యూరియా బస్తా రూ.260.50కు అమ్మాల్సి ఉండగా మార్కెట్‌లో రూ.500 వరకు విక్రయిస్తున్నారు. ఆర్బీకేల్లో ఎలాగూ ఉండడం లేదు. సొసైటీల్లో కూడా లేదం టున్నారు. బ్లాక్‌లో అమ్మేవాళ్లకు మాత్రం ఎక్కడ నుంచి వస్తుందో తెలియడం లేదు. యూరియా కోసం ఏడాదంతా ఇబ్బందులు పడుతూనే ఉన్నాం.
– పగడాల నరేష్, కె.ఒడ్డిపల్లి, తిరుపతి జిల్లా

రెండు బస్తాలిస్తే ఏం చేయాలి?

నేను 15 ఎకరాల్లో వరి సాగు చేస్తున్నా. 25 బస్తాల యూరియా అవసరం. రెండు బస్తాలిస్తే ఎలా సరిపోతుం ది? బహిరంగ మార్కెట్‌లో కొందామంటే రూ.350 నుం చి రూ.500 వరకు చెబుతున్నారు. తమిళనాడు వెళ్లి కొనుక్కోవాల్సి రావడం తో పెట్టుబడి వ్యయం రూ.10 వేలు దాకా అదనంగా పెరిగింది.
– రామ్‌రమేష్, ముడిపల్లి, నగరి మండలం. తిరుపతి జిల్లా

పలుకుబడి ఉన్న వారికే..

10 ఎకరాల్లో మొక్కజొన్న వేశా. మండలంలో నాలుగు సొసైటీలు ఉన్నాయి. ఏ సొసైటీకి వెళ్లినా రేపు రావాలం టున్నారు. మాలాంటి వాళ్లు క్యూలైన్‌లో గంటల తరబడి నిల్చున్నా యూరియా దొరకడం లేదు. మార్కెట్‌లో కట్ట రూ.450–500కు అమ్ముతున్నారు. ఖరీఫ్‌లోనూ ఇలాగే ఇబ్బంది పడ్డాం.
– తాడిబోయిన శ్రీనివాసరావు, కంతంరాజు కొండూరు, గుంటూరు జిల్లా

రైతుకు ఏమిటీ దుస్థితి!

నేను 4 ఎకరాల్లో మొక్క జొన్న సాగు చేస్తున్నా. 20 బస్తాల యూరియా అవసరం. పట్టాదారు పాస్ పుస్తకంపై బస్తాకు మించి ఇవ్వడం లేదు. బ్లాక్‌లో బస్తా రూ.500–600 వరకు అమ్ముతున్నారు. రైతులకు సరిపడినంత యూరియా ఇవ్వలేని దుస్థితిలో ఈ ప్రభుత్వం ఉంది. ఇలాంటి ప్రభుత్వం ఉన్నా, లేకున్నా ఒకటే.
–బూటు అప్పారావు, బాతువ, జి.సిగడాం మండలం, శ్రీకాకుళం

అంతా బ్లాక్ మార్కెట్‌కే..

సీజన్‌లో సాగయ్యే పంటలను బట్టి 5.5–6 లక్షల టన్ను లకు మించి యూరియా అవసరం ఉండదు. 9.38 లక్షల టన్నుల డిమాండ్ ఉన్నట్లు చూపిస్తున్నారు. ఇప్పటికే 3.93 లక్షల టన్నుల అమ్మకాలు జరిగినట్లు చెబుతున్నారు. యూరియా పెద్దఎత్తున బ్లాక్ మార్కెట్‌కు వెళ్తోంది. పంటల వారీగా డిమాండ్, అమ్మకాల వివరాలను ప్రకటించాలి. –ఎంవీఎస్ నాగిరెడ్డి, వ్యవసాయ మిషన్ మాజీ వైస్ చైర్మన్

క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ సీఎం వైఎస్ జగన్

- మానవాళిని సత్యపథం వైపు నడిపించేలా ఏసు క్రీస్తు మార్గ నిర్దేశం
- దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారు
- క్రీస్తు బోధనలు మనుషులందరినీ సన్మార్గంలో నడిపిస్తాయి

సాక్షి, అమరావతి: క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవులందరికీ వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుభాకాంక్షలు తెలియజేశారు. దైవ కుమారుడు జీసస్ మానవునిగా జన్మించిన రోజును ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ పండుగగా జరుపుకుంటారన్నారు. కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని ఆయన పేర్కొన్నారు. తద్వారా, మానవాళిని సత్య పథం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గ నిర్దేశం చేశారని చెప్పారు. దుర్మార్గం నుంచి సన్మార్గానికి, అమానుషత్వం నుంచి మానవత్వానికి, చెడు నుంచి మంచికి, దురాశ నుంచి దాతృత్వం, త్యాగాలకు జీసస్ బాటలు వేశారని, క్రీస్తు బోధనలు మనుషులందరినీ ఎప్పటికీ సన్మార్గంలో నడిపిస్తాయని జగన్ తెలిపారు.

స్క్రబ్ టైఫస్ వ్యాధితో యువకుడి మృతి

మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న జిల్లా వైద్యాధికారి విజయమ్మ

కర్లపాలెం: బాపట్ల జిల్లా కర్లపాలెం మండలం పెదపులుగువారిపాలెం చిలకల కాలనీలో స్క్రబ్ టైఫస్ వ్యాధితో ఓ యువకుడు మృతి చెందాడు. కర్లపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి గోపీనాథ్ తెలిపిన వివరాల మేరకు.. చిలకల కాలనీకి చెందిన ఉప్పు నాగబాబు (21) శుక్రవారం స్వల్పంగా జ్వరం రావటంతో ట్యాబ్లెట్లు వేసుకున్నాడు. శనివారం మరింతగా అస్వస్థతకు గురవటంతో ఆదివారం బాపట్లలోని ఓ ప్రైవేటు వైద్యశాలకు వెళ్లగా ప్రాథమిక వైద్యం అందించిన డాక్టర్లు గుంటూరులోని జీజీహెచ్‌కు పంపారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందాడు. నాగబాబుకు నిర్వహించిన రక్త పరీక్షల్లో స్క్రబ్ టైఫస్ పాజిటివ్ వచ్చినట్లుగా అక్కడి వైద్యులు రిపోర్టు ఇచ్చారని గోపీనాథ్ తెలిపారు.

వైఎస్ జగన్ సర్కారు విద్యుత్ సంస్కరణలతో..

రూ.5,253 కోట్లు ఆదా

- గత ప్రభుత్వ చర్యలతో ట్రూడౌన్ రూపంలో భారీ ప్రయోజనం
- రాష్ట్ర ప్రజలపై తప్పిన విద్యుత్ చార్జీల భారం

సాక్షి, అమరావతి: గత ప్రభుత్వ హయాంలో అప్పటి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంస్కరణలు, తీసుకొచ్చిన వినూత్న విధానాల వల్ల 2019–24 మధ్య విద్యుత్ సంస్థల నిర్వహణ ఖర్చులు భారీగా తగ్గాయి. ఫలితంగా.. ఆంధ్రప్రదేశ్ తూర్పు, మధ్య, దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (డిస్కం)లు ఆ మిగులును కొంత ప్రజలకు వెనక్కి ఇచ్చి, మిగతాది తమ ఇతర ఖర్చుల్లో సర్దుబాటు చేసుకున్నాయి. దానివల్ల రాష్ట్ర ప్రజలపై విద్యుత్ చార్జీల భారం చాలావరకూ తప్పింది. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి (ఏపీఈఆర్‌సీ) తాజాగా రూ.134.08 కోట్లను ట్రూడౌన్ చేయడానికి అనుమతివ్వడంతో జగన్ హయాంలో జరిగిన రూ.5,252.93 కోట్ల ఖర్చుల పొదుపు అంశం సర్వత్రా చర్చనీయాంశమవుతోంది.

నాడు మిగులు ఇలా..

2019–20 నుంచి 2023–24 వరకూ ఆంధ్రప్రదేశ్ తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీఈపీడీసీఎల్) రూ.1,974.75 కోట్లు, మధ్య ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ (ఏపీసీపీడీసీఎల్) రూ.1,400 కోట్ల ఖర్చులు మిగిల్చాయి. ఈ మొత్తం రూ.3,374.75 కోట్లను ట్రూడౌన్ చేశాయి. 2024–25 వార్షిక ఆదాయ వ్యయ నివేదిక (ఏఆర్ఆర్)లో డిస్కంలు ఈ మొత్తాన్ని సర్దుబాటు చేశాయి. అంటే.. వాటి రెవెన్యూ గ్యాప్‌ను భర్తీచేసుకోవడానికి వినియోగించుకున్నాయి. తద్వారా బకాయిల భారాన్ని తగ్గించుకున్నాయి. వినియోగదారులకు విద్యుత్ చార్జీలు పెంచాల్సిన అవసరం రాలేదు. అదే విధంగా 2019–20 నుంచి 2023–24 మధ్య 4వ నియంత్రణ కాలానికి ఆంధ్రప్రదేశ్ ట్రాన్స్‌మిషన్ కార్పొరేషన్ (ఏపీ ట్రాన్స్‌కో)కు చెందిన విద్యుత్ పంపిణీ వ్యవస్థను వినియోగించుకున్నందుకు ముందుగా ఆమోదించిన దానికంటే తక్కువగా డిస్కంలు వెచ్చించాయి. తద్వారా డిస్కంలు రూ.1,059.76 కోట్లు మిగిల్చాయి. ఇందులో ఏపీఈపీడీసీఎల్‌లో రూ.383.84 కోట్లు, ఏపీఎస్పీడీసీఎల్‌లో రూ.428.57 కోట్లు, ఏపీసీపీడీసీఎల్‌లో 247.35 కోట్లుగా ఉంది. వీటిని కూడా ఏఆర్ఆర్‌లో సర్దుబాటు చేశారు. దీనికి అదనంగా మరో రూ.818.43 కోట్లు ఆదా అయినట్లు ఏపీఈఆర్‌సీ తాజాగా తేల్చింది. అంటే.. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో విద్యుత్ పంపిణీ కోసం చేసిన ఖర్చుల్లో రూ.1,878.19 కోట్లు మిగిలాయి. ఈ మొత్తాన్ని డిస్కంలకు ఏపీ ట్రాన్స్‌కో తిరిగి ఇస్తోంది. ఈ మొత్తంలో ఇప్పటికే చాలావరకూ సర్దుబాటు చేయగా మిగిలిన రూ.134.08 కోట్లను వెనక్కు ఇచ్చేందుకు ఏపీఈఆర్‌సీ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ లెక్కన గత ప్రభుత్వ చర్యల కారణంగా రాష్ట్ర ప్రజలపై రూ.5,252.93 కోట్ల ట్రూఅప్ భారం తగ్గింది. అదే విధంగా.. 2014–15 ఆర్థిక సంవత్సరం నుంచి 2018–19 మధ్య కాలానికి డిస్కంలు వసూలుచేసిన ట్రూ అప్ చార్జీలు ఏపీఈపీడీసీఎల్ రూ.126 కోట్లు, ఏపీఎస్పీడీసీఎల్ రూ.70 కోట్లు చొప్పున మొత్తం రూ.196 కోట్లను ట్రూడౌన్ చేసి వినియోగదారులకు గత ప్రభుత్వంలో డిస్కంలు వెనక్కి ఇచ్చాయి. అది కూడా కలిపి గత ప్రభుత్వ చర్యల కారణంగా వినియోగదారులకు ట్రూడౌన్ రూపంలో మొత్తంగా రూ.5,448.93 కోట్లు ప్రయోజనం చేకూరింది.

పోలవరం ప్రాజెక్టును పరిశీలించిన పీపీఏ బృందం

పోలవరం ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న పీపీఏ సీఈఓ యోగేష్ పైథాంకర్, బృందం సభ్యులు

పోలవరం రూరల్: పోలవరం ప్రాజెక్టు పనులను ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) బృందం బుధవారం పరిశీలించింది. సీఈఓ యోగేష్ పైథాంకర్ నేతృత్వంలో ప్రాజెక్టు ప్రాంతంలో క్షుణ్ణంగా పరిశీలన చేశారు. ఆయనతో పాటు అథారిటీ సభ్య కార్యదర్శి ఎం.రఘురామ్, చీఫ్ ఇంజినీర్లు (పవర్) సీవీ సుబ్బయ్య, పీఅండ్‌డీ ఎం.రమేష్‌కుమార్, డైరెక్టర్ కె.శంకర్ పనులను పరిశీలన జరిపారు. వీరికి జల వనరుల శాఖ ఈఎన్‌సీ కె.నరసింహమూర్తి, పనుల పురోగతిని వివరించారు. ప్రాజెక్టు స్పిల్‌వే, డయాఫ్రమ్ వాల్, గ్యాప్–1, గ్యాప్–2, ఎగువ, దిగువ కాఫర్ డ్యామ్, జలవిద్యుత్ కేంద్రం పనులను పర్యవేక్షించారు. కేంద్ర ప్రభుత్వం ఈ ప్రాజెక్టును ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, జాప్యం లేకుండా పనులు పూర్తి చేయాలని నిర్మాణ సంస్థ ప్రతినిధులకు సీఈఓ యోగేష్ పైథాంకర్ ఆదేశించారు. అంతకుముందు వారు పోలవరం ప్రాజెక్టు పునరావాస గ్రామమైన కొండ్రుకోట పునరావాస కేంద్రంలో పరిస్థితులను పరిశీలించి నిర్వాసితులతో మాట్లాడారు. వారి వెంట ఎంఈఐఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ఏఎన్‌వీ సతీష్‌బాబు, క్వాలిటీ కంట్రోల్ చీఫ్ ఇంజినీర్ కె.శేషుబాబు, ఎస్ఈ కె.రామచంద్రరావు, క్వాలిటీ కంట్రోల్ ఎస్ఈ తిరుమలరావు, ఈఈ కె.బాలకృష్ణ, జీఎంఏ గంగాధర్, డీజీఎం మురళి, క్వాలిటీ కంట్రోల్ ఈఈ నరసింహారావు, ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీల నిధులు వాడుకున్నందుకు రూ.8.98 కోట్ల వడ్డీ

సాక్షి, అమరావతి: కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను రెండున్నర నెలల అనంతరం స్థానిక సంస్థలకు అందించినందుకు రాష్ట్ర ప్రభుత్వం రూ.8.98 కోట్లను వడ్డీ రూపంలో చెల్లించాల్సిన పరిస్థితి వచ్చింది. ఈ మేరకు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. 15వ ఆర్థిక సంఘం సిఫార్సుల మేరకు ప్రస్తుత 2025–26 సంవత్సరానికి మొదటి విడత రూ.1,026 కోట్లు ఈ ఏడాది అక్టోబరులో కేంద్రం విడుదల చేసింది. ఆ డబ్బులను రాష్ట్ర ప్రభుత్వం రెండున్నర నెలల అనంతరం ఈ నెల 18న జమ చేసింది. ఈ నేపథ్యంలో కేంద్రం సూచించిన నిబంధనల మేరకు ఆలస్యంగా నిధులు జమ చేసినందుకుగాను అపరాధ వడ్డీగా రూ.8.98 కోట్ల విడుదలకు ప్రభుత్వం ఆదేశాలిచ్చింది. గత 2024 – 25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి కేంద్రం గత ఏడాది డిసెంబరులోనే రూ.1121.20 కోట్లను విడుదల చేయగా... ఎనిమిది నెలల తర్వాత ఈ ఏడాది ఆగస్టులో జమ చేసినందుకు అప్పట్లో వడ్డీగా రూ.55.31 కోట్లఉ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఖాతాల్లో జమ చేసిన విషయం తెలిసిందే.

పసుపు పోస్టింగులు

సోషల్ మీడియా, కన్సల్టెంట్ల పేరుతో టీడీపీ వారికి పోస్టులు

- ఖజానా నుంచి వేతనాల రూపంలో కోట్లాది రూపాయలు
- తాజాగా ఏపీ డిజిటల్ మీడియా పేరుతో ఇద్దరు ప్రచార కన్సల్టెంట్లు
- నెలకు ఒక్కొక్కరికి రూ.75 వేలు వేతనం
- ఇప్పటికే మంత్రుల పేషీల్లో 44 మంది సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్స్
- ఇప్పటికే బాబు ప్రచారానికి 85 మంది రెండేళ్లపాటు నియామకం
- పీ–4 పేరుతో యువ నిపుణులంటూ 175 మంది టీడీపీ వారికి ఉపాధి
- వారికి ఖజానా నుంచి నాలుగేళ్లలో రూ.50.40 కోట్లు చెల్లింపు
- ఏపీ స్టేట్ ప్లానింగ్ సొసైటీలో 71 మంది కన్సల్టెంట్లు



సాక్షి, అమరావతి: ఓ నిరుపేద వృద్ధురాలికి పింఛను ఇవ్వడానికి చేతులు రావు.. ఓ వికలాంగుడికి పింఛను మంజూరు చేయడానికి మనసొప్పదు.. పేద విద్యార్థికి ఫీజు కట్టడానికి డబ్బులుండవు.. రైతుకు మేలు చేసే ఆలోచనే ఉండదు.. కానీ, తన ప్రచారం కోసం.. తన కుమారుడి రాజకీయ లబ్ధి కోసం ఉన్నవీ లేనివీ కల్పించి పొగడ్తలతో ముంచెత్తడం, ప్రత్యర్థులపై గోబెల్స్ ప్రచారం చేయడం కోసం నెల నెలా వేలాది రూపాయలు చెల్లిస్తూ పార్టీ వారికి రకరకాల పోస్టులు కట్టబెడుతున్నారు సీఎం చంద్రబాబు. సోషల్, డిజిటల్ మీడియా పేరుతో వందల మందిని నియమించారు. చేసే పని చంద్రబాబును, ఆయన కుమారుడిని కీర్తించి, ప్రత్యర్థులపై రాళ్లేయడమే అయినా, వారికి చెల్లించేదంతా ఖజానా నుంచే. అంటే ప్రజాధనమే. ఇక కన్సల్టెంట్ల పేరుతో తన వారిని ఇబ్బడిముబ్బడిగా నియమించేస్తూ వారికీ ప్రజాధనాన్ని ఖర్చు చేస్తున్నారు. సోషల్ మీడియా, యువ నిపుణులు, కన్సల్టెంట్ల పేరుతో చంద్రబాబు తన పార్టీకి చెందిన వారికి ఖజానా నుంచి భారీ వేతనాలతో పోస్టులు కట్టబెడుతున్నారు. నెల నెలా రూ.కోట్లలో చెల్లింపులు చేస్తున్నారు. గత ఏడాది కాలంలో ఇలా వందల మందిని నియమించారు. తాజాగా సోషల్ మీడియా పేరుతో ఇద్దరు ప్రచార కన్సల్టెంట్ల నియామకానికి ఏపీ డిజిటల్ కార్పొరేషన్ దరఖాస్తులను ఆహ్వానించింది. కాంట్రాక్టు విధానంలో నియామకానికి ఈ నెల 29వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని నోటిఫికేషన్‌లో పేర్కొన్నారు. నెలకు రూ.75 వేల చొప్పున వేతనాలు చెల్లించనున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే మంత్రుల పేషీల్లో 24 సోషల్ మీడియా ఎగ్జిక్యూటివ్స్, 24 సోషల్ మీడియా అసిస్టెంట్లు.. మొత్తం 48 పోస్టులను సృష్టించి, ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ద్వారా ఔట్ సోర్సింగ్ విధానంలో భర్తీ చేశారు. తొలుత ఏడాది పాటు అంటూ ఆదేశాలు జారీ చేసి, ఇటీవల మంత్రులు ఎంతవరకు ఉంటే అంతవరకు వీరు కొనసాగుతారని చంద్రబాబు సర్కారు ఆదేశాలు జారీ చేసింది. సోషల్ మీడియాలో సీఎం చంద్రబాబు ప్రచారం కోసం ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌లో భారీ వేతనాలతో కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ విధానంలో 85 మందిని నియమించారు. తాజాగా వారిని మరో రెండేళ్ల పాటు కొనసాగిస్తూ ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. వీరిలో 58 మందిని ఔట్‌సోర్సింగ్ విధానంలో నియమించారు. వీరిలో సోషల్ మీడియా ప్రత్యేక ఆఫీసర్‌కు నెలకు రూ.1.20 లక్షలు, 12 మంది కంటెంట్ డెవలపర్స్‌కు నెలకు రూ.75 వేల చొప్పున, 30 మంది సోషల్ మీడియా ఎనలిస్ట్‌లకు నెలకు రూ.30 వేల చొప్పున, 15 మంది డిజిటల్ ప్రచారకులకు నెలకు రూ, 25 వేల చొప్పున వేతనాలు చెల్లిస్తున్నారు. కాంట్రాక్టు విధానంలో నియమితులైన మరో 27 మందిలో డిజిటల్ డైరెక్టర్‌కు నెలకు రూ.1.75 లక్షల వేతనం చెల్లిస్తారు. క్రియేటివ్ కన్సల్టెంట్‌కు నెలకు రూ.1 లక్ష చొప్పున, మిగతా వారికి నెలకు రూ.60 వేల నుంచి రూ.80 వేల వరకు వేతనాలు చెల్లిస్తున్నారు. ప్రచార కార్యక్రమానికి ఇప్పటికే డిజిటల్ కార్పొరేషన్‌కు రూ.100 కోట్లు కేటాయించారు. ఇందులో ఇప్పటికే రూ. 74 కోట్లు ఖర్చు చేసేశారు. మరోపక్క పీ–4 పేరుతో అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకరు చొప్పున యువ నిపుణులంటూ 175 మంది టీడీపీ వారికి ఖజానా నుంచి భారీగా డబ్బు ముట్టజెపుతున్నారు. వీరికి ఏడాదికి రూ.12.60 కోట్లు చొప్పున నాలుగేళ్ల పాటు రూ.50.40 కోట్లు ప్రజాధనం చెల్లిస్తున్నారు. ఇందుకు ప్రభుత్వం జీవోలు కూడా జారీ చేసింది. ఏపీ స్టేట్ ప్లానింగ్ సొసైటీలో 71 మంది కన్సల్టెంట్లకు లక్షల్లో వేతనాలు ఇస్తూ నియమించారు. అలాగే రాష్ట్ర ఆదాయం పెంచే పేరుతో 11 మంది కన్సల్టెంట్లను నియమించి, రూ.3.28 కోట్లు చెల్లిస్తున్నారు. ఆర్థిక అభివృద్ధి బోర్డులో ఆరుగురు కన్సల్టెంట్లను రూ.3.66 కోట్లతో నియమించారు. మంత్రుల పేషీల్లో, డిజిటల్ కార్పొరేషన్‌లో, మిగతా చోట్ల నియమితులైన వారంతా టీడీపీకి చెందిన వారే. టీడీపీ ప్రచార దళమే.

సాక్షి
మీకు సాక్షి దినపత్రిక అందడంలో ఏమైనా ఇబ్బందులున్నా లేక సాక్షి బదులుగా ఇతర దినపత్రికలు వేస్తున్నా..
మా టోల్ ఫ్రీ నెంబర్‌కు ఉ.7.00 గం.ల నుండి రా.8.00 గం.ల లోపు తెలుపగలరు. వెంటనే తగిన చర్యలు తీసుకుంటాం.
టోల్ ఫ్రీ నెం 1800 425 9899

స్టీల్‌ప్లాంట్‌లో మూడో విడత వీఆర్‌ఎస్!

1,000 మంది ఉద్యోగులను సాగనంపేందుకు రంగం సిద్ధం

సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం: విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించేది లేదంటూనే, నమ్మించి నట్టేట ముంచే చర్యలకు సీఎం చంద్రబాబు ప్రభుత్వం పూనుకుంటోంది. ఇటీవల ప్లాంట్‌లోని కీలకమైన ఆపరేషన్స్ విభాగం ప్రైవేటీకరణకు టెండర్లు పిలిచిన యాజమాన్యం, ఇప్పుడు మూడో దఫా స్వచ్ఛంద ఉద్యోగ విరమణ (వీఆర్‌ఎస్) అమలుకు శ్రీకారం చుట్టింది. 1,000 మందిని ఇళ్లకు పంపేందుకు సిద్ధమవుతున్నట్టు తెలుస్తోంది. రెండు విడతల్లో 1,590 మంది ఉద్యోగులను సాగనంపారు. 5,500 మంది కాంట్రాక్టు కార్మికులను కూడా తొలగించారు. మూడో విడత వీఆర్‌ఎస్ కోసం జనవరి 1 నుంచి 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్లాంట్ యాజమాన్యం నోటిఫికేషన్ ఇచ్చింది. వయసు 45 ఏళ్లు పైబడి... 15 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకున్నవారు అర్హులని తెలిపింది. వీఆర్‌ఎస్ పొందినవారిని తిరిగి ఉద్యోగంలోకి చేర్చుకోమని తేల్చిచెప్పింది.

వీఆర్‌ఎస్ తీసుకున్నవారికి ఇంకా బకాయిలే

స్టీల్ ప్లాంట్‌లో వేతనాలు సమయానికి అందకపోవడంతో పాటు ఎప్పుడు ఎంత వేతనం వస్తుందో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. ఈ నేపథ్యంలోనే పలువురు వీఆర్‌ఎస్‌కు దరఖాస్తు చేసుకుంటున్నారు. రెండు దఫాలలో 1,590 మంది వీఆర్‌ఎస్ పొంది మూడు, నాలుగు నెలలైంది. వీరికి ఇప్పటికీ 50 శాతం మొత్తాన్ని మాత్రమే చెల్లించారు. అది కూడా రెండు విడతల్లో కావడం గమనార్హం. ఒకవైపు వేతనాలు ఇవ్వకుండా మరోవైపు వీఆర్‌ఎస్ తీసుకున్నవారికి ఒకేసారి సెటిల్‌మెంట్ చేయకుండా ఉద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. బకాయిల కోసం వారు కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నారు. దీనిపై ప్రభుత్వం స్పందించడం లేదు. పైగా ఇంట్లో పడుకుంటే జీతాలివ్వాలా? అంటూ ఇటీవల సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. తద్వారా స్టీల్ ప్లాంట్ ఉద్యోగులు, కార్మికుల పట్ల ఆయనలో ఎంత వ్యతిరేకత ఉందో స్పష్టమవుతోంది.

ప్రైవేటీకరించం అంటూనే...

స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించం అని ఎన్నికల ముందు నుంచి చంద్రబాబు చెబుతూ వచ్చారు. అధికారంలోకి వచ్చాక ప్రైవేటీకరణ దిశగా అడుగులు వేయసాగారు. తొలుత ఉద్యోగులకు నెలల పాటు జీతాలు ఇవ్వకుండా వేధించారు. 25 శాతం, 50 శాతమే ఇచ్చారు. తర్వాత తొలి విడత వీఆర్‌ఎస్ ప్రవేశపెట్టారు. 5,500 మంది కాంట్రాక్టు కార్మికులను తొలగించారు. ఉద్యోగులు, కార్మికుల నుంచి భారీగా వ్యతిరేకత వచ్చినా చంద్రబాబు ప్రభుత్వం కనీసం పట్టించుకోకుండా రెండో విడత వీఆర్‌ఎస్ తెచ్చింది.

➤ ప్లాంట్‌లోని కీలకమైన 46 విభాగాలను గుర్తించి ప్రైవేటీకరించాలని నిర్ణయించారు. ఇందులో 32 విభాగాల నిర్వహణను ప్రైవేటుకు అప్పగించేందుకు ఆసక్తి వ్యక్తీకరణ దరఖాస్తులను (ఈవోఐ) ఆహ్వానించారు. రెండువారాల క్రితం ఏకంగా ప్రధాన ఉత్పత్తి విభాగం ఎస్‌ఎంఎస్–1లో కోల్ కెమికల్ డిపార్ట్‌మెంట్ (సీసీడీ) సెక్షన్ ప్రైవేటీకరణకు టెండర్లు ఆహ్వానించారు. ఇక మూడో విడత వీఆర్‌ఎస్ ద్వారా ఉద్యోగులను పూర్తిగా సాగనంపేందుకు సిద్ధమవుతున్నట్టు స్పష్టమవుతోంది.

ప్రైవేటీకరణ కుట్రలో భాగమే ఇది..



విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ప్రైవేటీకరించే దిశగా అన్ని అడుగులు పడుతున్నాయి. ఉద్యోగులు ఇక్కడ పనిచేయడం కష్టమని భావించేలా జీతాలు బకాయి పెట్టారు. ఆపరేషన్స్ విభాగాన్ని అప్పగించేందుకు టెండర్లు ఆహ్వానించారు. మూడో విడత వీఆర్‌ఎస్‌తో ఉద్యోగుల సంఖ్య భారీగా పడిపోనుంది. ఇప్పటికే సంఖ్య తక్కువ ఉంది. ఇంకా తగ్గించడం ద్వారా ఉన్నవారిపై ఒత్తిడి పెరుగుతుంది. తద్వారా వారు కూడా ఉద్యోగాన్ని వదిలివెళ్లేలా చేస్తున్నారు.
– మంత్రి రాజశేఖర్, చైర్మన్, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ

క్లుప్తంగా...

రఘురామకృష్ణరాజుతో కాస్త జాగ్రత్త

కనకమేడల రవీంద్రకుమార్‌కు పీవీ సునీల్‌కుమార్ సూచన

సాక్షి, అమరావతి: సీబీఐతో 420 ముద్ర వేయించుకున్న డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు వంటి వ్యక్తులతో భారత ప్రభుత్వ అదనపు సొలిసిటర్ జనరల్‌గా నియమితులైన కనకమేడల రవీంద్రకుమార్ కాస్త జాగ్రత్తగా ఉండాలని సీనియర్ ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ సూచించారు. ఈ మేరకు సోషల్ మీడియాలోని తన ఖాతాలో బుధవారం ఆయన ఓ పోస్టు పెట్టారు. కనకమేడల రవీంద్ర కుమార్‌తో గతంలో తీసుకున్న ఫొటోను ప్రస్తుతం రఘురామకృష్ణరాజు సోషల్ మీడియాలో పోస్టు చేయడాన్ని సునీల్‌కుమార్ ప్రస్తావించారు. మనీలాండరింగ్ ఆరోపణల్లో ఈడీతో నేరం నిరూపితమైన రఘురామకృష్ణరాజు ఆ ఫొటోను ఎలా దుర్వినియోగం చేయగలరో తాను ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదన్నారు. ఆయన్ని కనమేడల రవీంద్రకుమార్ తన కార్యాలయం పొలిమేరల వరకు కూడా రానివ్వకూడదని సూచించారు.

'ఉపాధి హామీ'ని యథాతథంగా కొనసాగించాలి

- వడ్డే శోభనాద్రీశ్వరరావు డిమాండ్
- 27న చలో రాజ్‌భవన్ కార్యక్రమం విజయవంతానికి పిలుపు



గాంధీనగర్ (విజయవాడ సెంట్రల్): వ్యవసాయ కూలీల వలసలను నివారించి పేదలకు ఉపాధి కల్పించిన మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని రైతు ఉద్యమ నేత వడ్డే శోభనాద్రీశ్వరరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్‌తో ఈనెల 27న రైతు సంఘాలు, వ్యవసాయ కార్మిక సంఘాలు, కౌలు రైతు సంఘాలు, ప్రజా సంఘాలతో కలిసి నిర్వహిస్తున్న చలో రాజ్‌భవన్ కార్యక్రమం విజయవంతానికి ఆయన పిలుపునిచ్చారు. కేంద్రం కొత్తగా తీసుకొచ్చిన వీబీ జీ రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ బుధవారం విజయవాడ ఎంబీవీకే భవన్‌లో ఒక సమావేశం జరిగింది. సమావేశంలో శోభనాద్రీశ్వరరావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిర్ణయం వెనుక ఈ పథకాన్ని పూర్తిగా రద్దు చేసే కుట్ర దాగి ఉందన్నారు. సమావేశంలో సీనియర్ రైతు సంఘం నాయకులు వై. కేశవరావు, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల చంద్రశేఖర్, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమలయ్య తదితరులు మాట్లాడారు.

వైఎస్సార్‌సీపీ నేతలపై అక్రమ కేసులు

వైఎస్ జగన్ పుట్టినరోజు వేడుకలపై అక్కసు

పుల్లూరులో పోలీసులు సీజ్ చేసిన బైకులు

మైలవరం/ధర్మవరం: ఎన్టీఆర్ జిల్లా మైలవరంలో ఈనెల 21న మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ర్యాలీ నిర్వహించిన పార్టీ కార్యకర్తలు, నేతలు 17 మందిపై పోలీసులు అక్రమ కేసులు నమోదుచేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జోగి రమేష్ తనయుడు జోగి రాజీవ్‌తోపాటు మరో 10 మందిపై కేసులు నమోదుచేశారు. సీసీ కెమెరాల విజువల్స్ ఆధారంగా ర్యాలీలో పాల్గొన్న బైకులను కార్డన్ సెర్చ్ పేరుతో సీజ్‌చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

ధర్మవరంలోనూ కక్ష సాధింపు..

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో ఈ నెల 21న మాజీ సీఎం వైఎస్ జగన్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్‌చేసి వేడుకలు నిర్వహించిన తిమ్మారెడ్డి మల్లికార్జునరెడ్డి, రెడ్డివారి రాజశేఖర్‌రెడ్డి, దేవరపల్లి ఓబిరెడ్డి, నీళ్ల వినయ్, దాసరి మల్లికార్జున, సాకే కాసప్పలను పోలీసలు అరెస్టుచేశారు. వీరిని కదిరి కోర్టుకు తరలించగా కోర్టు బెయిల్ మంజూరు చేసింది.

లోకేశ్ బొక్కబోర్లా పడ్డారు

వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్



సాక్షి, అమరావతి: కుటుంబ తగాదాకు రాజకీయ రంగు పులిమి.. నిందితుడిగా ఉన్న జనసేన కార్యకర్తని వైఎస్సార్‌సీపీ కార్యకర్తగా నమ్మించాలని చూసిన మంత్రి నారా లోకేశ్ బొక్కబోర్లా పడ్డారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ.. కదిరి నియోజకవర్గంలో కుటుంబ గొడవను వైఎస్సార్‌సీపీకి ఆపాదిస్తూ మంత్రి నారా లోకేశ్ వికృత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. నిందితుడు జనసేన పార్టీ కార్యకర్తేనని నిర్ధారించేలా ఉన్న సోషల్ మీడియా పోస్టులు, ఆ గ్రామ జనసేన పార్టీ ఎంపీటీసీ అమర్ ఆడియో టేపును మీడియాకు విడుదల చేశారు. వదిన, మరిది మధ్య ఉన్న కుటుంబ తగాదాకు రాజకీయ రంగు పులిమి వైఎస్సార్‌సీపీకి ఆపాదించబోయిన లోకేశ్ అడ్డంగా బుక్కయ్యారన్నారు. ఆయన చేతిలో అధికారం రాష్ట్రానికే ప్రమాదం అని స్పష్టం చేశారు.

పీపీపీ మెడికల్ కాలేజీలపై ఎక్కడా వెనక్కి తగ్గొద్దు

- ఆ కాలేజీలకు ఆర్థిక మద్దతు, ప్రోత్సాహకాలు ఇచ్చేద్దాం
- పౌరులకు మెరుగైన పాలనకు కార్యాచరణ
- అధికారులకు సీఎం చంద్రబాబు ఆదేశం
- స్వర్ణాంధ్ర–2047 లక్ష్యాలు, వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష

సాక్షి, అమరావతి: పీపీపీ మెడికల్ కాలేజీల నిర్మాణంపై ముందుకు వెళ్లాలని, ఎక్కడా వెనక్కి తగ్గవద్దని సీఎం చంద్రబాబు వైద్య శాఖ అధికారులను, ఉన్నతాధికారులను ఆదేశించారు. వైద్యశాఖపై సచివాలయంలో బుధవారం సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల ఏర్పాటుకు ముందుకు వచ్చే సంస్థలకు వయబిలిటీ గ్యాప్ ఫండింగ్ (వీజీఎఫ్) కింద ఆర్థిక మద్దతు ఇవ్వాలని ఆదేశించారు. దీంతోపాటు ఇతర ప్రోత్సాహకాలు కూడా ఇవ్వాలని సూచించారు. ప్రభుత్వం తొలి విడతగా ఆదోని, మదనపల్లి, పులివెందుల, మార్కాపురం మెడికల్ కాలేజీల టెండర్ల అంశంపై చంద్రబాబు ఆరా తీశారు. కొందరు బిడ్డర్లు ప్రాజెక్ట్ స్థలాన్ని సందర్శించి అక్కడి పరిస్థితులను అంచనా వేసుకునేందుకు కొంత సమయం కావాలని కోరారని అధికారులు చెప్పారు. కొందరు రెండవ ప్రీ–బిడ్ సమావేశాన్ని నిర్వహించాలని కూడా అభ్యర్థించారని, బిడ్డర్ల అభ్యర్థన మేరకు అధికారులు ఆయా సంస్థల ప్రతినిధులకు సైట్ విజిట్ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఇదే సందర్భంలో ఆదోని మెడికల్ కాలేజీ నిర్మాణానికి ఓ సంస్థ ముందుకు వచ్చిందన్నారు. ముందుకు వచ్చిన సంస్థతో ఒప్పందం చేసుకుని కాలేజీ నిర్మాణం చేపట్టేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులకు సూచించారు. మిగిలిన కాలేజీలకు సంబంధించిన టెండర్ల ప్రక్రియను కూడా వేగవంతం చేయడంతో పాటు బిడ్డర్లతో సంప్రదింపులు జరపాలన్నారు.

పౌరులకు మెరుగైన కార్యాచరణ

స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్స్‌లో భాగంగా పౌరులకు మెరుగైన సేవలను వేగంగా అందించేందుకు ప్రతి ప్రభుత్వ శాఖ ఇండికేటర్లను సిద్ధం చేసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. స్వర్ణాంధ్ర –2047 లక్ష్యాల సాధన కోసం రూపొందించిన 10 సూత్రాలను 10 మిషన్లుగా నిర్దేశించుకుని పనిచేయాలన్నారు. స్వర్ణాంధ్ర–2047 లక్ష్యాలు, 10 సూత్రాల అమలుపై సచివాలయంలో సీఎం చంద్రబాబు ఆయా శాఖల నోడల్ అధికారులతో బుధవారం సమీక్ష నిర్వహించారు. పేదరిక నిర్మూలనకు పీ–4 విధానాన్ని ముందుకు తీసుకెళ్లటంతో పాటు వాటి అమలును పర్యవేక్షించాలని సూచించారు.

పీపీపీకి చంద్రబాబు ప్రభుత్వం స్వస్తి పలకాలి

ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ

గుంటూరు మెడికల్: రాష్ట్రంలోని పది ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో చంద్రబాబు ప్రభుత్వం ప్రైవేటీకరించడాన్ని రాజకీయ పార్టీలు, పౌర, విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున వ్యతిరేకించడంతో టెండర్లలో ప్రైవేట్ విద్యాసంస్థలు పాల్గొనలేదని ప్రభుత్వ మెడికల్ కళాశాలల పరిరక్షణ కమిటీ నేతలు పేర్కొన్నారు. గుంటూరులోని జనచైతన్య వేదిక హాలులో బుధవారం విలేకరుల సమావేశంలో కమిటీ కన్వీనర్, మాజీ ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడారు. ప్రజాభిప్రాయాన్ని గౌరవించి ప్రభుత్వం మరోసారి టెండర్లు పిలవొద్దని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పీపీపీకి ఇచ్చే విధానానికి స్వస్తి పలకాలన్నారు. రాజకీయ వ్యతిరేకతతోపాటు కోటి మందికి పైగా ప్రజలు సంతకాలు చేయడంతో టెండర్లలో ప్రైవేటు సంస్థలు పాల్గొనకపోవడం హర్షణీయమన్నారు. జన చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ ఆదోని మెడికల్ కళాశాలకు కిమ్స్ వైద్య సంస్థ మాత్రమే బిడ్డింగ్‌లో పాల్గొందని... వారు కూడా ఉపసంహరించుకోవాలని కోరారు. సింగిల్ బిడ్‌ను ఆమోదించవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కమిటీ కన్వీనర్, దళిత బహుజన ఫ్రంట్ వ్యవస్థాపకులు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వమే మెడికల్ కళాశాలలు నిర్వహిస్తే పేద విద్యార్థులకు వైద్య విద్య, పేదలకు సూపర్ స్పెషాలిటీ వైద్యం లభిస్తుందన్నారు. మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను వ్యతిరేకించే రాజకీయ పార్టీలు, విద్యార్థి, యువజన, ప్రజా సంఘాలతో విజయవాడలోని ధర్నా చౌక్ వద్ద జనవరి 9న సామూహిక నిరసన దీక్ష నిర్వహిస్తామని ప్రకటించారు. పేద ప్రజలకు మెరుగైన వైద్యం లభించాలని భావించే వారంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

మాట్లాడుతున్న కేఎస్ లక్ష్మణరావు, వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, కొరివి వినయ్‌కుమార్

రుషికొండ భవనాలపై మరో రెండంతస్తుల నిర్మాణాలు

మంత్రివర్గ ఉపసంఘం సమావేశం అనంతరం మంత్రి పయ్యావుల

సాక్షి, అమరావతి: విశాఖపట్నం రుషికొండ భవనాలను హోటల్స్‌గా వినియోగించే ఉద్దేశంతో ప్రస్తుతం నిర్మాణం జరిగిన భవనాలపైనే మరో రెండు అంతస్తుల్లో 60 వేల చదరపు అడుగుల్లో, 100–150 గదులు నిర్మించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్టు మంత్రి పయ్యావుల కేశవ్ వెల్లడించారు. రుషికొండ భవనాలను ఎలా ఉపయోగంలోకి తేవాలనే దానిపై ఏర్పాటైన మంత్రుల కమిటీ బుధవారం సమావేశమైంది. అనంతరం మంత్రి దుర్గేష్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. ఆ భవనాలను పెద్ద పెద్ద హోటల్స్ నిర్వహించే సంస్థలకు అప్పగించాలని ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ఈ క్రమంలో కొన్ని సంస్థలు ఆ నిర్మాణాలకు అదనంగా స్థలం కావాలని కోరినట్లు పేర్కొన్నారు. రుషికొండ కింద 9 ఎకరాల స్థలం గుర్తించి ఆ స్థలాలను భవనాలతోపాటు అప్పగించాలని నిర్ణయించినట్టు చెప్పారు. దేశంలోనే పెద్ద హోటల్ సంస్థలు తాజ్, లీలా ప్యాలెస్, అట్మాస్ కోర్, ఫెమా వంటివి ఇందుకు ఆసక్తి చూపించినట్లు వెల్లడించారు. ఈ నెల 28న మరోసారి కమిటీ సమావేశమై సమగ్రంగా చర్చిస్తుందని తెలిపారు. అలాగే, రుషికొండ ప్యాలెస్‌లోని చివరి రెండు బ్లాక్‌లు ప్రజలకు ఆర్ట్ గ్యాలరీ, సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, ఇతర అవసరాల కోసం ఉంచుతామని మంత్రి తెలిపారు.

కదిరిలో లోకేశ్ కుట్ర బూమరాంగ్

- గర్భిణి ఘటనను వక్రీకరించి వైఎస్సార్‌సీపీపై నింద వేశారు
- నిందితుడిగా చెబుతున్న అజయ్‌కి వైఎస్సార్‌సీపీతో సంబంధమే లేదు
- అజయ్ జనసేన కార్యకర్త అని ఆ పార్టీ నేతలే ధ్రువీకరించారు
- వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి

సాక్షి, అమరావతి: శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం ముత్యాలవారిపల్లెలో కుటుంబ తగాదా కారణంగా జరిగిన స్వల్ప ఘర్షణలో గర్భిణి కిందపడిపోతే.. రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ దానిని వక్రీకరించి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలంతా అరాచకం చేస్తున్నట్టు, గర్భిణిపై దౌర్జన్యం చేసినట్టు చిత్రీకరించారని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్వీ సతీష్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు. అసలు వాస్తవం వెలుగులోకి రావడంతో వైఎస్సార్‌సీపీని అప్రతిష్ట పాల్జేయాలనుకున్న లోకేశ్ ప్రయత్నం బూమరాంగ్ అయిందని, తమ పార్టీపై బురద చల్లే ప్రయత్నంలో సీన్ రివర్స్ అయిందని చురక లంటించారు. బుధవారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సతీష్ కుమార్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. ఘటనకు బాధ్యుడైన దళిత యువకుడు అజయ్ వైఎస్సార్‌సీపీకి చెందిన వ్యక్తి కానే కాదని, అతడు జనసేన కార్యకర్త అని ఆ పార్టీ ఎంపీటీసీతోపాటు అక్కడి నేతలు ధ్రువీకరించిన వాస్తవాన్ని మీడియాకు తెలియజేశారు.

అరాచక పాలనకు ఇదో నిదర్శనం

'రాష్ట్రంలో అభినవ దుర్యోధనుడిగా వ్యవహరిస్తున్న లోకేశ్.. ధృతరాష్ట్రుడిలా మారిన చంద్రబాబును పూర్తిగా పక్కనపెట్టి రెడ్‌బుక్ పాలన కొనసాగిస్తున్నారు. మంగళవారం జరిగిన ముత్యాలవారిపల్లె ఘటనను పరిశీలిస్తే ఈ అరాచక పాలన ఎంత ప్రమాదకరంగా మారిందో స్పష్టంగా కనిపిస్తోంది. కుటుంబ తగాదా నేపథ్యంలో చోటుచేసుకున్న చిన్న ఘర్షణలో తోపులాట కారణంగా ఒక గర్భిణి కిందపడిపోయింది. దాన్ని వక్రీకరించి వైఎస్సార్‌సీపీ కార్యకర్తలంతా అరాచకం చేస్తున్నట్టు, గర్భిణిపై దౌర్జన్యం చేసినట్టు చిత్రీకరించారు. ఆ యువకుడి సోదరి ఇచ్చిన ఫిర్యాదు ఏమిటో ముందుగా పరిశీలించాలి. ఏదో ఒక చిన్న సాకు దొరికిందని వైఎస్సార్‌సీపీపై బురద చల్లేందుకు చేసిన ప్రయత్నం చివరకు మీపైనే బూమరాంగ్ అయ్యింది. నిందితుడిగా పేర్కొన్న అజయ్ జనసేనకు సంబంధించిన వ్యక్తేనని, ఆ ప్రాంతానికి చెందిన జనసేన పార్టీ ఎంపీటీసీ అమర్ స్వయంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. అతడు పవన్‌కళ్యాణ్ అభిమాని అని, తాను జనసేన నుంచి ఎంపీటీసీగా పోటీ చేసినప్పుడు తన గెలుపునకు అజయ్ ఎంతో సహకరించాడని అమర్ మీడియాకు వెల్లడించారు' అని సతీష్‌కుమార్‌రెడ్డి వివరించారు.

వైఎస్సార్‌సీపీని నిందించడమే టీడీపీ అజెండా

'ఎక్కడ అవకాశం దొరికితే అక్కడ వైఎస్సార్‌సీపీని అప్రతిష్ట పాల్జేయాలన్న లక్ష్యంతోనే లోకేశ్ కుట్రలు చేస్తున్నారు. మా పార్టీపైనా, మా నాయకుడిపైనా బురద చల్లడం తప్ప ఈ ప్రభుత్వానికి మరో అజెండా లేదు. నిందితుడిగా పేర్కొంటూ ఎస్సీ యువకుడిపై దాడిచేసి నడిరోడ్డుపై నడిపించిన ఘటనలో పోలీసులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు ఎందుకు పెట్టకూడదో ప్రభుత్వం సమాధానం చెప్పాలి' అని సతీష్‌కుమార్‌రెడ్డి మండిపడ్డారు.

పవన్ నోరు అదుపులో పెట్టుకో

'డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌కు మరోసారి చెబుతున్నాం. అనవసరంగా మా మీద ఇష్టానుసారం నోరు పారేసుకుంటున్నారు. నోరు అదుపులో పెట్టుకోండి. మమ్మల్ని రెచ్చగొడితే.. మా పార్టీ నుంచి ఎవరైనా గట్టిగా స్పందిస్తే దాన్ని రాజకీయం చేయాలని చూస్తున్నారు. అలా మీ ప్రభుత్వ వైఫల్యాలు, ప్రజా వ్యతిరేక నిర్ణయాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగానే ఇదంతా చేస్తున్నారు. కానీ, మీ కుట్ర నెరవేరదన్న విషయాన్ని గమనించండి' అని సతీష్‌కుమార్‌రెడ్డి హితవు పలికారు.

పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకల్లో అజయ్‌దేవ్

రెచ్చిపోదాం.. రచ్చ చేద్దాం

- నిందితుడు అజయ్‌దేవ్ జనసేన కార్యకర్తగా గుర్తింపు

సాక్షి, పుట్టపర్తి: దాడి ఏదైనా.. గొడవ ఎక్కడ జరిగినా.. రాజకీయ రంగు పూసి 'రెచ్చిపోదాం .. రచ్చ చేద్దాం' తరహాలో కూటమి పార్టీల నాయకులు తయారయ్యారు. నిందితులకు వైఎస్సార్‌సీపీ ముద్ర వేసి బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గం తనకల్లు మండలం ముత్యాలవాండ్లపల్లిలో గర్భిణిపై దాడి ఘటనే ఇందుకు నిదర్శనం. 'నిండు గర్భిణిని వైఎస్సార్‌సీపీ కార్యకర్త దారుణంగా కొట్టాడు' అంటూ ఎల్లో మీడియాలో దుష్ప్రచారం చేశారు. వాస్తవానికి అజయ్‌దేవ్ జనసేన పార్టీ కార్యకర్త. అతడిపై వైఎస్సార్‌సీపీ ముద్ర వేయడంతో పోలీసులు వెంటనే అదుపులోకి తీసుకుని చితకబాదారు. నడవలేని స్థితిలోనూ రోడ్డు మీద ఊరేగిస్తూ రూరల్ పోలీస్ స్టేషన్‌కు తీసుకొచ్చారు. కానీ, గంటల వ్యవధిలోనే అజయ్ జనసేన కార్యకర్త అని తేలిపోయింది. అతడిని రిమాండ్‌కు పంపిన తర్వాత అసలువిషయం బయటకు వచ్చింది.

కన్నీటి వీడ్కోలు

మరణం: 24-12-2025
కీ॥శే॥ శ్రీ కూనం వెంకటేశ్వరరెడ్డి గారు
మేనే॥ శ్రీ సాయితులసీ కోల్డ్‌స్టోరేజ్ ప్రై.లి. & రాజేంద్రనగర్, గుంటూరు.
కల్మషం లేని కరుణామూర్తి, మా ఇంటి దైవం, మార్గదర్శకులు శ్రీ కూనం వెంకటేశ్వరరెడ్డి గారు ది. 24-12-2025న స్వర్గస్థులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
అంతిమయాత్ర: 25-12-2025 గురువారం ఉదయం 11 గం॥లకు మా స్వగృహము 2వ లైను రాజేంద్రనగర్, రాయల్‌ప్రజ్ఞ అపార్ట్‌మెంట్ నుండి స్థంభాలగరువులోని మహాప్రస్థానమునకు బయలుదేరును. కావున తెలియజేయడమైనది.
ఇట్లు: కుటుంబసభ్యులు, Ph: 94402 63555.

గ్రామాభివృద్ధికి ఇస్తామన్న రూ.50 లక్షలేవి సార్!

- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను ప్రశ్నించిన ఇప్పటం గ్రామస్తులు

తాడేపల్లి రూరల్: గుంటూరు జిల్లా తాడేపల్లి రూరల్ మండలం ఇప్పటం గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ బుధవారం పర్యటించారు. గతంలో ఇప్పటం గ్రామంలో పర్యటించినప్పుడు ఇండ్ల నాగేశ్వరమ్మ అనే వృద్ధురాలు గెలిచిన తరువాత మరోసారి ఇప్పటం రావాలని పవన్‌ను కోరింది. ఈ నేపథ్యంలో 18 నెలల తరువాత డిప్యూటీ సీఎం ఆ గ్రామానికి వెళ్లారు. నాగేశ్వరమ్మను పరామర్శించి, సంక్రాంతి కానుకగా చీర, కుటుంబ ఖర్చుల నిమిత్తం నగదు, వికలాంగుడైన ఆమె మనవడికి నగదు అందజేశారు. అనంతరం ఆయన తన ఎమ్మెల్యే జీతం నుంచి ప్రతి నెల రూ.5 వేలు పెన్షన్ రూపంలో అందజేస్తానని చెప్పారు. ఇదిలా ఉండగా పవన్‌కళ్యాన్ జనసేన ఆవిర్భావ దినోత్సవం గ్రామంలో నిర్వహించిన సమయంలో ఇప్పటం ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ రూ.50 లక్షలను గ్రామ అభివృద్ధికి ఇస్తానంటూ హామీ ఇచ్చారు. అయితే గెలిచి 18 నెలలు అవుతున్నా నేటికీ ఆ రూ.50 లక్షలు ఇవ్వకపోవడంపై గ్రామస్తులు మాట్లాడుతూ ఇచ్చిన హామీని పవన్ కళ్యాణ్ నిలబెట్టుకోవాలని కోరారు.

కుర్చీలతో కొట్టుకుంటున్న జనసేన నాయకులు

కుర్చీలతో కొట్టుకున్న జనసేన నేతలు

బుధవారం పవన్ కళ్యాణ్ ఇప్పటం గ్రామ పర్యటన సందర్భంగా ఇండ్ల నాగేశ్వరమ్మ ఇంటి వద్ద తిరుమలశెట్టి కొండలరావు కుర్చీలో కూర్చుని ఉండగా ఏపీఎండీసీ చైర్మన్ శ్రీనివాసరావు వచ్చారు. అయితే కొండలరావును లేవాలని శ్రీనివాసరావు అనుచరుడు అవినాష్ కోరడం గొడవకు దారి తీసింది. దీంతో కొండలరావు బంధువులు అవినాష్‌పై తిరగబడ్డారు. ఇదే సమయంలో కొండలరావు బంధువైన ఒక మహిళపై అవినాష్ వర్గీయులు చేయి చేసుకోవడంతో గొడవ మరింత పెరిగింది. పవన్ కళ్యాణ్ ఎదుటే చొక్కాలు పట్టుకుని కొట్టుకున్నారు. సర్ది చెప్పేందుకు వెళ్లిన తాడేపల్లి సీఐ వీరేంద్రను కూడా పక్కకు తోసివేశారు.

నీకు వెలుగు వచ్చియున్నది.
లెమ్ము, తేజరిల్లుము.
యెహోవా మహిమ నీ మీద ఉదయించెను.
– క్రైస్తవ ధర్మం

సాక్షి
గురువారం, 25 డిసెంబర్ 2025

శభాష్... ఇస్రో!

గగన వీధుల్లో మన అంతరిక్ష శాస్త్రవేత్తలు మరో అపురూపమైన రికార్డు నమోదు చేసుకున్నారు. భారత అంతరిక్ష పరిశోధనా కేంద్రం (ఇస్రో) ఇంతవరకూ ప్రయోగిస్తూ వస్తున్న రాకెట్లలో అరుదైనదిగా, 'బాహుబలి'గా చెబుతున్న ఎల్‌వీఎం3–ఎం6 బుధ వారం ఉదయం నిప్పులు చిమ్ముకుంటూ ఏకంగా 6,100 కిలోల బరువుండే బ్లూబర్డ్ బ్లాక్–2 ఉపగ్రహాన్ని అంతరిక్షంలోకి మోసుకుపోయి నిర్దిష్ట కక్ష్యలో ఉంచింది. ఎల్‌వీఎం 3–ఎం6 సాదాసీదా రాకెట్ కాదు. దాని బరువు 6,40,000 కిలోలు. ఎత్తు 43.5 మీటర్లు. మన గడ్డపైనుంచి ఇంతవరకూ ప్రయోగించిన ఉపగ్రహాల్లో బ్లూబర్డ్ బ్లాక్–2 అత్యంత భారీ ఉపగ్రహం. ఈ ప్రయోగంలో మరో రికార్డు కూడా ఉంది. కేవలం 52 రోజుల వ్యవధిలో రెండు ఉపగ్రహాలను పంపటం ఇదే ప్రథమం. గత నెల 2న 4,400 కిలోల బరువున్న ఉపగ్రహాన్ని ఎల్‌వీఎం3–ఎం5 భూ అనువర్తిత బదిలీ కక్ష్య(జీటీఓ)లో ప్రవేశపెట్టింది. తాజాగా ఎల్‌వీఎం3–ఎం6 కేవలం 15 నిమిషాల్లో నిమ్న భూకక్ష్య (లియో)లో ... అంటే 518 కిలోమీటర్ల ఎత్తులో బ్లూబర్డ్ బ్లాక్–2 ఉపగ్రహాన్ని ఉంచింది. ఎల్‌వీఎం3 రాకెట్ మన శాస్త్రవేత్తలకు విశ్వసనీయమైనది. ప్రయోగాత్మకంగా పంపిన తొలి రాకెట్‌తో మొదలుపెట్టి ఇంతవరకూ ఈ రకం రాకెట్ ద్వారా ఎనిమిది ప్రయోగాలు విజయవంతం కాగా, ఇప్పుడు తొమ్మిదో ప్రయోగం సైతం భేషుగ్గా ఉండటం మన శాస్త్రవేత్తల ఘనతకు తార్కాణం.

అంతరిక్షంలో సమర్థవంతమైన వాణిజ్య సేవలందించి దేశానికి కీర్తిప్రతిష్ఠలతోపాటు దండిగా ఆదాయాన్ని తెచ్చేవిధంగా ఇస్రో తనను తాను తీర్చిదిద్దుకుంది. ఈ రంగంలో ఎదురవుతున్న పోటీని అవలీలగా అధిగమించేలా మన శాస్త్రవేత్తలు తమ నైపుణ్యాలకు పదును పెట్టుకుంటున్నారు. వ్యయం అదుపు, లక్ష్యాన్ని సాధించగల నేర్పు ఇస్రో సొంతం. అందుకే 34 దేశాలు 434 ఉపగ్రహాలను ఇస్రో ద్వారా ప్రయోగించాయి. ప్రభుత్వాలతోపాటు ప్రైవేటు సంస్థలు సైతం ఉపగ్రహ ప్రయోగాల కోసం దాన్ని ఆశ్రయిస్తున్నాయి. విదేశీ సంస్థలతో వాణిజ్య ఒప్పందాలు కుదుర్చుకుని ఉపగ్రహాలను ప్రయోగించటం కోసం ఇస్రో న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్‌ఎస్‌ఐఎల్) సంస్థను ఏర్పర్చింది. దానికింద ఇంతవరకూ రెండు ఉపగ్రహాలను పంపింది. ఆ వరసలో బ్లూబర్డ్ బ్లాక్–2 మరో కలికితురాయి. అమెరికాకు చెందిన ఏఎస్‌టీ స్పేస్ మొబైల్‌తో కుదిరిన ఒప్పందం పర్యవసానమే తాజా ప్రయోగం.

ఎప్పటికప్పుడు పెరుగుతున్న అవసరాలకు దీటుగా సాంకేతికత కూడా అభివృద్ధి చెందుతోంది. ఈ 5జీ యుగంలో పాత ఉపగ్రహాలు పెద్దగా ఉపయోగపడవు. ప్రపంచ వ్యాప్తంగా స్మార్ట్ ఫోన్లకు నేరుగా హైస్పీడ్ సెల్యులర్ బ్రాడ్‌బ్యాండ్ సేవలు అందించటం వర్తమాన అవసరం. అందుకు బ్లూబర్డ్ బ్లాక్–2 సరిగ్గా తోడ్పడుతుంది. ఇప్పుడు ప్రయోగించిన ఉపగ్రహం ఇంతవరకూ అంతరిక్షం చేరుకున్న ఈ రకం ఉపగ్రహాల్లో మూడున్నర రెట్లు పెద్దది. స్టార్‌లింక్, వన్‌వెబ్ వంటి ఉపగ్రహాలు సైతం మారుమూల ప్రాంతాలకు ఇంటర్నెట్ సేవలు అందిస్తున్నా వాటితో పోలిస్తే బ్లూబర్డ్ బ్లాక్–2 ఉపగ్రహం సాంకేతికంగా ఉన్నతమైనది. దీనికున్న ప్రత్యేక యాంటెన్నాలు టవర్లు లేని మారుమూల ప్రాంతాల్లో సైతం స్మార్ట్ ఫోన్లకు నేరుగా హైస్పీడ్ డేటాను అందించగలవు. అలాగే ఎదురుగా కూర్చున్న మరో వ్యక్తితో మాట్లాడుతున్నామనిపించే విధంగా అవతలి గొంతును స్పష్టంగా వినిపించగలవు. నాణ్యమైన వీడియో కాల్స్‌కు తోడ్పడగలవు. అయితే మన దేశం నుంచి దీన్ని ప్రయోగించారన్న మాటేగానీ... ఇది అందించే సేవలు మాత్రం ఇక్కడ అందుబాటులో ఉండవు. కారణం మన నిబంధనలు ఉపగ్రహ ఆధారిత ఇంటర్నెట్ సేవలను అనుమతించవు.

అంతరిక్షంపై ఆధిపత్యం కోసం అగ్ర రాజ్యాలు పోటీపడుతున్నాయి. ఏ ప్రయోగా లైనా ఐక్యరాజ్యసమితి చెప్పినట్టు శాంతియుత ప్రయోజనాలకు, మానవాళి మేలుకు తోడ్పడాలి. ఆ దిశగా మన ఇస్రో ఎన్నదగిన కృషి చేస్తోంది. ప్రయోగాల్లో వంద శాతం సక్సెస్ రేటు సాధించటం, సంక్లిష్ట ప్రయోగాలను సైతం సునాయాసంగా చేయగల నేర్పును సొంతం చేసుకోవటం ఇస్రో ప్రత్యేకత. ఇప్పుడు సాధించిన విజయం భవిష్యత్తులో మరిన్ని ఘన విజయాలకు బాటలు పరుస్తుందనటంలో సందేహం లేదు.

గ్రహం అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం, దక్షిణాయనం, హేమంత ఋతువు పుష్య మాసం, **తిథి:** శు.పంచమి ఉ.10.43 వరకు, తదుపరి షష్ఠి, **నక్షత్రం:** శతభిషం తె.6.29 వరకు (తెల్లవారితే శుక్రవారం), తదుపరి పూర్వాభాద్ర, **వర్జ్యం:** ప.1.38 నుండి 3.14 వరకు, **దుర్ముహూర్తం:** ఉ.10.06 నుండి 10.50 వరకు, తదుపరి ప.2.29 నుండి 3.13 వరకు, **అమృత ఘడియలు:** రా.11.04 నుండి 12.40 వరకు.

సూర్యోదయం : 6.31
సూర్యాస్తమయం: 5.28
రాహుకాలం : ప.1.30 నుండి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుండి 7.30 వరకు

సోషల్ టాక్

క్షణ క్షణం



ప్రతి నిమిషం కూడా లెక్కించ తగినదేనని ఫుట్‌బాల్ నాకు నేర్పింది. మీకు ఇక్కడ రెండవ అవకాశం రాదు. ఏ క్షణానికి ఆ క్షణమే మీలోని ఉత్తమమైన సామర్థ్యాన్ని కనబరచాలి. జీవితం కూడా అంతే, ఒకసారి తప్పిపోతే, ఇంకోసారి వస్తుందని చెప్పలేం.

– స్టీవెన్ బెనెడిక్ట్ డయాస్, మాజీ ఫుట్‌బాలర్

తెగువ ఉండాలి!

మీరేదైనా మనస్ఫూర్తిగా కోరుకుంటే, దానిని సాధించటం కోసం ధైర్యం చేయాలి. చొరవ చూపాలి. మీరున్న జీవితం సౌకర్యవంతంగా ఉన్నా సరే, దానిని వదిలి పెట్టేయగల తెగువ ఉండాలి. అవకాశాలను దక్కించుకుంటూ ముందుకు సాగటమే జీవితం.

– నగ్మా, నటి–నాయకురాలు

ఊహలు వద్దు!

బిజినెస్ ప్రారంభించాలన్న ఆలోచన రాగానే, ఇక అక్క డితో ఆలోచన ఆపేయండి. మీ దగ్గర ఎంత చిన్న మొత్తం ఉన్నా ఆ మొత్తంతో అడుగు ముందుకు వెయ్యండి. ఆ అడుగే క్రమేణా మిమ్మల్ని భారీ బిజినెస్ వైపు దారి తీయిస్తుంది. ప్రతీదీ ముందే ఊహించి ఉపయోగం లేదు.

– సంతోష్ జార్జి కులంగర, వ్యాపారవేత్త

కాపాడుకోండి!

చెప్పేవి, చేసేవి ఒకేలా ఉండటం నిజాయితీ. నైతిక సూత్రాలకు కట్టుబడి ఉండటం సమగ్రత. చట్టపరిధిలో సత్యాన్ని అన్వేషించటానికి ఈ రెండు గుణాలూ ఉండాలి. ఒక్కమాటలో న్యాయవాద వృత్తిలోకి వచ్చేవారు తమ మానవత్వాన్ని కోల్పోకుండా ఉండాలి!

– కె.టి. శంకరన్, రిటైర్డ్ జడ్జి

విజయకాంక్ష

మీరు శిఖరాన్ని చేరుకున్నాక కూడా మీ విజయానికి పరిమితులు లేకుండా పోవు! ఆ తర్వాత కూడా మరింతగా ముందుకు సాగాలి. అక్కడి నుంచి కొత్తగా మళ్లీ ప్రయాణం మొదలు పెట్టాలి. విజయకాంక్ష ఒక ప్రయాణం. అది ఎప్పటికీ పూర్తి కాదు.

– రేణు సుఖేజ, ఆంట్రప్రెన్యూర్

వీటిదే ఇకపై...

అల్గోరిథం (డేటా ట్రాకింగ్ వ్యవస్థ) ప్రాసెస్‌ను మెరుగుపర చటంలో ఎప్పటికప్పుడు కొత్త ఎత్తులు వేయటం, డేటా శక్తిని అర్థం చేసుకుని ఉపయోగానికి పెట్టడంలో వినూత్న విధానాలను ఆవిష్కరించటం... వీటిదే ఇకపై భవిష్యత్తు. యువత వీటిలో నైపుణ్యాలను సాధించాలి.

– పెడ్రో డొమింగోస్, ప్రొఫెసర్

ఉపాధి పెంపునకు అవకాశాలెన్ని?

అభిప్రాయం

డా॥ తమ్మా కోటిరెడ్డి

ఆర్థిక వృద్ధి, సాంకేతిక ప్రగతి భారత్‌లో అభివృద్ధికి నూతన మార్గాలుగా రూపొం దినప్పటికీ ఉపాధి సృష్టి, సమానత్వ సాధనలో వ్యత్యాసాలు పెరగడానికీ కారణమయ్యాయి. ఆధునిక ఆర్థిక వృద్ధి లక్ష్యసాధనలో వ్యవసాయ, పారిశ్రామిక, సేవా రంగాల మధ్య వనరుల పునఃపం పిణీ ప్రక్రియను నిర్మాణాత్మక మార్పుగా భావిస్తాం. చారిత్రకంగా, వివిధ దేశాలు ఈ నిర్మాణాత్మక మార్పులో భాగంగా రెండు దశలను చవి చూశాయి. వ్యవసాయ రంగం నుండి తయారీ; తయారీ రంగం నుండి సేవా రంగానికి శ్రామికుల బదిలీ.

తక్కువ ఉత్పాదకతతో కూడిన ప్రాథమిక కార్యకలాపాల నుండి ఆధునిక, అధిక ఉత్పాదకతతో కూడిన రంగాల వైపు శ్రామిక, మూలధన, సాంకేతికత లాంటి వనరుల బదిలీ; ఉపాధి పంపిణీ, విలువ జోడించిన పంపిణీ, అంతిమ వినియోగ పంపిణీలో తయారీ, సేవా రంగాల వాటా అధికంగా ఉండటం; భౌతిక, మూల ధన కల్పన; గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణ ప్రాంతాలకు వల సలు; జనన, మరణ రేట్లలో తగ్గుదల లాంటి అంశాలను ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పునకు సూచికలుగా భావిస్తాం. భారత ఆర్థిక వ్యవస్థలో 2011–12 తదుపరి కాలంలో ఈ నిర్మాణాత్మక మార్పులలో తగ్గుదలను గమనించవచ్చు.

ఎందుకీ మందగమనం?

గడచిన ఐదు దశాబ్దాల కాలంలో గ్రామీణ ప్రాంతాల ఉత్పత్తి ఏడు రెట్లు పెరిగినప్పటికీ, ఉపాధిలో పెరుగుదల కనీసం రెట్టింపు కాలేదు. శ్రామిక మార్కెట్‌లో దృఢత్వం, పారిశ్రామిక రంగంలో ఉత్పాదకత, ఉపాధి అవకాశాలు తక్కువగా ఉండటం, సమగ్ర ఆర్థిక విధానాలు అమలు చేయక పోవడం, ఆహారానికి సంబంధించి సాపేక్ష ధరలలో పెరుగుదల, పరపతి వృద్ధి తక్కువగా ఉండటం, తూర్పు ఆసియాలో మాదిరి వ్యవసాయ రంగం నుండి ఇతర రంగాల వైపు శ్రామికుల బదిలీలు తక్కువగా ఉండటం, తక్కువ వేతనంతో కూడిన నిర్మాణ రంగం, అసంఘటిత రంగంలో ఉపాధిలో తక్కువ నైపుణ్యత కల్గిన అధిక శ్రామిక శక్తి కేంద్రీకృతం కావడం లాంటి అంశాలు భారత్‌లో నిర్మాణాత్మక మార్పు ప్రక్రియ నెమ్మదించడానికి కారణాలుగా పేర్కొనవచ్చు.

సంస్కరణల అమలు కాలంలో నిర్మాణాత్మక మార్పు వేగంగా ఉండగలదని భావించినప్పటికీ సప్లయ్ వైపు వ్యవసాయ రంగాన్ని తయారీ రంగం అధిగమించినప్పటికీ, డిమాండ్ వైపు తయారీ రంగం వ్యవసాయ రంగాన్ని అధిగమించలేక పోయింది. తయారీ రంగ ఉత్పత్తి కార్యకలాపాలు ఇటీవలి కాలంలో గ్రామీణ ప్రాంతా లకు బదిలీ అవుతున్నప్పటికీ గడిచిన ఐదు దశాబ్దాల కాలంలో గ్రామీణ ఉపాధి వృద్ధిలో ఆశించిన పెరుగుదల సంభవించలేదు.



◆ తక్కువ ఉత్పాదకతతో కూడిన వ్యవసాయ రంగం నుండి అధిక ఉత్పాదకతతో కూడిన తయారీ రంగానికి శ్రామికుల బదిలీ దక్షిణ కొరియా, తైవాన్ లాంటి దేశాల ఆర్థిక సామర్థ్య పెరుగుదలకు దారి తీసింది.

యువతలో ఉపాధి

భారత్ మొత్తం జనాభాలో 15–29 వయో వర్గ జనాభా 27 శాతం కాగా, మొత్తం శ్రామిక శక్తిలో వీరి వాటా 26.9 శాతం. ఇండియా ఎంప్లాయ్‌మెంట్ రిపోర్ట్ 2024 ప్రకారం, యువతలో నిరుద్యోగిత 2000 సంవత్సరంలో 5.7 శాతం నుండి 2023లో 10 శాతానికి పెరిగింది. పారిశ్రామిక, సేవా రంగాలతో పోల్చినప్పుడు వ్యవసాయ రంగంపై ఆధారపడిన యువత తక్కువ. ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం, 2022లో యువతలో నిరుద్యోగిత భారత్‌లో 23.2 శాతం కాగా మొత్తం నిరుద్యోగం 7 శాతంగా అం చనా. అంత ర్జాతీయ శ్రామిక సంస్థ అంచనా ప్రకారం, 2023లో భారత్‌లోని మొత్తం గ్రాడ్యుయేట్‌లలో నిరుద్యోగిత 42.3 శాతం.

నియంత్రణతో కూడిన శ్రామిక చట్టాల వల్ల సంఘటిత రంగంలో ఉపాధి తగ్గుదల, సేవారంగ ఆధారిత వృద్ధిపై దృష్టి కేంద్రీకరించడం, ఆటోమేషన్ కారణంగా ఉపాధి క్షీణించటం; ఐటీ, ఇంజినీరింగ్, ఆటోమొబైల్ లాంటి రంగాలలో అధిక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు కేంద్రీకృతం కావడం, వివిధ అంశాలలో లింగ సంబం ధిత అసమానతలు, నాణ్యతతో కూడిన శిక్షణ కొరత, నూతన సాంకే తికతకు అనుగుణంగా తగిన నైపుణ్యత శ్రామికులలో లేకపోవడం వంటివి నిరుద్యోగం పెరుగుదలకు కారణాలుగా నిలిచాయి.

వివిధ దేశాల అనుభవాలు

మానవ మూల ధనం, సేవలు, నవకల్పనలపై అధిక పెట్టు బడుల ద్వారా సింగపూర్ శ్రమ సాంద్రత ఆర్థిక వ్యవస్థ నుండి నాలెడ్జ్ బేస్డ్ ఆర్థిక వ్యవస్థగా రూపాంతరం చెందింది. ఈ స్థితి అధిక వేతనాలు, ఉపాధి నాణ్యత పెరుగుదలకు దారి తీసింది. వృత్తి విద్య, శిక్షణకు జర్మనీ ప్రాధాన్యమిచ్చిన నేపథ్యంలో ఆధునిక తయారీ, అధిక నైపుణ్యత అవసరమైన సేవలలో ఉపాధి అవకాశాలు పెరి గాయి. చైనాలో నిర్మాణాత్మక మార్పులు కొన్ని కోట్ల మంది ప్రజలు పేదరికం నుండి విముక్తి కావడానికీ, పారిశ్రామిక రంగంలో ఉపాధి అవకాశాల పెరుగుదలకూ, గ్రామీణ–పట్టణ ప్రాంతాల మధ్య లింకేజెస్ పెరగడానికీ దోహదపడ్డాయి. మలేషియాలో నిర్మాణాత్మక మార్పుల కారణంగా ప్రాథమిక వస్తువులపై ఆధారపడటం తగ్గి తయారీ, సేవలకు ప్రాధాన్యత పెరిగింది. ఈ క్రమంలో మలేషియా అధిక విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు ఆదాయ స్థిరీకరణ సాధించింది. దక్షిణ కొరియా, తైవాన్ నిర్మాణాత్మక మార్పుల కారణంగా వ్యవసాయ ఆర్థిక వ్యవస్థల నుండి పారి శ్రామిక పవర్ హౌసెస్‌గా రూపాంతరం చెందాయి. తక్కువ ఉత్పా దకతతో కూడిన వ్యవసాయ రంగం నుండి అధిక ఉత్పాదకతతో కూడిన తయారీ రంగానికి శ్రామికుల బదిలీ ఆయా దేశాల ఆర్థిక సామర్థ్య పెరుగుదలకు దారి తీసింది.

యువతలో ఉపాధి పెంపునకు చర్యలు

భారత్‌లో ముఖ్య ఆర్థిక రంగాలకు సంబంధించి ఒక అంచనా ప్రకారం 2030 నాటికి యువతలో ఉపాధి వృద్ధి అధికంగా వ్యవ సాయం, దాని అనుబంధ రంగాలలో ఉంటుంది. ఈ రంగం నైపు ణ్యత లేని, తక్కువ నైపుణ్యత కల్గిన శ్రామిక శక్తికి ఉపాధినంది స్తుంది. ప్రస్తుత ఉపాధి వృద్ధిని కొనసాగించడంతో పాటు, పెరుగు తున్న ఉపాధి డిమాండ్‌ను తీర్చాలంటే 2030 నాటికి ప్రతి సంవ త్సరం 78.5 లక్షల మందికి వ్యవసాయేతర రంగాలలో ఉపాధి కల్పించాలి. యువతలో ఆర్థిక అవకాశాలు మెరుగుపర్చడానికి ఇంట ర్న్‌షిప్, అప్రెంటిస్‌షిప్, ఆంట్రప్రెన్యూర్‌షిప్‌పై ఆసక్తి కనబరచే విధంగా వారిని ప్రోత్సహించాలి. 2022–23లో గ్రాడ్యుయేట్‌లలో నిరుద్యోగిత 13.4 శాతంగా నమోదైంది. ఉపాధి సామర్థ్య రంగాలైన డిజిటల్ సర్వీసులు, ఫైనాన్షియల్ సర్వీసులు, ఆరోగ్య సేవలు, హాస్పిటాలిటీ, ఈ–కామర్స్; చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టించాలి.

ఉన్నత విద్యలో పరిశ్రమల లింకేజ్‌ను పటిష్టపరచడం ద్వారా, ప్రపంచ డిమాండ్‌కు అనుగుణంగా కరికులంలో మార్పులు చేయాలి. నియంత్రణల సడలింపు ద్వారా ప్రైవేటు రంగ అభివృద్ధికి తీసుకొనే చర్యలు యువతలో ఉపాధి అవకాశాలను విస్తృతపరచ గలవు. కృత్రిమ మేధ, ఆటోమేషన్, రోబోటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ లాంటి సాంకేతికమైన నవ కల్పనలు యువతలో ఉపాధి క్షీణతకు కారణమవుతాయి. ఈ నేపథ్యంలో వ్యవసాయ రంగంలో బ్లూ కలర్ ఉపాధి సృష్టికి ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలి. శ్రమ సాంద్రత పరిశ్రమలను ప్రోత్సహించే విధానాల ద్వారా తయారీ రంగాన్ని పటిష్ఠ పరచాలి.

వ్యాసకర్త వైస్ ఛాన్స్‌లర్ (ఇన్‌చార్జ్), ఇక్ఫాయ్ ఫౌండేషన్ ఫర్ హయ్యర్ ఎడ్యుకేషన్, హైదరాబాద్

ప్రేమ కరుణ క్షమామూర్తి

మానవ జాతి పెను ప్రమాదంలో ఉన్నప్పుడు తన అంశతో ఒక మహనీయుని అవతరింపజేసి, ఆయన ద్వారా సమాజాన్ని తిరిగి సన్మార్గానికి మళ్ళిస్తుంటాడు సృష్టికర్త. రెండు వేల ఏళ్లకు పూర్వం అలా అవతరించిన దైవాంశ సంభూతుడే యేసుక్రీస్తు.

నాడు మధ్యధరా సాగర ప్రాంతాన యూదు యాజక వర్గం సమాజాన్ని సన్మార్గాన నడిపించే గురుతర బాధ్యతను విస్మరించి మితిమీరిన స్వార్థంతో ధనార్జనకు పాల్పడింది. శ్రుతిమించిన అహంతో సమాజాన్ని శాసించి రాక్షసంగా శిక్షించింది. అటువంటి భీతావహ స్థితిలో, బీటలు వారిన నేల, తొలకరి వర్షం కోసం తపించినట్లు, తమ నాదుకునే రక్షకుని కోసం ఆబగా ఎదురు చూసింది నాటి సమాజం. అట్టి అంధకార సమాజాన వేగుచుక్కలా, బెత్లెహేంలో ఉదయించాడు యేసయ్య! నెలవంకలా ఎదుగుతున్న ఆ బాలుడు ప్రేమ, కరుణ, క్షమల త్రివేణీ సంగమంలా మధ్యధరా ప్రాంత ప్రజలకు ఆశ్చర్య, ఆనంద, భరోసాలను కలిగించాడు.

'జీసస్–దేవునకు' గల సంబంధాన్ని 'నదికి–సాగరానికి' గల సంబంధంతో పోల్చారు విజ్ఞులు. అనంత సాగరమే దైవం – సము ద్రుని అంశయైన నీటి ఆవిరే పరిశుద్ధాత్మ. ఆ నీటి ఆవిరితో రూపొం దిన మబ్బే – మరియమ్మ దాల్చిన గర్భం. ఆ మబ్బు కురిసిన వర్షమే – మరియమ్మ ప్రసవించిన యేసుప్రభువు. మబ్బు వర్షించేందుకు



సహకరించిన మారుతమే – యోసేపు! ఆ వర్షం కాలువగా, ఏరుగా, మహానదిగా ఎదిగినట్లు – ఏసు బాలునిగా, వక్తగా, మహాప్రవక్తగా ఎదిగాడు.

మహానది దేశ దేశాలలో ప్రవహించి, ప్రజలకు సాగు, త్రాగు నీరు అందించినట్లే – మహా ప్రవక్త పలు ప్రాంతాలలో పర్యటిస్తూ ప్రజలకు ప్రేమ, కరుణ, క్షమ జలాలనందించాడు. తన కర్తవ్యాన్ని నిర్వహించాక, సముద్రంలో లీనమౌతుంది నది. యేసు ప్రభువు కూడా తన ప్రబోధ కర్తవ్యాన్ని నెరవేర్చి తిరిగి తన తండ్రి దేవునిలో లీనమయ్యాడు. ఆయన ప్రబోధాల సారాంశం ఈ మూడు బంగారు సూత్రాలు:

నీవు నీ నిండు హృదయంతో, నీ పూర్ణ ఆత్మతో నీ శక్తియం తటితో దేవుని ప్రేమించు; నిన్ను నీవలే, నీ పొరుగు వానినీ ప్రేమించు; నీ సాటి మానవులు, నీకేం చేయాలని కోరుకుంటు న్నావో, నీవునూ వారికదే చెయ్! దేవుని హృదయ పూర్వకంగా, అంటే తన తండ్రిని ప్రేమించినంతగా ప్రేమించగల్గినవాడు దేవుడు సృష్టించిన మానవులందరినీ తన సహోదరులుగా ప్రేమించగల్గు తాడు. అప్పుడు ఆపదలో ఉన్న వారందరికీ, తన సోదరులకిచ్చినట్లే చేయూతనిస్తాడు.

నిన్ను నీవు ప్రేమించినంతగా, నీ పొరుగు వారిని గూడా ప్రేమించినప్పుడు, ఎన్ని కష్టాలనుండైనా, నిన్ను నీవు కాపాడుకునేం దుకు యత్నించినట్లే – నీ పొరుగు వారిని గూడా, నీ సర్వశక్తులొడ్డి రక్షిస్తావు. అలా ప్రతి మనిషీ చేయగల్గితే, అప్పుడు ప్రతి ఒక్కరికీ కోట్లాది సహోదరుల అండదండలున్నట్లే కదా! అప్పుడు సమా జంలో అనాథలు, ఏకాకులూ ఉండరుగాక ఉండరు.

సాటి మానవులు నీకేం చేయాలనుకుంటున్నావో, నీవునూ వారికదే చెయ్. అలా ప్రతి మనిషీ పాటిస్తే 'అందరికోసం నేను – నా కోసం అందరూ' ఉన్నారు అన్న భరోసా ప్రతి ఒక్కరికీ లభిస్తుంది.

ప్రభువు ప్రబోధించిన ఈ మూడు బంగారు సూత్రాలను ప్రతి మనిషీ పాటిస్తే, అప్పుడిక మానవాళి జీవితం బంగారుమయమే!

– పాతూరి వేంకటేశ్వరరావు । సీనియర్ జర్నలిస్ట్
(నేడు క్రిస్మస్ పర్వదినం)

మాననీయుల్లో మహనీయుడు

ఇన్ బాక్స్

జాతీయవాది, పాత్రికేయుడు, సామాజిక సేవకుడు, న్యాయవాది, రాజనీతిజ్ఞుడు, విద్యావేత్త , ప్రాచీన భారతీయ సంస్కృతిలో పండి తుడు అయిన మదన్ మోహన్ మాలవీయ దేశ చరిత్రలో ఒక ఉత్తమ వ్యక్తిగా నిలిచారు. 1861 డిసెంబర్ 25న ఆయన అలహా బాదులో జన్మించారు. ఏసుక్రీస్తు జన్మించిన రోజున విరబూసిన పుష్పం మాలవీయ. భారతీయులకు 'మహాత్మ' అనగానే గుర్తొచ్చే గాంధీ చేతనే 'మహామాన' బిరుదు పొందిన నేత. యుక్త వయస్సు లోనే 'హిందుస్థాన్' (హిందీ), 'ది ఇండియన్ యూనియన్' (ఇంగ్లీషు) దినపత్రికలను స్థాపించారు. అసలు ఆయన ఇంటి పేరు 'చతు ర్వేది'. ఆయన పూర్వీకులు మధ్యప్రదేశ్‌లోని మాల్వా ప్రాంతం నుండి వలస వచ్చారు. అదే ఇంటిపేరుగా సార్థకమైంది.



మదన్ మోహన్ మాలవీయ

భారత జాతీయ కాంగ్రెస్‌కు 1909లో, 1918లో అధ్యక్షునిగా పనిచేశారు. 1912 నుంచి ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా, ఆ తరువాత 1926 వరకూ సెంట్రల్ లెజిస్లేటివ్ అసెంబ్లీ సభ్యునిగా కొన సాగారు. గంగానది పరిరక్షణ కోసం 'గంగా మహా సభ' పేరుతో ఉద్యమానికి బీజం వేశారు. ముండ కోపనిషత్‌లోని 'సత్యమేవ జయతే' నినాదాన్ని వ్యాపింపచేసిన విద్యావేత్త, కర్మయోగి.

మతం, సామాజిక సేవ, హిందీ భాష వంటి అంశాలు ఆయన జీవి తాంతం జాతీయ ప్రాముఖ్యత సంతరించుకున్నాయి. స్వాతంత్ర్య పోరాటంలో ఉదారవాదులు, జాతీయ వాదులు, మితవాదులు, తీవ్రవాదుల మధ్య... గోఖలే అనుచరులుగా తిలక్ తరువాతి స్థానంలో అయనే నిలిచారు.

ఆయన సాధించిన అనేక విజయాలలో, 1916లో నెలకొల్పిన 'బనారస్ హిందూ విశ్వవిద్యాలయం' ఒకటి. ఈ విశ్వవిద్యాలయంతో భారతీయ విద్యా రంగంలోనే ఆయన చరిత్ర సృష్టించారు. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద విశ్వ విద్యాలయాల్లో ఒకటి. దానికి ఆయన రెండు దశాబ్దాల పాటు వైస్ చాన్స్ లర్‌గా సేవలు అందించారు. ఆయన జీవిత కాలంలోనే విశ్వవిద్యాలయం విజ్ఞాన రాజధానిగా ప్రసిద్ధి చెంది, దేశంలోనే గాకుండా ప్రపంచం అంతటా గుర్తింపు పొందింది. ఈ విశ్వవిద్యాలయం పేరులో 'హిందూ' పదం ఉన్నప్ప టికీ, ఇందులో అన్ని మతాలవారికీ ప్రవేశముంది. 1946 నవంబర్ 12న ఆయన వారణాసిలో తనువు చాలించారు. 2014లో మాలవీయకు నాటి రాష్ట్రపతి 'భారతరత్న' గౌరవం ప్రకటించి ఆయన ఔన్నత్యాన్ని గుర్తించడం శ్లాఘనీయం. భౌతికంగా మాలవీయ లేకున్నా బెనారస్ హిందూ విశ్వవిద్యా లయం రూపంలో జీవించే ఉన్నారు.

– నందిరాజు రాధాకృష్ణ । సీనియర్ జర్నలిస్ట్
(నేడు పండిట్ మదన్ మోహన్ మాలవీయ జయంతి)

సమరయోధులకు గౌరవం

డేటా పాయింట్

దేశంలో 31.03.2024 నాటికి... కేంద్ర ప్రభుత్వం స్వాతంత్ర్య సమర యోధులకు ఇచ్చే పెన్షన్‌ను అందుకుంటున్నవారు లేదా వారి కుటుంబీకుల సంఖ్య 1,71,657.

టాప్ – 5 రాష్ట్రాలు
రాష్ట్రాల వారీగా పెన్షనర్ల సంఖ్య

బిహార్, జార్ఖండ్	24,905
ఆంధ్రప్రదేశ్, తెలంగాణ	15,286
పశ్చిమ బెంగాల్	22,523
యూపీ, ఉత్తరాఖండ్	18,000
మహారాష్ట్ర	17,966

ఆధారం: కేంద్ర ఆర్థిక శాఖ

కాంతి నిలయం

నేనే కాంతియు శాంతియు – నేనే సత్యము స్థిరైక నిత్యము నేనే
నేనే విశాల మార్గము – నేనే మోక్షపు ప్రభు వవనీ సుతు నేనే

ఏసు దైవ పుత్రుడు. మనుజ పుత్రునిగా పుట్టాడు. గజి బిజీ చీకాకులతో, అల్లకల్లోల పరిస్థితులలో ఉన్న ప్రజల్ని చెంతకు రమ్మని శాంతిని ప్రసాదించే ప్రభువు పుట్టిన రోజు ఈ రోజు. చీకటి భావాలతో మగ్గిపోతున్న మనస్తత్వాలకు వెలుతురు పుట్టిన రోజు. ఆయన ఒక కాంతి నిలయం. శాంతి వలయం. ఆ కాంతి సమక్షంలో చిన్న తప్పు చేయడానికీ మనసు రాదు.

నీ, నా, తన, మన అంటూ తమకు తామే తర తమ భేదాలు కల్పించుకొంటూ, ఇరుకు దారుల్లో పయనించే సంకుచిత మనస్తత్వాలకు తావు లేదు. ఓ మహా విశాల మార్గం ఆయన. సాక్షాత్ మోక్షాధిపతి కుమారుడైన ప్రభువు ఇలా పశువుల పాకలో పుట్టాల్సిన పరిస్థితి ఎందుకూ?

చిన్నదానికీ, రవ్వంత ఉన్నదానికే అహంకరిస్తూ 'నా యంతటి వాడు లేడుగా' అంటూ హూంకరించే గర్విష్ఠులకు అణకువ నేర్పించడానికే ఆయన ఆ చీకటి పశుల శాలలో పుట్టడం. ఆయన మహా దాత. లోకానికి ఏం కావాలో అన్నీ అందించే గొప్ప దాత! ఆయనలా మనల్ని కూడా, మరో పది మందికి దాతలు కమ్మని చెబు తున్నాడు.

భేదాలన్నీ విడనాడి అందరూ నా వాళ్ళే అనే భావనతో మెలగండనీ, ఇతరుల్ని సమానంగా చూడండనీ, స్వార్థ చింతన మాని సాటి మనిషికి ప్రేమను పంచిపెట్టండనీ బోధించడానికే కాదు; ఒక మనిషి చేయగలిగింది చేసి చూపించడానికై వచ్చిన వాడాయన. మామూలు మనిషిని తనంతటివాడిని చేయడానికై పుట్టిన మహనీయు డాయన. భూగోళం మధ్య భాగమైన బెత్లెహేంలో కన్య మరియకు, యోసేపు దంపతులకు పుట్టిన ఏసు జన్మదినం అందరికీ పర్వదినం. అందరికీ సకల శుభాలూ కలగాలి.

– డా॥ దేవదాసు బెర్నార్డ్ రాజు

శివయ్యను దర్శించుకున్న పీవీ సింధు

శ్రీకాళహస్తి: శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామిని బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు బుధవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం వేదపండితులు ఆశీర్వదించగా, అర్చకులు తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్రపటం, శేషవస్త్రం అందజేశారు.

అయోధ్య రామాలయానికి బంగారు రామయ్య

రూ.30 కోట్ల విలువైన విగ్రహం అందించిన బెంగళూరు కళాకారిణి

యశ్వంతపుర : అయోధ్యలోని రామాలయానికి బంగారు రామయ్య విగ్రహాన్ని ఓ భక్తురాలు విరాళంగా అందించారు. రూ.30 కోట్ల విలువ చేసే 10 అడుగుల ఎత్తు, 6 అడుగుల వెడల్పుతో కూడిన బంగారు, వజ్రాలతో కూడిన శ్రీరామ చంద్రుని విగ్రహాన్ని బెంగళూరు రాజాజీనగర్‌కు చెందిన కళాకారిణి జయశ్రీ ఫణీశ్ స్వయంగా రూపొందించి అందజేశారు. పూర్తిగా స్వచ్ఛమైన బంగారంతో విగ్రహాన్ని తీర్చిదిద్ది... విలువైన మాణిక్యాలు, వజ్రాలు, ముత్యాలు, కెంపులతో అలంకరించారు. తంజావూరు చిత్రకళ శైలిలో, బాలరాముని మూలవిరాట్టు పోలికలతో ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. శ్రీరాముని విగ్రహంలోనే హనుమాన్, గరుడ, దశావతార చిత్రాలున్నాయి. పెద్ద విల్లు, బాణాలు పట్టుకుని ఉన్న రామయ్య విగ్రహాన్ని అయోధ్య రామమందిరంలోనే ప్రతిష్ఠించాలని రామజన్మభూమి కమిటీ సభ్యులు నిర్ణయించారు. జయశ్రీ ఫణీశ్‌తోపాటు ఆమె కుటుంబ సభ్యులు విగ్రహ ఖర్చును భరించినట్లు తెలిసింది. విగ్రహాన్ని నాణ్యమైన ఎర్రచందనం చెక్క పెట్టెలో ఆలయానికి మంగళవారం తీసుకెళ్లి అందజేశారు. ఈ సందర్భంగా స్వర్ణ రామయ్యకు ఆలయంలో విశేష పూజలు చేశారు.

ఇది జీవహింస కాదా?

చిలమత్తూరు: మాజీ సీఎం వైఎస్ జగన్ జన్మదినం సందర్భంగా అభిమానులు పొట్టేలు రక్తంతో ఫ్లెక్సీకి రక్తాభిషేకం చేశారని, అది జీవహింసగా పేర్కొని అక్రమ కేసులు పెట్టిన విషయం తెలిసిందే. అయితే టీడీపీ ఎన్నికల్లో గెలవగానే శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం కిరికెర గ్రామంలో బాలకృష్ణ ఫ్లెక్సీ వద్ద టీడీపీ నాయకుడు హెచ్ఎన్ రాము పొట్టేళ్లను నరికి.. వాటి తలలతో హారాన్ని కట్టించాడు. ఆ హారాన్ని బాలకృష్ణ ఫ్లెక్సీకి వేసి టీడీపీ నేతలు సంబరాలు చేసుకున్నారు. అది జీవహింస, ఉన్మాద చర్య కాదా? అని పలువురు ప్రశ్నిస్తున్నారు.

దక్షిణ మధ్య రైల్వే
మమ్మల్ని అనుసరించండి X @SCRailwayindia
ద.మ. రైల్వే టెండరు ప్రకటనల వివరాలను మా వెబ్‌సైట్: www.scr.indianrailways.gov.inలో చూడవచ్చును
ఓపెన్ టెండరు ప్రకటన నం. B-E29-TRD-TNDR-31-2025-26, తేది : 19.12.2025
PUB/1644/25
దిగువ సంతకందారుచే దిగువ తెలిపిన పనుల కోసం IREPSలో టెండర్లు కోరబడుచున్నవి.
టెండరు నం. B-E29-TRD-TNDR-31-2025-26, పని పేరు : విజయవాడ డివిజన్‌లో కొండపల్లి స్టేషన్ సమీపాన LOC 568/17-19 వద్ద అదనపు 2 లేన్ ROB నిర్మాణానికి సంబంధించిన OHEకు చేర్పులు మరియు మార్పులు. **సుమారు విలువ :** రూ. 45,99,584.00/-. **పూర్తి చేయు కాల వ్యవధి :** 12 నెలలు. **బిడ్ సెక్యూరిటీ ఇఎండి :** రూ. 92,000/-. **ముగింపు తేది :** 12.01.2026. **టెండరు ఫారం ధర :** లేదు.
పూర్తి వివరములు మరియు నిబంధనల కోసం మా సైట్ www.ireps.gov.in దర్శించండి.
N.B; ఒకవేళ తెరుచు తేది సెలవు రోజుగా ప్రకటించబడినట్లయితే, మరుసటి పనిరోజున టెండరు తెరువబడును.
సీనియర్ డివిజినల్ ఎలక్ట్రికల్ ఇంజినీర్/TrD/విజయవాడ
A2092
తదుపరి టెండరు నిబంధనలు / వివరాల కోసం మరియు టెండరు డాక్యుమెంట్ల డౌన్‌లోడింగ్ కోసం దర్శించండి వెబ్‌సైట్
https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in

వక్ఫ్ భూములు చేజారుతున్నాయ్

ఐటీ పార్క్‌కు అంజుమన్–ఎ–ఇస్లామియా భూములు

మంగళగిరి నియోజకవర్గం చినకాకానిలోని 71.57 ఎకరాలపై గురి
లేఖ రాసిన మంత్రి లోకేశ్.. నోటిఫికేషన్ జారీ చేసిన కలెక్టర్

సాక్షి ప్రతినిధి, గుంటూరు: గుంటూరు జిల్లాలో వక్ఫ్ భూములు చేజారుతున్నాయి. ఈ ఏడాది మే నెలలో ప్రత్తిపాడు మండలం కొత్త మల్లాయపాలెం 232–1 సర్వే నంబరులోని 226.78 ఎకరాలు, 232–2 సర్వే నంబరులోని 7 ఎకరాలు మొత్తం 233.18 ఎకరాలను ఇండస్ట్రియల్ పార్కు కోసం తీసుకునేందుకు చర్యలు చేపట్టారు. తాజాగా మంత్రి లోకేశ్ ప్రాతినిధ్యం వహిస్తున్న మంగళగిరి నియోజకవర్గం చినకాకానిలో అంజుమన్–ఎ–ఇస్లామియాకు చెందిన 71.57 ఎకరాలను కూడా కేటాయించేందుకు పావులు కదులుతున్నాయి. లోకేశ్ పేషీ నుంచి గతంలో వచ్చిన లేఖ మేరకు జిల్లా కలెక్టర్ చర్యలు చేపడుతున్నారు. భూ సేకరణ చట్టం–2013 కింద 71.57 ఎకరాల వక్ఫ్ భూమి ప్రభుత్వం కోరుతోందని ఆధారంగా ప్రాథమిక ప్రకటన ఇచ్చారు. దీనిపై ముస్లిం సంఘాలు మండిపడుతున్నాయి. ఇప్పటికే వక్ఫ్ సీఈవోగా పనిచేసిన ప్రభుత్వ అధికారితో పాటు తెనాలి సబ్ కలెక్టర్, గుంటూరు వక్ఫ్ ఇన్‌స్పెక్టర్–ఆడిటర్‌తో పాటు పలువురు అధికారులు చినకాకాని భూములను పరిశీలించారు.

➤ ప్రత్తిపాడు నియోజకవర్గంలో 233 ఎకరాల వక్ఫ్ భూమిని ఐటీ పార్కుకు కేటాయించారు. గుంటూరు జిల్లాలో భూసేకరణకు సహకరించాలని ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ కలెక్టర్‌ను కోరడంతో భూసేకరణ అధికారిగా గుంటూరు ఆర్డీవోను నియమించారు. ఆయన సర్వే చేయించి పాటు పొతమల్లాయపాలెంలో 209.86 ఎకరాలు, ప్రత్తిపాడులో 105.86 ఎకరాల వక్ఫ్ భూములు తీసుకునేందుకు ప్రాథమిక అంచనాలు పంపారు. అందులో ఉన్న 233.18 ఎకరాలు గుంటూరులో ఔరంగజేబు కాలంలో నిర్మించిన పెద్దమసీదుకు చెందిన వక్ఫ్ భూమి. ఇక్కడ ఎకరం ధర రూ.2 కోట్లపైనే ఉంది. ఈ భూమిని తీసుకోవాలంటే పెద్ద మసీదు ముతవల్లి కమిటీ తీర్మానం చేసి వక్ఫ్ బోర్డుకు పంపించాలి. తర్వాత అధికారులు ప్రభుత్వానికి నివేదించి ఆమోదం తీసుకుంటారు.

➤ మలేషియా కంపెనీ ప్రతినిధులు నవంబర్ 4న వచ్చి చూశారు. ఇక్కడ నెవర్ సెండాయ్ ఇంజనీరింగ్ సంస్థ ప్రతినిధులు ఫ్యాబ్రికేషన్ సమీకృత శిక్షణ సంస్థను స్థాపించేందుకు ప్రయత్నిస్తున్నారు. ఈ రెండు స్థలాలు గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని పాత మసీదు, అంజుమన్ సంస్థలకు చెందినవి కావడం గమనార్హం. రాష్ట్ర వక్ఫ్ పాలకవర్గ సభ్యులుగా, మైనారిటీ శాసన వ్యవహారాల కమిటీ చైర్మన్‌గా, రాష్ట్ర హజ్ కమిటీ సభ్యుడైన ఎమ్మెల్యే మహ్మద్ నసీర్ ఉన్నారు. ఆయన అండతోనే ఈ భూమిని కేటాయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి.

చినకాకానిలో 72.57 ఎకరాల వక్ఫ్ భూమి

మేం రోడ్డున పడతాం

90 ఏళ్లగా మా తాతల నుంచి కౌలు చేస్తున్నాం. దీనిపై ఆధారపడి పలువురు రైతులు బతుకుతున్నారు. 72 ఎకరాలలో 55 మంది రైతులు కౌలుకు తీసుకోగా, మరికొందరు సబ్‌లీజుతో పంటలు పండిస్తున్నారు. మాకు ఈ స్థలం ఇచ్చినప్పుడు పెద్ద చెరువు. దాన్ని పూడ్చి బోర్లు వేసి, కరెంట్ కనెక్షన్ తీసుకుని పంటలు సాగు చేశాం. ఇప్పుడు ఉన్నపళంగా ఖాళీ చేయాలని అధికారులు ఒత్తిడి తెస్తున్నారు. పంటలు వేసుకున్నామని చెబుతున్నా వినడం లేదు.

– పాలడుగు రవికుమార్, రైతు

● అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం రాజయ్యపేటలో బల్క్ డ్రగ్ పార్కుకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమానికి బాధ్యుడిని చేస్తూ సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.అప్పలరాజును అరెస్టు చేశారు. మత్స్యకారుల ఉద్యమానికి ప్రేరేపించారని ఆరోపిస్తూ పీడీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి ఎస్.రాయవరం మండలం ధర్మవరం అగ్రహారంలోని స్వగృహంలో నక్కపల్లి సీఐ మురళీ ఆధ్వర్యంలో పోలీస్ బృందాలు బుధవారం ఆయన్ని అదుపులోకి తీసుకున్నాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రహదారులు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు
షార్ట్ నిట్ నెం.20/టి.ఓ/2025-26, **తేది : 20.12.2025**
కార్యనిర్వాహక ఇంజినీరు, (ర.భ) డివిజను, ఏలూరు పరిధిలో 6 అత్యవసర మరమ్మత్తులు అంచనా విలువ : రూ.126.00 లక్షలకు ఆన్‌లైన్ టెండర్లు ఆహ్వానించడమైనది. టెండరు స్వీకరించు తేదిలు: 29.12.2025 నుండి 05.01.2026, మ.3.00 గం.ల వరకు. తదుపరి వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ **http://tender.apeprocurement.gov.in** నందు చూడవచ్చును. ఫోన్ : 9440818053.
సం/- కార్యనిర్వాహక ఇంజినీర్, (ర.భ), ఏలూరు
DIPR RO No.18521/CL/Advt/1/1/2021-22, Dt: 24.12.2025

भारत सरकार భారత ప్రభుత్వం
भाभा परमाणु अनुसंधान केंद्र
భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్
मानव संसाधन विकास प्रभाग
మానవ వనరుల అభివృద్ధి విభాగం

HBNI, డీమ్డ్ యూనివర్సిటీ పరిధిలో జూలై–2026 నుండి ప్రారంభమయ్యే PhD చేయుటకు డిపార్ట్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ (DAE) యొక్క DAE డాక్టోరల్ ఫెలోషిప్ స్కీమ్ (DDFS) ప్రోగ్రామ్‌లో ప్రవేశం కొరకు ఇంజినీరింగ్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ నుండి దరఖాస్తులు కోరుతోంది.

ఎంపిక రెండు దశల ప్రక్రియలో ఉంటుంది: 1. ఆన్‌లైన్ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (CBT) & పోస్ట్ గ్రాడ్యుయేషన్ అకడమిక్ రికార్డ్ ద్వారా ఎంపిక ఇంటర్వ్యూలో స్క్రీనింగ్ మరియు **2.** ఎంపిక ఇంటర్వ్యూలో పనితీరు. **తుది ఎంపిక, ఎంపిక ఇంటర్వ్యూలో పనితీరు యోగ్యత ఆధారంగా మాత్రమే ఉంటుంది.** మెకానికల్, కెమికల్, మెటలర్జికల్/మెటీరియల్స్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, కంప్యూటర్, ఇన్‌స్ట్రుమెంటేషన్ & సివిల్ ఇంజినీరింగ్‌లో M.E./ M.Tech/ తత్సమాన డిగ్రీ గల అభ్యర్థుల నుండి ఆన్‌లైన్ దరఖాస్తులు మాత్రమే అంగీకరించబడతాయి. IT లేదా MCAలో డిగ్రీలు గల అభ్యర్థులు అర్హులుకారు. ఎంపికయిన అభ్యర్థులకు వివిధ కన్‌స్టిట్యుయెంట్స్ నుండి అందిన పరిశోధన ప్రతిపాదనల ఆధారంగా HBNI యొక్క ఐదు కన్‌స్టిట్యుయెంట్ ఇన్‌స్టిట్యూషన్స్ (CIలు): BARC ముంబయి, IGCAR కల్పక్కం, IPR గాంధీనగర్, RRCAT ఇండోర్ మరియు VECC కోల్‌కతాల నుండి ఒకదానిలో ప్రవేశం కల్పించబడుతుంది. ఎంపికయిన విద్యార్థులకు నెలకు రూ.80,000/- ఫెలోషిప్స్ మరియు వార్షిక కాంటింజెన్సీ గ్రాంట్ రూ.60,000/- ఇవ్వబడతాయి. DDFS ఫెలో కొరకు మాత్రమే CHSS క్రింద మెడికల్ ప్రయోజనాలు కూడా లభిస్తాయి. PhD ప్రోగ్రామ్ సమయంలో హాస్టల్‌లో ఉండుట తప్పనిసరి.

అర్హత డిగ్రీ: అభ్యర్థులు భారత పౌరులై ఉండాలి మరియు M.E./ M.Tech/ తత్సమాన పరీక్ష అదే విధంగా B.E./ B.Techలో **సంబంధిత యూనివర్సిటీ ఆర్డినెన్స్‌ల ప్రకారం కనీసం 60% మార్కులు (లేదా 10.0 లేదా తత్సమాన స్కేల్‌పై కనీసం 6.0 CGPA)** కలిగి ఉండాలి. M.E./ M.Tech తుది సెమిస్టర్‌లోని అభ్యర్థులు కూడా దరఖాస్తు చేయవచ్చు. అయితే అట్టి అభ్యర్థులు, ఎంపికయితే 31 డిసెంబర్ 2026 నాటికి వారి మాస్టర్ డిగ్రీ యొక్క సర్టిఫికెట్లు మరియు మార్క్ షీట్స్ దాఖలు చేయాలి. **M.Sc డిగ్రీ పొందిన తరువాత M.Tech పొందిన అభ్యర్థులు DDFS-2026 ప్రోగ్రామ్ కొరకు అర్హులు కారు.**

వయోపరిమితి: 1 ఆగస్టు 2026 నాటికి వయోపరిమితి 28 సంవత్సరాలు మరియు అందువలన జనరల్ కేటగిరీ కొరకు 1 ఆగస్టు, 1998న లేదా తరువాత జన్మించి ఉండాలి. వయోపరిమితి OBC-NCL కొరకు మూడు సంవత్సరాలు మరియు SC/ST దరఖాస్తుదారుల కొరకు ఐదు సంవత్సరాలు సడలించబడుతుంది. అన్ని కేటగిరీల దివ్యాంగులు (40% లేదా ఎక్కువ అంగవైకల్యం) 10 సంవత్సరాల అదనపు వయో సడలింపుకు అర్హులవుతారు.
ऑनलाइन आवेदन करने के लिए, https://www.barcocesexam.com को देखते रहें।
ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయుటకు వెబ్‌సైట్ **https:www.barcocesexam.com**దర్శించండి.

•ऑनलाइन आवेदन पोर्टल आरंभ होने की तिथि: 22 दिसंबर, 2025
• ఆన్‌లైన్ దరఖాస్తు పోర్టల్ ప్రారంభం : 22 డిసెంబర్, 2025*
•स्क्रीनिंग परीक्षा (सीबीटी) : 14 एवं 15 मार्च 2026*
• స్క్రీనింగ్ పరీక్ష (CBT) : 14 మరియు 15 మార్చి 2026*
•आवेदन की अंतिम तिथि: 21 जनवरी, 2026*
• ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేది : 21 జనవరి, 2026*
•चयन साक्षात्कार: जून 2026
• ఎంపిక ఇంటర్వ్యూలు : జూన్, 2026*

• सभी तिथियां संभावित तिथियां हैं और अभ्यर्थियों को अद्यतन सूचना के लिए नियमित रूप से https://www.barcocesexam.in वेबसाइट को देखते रहें। అన్ని తేదీలు తాత్కాలికం. అభ్యర్థులు అప్‌డేట్స్ కొరకు క్రమబద్ధంగా వెబ్‌సైట్ **https:www.barcocesexam.com** దర్శించవలెను.
CBC 48103/12/0009/2526

శ్రీవారి సన్నిధిలో సింగపూర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి

తిరుమల శ్రీవారిని సింగపూర్ సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కన్నన్ రమేశ్ బుధవారం దర్శించుకున్నారు. అనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు ఆశీర్వదించగా, టీటీడీ అధికారులు లడ్డూ ప్రసాదాలు అందజేశారు. – తిరుమల

మనస్తాపంతో తల్లీకూతురు బలవన్మరణం

తల్లీకూతుళ్ల మృతదేహాలను పరిశీలిస్తున్న పోలీసులు

మండవల్లి: మనస్తాపంతో తల్లీకూతుళ్లు మృతిచెందిన ఘటన ఏలూరు జిల్లా మండవల్లి మండలం పెనుమాకలంక గ్రామంలో బుధవారం వెలుగు చూసింది. వివరాలు.. గ్రామానికి చెందిన ఘంటసాల పార్వతి (60), ఘంటసాల నాగమణి (40) ఒకే ఇంట్లో నివాసం ఉంటున్నారు. గత కొంతకాలంగా వారికి ఆర్థిక సమస్యలు ఎక్కువ కావడంతో తట్టుకోలేక తీవ్ర మనస్థాపానికి గురై విషపదార్థం సేవించి మృతిచెందినట్టు భావిస్తున్నారు. పార్వతి మరో కుమార్తె ముంగర కామాక్షి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి సంఘటనా స్థలానికి చేరుకుని పంచనామా నిర్వహించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాలను కైకలూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

హిడ్మా తదితరుల ఎన్‌కౌంటర్‌పై కౌంటర్ దాఖలు చేయండి

ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

సాక్షి, అమరావతి: మావోయిస్టు పార్టీ అగ్రనేత హిడ్మాతో పాటు ఇతర నేతలు మడ్వి రాజే అలియాస్ రాజక్క, మరికొందరి ఎన్‌కౌంటర్‌పై కౌంటర్ దాఖలు చేయాలని హైకోర్టు బుధవారం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. మావోయిస్టుల ఎన్‌కౌంటర్‌పై ఈ నెలలో జరిగే మెజిస్ట్రీరియల్ విచారణను నిలిపేసి, జ్యుడిషియల్ విచారణకు ఆదేశించాలంటూ పీపుల్స్ యూనిటీ ఫర్ సివిల్ లిబర్టీస్ హ్యూమన్ రైట్స్ ఫోరం అధ్యక్షురాలు జయ వింధ్యాల హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ధర్మాసనం బుధవారం మరోసారి విచారణ జరిపింది. పిటిషనర్ తరపు న్యాయవాది డాక్టర్ చల్లా శ్రీనివాసరెడ్డి వాదనలు వినిపిస్తూ, హిడ్మా తదితరులది బూటకపు ఎన్‌కౌంటర్ అని తెలిపారు. అధికారులు వారి చర్యలను సమర్థించుకునేలా విచారణ జరుపుతారన్నారు. అందుకే జ్యుడిషియల్ విచారణ కోరుతున్నామన్నారు. జ్యుడిషియల్ విచారణలోనే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. వాదనలు విన్న ధర్మాసనం, పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వాన్ని ఆదేశిస్తూ తదుపరి విచారణను మార్చి 18కి వాయిదా వేసింది.

भारत सरकार భారత ప్రభుత్వం
परमाणु ऊर्जा विभाग అణుశక్తి శాఖ
भर्ती వీరి నియామకం
वैज्ञानिक अधिकारियों के रूप में अभियांत्रिकी स्नातक एवं विज्ञान स्नातकोत्तर
సైంటిఫిక్ ఆఫీసర్స్‌గా ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ అండ్ సైన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్
माध्यम వీరి ద్వారా
भाभा परमाणु अनुसंधान केंद्र प्रशिक्षण विद्यालय భాభా అటామిక్ రీసెర్చ్ సెంటర్ ట్రైనింగ్ స్కూల్
हेतु కొరకు
वर्ष 2026-27 సంవత్సరం 2026-27

అణుశక్తి శాఖ (DAE) 3 ఆగస్టు 1954న ప్రెసిడెన్షియల్ ఆర్డరు ద్వారా నెలకొల్పబడినది. ఇది ప్రధాన మంత్రి ప్రత్యక్ష నియంత్రణలో ఉంటుంది. DAE యొక్క విజన్ భారత పౌరులకు ఉత్తమ నాణ్యత గల జీవితం గడుపుటకు సంపద సృష్టించుటకు సాంకేతికతను వినియోగించుట ద్వారా భారత దేశాన్ని శక్తివంతం చేయుట. DAE న్యూక్లియర్ ఫ్యూయల్ సైకిల్ టెక్నాలజీ డిజైన్, నిర్మాణం మరియు ఆపరేషన్‌లో ఉంటుంది. దీనిలో న్యూక్లియర్ ఓర్స్ యొక్క అన్వేషణ, మైనింగ్ మరియు ప్రాసెసింగ్, భారజల ఉత్పాదన, న్యూక్లియర్ ఫ్యూయల్ ఫ్యాబ్రికేషన్ మరియు ఫ్యూయల్ రీప్రాసెసింగ్ మరియు న్యూక్లియర్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఉన్నాయి. ఇది ఇంజినీరింగ్ మరియు సైన్స్ యొక్క అడ్వాన్స్‌డ్ రంగాలలో అత్యాధునిక పరిశోధనలో కూడా నిమగ్నమై ఉన్నాయి. DAE ద్వారా అభివృద్ధి చేయబడుతున్న స్పిన్-ఆఫ్ టెక్నాలజీలు, మానవ వనరులు మరియు అందించబడుతున్న సాంకేతిక సేవలు భారత పరిశ్రమకు బాగా సహాయపడతాయి. 1957 నుండి DAE తమ వివిధ దేశ నిర్మాణ కార్యక్రమాలు నిర్వహించుటకు భాభా అటామిక్ రిసెర్చ్‌సెంటర్ (BARC) ట్రైనింగ్ స్కూల్స్ (TS) ద్వారా వార్షికంగా సైంటిఫిక్ ఆఫీసర్లను నియమిస్తున్నది. BARC ట్రైనింగ్ స్కూల్స్‌లో 2026-27 సెషన్ కొరకు ట్రైనీ సైంటిఫిక్ ఆఫీసర్స్ (TSOs) నియామకం కొరకు దరఖాస్తు కోరుట కొరకు ఈ ప్రకటన చేయడమైనది. శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తయిన తరువాత TSOలు భారత ప్రభుత్వంలోని గ్రూప్-ఎ ఉద్యోగంలో సైంటిఫిక్ ఆఫీసర్స్‌గా తీసుకోబడతారు.

परमाणु ऊर्जा विभाग से मुझे क्यों जुड़ना चाहिए ?
అణుశక్తి శాఖలో నేను ఎందుకు చేరాలి?

DAE కార్యకలాపాల పరిధి: DAE ఇంజినీరింగ్ మరియు సైన్స్, నెక్స్ట్ జనరేషన్ రియాక్టర్ల డిజైన్, అభివృద్ధి మరియు సంబంధిత అడ్వాన్స్‌డ్ సాంకేతికతలు మరియు అత్యాధునిక నిర్మాణ సదుపాయాల యొక్క ప్రముఖ రంగాలలోని పరిశోధనలో కెరీర్ కొరకు అవకాశాలు కల్పిస్తుంది. దీని వద్ద న్యూక్లియర్ ఫ్యూయల్ సైకిల్ సాంకేతికతల యొక్క అన్ని అంశాలు యొక్క ప్రావీణ్యత మరియు సమగ్రమైన సామర్థ్యం ఉన్నాయి. రిసెర్చ్ రియాక్టర్లు, చార్జ్‌డ్ పార్టికల్ మరియు అయాన్ బీమ్ యాక్సిలరేటర్స్, అల్ట్రాషార్ట్ హై పవర్ లేజర్స్ మొ.న అత్యున్నత మౌలిక వసతులు మరియు విశిష్ట సదుపాయాలు ఉన్నాయి. దేశమంతటా వివిధ ప్రదేశాలలో DAE ద్వారా నిర్వహించబడుతున్న వివిధ జాతీయ సదుపాయాల ద్వారా అతి పెద్ద భారతీయ సైంటిఫిక్ కమ్యూనిటీకి వీటిలో ఎక్కువ DAE ద్వారా అందుబాటులో ఉంటాయి.

అబ్జార్ప్షన్ ప్రయోజనాలు: ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతంగా పూర్తయిన తరువాత, ఎంపికయిన అభ్యర్థి 7వ CPC పే మ్యాట్రిక్స్‌లో లెవల్ 10తో (బేసిక్ పే – రూ. 56,100/-) భారత ప్రభుత్వంలోని గ్రూప్–ఎ పోస్ట్‌లో (PUSల విషయంలో మినహా, దీనిలో కార్పొరేషన్ యొక్క సర్వీస్ నియమాలు వర్తిస్తాయి) సైంటిఫిక్ ఆఫీసర్స్‌గా అబ్జార్బ్ చేయబడతాడు. ముంబయిలో ఉండే అభ్యర్థుల కొరకు జాయినింగ్ సమయంలో గరిష్టంగా మూడు ఇంక్రిమెంట్స్‌తో మొత్తం జీతభత్యాలు నెలకు సుమారు రూ. 1,35,000/-గా ఉంటుంది. దీనితోపాటు ఆఫీసర్ కాలానుగతంగా సవరించిన మరియు ఆమోదానికి లోబడి ప్రభుత్వ నియమాల ప్రకారం ఆఫీసర్ మరియు అతని/ఆమె డిపెండెంట్ కుటుంబ సభ్యుల కొరకు L.T.C., మెడికల్ సదుపాయాలు, పిల్లల విద్యా అలవెన్సు, ప్రొఫెషనల్ అప్‌డేట్ అలవెన్సు మరియు పెర్ఫార్మెన్స్ రిలేటెడ్ ఇన్సెంటివ్ స్కీమ్ (PRIS) వంటి ఇతర ప్రయోజనాలు కూడా వినియోగించుకొనవచ్చును. DAE యొక్క అన్ని యూనిట్లలోని సైంటిఫిక్ ఆఫీసర్లకు వృత్తిపర అభివృద్ధి మరియు ఉన్నత స్థాయి వరకు ఆకర్షణీయ కెరీర్ పురోగతి కోసం తగినన్ని అవకాశాలు ఉంటాయి.

విద్యావకాశాలు: ట్రైనింగ్ ప్రోగ్రామ్ విజయవంతంగా పూర్తిచేసిన ఇంజినీరింగ్ డిసిప్లిన్స్‌లోని ట్రైనీ సైంటిఫిక్ ఆఫీసర్లు మరియు వారి పని తీరు కనీస అర్హత ప్రమాణాలను నెరవేర్చినపుడు, హోమీభాభా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ (HBNI), డీమ్డ్ యూనివర్శిటిలో M.Tech కొరకు నమోదు చేసుకొనుటకు అనుమతించబడతారు. M.Tech చదువుటకు ఆసక్తి లేనివారు లేదా సైంటిఫిక్ డిసిప్లిన్స్‌కు చెందినవారు, ట్రైనింగ్ ప్రోగ్రామ్‌లో వారి పనితీరు కనీస అర్హత ప్రమాణాలను నెరవేర్చినపుడు, HBNI లో పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లొమాకు అర్హులవుతారు. DAE యొక్క సైంటిఫిక్ ఆఫీసర్లకు వారి విద్యా పనితీరు నిర్దిష్ట స్థాయికి మించినప్పుడు తమ ప్రొఫెషనల్ కెరీర్ కాలంలో HBNI అధీనంలో Ph.D చేయుటకు కూడా అవకాశం కల్పించబడుతుంది.

ఓరియంటేషన్ కోర్స్ ఫర్ ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ అండ్ సైన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ (OCES)-2026 (స్కీమ్-I): ఇది ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్ మరియు సైన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్స్ కొరకు ఒక-సంవత్సర ట్రైనింగ్ ప్రోగ్రామ్. ట్రైనింగ్ ప్రోగ్రామ్ BARC, ముంబయి/అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ ఫర్ ఎక్స్‌ప్లొరేషన్ అండ్ రిసెర్చ్, హైదరాబాద్ వద్ద గల BARC ట్రైనింగ్ స్కూల్స్‌లో నిర్వహించబడుతుంది. ట్రైనీ సైంటిఫిక్ ఆఫీసర్స్ (TSOలు)కు నెలకు రూ. 74,000/- స్టైపెండ్ మరియు ట్రైనింగ్ కాలంలో వన్-టైమ్ బుక్ అలవెన్స్ రూ. 30,000/- చెల్లించబడుతుంది.

DAE గ్రాడ్యుయేట్ ఫెలోషిప్ స్కీమ్ (DGFS)-2026 (స్కీమ్-II): ఈ స్కీమ్ క్రింద, BARC ట్రైనింగ్ స్కూల్స్ ప్రోగ్రామ్ కొరకు ఎంపిక ఇంటర్వ్యూలో అత్యుత్తమ ప్రదర్శన కనబరచిన మరియు ఎంపిక చేసిన స్పెషలైజేషన్లతో DGFS ఇన్‌స్టిట్యూట్స్ (IIT బాంబే/IIT మద్రాస్) వద్ద 2026లో M.Tech అడ్మిషన్ స్వతంత్రంగా పొందిన ఇంజినీరింగ్ గ్రాడ్యుయేట్స్‌కు రెండు - సంవత్సరాల DAE గ్రాడ్యుయేట్ ఫెలోషిప్ ఇవ్వబడుతుంది. DGFS ఫెలోస్‌కు M.Tech సమయంలో వారి ట్యూషన్ ఫీజు భర్తీచేబడుతుంది మరియు అదనంగా, నెలకు రూ. 74,000/- స్టైపెండ్, రెండు సంవత్సరాల కొరకు కాంటింజెన్సీ గ్రాంట్ రూ. 60,000/- (సంవత్సరానికి రూ. 30,000/-) మరియు M.Tech ప్రాజెక్ట్ పూర్తి చేయుట కొరకు అవసరమని భావించిన ఎక్విప్‌మెంట్/కన్జ్యూమబుల్స్ కొనుగోలు చేయుటకు BRNS ఫాస్ట్‌ట్రాక్ ప్రాజెక్ట్ స్కీమ్ క్రింద రూ. 4,00,000/- మొత్తం వరకు అదనపు ఫండింగ్ ఇవ్వబడుతుంది. M.Tech విజయవంతంగా పూర్తయిన తరువాత, DGFS ఫెలోస్ అదనపు ఇంక్రిమెంట్స్‌తో (నిబంధనలకు లోబడి) సైంటిఫిక్ ఆఫీసర్స్‌గా BARC/IGCARలో చేరుతారు.

ఎంపిక విధానం రెండు స్కీమ్‌ల కొరకు సమానంగా, రెండు దశలలో ఉంటుంది. ప్రారంభ స్క్రీనింగ్ వర్తించే GATE డిసిప్లిన్‌లో GATE-2024/GATE-2025/GATE-2026. స్కోర్ ద్వారా లేదా మార్చి 14 మరియు మార్చి 15, 2026లో నిర్వహించే ఆన్‌లైన్ టెస్ట్‌లో పనితీరు ద్వారా చేయబడుతుంది. ఎంపిక ఇంటర్వ్యూలలో స్క్రీనింగ్ కొరకు కటాఫ్ GATE స్కోర్స్ ఆన్‌లైన్ టెస్ట్ పూర్తయిన తరువాత మాత్రమే నిర్ణయించబడుతుంది. రెండు స్క్రీనింగ్ విధానాలు (అనగా BARC ఆన్‌లైన్ పరీక్ష మరియు GATE) లను వినియోగించుకొనుట ద్వారా ఎంపిక ఇంటర్వ్యూ దశలో స్క్రీన్ అయ్యేందుకు తమ అవకాశాలను పెంచుకోవలసిందిగా అభ్యర్థులు సూచించబడుచున్నారు. రెండవ దశలో స్క్రీన్డ్-ఇన్ అభ్యర్థులు మే-జూన్, 2026 కాలంలో ముంబయి మరియు హైదరాబాద్# వద్ద నిర్వహించబడే ఎంపిక ఇంటర్వ్యూల కొరకు పిలువబడతారు. తుది ఎంపిక మెడికల్ ఫిట్‌నెస్‌కు లోబడి ఎంపిక ఇంటర్వ్యూలో పనితీరు ఆధారంగా మాత్రమే ఉంటుంది.
జియాలజీ మరియు జియోఫిజిక్స్ కొరకు మాత్రమే

అర్హత గల డిగ్రీలు ఏవి?
దరఖాస్తు చేయు విధానం

అర్హత గల డిగ్రీలో సంబంధిత యూనివర్సిటీ ఆర్డినెన్స్ ప్రకారం కనీసం 60% మొత్తం (లేదా 10.0 స్కేల్ పై కనీసం 6.0 CGPA లేదా తత్సమానం) ఆవశ్యక అర్హత. సైన్స్ పోస్ట్ గ్రాడ్యుయేట్లు తాము అర్హత సాధించేందుకు B.Scలో కనీసం 60% మొత్తం సాధించవలెను. అర్హత గల డిసిప్లిన్స్ మరియు డిగ్రీలు దిగువ తెలుపబడినవి.

ఇంజినీరింగ్ డిసిప్లిన్స్* కోసం: మెకానికల్, కెమికల్, మెటలర్జికల్/మెటీరియల్స్, సివిల్, ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్, కంప్యూటర్ సైన్స్/కంప్యూటర్ ఇంజినీరింగ్/కంప్యూటర్ సైన్స్ & ఇంజినీరింగ్‌లో B.E/B.Tech/B.Sc (Engg)/5-సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ M.Tech

సైన్స్ డిసిప్లిన్స్ కోసం*:
(a) ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయోసైన్సెస్‌లో M.Sc.
(b) జియాలజీ, అప్లైడ్ జియాలజీలో M.Sc./తత్సమాన M.Tech
(c) ఇంజినీరింగ్ ఫిజిక్స్‌లో B.E/B.Tech
(d) జియోఫిజిక్స్‌లో M.Sc.

*OCES/DGFS-2026 ప్రోగ్రామ్ కోసం అర్హత ఏదేని సంబంధిత స్పెషలైజేషన్‌తో పాటు అర్హత గల డిగ్రీ పేరులో కోర్ డిగ్రీ పేరు కలిగి ఉన్న అభ్యర్థులకు వర్తిస్తుంది. OCES/DGFS-2026 కోసం ఇన్ఫర్మేషన్ బ్రోచర్‌లో ఇచ్చిన విధంగా OCES/DGFS ప్రోగ్రామ్ కోసం అర్హత లేని డిగ్రీల పేర్లను కూడా రిఫర్ చేయండి. దరఖాస్తుదార్లు వివిధ డిసిప్లిన్స్ కోసం అర్హత గల క్వాలిఫైయింగ్ డిగ్రీ జాబితా కోసం అన్‌లైన్ దరఖాస్తు పోర్టల్ (https://www.barcocesexam.in)లో లభించే ఇన్ఫర్మేషన్ బ్రోచర్‌ను రిఫర్ చేయవలెను.

ऑनलाइन आवेदन करने हेतु, आवेदक वेबसाइट https://www.barcocesexam.in देखें और उसमें उल्लिखित निर्देशों का पालन करें।
ఆన్‌లైన్ దరఖాస్తు చేసేందుకు, దరఖాస్తుదార్లు వెబ్‌సైట్ https://www.barcocesexam.in దర్శించి, అందులో తెలిపిన సూచనలను అనుసరించవలెను.
ప్రస్తుత నియామకం కోసం అర్హతా నిబంధనలతో సహా అదనపు వివరమైన సమాచారం కూడా వెబ్‌సైట్‌లో ఉంటుంది.
లింగ సమానత్వాన్ని ప్రతిబింబించే విధంగా శ్రామిక శక్తిని చేర్చుకునేందుకు DAE ప్రయత్నిస్తోంది. అందువలన దరఖాస్తు చేసేందుకు మహిళా అభ్యర్థులు ప్రోత్సహించబడుతున్నారు.

ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభం : 22 డిసెంబర్, 2025**
ఆన్‌లైన్ దరఖాస్తు పోర్టల్: https://www.barcocesexam.in
ఆన్‌లైన్ దరఖాస్తు నమోదు చేసుకునేందుకు అఖరి తేది: 21 जनवरी జనవరి, 2026**

వ్యవహరించే అధికారి : OCES/DGFS-2026 నియామకానికి సంబంధించిన అన్ని విషయాలలో, BARC, ముంబాయిలోని సమర్థ ప్రాధికారిచే తీసుకోబడిన నిర్ణయం తుదిగా ఉంటుంది మరియు దరఖాస్తుదార్లు దానికి కట్టుబడి ఉండవలెను మరియు వారు పూర్తిగా నిర్ణయానికి బద్ధులై ఉండవలెను. విషయాన్ని విన్నవించే సమయంలో దరఖాస్తుదార్లు నేరుగా న్యాయస్థానాలను ఆశ్రయించరాదు మరియు BARCలోని సమర్థ ప్రాధికారిచే నిర్ణయం వెలువడే వరకు వేచి ఉండవలెను. OCES/DGFS-2026 నియామక ప్రోగ్రామ్‌కి సంబంధించి ఏవేని క్లెయిమ్‌లు లేదా వివాదాలు తలెత్తితే, అట్టి ప్రొసీడింగ్స్, దావా, చర్య లేదా దానికి సంబంధించిన వాటిలో ఏర్పడిన ప్రొసీడింగ్స్ ముంబాయి, ఇండియాలో న్యాయస్థానాల ప్రత్యేక అధికార పరిధికి లోబడి భారత గణతంత్ర చట్టాలకు లోబడి ఉండును/నిర్వహించబడును.
** అన్ని తేదీలు తాత్కాలికం మరియు దరఖాస్తుదారులు అప్‌డేట్స్ కోసం క్రమం తప్పకుండా వెబ్‌సైట్ https://www.barcocesexam.in ను దర్శించవలెను.
CBC 48103/12/0005/2526



సునీత స్పేస్‌వాక్

సునీత సాహసం

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం ఆవల స్పేస్‌వాక్

అద్భుత చిత్రాలను విడుదలచేసిన నాసా వ్యోమగామి డాన్

వాషింగ్టన్: భూమికి వందల కిలోమీటర్ల ఎత్తులో చక్కర్లు కొడుతున్న అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్) లోపల పనిచేయడమే ఎంతో సాహసంతో కూడిన పని. ఇక ఐఎస్ఎస్ ఆవల విధులు నిర్వర్తించడమంటే కత్తిమీద సామే. అలాంటి పనిని అలవోకగా చేసి భారతీయ మూలాలున్న మహిళా వ్యోమగామి సునీతా విలియమ్స్ అందర్నీ ఆశ్చర్యంలో ముంచెత్తారు. ఐఎస్ఎస్‌కు ప్రాణాధారాలైన సువిశాల సౌర ఫలకలకు ఏమాత్రం నష్టం వాటిల్లకుండా ఒడుపుగా వాటి సమీపంలో పనిచేస్తున్న సునీత ఫొటోలను తాజాగా అమెరికా నేషనల్ ఏరోనాటిక్స్ అండ్ స్పేస్ అడ్మినిస్ట్రేషన్(నాసా) వ్యోమగామి డాన్ పెటిట్ విడుదలచేశారు. దీంతో వ్యోమగాములు ఎంతటి విపత్కర, అననుకూల పరిస్థితుల్లో అంతెత్తులో పనిచేస్తారనేది సాధారణ ప్రజానీకానికి సైతం మరోసారి అవగతమైంది. ఈ ఏడాది జనవరిలో ఐఎస్ఎస్‌లో పనిచేసినప్పటి ఫొటోలను పెటిట్ తాజాగా తన సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో పోస్ట్‌చేశారు. '' అంతరిక్షంలో అణుమాత్రమైనా తప్పు జరక్కుండా ఎలా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందో ఈ ఫొటోలను చూస్తే తెలుస్తుంది'' అని పెటిట్ రాసుకొచ్చారు. ఐఎస్ఎస్ ఇంధన అవసరాలు తీర్చే ఒక్కో సౌర ఫలకం 35 మీటర్ల పొడవు, 12 మీటర్ల వెడల్పులో ఉంటుంది. మొత్తంగా 2,500 చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఒక్కో సోలార్ ప్యానెల్‌ను ఏర్పాటుచేశారు. మొత్తం సౌరఫలకాల్లో 2,62,400 సోలార్ సెల్స్ ఉన్నాయి. నిరాటంకంగా సూర్యకిరణాల నుంచి వేడిమిని సంగ్రహిస్తూ ఇవి 120 కిలోవాట్ల విద్యుత్‌ను ఉత్పత్తిచేస్తాయి. ఐఎస్ఎస్‌లో కీలక మాడ్యూల్స్ అన్నింటి విద్యుత్ అవసరాలను ఈ సోలార్ ప్యానెళ్లే తీరుస్తున్నాయి. శాస్త్రీయ పరిశోధనలకు కావాల్సిన అదనపు విద్యుత్‌నూ ఇవే సరఫరా చేస్తాయి. ఇటీవల అదనపు సెల్స్‌ను అమర్చి మొత్తం సామర్థ్యాన్ని 30 శాతం పెంచారు. దీంతో మరో దశాబ్దకాలంపాటు శాస్త్రీయ శోధనకు కావాల్సిన శక్తి అవసరాలు తీరినట్లేనని శాస్త్రవేత్తలు ప్రకటించారు.

అనుకోని స్పేస్‌వాక్

సునీత బృందం తిరిగిరావాల్సిన వ్యోమనౌకలో సాంకేతిక సమస్యలు తలెత్తడంతో వాళ్లు ఐఎస్ఎస్‌లోనే ఉండిపోవాల్సి వచ్చింది. దీంతో ఆమె అదనపు బాధ్యతలను నెత్తినేసుకున్నారు. ఇతర వ్యోమగాముల శాస్త్రపరిశోధనలో పాలుపంచుకుంటూనే ఆవలి వైపు మరమ్మతుల బాధ్యతలనూ సునీత సక్రమంగా నిర్వర్తించారు. అందులో భాగంగా సునీత ఈ అనుకోని స్పేస్‌వాక్ చేయాల్సి వచ్చిందని వ్యోమగామి పెటిట్ వెల్లడించారు. జనవరి 30వ తేదీన సునీత 9వ సారి స్పేస్‌వాక్ చేయగా అప్పుడు తాను తీసిన ఫొటోలనే పెటిట్ బహిర్గతంచేశారు. బోయింగ్ వారి ప్రతిష్టాత్మక స్టార్‌లింక్ వ్యోమనౌకను పరీక్షించే ప్రయోగంలో భాగంగా అందులో బుచ్ విల్మోర్‌తో కలిసి 2024 జూన్ ఐదో తేదీన సునీత ఐఎస్ఎస్‌కు పయనమయ్యారు. కేవలం 8 రోజుల్లో వీళ్లు భూమి మీదకు తిరిగి రావాల్సి ఉంది. కానీ తర్వాత స్టార్‌లింక్‌లో థ్రస్ట్ వైఫల్యం, హీలియం లీకేజీలతో సునీత భూమి మీదకు తిరిగి ప్రయాణం అస్సలు సాధ్యపడలేదు. దీంతో ఏకంగా 9 నెలలపాటు అక్కడే ఉండిపోయారు. ఎట్టకేలకు 2025 మార్చి 18వ తేదీన సునీత విజయవంతంగా భూమి మీదకు తిరిగొచ్చారు.

ముంచనున్న మంచు!

ఫక్తు ఎడారి దేశమైన సౌదీ అరేబియాలో మంచు తుఫాన్. ఎవరూ ఊహించని ఈ పరిణామం ఇప్పుడు గుబులు రేపుతోంది. అంతర్జాతీయంగా పర్యావరణవేత్తల్లో ఇది పెద్ద చర్చకే దారితీసింది. భూ వాతావరణ వ్యవస్థలోనే అవాంఛనీయమైన మౌలిక మార్పులు భారీ స్థాయిలో చోటు చేసుకుంటున్నాయని చెప్పేందుకు ఇది ప్రబల సాక్ష్యమని వారు బల్లగుద్ది మరీ చెబుతున్నారు. దీని నుంచి ముఖ్యంగా భారత్ నేర్చుకోవాల్సిన పాఠాలు చాలా ఉన్నాయని స్పష్టం చేస్తున్నారు...

సౌదీ మంచు తుఫాన్ మనకు ముందస్తు హెచ్చరిక

పాఠాలు నేర్వకుంటే ముప్పేనంటున్న పర్యావరణవేత్తలు

సౌదీ అరేబియాలోని ఉత్తరాది ప్రాంతాలు తాజాగా మంచులో తడిసి ముద్దయిపోయాయి. ముఖ్యంగా టాబుక్, దాని సమీప పర్వత ప్రాంతాలు పూర్తిగా మంచు దుప్పటి కప్పుకున్నాయి. పగటి ఉష్ణోగ్రతలు ఎన్నడూ లేనంతగా పడిపోయాయి. ప్రపంచమంతటికీ ఆశ్చర్యం కలిగించేలా అచ్చం శీతల దేశాల్లో మాదిరి పరిస్థితులు నెలకొన్నాయి. మంచుమయంగా మారిన సౌదీ ఎడారుల ఫొటోలు, వీడియోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పర్యావరణ మార్పులు ఇంకెంతమాత్రమూ సుదూర, లేదా కాల్పనిక ముప్పు కాదని, అన్ని దేశాలనూ తీవ్రంగా పట్టి పీడించబోతున్న పెను సమస్య అనీ ఈ పరిణామం స్పష్టంగా చాటింది.

విపరీత పరిస్థితులు

వాతావరణ మార్పులు అనగానే కేవలం ఎండ ప్రచండంగా మండిపోయే రోజుల సంఖ్య పెరుగుతుందని చాలామంది భావిస్తారు. వాస్తవానికి చాలాసార్లు అందుకు విరుద్ధంగా జరుగుతుందని సైంటిస్టుల మాట. భూమి వేడెక్కిన కొద్దీ వాతావరణం మరింత తేమను, శక్తిని సంగ్రహిస్తుంది. వాటి దెబ్బకు చిరకాలం స్థిరంగా కొనసాగుతూ వస్తున్న వాతావరణ ధోరణులు కాస్తా గాడి తప్పుతాయి. ఫలితంగా ఇలా అప్పుడే ప్రచండంగా ఎండ, కొద్దికాలానికే విపరీతమైన కుండపోత వానలు, ఆ వెంటనే వణికించే చలి, ఊహించని ప్రాంతాల్లో హిమపాతం... భారత్ తో సహా ప్రపంచవ్యాప్తంగా కొన్నేళ్లుగా ఈ ధోరణులు పెరిగిపోతున్నాయి.

మనకు వార్నింగ్ బెల్స్

సౌదీ మంచు తుఫాన్ ఉదంతం నుంచి భారత్ తక్షణం నేర్వాల్సిన పాఠాలు ఉన్నాయి. ఎందుకంటే పర్యావరణ మార్పుల తాలూకు దుష్ప్రభావం కొన్నేళ్లు మన దేశంపై తీవ్రంగానే ప్రభావం చూపుతూ వస్తోంది. ఈ ఏడాది దేశవ్యాప్తంగా కనిపించిన విపరీత వాతావరణ ధోరణులే ఇందుకు రుజువు. తొలుత ఉత్తర, మధ్య భారతంలో రికార్డు స్థాయి ఎండలు కాచాయి. ఆ వెంటనే ఉత్తరాఖండ్ మొదలుకుని హిమాచల్ ప్రదేశ్, సిక్కిం దాకా క్లౌడ్ బరస్ట్ విలయమే సృష్టించింది. చాలా రాష్ట్రాల్లో వర్షాకాలం ఆలస్యంగా వస్తే కొన్నింటిలో విపరీతమైన వరదలు అపార నష్టం కలుగజేశాయి. ఇవేవీ యాదృచ్ఛిక ఘటనలు కాదు. వాతావరణ వ్యవస్థ తీవ్ర ఒత్తిడిలో ఉండనేందుకు స్పష్టమైన సంకేతాలు.

తక్షణం మేల్కొనాలి

ప్రభుత్వాలు ఇప్పటికీ మేల్కొనకపోతే భారత్‌లో పర్యావరణ వ్యవస్థే పూర్తిగా కుప్పకూలే ప్రమాదం పొంచి ఉంది. ఎందుకంటే సాగు సీజన్లు, నీటి యాజమాన్యం, పట్టణ ప్రణాళికలు మొదలుకుని విద్యుత్ డిమాండ్ దాకా అన్నింటికీ సజావైన వాతావరణ వ్యవస్థే మూలం. అదే దెబ్బ తింటే పంటల వైఫల్యం మొదలుకుని అన్నీ వినాశకర పరిణామాలే తలెత్తుతాయి. దేశవ్యాప్తంగా కాలుష్యాన్ని కట్టడి చేసే చర్యలను చిత్తశుద్ధితో అమలు చేయడం అత్యవసరం. అలాగే వాతావరణానికి తగ్గట్టుగా సాగు పద్ధతులు, ధోరణులను కూడా మార్చుకుంటూ పోవడం ప్రస్తుత అవసరం. లేదంటే పరిస్థితి చూస్తుండగానే చేయి దాటిపోతుంది. అప్పుడు ఎన్ని ప్రయత్నాలు చేసినా చేతులు కాలాక ఆకులు పట్టుకోవడమే అవుతుంది.



బుధవారం సౌదీ ఎడారిలో మంచు

- సాక్షి, నేషనల్ డెస్క్

ఆరావళికి రక్షణ

మైనింగ్ లీజులపై కేంద్రం నిషేధం

న్యూఢిల్లీ: ఆరావళి పర్వత పంక్తుల పరిరక్షణ దిశగా ఎట్టకేలకు కేంద్రం పలు చర్యలు ప్రకటించింది. వాటి పరిధిలో కొత్తగా మైనింగ్ లైసెన్సులు జారీ చేయొద్దని సంబంధిత రాష్ట్రాలను కేంద్ర పర్యావరణ, అటవీ శాఖ ఆదేశించింది. ఈ నిషేధ ఉత్తర్వులు మొత్తం ఆరావళీ శ్రేణుల ప్రాంతం అంతటికీ వర్తిస్తాయని స్పష్టం చేసింది. ఆరావళి పర్వతాల పరిధిలో మైనింగ్‌పై నిషేధం విధించాల్సిన అదనపు ప్రాంతాలు, జిల్లాను తక్షణం గుర్తించాల్సిందిగా ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ ఫారెస్ట్రీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్‌కు ఆదేశాలు జారీచేసింది. ఆరావళి పర్వతాల పరిరక్షణే కేంద్రం లక్ష్యమని పర్యావరణ శాఖ ఉన్నతోద్యోగి వివరించారు. 'ఇందుకోసం అక్కడ ప్రస్తుతం కొనసాగుతున్న మైనింగ్ కార్యకలాపాలను కూడా నిశితంగా పరిశీలిస్తాం. మరింతగా క్రమబద్ధీకరిస్తాం' అని పేర్కొన్నారు. గుజరాత్ నుంచి ఢిల్లీ దాకా 650 కి. మీ. పై చిలుకు విస్తరించిన ఆరావళి పర్వతాల మనుగడ విచ్చలవిడి మైనింగ్, రియాల్టీ కార్యకలాపాల దెబ్బకు ప్రమాదంలో పడటం తెలిసిందే. దానికితోడు పరిసర ప్రాంతాల కంటే 100 మీటర్ల కన్నా ఎత్తున్న ప్రాంతాలనే గుట్టలుగా పరిగణించాలన్న సుప్రీంకోర్టు ఇటీవలి తీర్పు ఆరావళి శ్రేణుల పాలిట మృత్యు ఘంటికేనని పర్యావరణవేత్తలు ఆందోళన వెలిబుచ్చారు.

ఊపిరిపై పన్నేంటి?

ఎయిర్ ప్యూరిఫయర్ విలాసం కాదు.. ప్రాణావసరం

18 శాతం పన్నుపై తీవ్ర అసహనం ● నిప్పులు చెరిగిన ఢిల్లీ హైకోర్టు కేంద్రం, జీఎస్‌టీ కౌన్సిల్‌కు అక్షింతలు

సాక్షి, న్యూఢిల్లీ: దేశ రాజధానిలో గాలి పీల్చడమే గండంగా మారిన వేళ.. ఢిల్లీ హైకోర్టు కేంద్ర ప్రభుత్వంపై, జీఎస్‌టీ కౌన్సిల్‌పై నిప్పులు చెరిగింది. గాలి నాణ్యత 'అత్యంత ప్రమాదకర' స్థాయికి పడిపోయి జనం విలవిల్లాడిపోతుంటే, ప్రాణాలను కాపాడే 'ఎయిర్ ప్యూరిఫయర్ల'పై 18 శాతం పన్ను వసూలు చేయడంపై ధర్మాసనం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. బుధవారం జరిగిన విచారణలో చీఫ్ జస్టిస్ దేవేంద్ర కుమార్ ఉపాధ్యాయ, జస్టిస్ తుషార్ రావు గెడెలతో కూడిన ధర్మాసనం తీవ్ర వ్యాఖ్యలు చేసింది. 'ఒక మనిషి రోజుకు సగటున 21 వేల సార్లు శ్వాసిస్తాడు. ఈ విషతుల్యమైన గాలిని ఇన్ని సార్లు పీల్చడం వల్ల ఊపిరితిత్తులు ఏమవుతాయో ఆలోచించారా? అది మన అదుపులో లేని అనివార్య ప్రక్రియ'.. అని కోర్టు ఆవేదన వ్యక్తం చేసింది. 'ప్రజలకు స్వచ్ఛమైన గాలిని అందించడంలో అధికారులు విఫలమయ్యారు. కనీసం తాత్కాలికంగానైనా.. వారం లేదా నెల రోజులు ప్యూరిఫైయర్లపై పన్ను మినహాయింపు ఇవ్వలేరా? ఇదొక అత్యవసర పరిస్థితి అని గుర్తించండి'.. అని ఆదేశించింది. న్యాయవాది కపిల్ మదన్ దాఖలు చేసిన పిటిషన్ ప్రకారం.. ఎయిర్ ప్యూరిఫయర్లు విలాసవంతమైన వస్తువులు కావు, అవి ప్రాణరక్షక పరికరాలు. ప్రస్తుతం వైద్య పరికరాలపై కేవలం 5 శాతం జీఎస్‌టీ ఉండగా, ఎయిర్ ప్యూరిఫయర్లపై మాత్రం 18 శాతం వసూలు చేస్తున్నారు. భారీ పన్నుల వల్ల సామాన్యులు వీటిని కొనుగోలు చేయలేకపోతున్నారని పిటిషనర్ పేర్కొన్నారు. వీటిని కూడా వైద్య పరికరాల జాబితాలో చేర్చి పన్ను తగ్గించాలని కోరారు.

వీడియో కాన్ఫరెన్స్‌లోనైనా భేటీ అవ్వండి!

జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేయడానికి సమయం పడుతుందని కేంద్రం చెప్పగా, కోర్టు దాన్ని తోసిపుచ్చింది. 'పరిస్థితి తీవ్రతను బట్టి భౌతికంగా వీలు కాకపోతే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అయినా వెంటనే సమావేశమై పన్ను తగ్గింపుపై నిర్ణయం తీసుకోండి'.. అని స్పష్టం చేసింది. ఈ అంశంపై కేంద్రం తన నిర్ణయాన్ని తెలియజేయడానికి డిసెంబర్ 26వ తేదీకి శుక్రవారం కోర్టు తదుపరి విచారణ చేపట్టనుంది.

ఢిల్లీ మెట్రో ఫేజ్ 5ఏ విస్తరణకు కేబినెట్ ఓకే

రూ.12 వేల కోట్ల ఖర్చు

సాక్షి, న్యూఢిల్లీ: ఢిల్లీ రోడ్లపై వ్యక్తిగత వాహనాల రద్దీని తగ్గించి వాయుకాలుష్యాన్ని కట్టడిచేసే చర్యల్లో భాగంగా ప్రజారవాణా వ్యవస్థ అయిన ఢిల్లీ మెట్రోను విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా బుధవారం ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర మంత్రి వర్గ సమావేశంలో ఢిల్లీ మెట్రో రైలు ఫేజ్–5ఏ విస్తరణకు ఆమోదం తెలిపింది. ఐదో దశలో మొత్తం రూ.12,015 కోట్లతో 13 స్టేషన్లను నిర్మించనున్నారు. 16 కిలోమీటర్ల మేర వీటి నిర్మాణం చేపట్టనున్నారు. ఐదో విస్తరణ పూర్తయితే ఢిల్లీ మెట్రో నెట్‌వర్క్ పరిధి ఏకంగా 400 కిలోమీటర్లకు చేరుకోనుంది. ఫేజ్5ఏను మూడేళ్లలో పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఫేజ్5–ఏలో 10 భూగర్భ, 3 ఎలివేటెడ్ మెట్రోస్టేషన్లను నిర్మించనున్నారు. కేంద్ర మంత్రి వర్గ సమావేశం నిర్ణయాలను ఢిల్లీలోని 'నేషనల్ మీడియా సెంటర్'లో కేంద్ర రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ వెల్లడించారు. '3 కారిడార్లలో ఆర్కే ఆశ్రమ్ మార్గ్ నుంచి ఇంద్రప్రస్థ వరకు రూ.9,570 కోట్లతో 9.9 కిలోమీటర్లు, ఏరో సిటీ నుంచి ఎయిర్‌పోర్ట్ టెర్మినల్1 వరకు రూ.1,419 కోట్లతో 2.3 కి.మీ.లు, తుగ్లాకాబాద్ నుంచి కాళింది కుంజ్ వరకు రూ.1,024 కోట్లతో 3.9 కి.మీ.ల మేర మెట్రో నెట్‌వర్క్‌ను ఏర్పాటుచేయనున్నారు.

బుధవారం ముంబైలో మీడియా సమావేశంలో ఉద్ధవ్, రాజ్‌ఠాక్రే

చేతులు కలిపిన ఠాక్రే సోదరులు

ముంబై ఎన్నికల్లో కలిసి పోటీ చేయాలని నిర్ణయం

ముంబై: మహారాష్ట్రలో శివసేన(ఉద్ధవ్) అధినేత ఉద్ధవ్ ఠాక్రే, మహారాష్ట్ర నవ నిర్మాణ సేన(ఎంఎన్ఎస్) అధ్యక్షుడు రాజ్ ఠాక్రే 20 ఏళ్ల తర్వాత చేతులు కలిపారు. జనవరి 15న జరిగే బృహన్ ముంబై మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కలిసికట్టుగా పోటీ చేయాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు రెండు పార్టీల మధ్య పొత్తు కుదిరింది. అధికార మహాయుతిని ఢీకొట్టాలంటే కూటమిగా మారడమే శరణ్యమని భావించినట్లు తెలుస్తోంది. ఠాక్రే సోదరులు బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. తాము మళ్లీ కలవడం మహారాష్ట్ర పట్ల బాధ్యత నెరవేర్చడమేనని అన్నారు. ముంబై మేయర్ మరాఠీ వ్యక్తి మాత్రమే కావాలని రాజ్ చెప్పారు. మరాఠీ ఆత్మగౌరవ పరిరక్షణ కోసం పోరాడుతామని సంకేతాలిచ్చారు. ముంబై ఎన్నికల్లో తాము విజయం సాధించడం తథ్యమని ధీమా వ్యక్తంచేశారు. ఉమ్మడి శివసేన పార్టీ 25 ఏళ్లపాటు ముంబై మున్సిపల్ కార్పొరేషన్‌లో అధికారం చెలాయించింది. నాసిక్, ముంబైతోపాటు ఇతర మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సీట్ల పంపకంపై త్వరలోనే నిర్ణయానికి వస్తామని ఉద్ధవ్ ఠాక్రే ప్రకటించారు. శివసేన(ఉద్ధవ్), ఎంఎన్ఎస్ కూటమిపై అధికార మహాయుతి నేతలు వ్యంగ్యాస్త్రాలు విసిరారు. ఉనికి చాటుకోవడం కోసమే ఠాక్రే సోదరులు ఆరాటపడుతున్నారని విమర్శించారు.

30 మంది భారతీయుల అరెస్టు

అమెరికాలో అక్రమంగా నివసిస్తున్నట్లు గుర్తింపు

న్యూయార్క్: అమెరికాలో చట్టవిరుద్ధంగా నివసిస్తున్న విదేశీయులపై నిఘా నానాటికీ తీవ్రమవుతోంది. కాలిఫోర్నియాలో 49 మందిని యూఎస్ బోర్డర్ పెట్రోలింగ్ ఏజెంట్లు అరెస్టు చేశారు. వీరిలో 30 మంది భారతీయులు ఉన్నట్లు యూఎస్ కస్టమ్స్, బోర్డర్ ప్రొటెక్షన్(సీబీపీ) ఒక ప్రకటనలో వెల్లడించింది. అలాగే ఇద్దరు ఎల్‌సాల్వెడార్ పౌరులతోపాటు చైనా, హైతీ, హోండూరస్, మెక్సికో, రష్యా, సోమాలియా, టర్కీ, ఉక్రెయిన్ పౌరులు ఉన్నట్లు స్పష్టంచేసింది. వాణిజ్య డ్రైవింగ్ లైసెన్స్‌లతో సెమీ ట్రక్కులు నడపడంతోపాటు అక్రమంగా ఉంటున్నట్లు గుర్తించి, అరెస్టు చేసినట్లు పేర్కొంది. కాలిఫోర్నియాలోని ఎల్‌సెంట్రో సెక్టార్‌లో ఇమ్మిగ్రేషన్ చెక్ పాయింట్ల వద్ద తనిఖీలతోపాటు ఇతర సంస్థలతో కలిసి నిర్వహించిన జాయింట్ ఆపరేషన్లలో వీరంతా పట్టుబడినట్లు తెలియజేసింది. తొలుత నవంబర్ 23 నుంచి డిసెంబర్ 12 దాకా చేపట్టిన తనిఖీల్లో 42 మంది దొరికిపోయారు. అనంతరం డిసెంబర్ 10, 11న అంటారియో, కాలిఫోర్నియాలో 'హైవే సెంటినల్' పేరిట నిర్వహించిన ప్రత్యేక ఆపరేషన్‌లో మరో ఏడుగురు అరెస్టయ్యారు. దీంతో అరెస్టయిన అక్రమ వలసదారుల సంఖ్య 49కి చేరుకుంది. యూఎస్ ఇమ్మిగ్రేషన్, కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌కు చెందిన హోంల్యాండ్ సెక్యూరిటీ దర్యాప్తులో భాగంగా ఈ తనిఖీలు జరిగాయి. అమెరికాలో ఇటీవల రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. అక్రమ వలసదారులు సరైన లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతుండడంతో ప్రమాదాలు జరుగుతున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. వారిని కట్టడి చేయడానికే ప్రత్యేక ఆపరేషన్ నిర్వహించింది. కమర్షియల్ లైసెన్స్ కలిగిన ఉన్నవారికి సెమీ ట్రక్కులు నడపడానికి అనుమతి లేదు. ఇమ్మిగ్రేషన్ చట్టాల ఉల్లంఘనలు అడ్డుకోవడం రహదారులపై ప్రయాణికుల భద్రతను మెరుగుపర్చడం, వాణిజ్య రవాణా రంగంలో నియంత్రణ ప్రమాణాలు పటిష్టంగా పాటించడం ఈ తనిఖీల ప్రధాన ఉద్దేశమని అమెరికా అధికారులు స్పష్టం చేశారు. పలువురు భారతీయులు అమెరికాలోకి చట్టవిరుద్ధంగా ప్రవేశించి, రోడ్డు ప్రమాదాలకు కారకులైన ఉదంతాలు ఇటీవల చోటుచేసుకున్నాయి.

బెత్లెహాంలో మతాధికారికి స్వాగతం పలుకుతున్న భక్తులు

రెండేళ్ల తర్వాత బెత్లెహాంకు క్రిస్మస్ శోభ

జెరూసలెం: ఏసుక్రీస్తు జన్మించిన పవిత్ర బెత్లెహాం రెండేళ్ల అనంతరం క్రిస్మస్ శోభతో మెరిసిపోతోంది. వేలాది విశ్వాసులు ఈ పవిత్ర చరిత్ర నగరానికి బారులు తీరుతున్నారు. గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం నేపథ్యంలో రెండేళ్లుగా ఇక్కడ క్రిస్మస్ సంబరాలు పెద్దగా జరగకపోవడం తెలిసిందే. తాత్కాలిక కాల్పుల విరమణతో ప్రస్తుతానికి కాస్త ప్రశాంత పరిస్థితులు నెలకొనడంతో ఈ క్రిస్మస్ కు బెత్లెహాం భారీ స్థాయిలో ముస్తాబవుతోంది. చారిత్రక మాంగర్ స్క్వేర్ లో సుదూరాలకు కూడా కనిపించేంతటి భారీ క్రిస్మస్ ట్రీ అందరినీ అలరిస్తోంది. కార్డినల్ పియర్ బటిస్టా పిజాబెల్లా సంబరాలను లాంఛనంగా ప్రారంభించారు. విశ్వాసులు సంప్రదాయం మేరకు ఆడుతూ పాడుతూ నృత్యగానాలు చేస్తూ జెరూసలెం నుంచి ప్రదర్శనగా బెత్లెహాం చేరుకున్నారు. అయితే ఈసారి విదేశీయులు మాత్రం అతి తక్కువగా కనిపించారు. క్రిస్మస్ సీజన్లో మామూలుగా జరిగే వ్యాపారం లేక ఈసారి స్థానిక ముస్లింల దుకాణాలు దిగాలుపడి కనిపిస్తున్నాయి. బెత్లెహాంకు పర్యాటకమే ప్రధాన ఆదాయ వనరు. యుద్ధం దెబ్బకు రెండేళ్లుగా అది దాదాపుగా నిండుకుంది. యుద్ధ విరామం నేపథ్యంలో ఇప్పుడిప్పుడే ఈ ప్రాంతం మళ్లీ కాస్త కళకళలాడుతోందని స్థానికులు అంటున్నారు. వెస్ట్ బ్యాంక్ లోని 30 లక్షల జనాభాలో క్రైస్తవులు 2 శాతం ఉండరు.

బెంగాల్‌లో మిన్నంటిన నిరసనలు

బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడుల పట్ల ఆగ్రహం

కోల్‌కతా: బంగ్లాదేశ్‌లో హిందూ కార్మికుడి హత్యతోపాటు మైనార్టీలపై జరుగుతున్న దాడుల పట్ల పశ్చిమ బెంగాల్‌లో హిందూ సంఘాల సభ్యులు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. భారత్, సరిహద్దులోని ఓడరేవుల వద్ద బుధవారం నిరసన ప్రదర్శనలు నిర్వహించారు. బీజేపీ కార్యకర్తలు సైతం పాల్గొన్నారు. నిరసనకారులను అడ్డుకోవడానికి పోలీసులు ప్రయత్నించగా ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఇరువర్గాల మధ్య ఘర్షణ జరిగింది. కోల్‌కతాలో హౌరా బ్రిడ్జి వైపు ర్యాలీగా వస్తున్న జనాన్ని పోలీసులు అడ్డుకున్నారు. బారికేడ్లను పక్కకు నెట్టేసి ముందుకు దూసుకెళ్లడానికి నిరసనకారులు ప్రయత్నించారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలైన హిందువులపై దాడులను తక్షణమే ఆపాలని డిమాండ్ చేస్తూ సనాతన ఐక్య పరిషత్ ఆధ్వర్యంలో 24 పరగణాల జిల్లా, మాల్డా, కూచ్ బెహార్ జిల్లాల్లో నిరసన కార్యక్రమాలు జరిగాయి. ఈ నెల 18న బంగ్లాదేశ్‌లోని మైమెన్‌సింగ్ సిటీలో దీపూ చంద్రదాస్ అనే హిందూ కార్మికుడిని అల్లరిమూకలు కొట్టి చంపిన సంగతి తెలిసిందే. ఈ రాక్షసకాండ పట్ల ఇండియాలో ఆగ్రహావేశాలు వ్యక్తమవుతున్నాయి. దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో హిందూ సంఘాలు ఆందోళన కొనసాగిస్తున్నాయి.

దీపూ కుటుంబ బాధ్యత బంగ్లా ప్రభుత్వానిదే

సీనియర్ సలహాదారు సీఆర్ అబ్రార్ వెల్లడి

ఢాకా: అల్లరిమూక దాడిలో ప్రాణాలు కోల్పోయిన దీపూ చంద్రదాస్ కుటుంబ బాధ్యతను బంగ్లాదేశ్ ప్రభుత్వం స్వీకరిస్తుందని మధ్యంతర ప్రభుత్వ సీనియర్ సలహాదారు సీఆర్ అబ్రార్ చెప్పారు. ఆయన బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. దీపూ చంద్రదాస్ భార్య, పిల్లలు, తల్లిదండ్రుల బాగోగులను ప్రభుత్వం చూస్తుందని హామీ ఇచ్చారు. అమాయకుడిని హత్య చేయడం దారుణమని అన్నారు. ఈ హత్యకు పాల్పడినవారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు. మరోవైపు తమ కుటుంబానికి ప్రభుత్వం న్యాయం చేకూర్చాలని దీపూ చంద్రదాస్ తండ్రి రవి చంద్రదాస్ డిమాండ్ చేశారు. తన కుమారుడిని పొట్టనపెట్టుకున్న ముష్కరులను కఠినంగా శిక్షించాలని అన్నారు.

తప్పుడు సమాచార వ్యాప్తికి భారీ శిక్షలు

బిల్లు ఆమోదించిన దక్షిణ కొరియా

సియోల్: తప్పుడు, కృత్రిమ సమాచార కట్టడికి దక్షిణ కొరియా కొత్త బిల్లు తెచ్చింది. పదేపదే హెచ్చరించినా వాటి వ్యాప్తికి పాల్పడే సంప్రదాయ, ఆన్‌లైన్ వార్తా మాధ్యమాలకు ఇకపై భారీ జరిమానాలు విధించనుంది. అక్కడి చట్టసభ బుధవారం ఈ మేరకు ఒక బిల్లును ఆమోదించింది. దీని ప్రకారం ఆరోపణలు రుజువైతే సదరు మీడియా సంస్థలపై దేశ మీడియా నియంత్రణ సంస్థ ఏకంగా 100 కోట్ల వొన్ (7 లక్షల డాలర్ల) దాకా జరిమానా విధించవచ్చు. తప్పుడు వార్తలకు 50 లక్షల వొన్ల దాకా పరిహారం వసూలు చేయవచ్చు. మీడియా సంస్థలపై ఆరోపణలు కోర్టులో రుజువైతే బాధితులకు జరిగిన నష్టానికి హీనపక్షం ఐదు రెట్ల పరిహారం వసూలు చేయవచ్చు. అయితే ఈ బిల్లు అంతిమంగా మితిమీరిన ప్రభుత్వ సెన్సార్ షిప్ కు దారితీస్తుందన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. డెమొక్రటిక్ పార్టీ ప్రవేశపెట్టిన ఈ బిల్లును వీటో చేయాల్సిందిగా అధ్యక్షుడు లీ జే మ్యూంగ్ కు జర్నలిస్టు, పౌర హక్కుల సంఘాలు విజ్ఞప్తి చేశాయి. ''బిల్లులో వాడిన పదజాలమే చాలా అభ్యంతరకరం. పైగా మీడియాకు ఎలాంటి రక్షణ చర్యలూ పొందుపరచలేదు. ఇలాగైతే ఇకపై ప్రభుత్వ నిర్ణయాలు, అధికారుల అవినీతి తదితరాలపై విమర్శనాత్మకంగా ఒక్క ముక్క కూడా రాసేందుకు వీలుండదు'' అంటూ మండిపడ్డాయి.

కొత్త జట్టు కోసం బీజేపీ జల్లెడ

- కొత్త వర్కింగ్ ప్రెసిడెంట్ నితిన్ నబిన్‌కు తోడుగా పార్టీలో యువరక్తం నింపేందుకు బీజేపీ కసరత్తు
- దేశ వ్యాప్తంగా ఆయా రాష్ట్రాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన 100 మంది నేతల గుర్తింపు
- జాతీయ జట్టులో సగటు వయస్సు 50–53 ఏళ్లు ఉండేలా చూసుకుంటున్నట్లు చర్చలు
- 2047 వికసిత్ భారత్ లక్ష్యాలకు అనుగుణంగా రెండు దశాబ్దాలకు నాయకత్వాన్ని సిద్ధం చేస్తున్న పార్టీ

సాక్షి, న్యూఢిల్లీ: బీజేపీ కార్యనిర్వాహక అధ్యక్షునిగా యువనేత నితిన్ నబిన్ ఇటీవల పగ్గాలు చేపట్టాక పార్టీ సంస్థాగత పునర్నిర్మాణంపై పార్టీ అధిష్టానం దృష్టి సారించింది. ఇందులోభాగంగా నబిన్ సహాయక జట్టును పూర్తిగా యువరక్తంతో నింపేందుకు కసరత్తులు మొదలు పెట్టింది. జనవరిలోకొత్త అధ్యక్షుడిని అధికారికంగా నియమించిన తర్వాత ఉపా ధ్యక్షులు, జాతీయ ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, ప్రతినిధులతో కూడిన కొత్త ఆఫీస్ బేరర్ల బృందాన్ని ఎంపిక చేసేందుకు దేశ వ్యాప్తంగా యు వ నేతలను జల్లెడ పడుతోంది. ఎన్‌డీఏ ప్రభుత్వం చెబుతున్న వికసిత్ భారత్–2047 లక్ష్యాలకు అనుగుణంగా దేశాన్ని నడిపించేలా యువ నాయకత్వానికి అధిక ప్రాతినిధ్యం కల్పించే లక్ష్యంతో జట్టు కూర్పు ఉండేలా జాగ్రత్తలు తీసుకుంటోంది.

పార్టీలో మొదలైన 'తరాల'మార్పు..

తాము అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో బీజేపీ ఇప్పటికే తన నాయకత్వ మార్పు ముద్రను స్పష్టంగా వ్యక్తం చేస్తూ వస్తోంది. చాలా రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు, మంత్రివర్గ కూర్పులో యువకులకు పెద్ద పీట వేస్తోంది. 56 ఏళ్లున్న సామ్రాట్ చౌదరి, 57 ఏళ్లున్న విజయ్ సిన్హాలను బిహార్‌లో ఉప ముఖ్యమంత్రులుగా ఎంపిక చేయగా, ఛత్తీస్‌గఢ్‌లో 57 ఏళ్లున్న అరుణ్ సావో, 52 విజయ్ శర్మలను ఉపముఖ్యమంత్రులుగా ఎంపికచేశారు. 50 ఏళ్ల పుష్కర్ సింగ్ ధామిని ఉత్తరాఖండ్ ముఖ్యమంత్రిగా, 53 ఏళ్ల యోగి ఆదిత్యనాథ్‌ను ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతల్లో కూర్చోబెట్టారు. ఇటీవలే గుజరాత్‌లో ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తన మొత్తం మంత్రివర్గాన్ని రాజీనామా చేయించి 19 మంది కొత్త మంత్రులను చేర్చుకున్నారు. దీంతో మంత్రివర్గం సగటు వయస్సు 60 నుంచి 55 ఏళ్లకు తగ్గింది. 40 ఏళ్ల హర్ష్ సంఘ్వీని ఉప ముఖ్యమంత్రిగా నియమించారు. ఇవన్నీ రాష్ట్రాల్లో బీజేపీ యువనాయకత్వాలకు ఇస్తున్న అత్యధిక ప్రాధాన్యతలకు అద్దంపడుతున్నాయి. 50 ఏళ్లుకూడా లేని నబిన్‌ను ఏకంగా జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించింది. నబిన్ ఎన్నిక అనేది పార్టీ యువనాయకత్వం వైపు అడుగులేస్తోందనడానికి ప్రబల తార్కాణం. ఇతర ప్రధాన రాజకీయ పార్టీలతో పోల్చినప్పుడు ఇది నిర్ణయాత్మక మార్పే. బీజేపీ రాబోయే పాతికేళ్లకు వికసిత్ భారత్ దార్శనికతను సాకారం చేసే యువ నాయకత్వాన్ని సంసిద్ధం చేసుకుంటోంది''అని బీజేపీ కీలక నేత ఒకరు వ్యాఖ్యానించారు.

రెండు దశాబ్దాలను నడిపించే నేతలకై వెతుకులాట..

2009 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ పేలవ ప్రదర్శన తర్వాత, అంతగా తెలియని నితిన్ గడ్కరీని పార్టీ అధ్యక్షుడిగా నియమించింది. 52 ఏళ్ల గడ్కరీ అప్పట్లో తన జట్టుని పునర్నిర్మించినప్పుడు, ఆయన తీసుకున్న నిర్ణయాలు పార్టీ తీసుకోబోయే దిశను సూచించాయి. ముఖ్యంగా ఆయన తన జట్టులోని ప్రధాన కార్యదర్శులలో అనంత్ కుమార్, వసుంధరా రాజే, అర్జున్ ముండా, రవి శంకర్ ప్రసాద్, ధర్మేంద్ర ప్రధాన్, జేపీ నడ్డా వంటి నేతలున్నారు. వారంతా గడిచిన పదహారేళ్లుగా అటు పార్టీ, ఇటు ప్రభుత్వంలో కీలక బాధ్యతలు మోస్తున్నారు. మరో పదేళ్ల పాటు సేవలందించే స్థాయిలో ఉన్నారు. అదే మాదిరి ప్రస్తుతం నబిన్ నేతృత్వంలోని జట్టులోనూ భవిష్యత్ నాయకత్వాన్ని ప్రతిబింబించే నేతలకు అవకాశాలు ఉంటాయనే చర్చ జరుగుతోంది. రాబోయే రెండు, మూడు దశాబ్దాల పాటు పార్టీకి నాయకత్వం వహించే కొత్త నాయకులను తయారు చేయాలనే రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్(ఆర్ఎస్ఎస్) సూచనలకు అనుగుణంగా నవతరం ఆఫీస్ బేరర్లను ఎంపిక చేసే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇప్పటికే దేశ వ్యాప్తంగా తమ తమ రాష్ట్రాల్లో పార్టీ కోసం అవిశ్రాంతంగా పాటుపడుతున్న అత్యంత ప్రతిభావంతులైన యువ నాయకుల వివరాలను పార్టీ అధిష్టానం ప్రత్యేకంగా తెప్పించి పరిశీలిస్తోందని పార్టీ వర్గాలు వెల్లడించాయి. వీళ్లలో అత్యధికులు 35 నుంచి 50 ఏళ్ల వయస్సు వారేకావడం గమనార్హం. ఇప్పటికే కొందరి నేతలకు భవిష్యత్‌లో పోషించే పాత్రలకు అనుగుణంగా తీర్చిదిద్దే పనిని సైతం పార్టీ ప్రారంభించినట్లు పార్టీ వర్గాలంటున్నాయి. మొత్తంగా జాతీయ కార్యవర్గంలో సగటు వయస్సు 53 ఏళ్లకు మించకుండా ఉండేలా నాయకుల ఎంపిక ఉంటుందని ప్రచారం జరుగుతోంది.

విమాన ప్రమాదంలో లిబియా సైన్యాధ్యక్షుడి మృతి

మరో ఏడుగురు సైతం

అంకారా: తుర్కియే రాజధాని అంకారా నుంచి బయల్దేరిన కొద్దిసేపటికే ఒక ప్రైవేట్ జెట్ విమానం కుప్పకూలిన ఘటనలో లిబియా సైన్యాధ్యక్షుడు జనరల్ ముహమ్మద్ అలీ అహ్మద్ అల్–హదద్ ప్రాణాలు కోల్పోయారు. ఈ విషయాన్ని లిబియా ప్రధాన మంత్రి అబ్దుల్ హమీద్ దిబేబాహ్ ధృవీకరించారు. మంగళవారం రాత్రి 8.30 నిమిషాలకు అంకారాలోని ఎసెన్‌బోగా అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి ఫాల్కన్–50 రకం ప్రైవేట్ బిజినెస్ జెట్ చిన్న విమానం టేకాఫ్ అయింది. ఇందులో లిబియా సైన్యాధ్యక్షుడు అలీ సహా నలుగురు సైనికాధికారులు, ముగ్గురు విమాన సిబ్బంది ఉన్నారు. వీళ్లంతా తుర్కియేలో పర్యటన ముగించుకుని స్వదేశం పయనమయ్యారు. అయితే గాల్లోకి లేచిన కేవలం 40 నిమిషాల తర్వాత ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్(ఏటీసీ)తో విమాన సంబంధాలు తెగిపోయాయి. వెనువెంటనే 408 మంది సిబ్బందితో సహాయక, అన్వేషణ బృందాలు గాలింపు మొదలెట్టాయి. ఎయిర్‌పోర్ట్‌కు 70 కిలోమీటర్ల దూరంలోని హేమన పరిధిలోని కెసిఖావ్ గ్రామ శివారులో విమాన శకలాలను గాలింపు బృందాలు గుర్తించాయి. విమానంలోని వారంతా చనిపోయినట్లు నిర్ధారించాయి.

పులిచింతల సమాచారం

అచ్చంపేట: పులిచింతల ప్రాజెక్టుకు ఎగువ నుంచి నీరు రావడం లేదు. దిగువకు 2400 క్యూసెక్కులు వదులుతున్నారు. ప్రాజెక్టు ప్రస్తుత నీటి నిల్వ 41.6347 టీఎంసీలు.



నిమ్మకాయల ధరలు

తెనాలి: తెనాలి మార్కెట్‌యార్డులో బుధవారం క్వింటా నిమ్మకాయలు కనిష్ట ధర రూ.900, గరిష్ట ధర రూ.1400, మోడల్ ధర రూ.1100 వరకు పలికింది.

సాగర్ నీటిమట్టం

విజయపురిసౌత్: నాగార్జున సాగర్ జలాశయ నీటిమట్టం బుధవారం 567.10 అడుగులకు చేరింది. శ్రీశైలం నుంచి 19,718 క్యూసెక్కులు వచ్చి చేరుతోంది.

మోంథా తుపాను సాయంపై చంద్రబాబు మాటలు

నాటకం.. బూటకం !

- నెలలు గడుస్తున్నా రైతులకు అందని తుపాను సాయం
- జిల్లాలో 6,062.21 ఎకరాల్లో పంటలకు నష్టం
- 33 శాతం కన్నా ఎక్కువగా నష్టపోతేనే పరిహారం అందజేస్తామన్న ప్రభుత్వం
- క్షేత్రస్థాయిలో అధికారుల సర్వే
- 3,800 మంది రైతులు పంటలు నష్టపోయినట్లు గుర్తింపు
- ఆవేదన వ్యక్తం చేస్తున్న రైతులు, రైతు సంఘాలు

సాక్షి ప్రతినిధి, గుంటూరు: రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని చెప్పుకునే చంద్రబాబు వారిని ఆదుకోవడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. అడుగడుగునా వంచిస్తున్నారు. మోంథా తుఫానుతో పంటలు నష్టపోయిన రైతులకు నేటికీ పరిహారం అందజేయకపోవడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సాయం అందజేస్తే కనీసం రబీ పంటల సాగు ఖర్చులకు ఉపయోగపడతాయని ఆశగా ఎదురు చూస్తున్నారు.

రైతుల ఎదురుచూపులు

మోంథా తుఫాను ధాటికి జిల్లాలో వరి, పత్తి, మినుము, కంది, సోయాబీన్ పంటలతో పాటు అరటి, కూరగాయలు, తమలపాకు, పూలు వంటి ఉద్యాన పంటలు దెబ్బతిన్నాయి. అప్పట్లో 33 శాతం కన్నా ఎక్కువగా పంట నష్టం జరిగితే పరిహారం అందజేస్తామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి సర్వే చేసి, పంటల నష్టాన్ని గుర్తించారు. జిల్లాలో 3,800 మంది రైతులు పంట నష్టపరిహారం అందుకునేందుకు అర్హులుగా గుర్తించి,

పైరు	నష్టం(ఎకరాల్లో)
వరి	2,693.20
పత్తి	1,282.50
మినుము	1,243.55
సోయాబిన్	234.61
కంది	10.02
అరటి	450.61
కూరగాయలు	123.27
తమలపాకు	24.43
పూలు	0.60

కొల్లూరులో ధ్వంసమైన తోటను చూపుతున్న రైతు (ఫైల్)

నివేదికను ప్రభుత్వానికి పంపారు. అయితే, రెండు నెలలు గడుస్తున్నా నేటి వరకు నష్టపరిహారం అందజేయకపోవడంతో బాధిత రైతులు మౌనంగా రోదిస్తూ, భారంగా ఎదురు చూస్తున్నారు.

రైతు కంట కన్నీరు

ఏటా ప్రకృతి వపరీత్యాలతో రైతులు నష్టపోతూనే ఉన్నారు. అకాల వర్షాలు, తుఫానుల కారణంగా చేతికొచ్చిన పంటలు దెబ్బ తింటున్నాయి. మిగిలిన కొద్దిపాటి పంటలను విక్రయించుకునేందుకు అష్ట కష్టాలు పడాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పరిహారం అందజేస్తే కొద్దిగా అయినా నష్టం భర్తీ అవుతుందనే భావనలో అన్నదాతలు ఉన్నారు. అయితే కూటమి ప్రభుత్వం ఆ దిశగా చర్యలేవి తీసుకోకపోవడంతో ఆవేదన చెందుతున్నారు. ప్రకృతి విపత్తులతో పంటలు నష్టపోయిన సమయంలో కూడా ప్రభుత్వం ఆదుకోకపోతే పంటలు ఎలా సాగు చేయాలంటూ ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం నుంచి స్పందన కరువు

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రైతాంగాన్ని నిర్లక్ష్యం చేస్తోంది. ఇప్పటికే అన్నదాత సుఖీభవ పథకం కింద ఇస్తానన్న రూ.20 వేల సాయాన్ని తొలి ఏడాది ఇవ్వలేదు. రెండో ఏడాది కూడా కౌలు రైతులకు అందజేయలేదు. ఖరీఫ్‌లో సరిపడా యూరియా సరఫరా చేయడంలోనూ ఘోరంగా విఫలమైంది. కూటమి సర్కారు వచ్చాక నష్టం తప్ప మేలు జరగలేదనే విమర్శలు రైతులు, రైతు సంఘాల నుంచి వస్తున్నాయి. ఇప్పటికైనా స్పందించి మోంథా తుపాను నష్టపరిహారం అందజేయాలని రైతులు, రైతు సంఘాలు కోరుతున్నారు.

రూ.2.50 లక్షల నష్టం

నేను కౌలు రైతును. ఖరీఫ్‌లో ఎకరం మెట్ట, అయిదెకరాల మాగాణి సాగు చేశాను. ఎకరానికి 1400 చక్కెరకేళి మొక్కలు వేశాను. కౌలు రూ.55 వేలు. గెలలు అరకాయ దశలో ఉండగా మోంథా తుపానుకు వీచిన గాలులకు 1100 మొక్కలు పడిపోయాయి. చేతికి ఏమీ రాలేదు. రూ.1.50 లక్షల నష్టం వచ్చింది. అయిదెకరాల మాగాణిలో వరి వెదజల్లాను. ఎకరాకు రూ.34 వేల కౌలు చెల్లించాను. తుపాన్ కారణంగా పంట దిగుబడి బాగా తగ్గింది. ఎకరాకు రూ.15 వేలు నష్టం. పొలం యజమాని లెటరుతో కౌలు కార్డు తెచ్చుకున్నాను. ఈ-క్రాప్ నమోదు చేశారు. అయినా పంట నష్టపరిహారం ఏమీ లేదు. రైతుభరోసా డబ్బులు కూడా పడలేదు. గత ప్రభుత్వంలో పడ్డాయి. ఉచిత బీమాతో రైతులను ఆదుకున్నారు.

–కంకిపాటి శ్రీనివాసరాజు, గుదిబండివారిపాలెం

గత ప్రభుత్వంలో వెంటనే ఆదుకున్నారు

నేను కౌలు రైతును. ఖరీఫ్‌లో 1.5 ఎకరాల్లో అరటి, రెండెకరాల్లో పసుపు సాగు చేశాను. ఎకరాకు రూ.60 వేలు కౌలు. ఎకరాకు 1200 చక్కెరకేళి మొక్కలు వేశాను. పంటంతా అరకాయపై ఉన్న సమయంలో మోంథా తుపానుతో 500 వరకు అరటి చెట్లు పడిపోయాయి. రూ.1.50 లక్షల నష్టం వచ్చింది. అధికవర్షాలు, మోంథా తుపానుకు పసుపు దుంప గిడసబారి పుచ్చు వచ్చింది. చేతికొచ్చేది ఏమీ కనిపించడం లేదు. కొద్దిరోజుల్లో దున్నేసి మొక్కజొన్న వేయాలని చూస్తున్నా. అరటి, పసుపును అధికారులు, సిబ్బంది వచ్చి చూసి వెళ్లారు మినహా ప్రభుత్వం నుంచి ఎలాంటి సాయం అందలేదు. గాలికి అరటి పడిపోతే నష్టపరిహారం ఉండదని చెప్పారు. గత ప్రభుత్వంలో పంటలకు ఉచిత బీమా చేశారు. వరదలకు పంట నష్టపోతే రోజుల వ్యవధిలోనే పరిహారం అందించారు.

–గుదిబండి శేషిరెడ్డి, కౌలురైతు, గుదిబండివారిపాలెం

కొల్లూరు లంకల్లో ధ్వంసమైన అరటి తోట (ఫైల్)

రబీకి ఉపయోగంగా ఉంటుంది

ఈ ఏడాది ఖరీఫ్‌లో ప్రకృతి వైపరీత్యాలతో రైతులు తీవ్రంగా పంటలు నష్టపోయారు. ఆదుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. మోంథా తుపాను ప్రభావంలో తీవ్రంగా నష్టపోయారు. రెండు నెలలు దాటినా పరిహారం అందకపోవడం బాధాకరం. ఇప్పుడు అందిస్తే కనీసం రబీ పంటలు సాగు చేసుకునేందుకు ఉపయోగపడుతుంది. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వెంటనే పరిహారం అందించాలి.

– కంచుమాటి అజయ్‌కుమార్, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు

ప్రభుత్వానికి నివేదిక పంపాం

ఉన్నతాధికారుల ఆదేశంతో 33 శాతం కన్నా అధికంగా నష్టపోయిన పంటల నివేదికను తయారు చేసి ప్రభుత్వానికి పంపాం. ప్రభుత్వం నుంచి నిధులు వచ్చిన వెంటనే రైతులకు అందజేస్తాం.

– ఎం.పద్మావతి, వ్యవసాయ శాఖ సంయుక్త సంచాలకులు, గుంటూరు, జిల్లా

న్యూస్‌రీల్

గోదాదేవి అలంకరణలో శ్రీవారు

సత్తెనపల్లి: ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సత్తెనపల్లిలోని వడ్డవల్లి శ్రీ రామాలయం, శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం, రైల్వేస్టేషన్ రోడ్‌లోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో బుధవారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. స్వామివార్లను ప్రత్యేకంగా అలంకరించి గోత్రనామాలతో అభిషేకాలు నిర్వహించారు. కోలాట ప్రదర్శన చేపట్టారు. రైల్వేస్టేషన్‌రోడ్‌లోని శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారిని గోదాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వామనావతారంలో వేంకటేశ్వరస్వామి

తెనాలిటౌన్: శ్రీ విశ్వావసు నామ సంవత్సర ముక్కోటి ఏకాదశి సందర్భంగా శ్రీ లక్ష్మీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం వైకుంఠపురంలో స్వామివారికి ముక్కోటి ఏకాదశి దశావతార మహోత్సవాలు కనుల పండువగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా బుధవారం స్వామివారిని వామనావతారంలో అలంకరించి పురవీధుల్లో రథంపై ఊరేగింపు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి వి.అనుపమ, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

బీఈడీ రీవాల్యుయేషన్ పరీక్ష ఫలితాలు విడుదల

పెదకాకాని: ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పరిధిలో జులైలో జరిగిన బీఈడీ రీవాల్యుయేషన్ పరీక్ష ఫలితాలను వర్సిటీ పరీక్షలు నియంత్రణ అధికారి ఆలపాటి శివప్రసాదరావు బుధవారం విడుదల చేశారు. మొదటి, రెండు సంవత్సరాల రెండో సెమిస్టర్ పరీక్ష ఫలితాలను ప్రకటించారు. అలానే బీటెక్, బీఆర్క్ పరీక్షల నూతన షెడ్యూల్‌ను విడుదల చేశారు. బీటెక్, బీఆర్క్ పరీక్షలు జనవరి 3వ తేదీ, 9వ తేదీ జరుగుతాయన్నారు. పూర్తి వివరాలకు వర్సిటీ అధికారిక వెబ్‌సైట్‌లో సంప్రదించాలని తెలిపారు.

వైకుంఠపురవాసుడి సన్నిధిలో ఒడిశా గవర్నర్ సతీమణి

తెనాలి టౌన్: ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు సతీమణి జయశ్రీ బుధవారం గుంటూరు జిల్లా తెనాలిలోని వైకుంఠపురం దేవస్థానానికి విచ్చేశారు. తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ, వన్‌టౌన్ సీఐ వి.మల్లిఖార్జునరావు, ఆలయ సహాయ కమిషనర్/ కార్యనిర్వహణ అధికారి వి.అనుపమ, అర్చకులు ఆలయ మర్యాదప్రకారం జయశ్రీకి స్వాగతం పలికారు. అనంతరం శ్రీలక్ష్మీపద్మావతి సమేత శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకుని, పూజలు చేశారు.

డ్రగ్స్ కేసులో చీరాలకు చెందిన వ్యక్తి హైదరాబాద్‌లో అరెస్ట్

సాక్షి టాస్క్‌ఫోర్స్: డ్రగ్స్ కేసులో చీరాల మండలం రామకృష్ణాపురానికి చెందిన మాదిగాని బాలప్రకాష్ బాలు(ప్రస్తుతం బాపట్ల మండలం స్టువర్టుపురంలో నివాసం) అనే వ్యక్తిని రెండు రోజుల కిందట హైదరాబాద్‌లో రాజేంద్రనగర్ ఎస్ఓటీ, రాయదుర్గం పోలీసులు అరెస్టు చేశారు. డ్రగ్స్ కేసులో ఇతను ఏ3గా ఉన్నాడు. బాలప్రకాష్‌బాలుకు టీడీపీ కృష్ణాజిల్లాలో ఎంపీకి అనుచరుడుగా వ్యవహరిస్తున్న మాదిగాని గురునాథానికి దగ్గరి బంధువు. ఇతను పుట్టింది చీరాల మండలం రామకృష్ణాపురంలో కాగా అసాంఘిక కార్యకలాపాలన్నీ రాష్ట్రంలోని గుంటూరు, బాపట్ల, పల్నాడు, కృష్ణా జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలోనూ నిర్వహిస్తున్నాడు. ప్రస్తుతం డ్రగ్స్ కేసులో అరెస్ట్ కావడం చీరాల, బాపట్ల ప్రాంతాల్లో సంచలనంగా మారింది.

విద్యుత్ కాంతులతో తెలుగు బాప్టిస్ట్ చర్చి

విద్యుత్ దీపాల అలంకరణలో గుంటూరులోని హిందూ కళాశాల కూడలి సమీపంలోని లూథరన్ చర్చి

సెయింట్ జాన్స్ సీఎస్ఐ చర్చి వద్ద బాలయేసు జననాన్ని తెలిపే పశువుల పాక

విద్యుత్ కాంతులతో సెయింట్ జాన్స్ సీఎస్ఐ చర్చి

ప్రభువు జననం.. శుభ దినం

లోక రక్షకుడు.. కరుణామయుడి జన్మదినం..లోకానికంతా పర్వదినం. పాపుల రక్షణకై లోకానికి ఏతెంచిన ఆయన మాటలు శాంతి వచనాలు.. నిత్య నూతనాలు. ''అమ్మల్లారా నా కోసం ఏడవకండి ! మీ కోసం..మీ బిడ్డల కోసం ఏడవండి!!'' అంటూ శిలువపై ఆయన పలికిన మాటలు శాంతి, సౌభ్రాతృత్వానికి చిహ్నాలు. క్రిస్మస్ వేడుకలకు గుంటూరు నగరంలోని చర్చిలు ముస్తాబయ్యాయి. దేవ దేవుడి జన్మదినాన్ని ఉత్సాహంగా జరుపుకునేందుకు ప్రజలు సిద్ధమయ్యారు.

గ్రామాల విలీనానికి వ్యతిరేకత ?

- తాజాగా ఈస్ట్, వెస్ట్, ప్రత్తిపాడు ఎమ్మెల్యేలు, కమిషనర్‌తో సమావేశమైన మేయర్ రవీంద్ర
- ఈస్ట్, వెస్ట్ ఎమ్మెల్యేలు వ్యతిరేకించినట్లు సమాచారం

ఎమ్మెల్యేలతో సమావేశమైన కమిషనర్ పులి శ్రీనివాసులు, మేయర్ రవీంద్ర

నెహ్రూనగర్: గుంటూరు నగరపాలక సంస్థలో 11 గ్రామాల విలీనానికి గుంటూరు తూర్పు, పశ్చిమ ఎమ్మెల్యేలు వ్యతిరేకించినట్లు సమాచారం. బుధవారం మేయర్ చాంబర్‌లో కమిషనర్ పులి శ్రీనివాసులు సమక్షంలో నగర మేయర్ రవీంద్ర, గుంటూరు ఈస్ట్ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్, పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గల్లా మాధవి, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులతో కలిసి ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 12న నగరపాలక సంస్థలో 11గ్రామాల విలీనంపై అత్యవసర కౌన్సిల్ సమావేశం జరిగిన విషయం తెలిసిందే. అందులో టీడీపీ కార్పొరేటర్లే వ్యతిరేకించిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతం జరిగిన సమావేశంలో 11 గ్రామాల విలీనానికి ప్రత్తిపాడు ఎమ్మెల్యే పట్టుబట్టినట్లు తెలుస్తోంది. ఎలాగైనా విలీనం చేసేందుకు అన్ని ప్రయత్నాలు కూడా మొదలు పెట్టారు. కానీ ఈస్ట్, వెస్ట్ ఎమ్మెల్యేలు మాత్రం ఇందుకు వ్యతిరేక స్వరం వినిపించినట్లు తెలుస్తోంది. విలీనానికి సంబంధించిన అన్ని వివరాలు ఇస్తే దాన్ని బట్టి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పినట్లు సమాచారం. నగరంలో అనధికారికంగా హోల్‌సేల్ మార్కెట్ నిర్వహిస్తున్న వారిని తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలుస్తోంది. దీంతో పాటు ఇతర అంశాలపై చర్చించారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు బి. శ్రీనివాసరావు, సీహెచ్. శ్రీనివాసరావు, సిటీ ప్లానర్ రాంబాబు, ఎస్ఈ సుందర్రామిరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా బాల ఏసు ఉత్సవం

ఫిరంగిపురం: క్రీస్తు జన్మ దినోత్సవం సందర్భంగా స్థానిక బాల ఏసు దేవాలయం రంగురంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబైంది. ఆలయ ప్రాంగణంలోని అంథోని వారి మందిరం, చిన్న కొండపై గుహ, వ్యాకుల మాత స్వరూపం వద్ద విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడంతో శోభాయమానంగా వెలిగి పోతున్నాయి. దేవాలయం లోపల బాలఏసు జన్మించిన పశువుల పాక ఏర్పాటు చేశారు. భక్తులు కొవ్వొత్తులు పెట్టేందుకు, బయట కొబ్బరి కాయలు కొట్టేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. గ్రామంలోని కథోళిక క్రైస్తవుల ఇళ్ల వద్దకు మేళతాళాలతో సంఘ పెద్దలు, సోడాలిటీ సభ్యులు, గుడి పెద్దలు బాణసంచా, చిచ్చుబుడ్లు కాల్చి ప్రార్థనకు గుడి వద్దకు రమ్మని పిలుపు నిచ్చారు. దివ్య పూజాబలికి పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు భోజనం, వసతి కల్పించారు. అర్ధరాత్రి నిర్వహించే దివ్య పూజాబలి పూజలకు మేత్రాసన గురువులు చిన్నాబత్తిని భాగ్యయ్య హాజరుకానున్నారు. గ్రామంలో పలు ప్రాంతాల్లో గల క్రీస్తు, మరియమాత మందిరాలు కూడా ముస్తాబయ్యాయి.

నేడు మాజీ ప్రధాని వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

సీఎం పర్యటన ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా కలెక్టర్



తాడికొండ: తుళ్ళూరు మండలం వెంకటపాలెం గ్రామాలో గురువారం మాజీ ప్రధాని స్వర్గీయ అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహావిష్కరణ జరగనుంది. ముఖ్య అతిథిగా సీఎం చంద్రబాబు నాయుడు, బీజేపీ నాయకులు పాల్గొననున్న నేపథ్యంలో బుధవారం ఏర్పాట్లను కలెక్టర్ తమీమ్ అన్సారీయా, సీఆర్డీఏ జాయింట్ కమిషనర్ భార్గవ్ తేజ, జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా వీవీఐపీ, వీఐపీ రాకపోకల మార్గాలు, సభా వేదిక, విగ్రహావిష్కరణ స్థలం, భారీ కేడింగ్, భద్రతా ఏర్పాట్లు, పోలీస్ పికెట్లు తదితర అంశాలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

కన్నీటి వీడ్కోలు



జననం 16-01-1946
మరణం 24-12-2025

శ్రీ వనుకూరి సాంబిరెడ్డి (VSR) గారు

మంచికి, మమతానురాగాలకు మారుపేరుగా నిలిచి, మా ఉన్నతికి అహర్నిశలు కృషి చేసి, మా అందరి హృదయాలలో సుస్థిర స్థానాన్ని సంపాదించిన మీరు మా నుండి భౌతికంగా దూరమైననూ, మీ మధురస్మృతులు నిత్యం గుర్తుంటాయి.

భార్య : వనుకూరి అచ్చమ్మ | కుమారుడు : వనుకూరి వెంకటేశ్వరరెడ్డి
కుటుంబ సభ్యులు మరియు బంధుమిత్రులు

శ్రీ వనుకూరి సాంబిరెడ్డి గారు ది. 24-12-2025 బుధవారం పరమపదించినారని తెలియజేయుటకు చింతిస్తున్నాము.
అంతిమయాత్ర : ది. 26-12-2025 శుక్రవారం ఉదయం గం. 9-00 లకు గుంటూరు, సాయిబాబా రోడ్ మా స్వగృహము నుండి బయలుదేరును.

మిర్చి యార్డు సమాచారం
(బుధవారం ధరలు)

వచ్చిన బస్తాలు	53,531
అమ్మకాలు	51,884
నిల్వ	14,278

నాన్ ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,000-17,000
నంబరు-5	12,000-15,200
273	11,500-14,000
341	11,000-17,000
సూపర్ -10	12000- 16,500

ఏసీ కామన్ రకం క్వింటా (రూ.)

334	10,500-16,700
నంబరు-5	11,000-15,000
341	11,000-16,500
4884	12,000-14,000

నాన్ ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000 - 16,500
బాడిగ-355	11,000 - 17,000
దేవనూరు డీలక్స్	11,500 - 17,500
ఆర్మూర్	10,000 - 12,700
తాలుకాయలు	5,500 - 7,000

ఏసీ ప్రత్యేక రకాలు క్వింటా (రూ.)

తేజ	10,000-15,000
బాడిగ - 355	10,000-16,500
దేవనూరు డీలక్స్	10,500-16,200
తాలు	5,200 - 7,000

-కొరిటిపాడు (గుంటూరు)

పసుపు ధరలు
(బుధవారం)

యార్డుకు వచ్చిన బస్తాలు : 544

కొమ్ములు : 416 బస్తాలు

(ధర రూ॥ల్లో)

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
11,200	13,000	13,000

కాయలు : 128 బస్తాలు

కనిష్ట :	గరిష్ట :	మోడల్ :
11,200	13,000	12,400

మొత్తం అమ్మకాలు : 408 క్వింటాళ్లు

-దుగ్గిరాల

క్లుప్తంగా

సత్తా చాటిన తూబాడు చిన్నారులు

నాదెండ్ల: ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్స్, ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో తూబాడు చిన్నారులు సత్తా చాటారు. మూడో తరగతి విద్యార్థిని కురగంటి లియోనా పాట్రిసియా ప్రపంచంలోని అన్ని దేశాల రాజధానులను కేవలం నిమిషం 38 సెకన్ల 45 మిల్లీసెకన్లలో చెప్పి రికార్డు సృష్టించింది. ఏడేళ్ల 10 నెలల ఒక రోజు వయస్సులో గత రికార్డులను బద్దలు కొట్టింది. ఈమె సోదరుడు కురగంటి రిచర్డ్ విన్సెంట్ గణితంలో 1 నుంచి 50 స్క్వేర్ నెంబర్లు 43.60 సెకన్లలో చెప్పి రికార్డు సృష్టించాడు. ఒకటో తరగతి చదువుతున్న ఇతని వయస్సు ఆరేళ్ల 2 నెలల 18 రోజులు. ఈ రికార్డు సాధించిన పిన్నవయస్కుడిగా నిలిచి గ్రాండ్ మాస్టర్ టైటిల్ దక్కించుకున్నాడు. చిన్నారుల తండ్రి కురగంటి రాంబాబు కొంకణ్‌లోని గెయిల్ ఇండియా లిమిటెడ్‌లో డీజీఎంగా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. తల్లి అనుపమ చిన్నారులను ప్రోత్సహించి రికార్డ్స్ సాధించేలా కృషి చేశారు. ప్రస్తుతం చిన్నారులు విజయవాడలోని బాల భారతి పబ్లిక్ స్కూలులో చదువుకుంటున్నారు. చిన్నారులను గ్రామస్తులతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు.

బైక్ దొంగల ముఠా అరెస్ట్

యడ్లపాడు: బైకుల చోరీకి పాల్పడుతున్న ముగ్గురు సభ్యుల దొంగల ముఠాను యడ్లపాడు పోలీసులు అరెస్ట్ చేశారు. వారి నుంచి సుమారు రూ.3.70 లక్షల విలువైన నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం చిలకలూరిపేట రూరల్ పోలీస్‌స్టేషన్‌లో సీఐ బి.సుబ్బానాయుడు ఆధ్వర్యంలో మీడియాకు కేసు వివరాలను వెల్లడించారు. యడ్లపాడు జాతీయ రహదారి ఉప్పరపాలెం అండర్ పాస్ వంతెన వద్ద వాహన తనిఖీలు నిర్వహించారు. పోలీసులు వివరాలు అడిగేలోగా బైక్‌ను వదిలి కొందరు పరారయ్యారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా చోరీ కేసులు వెలుగులోకి వచ్చాయి. నిందితులు చిలకలూరిపేటకు చెందిన పోలిశెట్టి మహేష్ బాబు, చిలక విఘ్నేష్ (సన్నీ), పల్లపు ఆంజనేయులులను అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి 4 బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఎస్ఐ టి.శివరామకృష్ణ, ఏఎస్ఐ ఇస్మాయిల్, కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, హెచ్‌జీ జె.సాంబశివరావులను ఉన్నతాధికారులు అభినందించారు.

హత్య కేసును ఛేదించిన పోలీసులు

- ఇద్దరు అరెస్ట్
- వివరాలు వెల్లడించిన డీఎస్పీ మురళీకృష్ణ

సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ

తాడేపల్లి రూరల్: మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని అంజిరెడ్డి కాలనీ నుంచి కొలనుకొండ బైపాస్‌కు వెళ్లే దూదారిలో జరిగిన హత్య కేసును తాడేపల్లి పోలీసులు ఛేదించారు. ఇద్దరిని అరెస్ట్ చేసి బుధవారం కోర్టుకు హాజరుపరిచారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ వివరాలను వెల్లడించారు. ఈనెల 2న అరటితోటలో మృతదేహం ఉందని సమాచారం రావడంతో సీఐ వీరేంద్ర సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించి హత్యగా నిర్ధారించారు. మృతుడిని బ్రహ్మానందపురంలో నివసించే ఇళ్లెడ రావు వెంకటరావు అలియాస్ వెంకట్ (32)గా గుర్తించారు. విషయం తెలుసుకున్న అతడి తండ్రి వెంకటేశ్వరరావు సంఘటనా స్థలానికి వచ్చి, తమ అబ్బాయిని హత్య చేశారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు సీఐ వీరేంద్ర కేసు నమోదు చేశారు. ప్రత్యేక బృందాలతో దర్యాప్తు చేపట్టి, టెక్నికల్‌గా కొన్ని ఆధారాలు సేకరించారు. అంజిరెడ్డి కాలనీకి చెందిన మల్లినేని సాయిభవాని, వేమూరు మహేష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా, వారే హత్య చేసినట్లు నిర్ధారణ అయ్యింది.

మహిళతో సంబంధం

మృతి చెందిన వెంకటరావు అంజిరెడ్డి కాలనీలో గతంలో నివసించే వాడు. అక్కడి నుంచి బ్రహ్మానందపురంలో ఇల్లు నిర్మించుకుని వెళ్లాడు. అతడికి అంజిరెడ్డి కాలనీలో వేరే మహిళతో సంబంధం ఉండటంతో అక్కడకు వచ్చి వెళ్లే సమయంలో సాయిభవాని, మహేష్‌లతో గొడవ పడేవాడు. ఇది మనసులో పెట్టుకుని ఈనెల 20న అంజిరెడ్డి కాలనీ, మదర్ థెరిస్సా కాలనీ మధ్యలో ఉన్న రోడ్డులో కాపుకాసి బండరాళ్లతో కొట్టి హత్య చేశారు. వీరిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు పంపినట్లు డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. కేసును ఛేదించడంలో ముఖ్యపాత్ర పోషించిన సీఐ వీరేంద్రను, ఎస్ఐ ఖాజావలిని, సిబ్బంది ప్రదీప్‌ను ఆయన అభినందించారు.

హత్య జరిగింది ఇలా...

బ్రహ్మానందపురంలో నివాసముండే వెంకటరావు ఈనెల 20న అంజిరెడ్డి కాలనీలోని ప్రియురాలి దగ్గర నుంచి రాత్రి 12 గంటల సమయంలో ఆటోలో ఇంటికి వెళుతున్నాడు. అదే సమయంలో సాయి భవాని పుట్టినరోజు సందర్భంగా మహేష్, వారి చిన్ననాటి స్నేహితులు మరో ఐదుగురు మద్యం పార్టీని నడిరోడ్డులో జరుపుకుంటున్నారు. వెంకటరావు వారి వద్దకు వెళ్లి అడ్డు తప్పుకోవాలని కోరాడు. దీనికి సాయి భవాని, మహేష్‌లు "నీ కోసం ఎప్పటినుంచో చూస్తున్నాము! " అంటూ ఆటోలో కూర్చుని ఉన్న వెంకటరావును కొట్టి కిందికి దించారు. అక్కడ ఉన్న మిగిలిన ఐదుగురు పారిపోయారు. ఆ సమయంలో వెంకటరావును విచక్షణ రహితంగా రాళ్లతో కొట్టడంతో వారు గమనించారు. అదే రాత్రి ఐదుగురిలో ఒక వ్యక్తి జరిగిన విషయాన్ని పోలీసులకు సమాచారం ఇవ్వగా, వారు విషయాన్ని సీరియస్‌గా తీసుకోకుండా ఏదో ఫేక్ కాల్ అని భావించి వదిలివేశారు. ఉదయం అంజిరెడ్డి కాలనీలో హత్య జరిగిందని తెలియడంతో సదరు యువకుడ్ని విచారించగా ఉదంతం బయట పడింది. అతిగా మద్యం తాగిన మత్తులో విచక్షణా రహితంగా వెంకటరావును మద్యం బాటిళ్లతో, రాళ్లతో కొట్టడంతో రోడ్డుపై మృతి చెందాడు. అనంతరం ఆ మృతదేహాన్ని తీసుకువెళ్లి పక్కనే ఉన్న అరటితోటలో పడవేశారు.

27న కేఎల్‌యూ స్నాతకోత్సవం

గాంధీనగర్(విజయవాడసెంట్రల్): కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ 15వ స్నాతకోత్సవం ఈనెల 27 వ తేదీన వడ్డేశ్వరంలోని ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ఉపకులపతి డాక్టర్ జి.పార్థసారథివర్మ తెలిపారు. విజయవాడ గవర్నర్‌పేట మ్యూజియం రోడ్డులోని యూనివర్సిటీ అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో బుధవారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2025 విద్యా సంవత్సరంలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న 5 వేల మంది విద్యార్థులకు డిగ్రీలను ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఇందులో 184 మంది పీహెచ్‌డీ, 700 మంది పైగా పోస్ట్ గ్రాడ్యుయేషన్, 4500 మందికి పైగా అండర్ గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులు ఉన్నారని తెలిపారు. వీరిలో 340 ఎంబీఏ, 105 ఎంటెక్, 40 మంది లా కోర్సులు, 3200 మంది బీటెక్, 12 మంది ఆర్కిటెక్చర్, 48 మంది బీఫార్మ్, 330 మంది బీసీఏ, 325 మంది బీబీఏ, 37 మంది బీకామ్, 18 మంది బీఎస్సీ (వీసీ), 25 మంది బీఏ, 180 మంది బీఎస్సీ అగ్రికల్చర్, 14 మంది ఎం.ఫార్మసీ, 32 మంది ఎం.ఎస్సీ (కెమిస్ట్రీ), 220 మంది ఎంసీఏ డిగ్రీ వారు ఉన్నారని వివరించారు. ఈ డిగ్రీలను విద్యార్థులకు ప్రత్యక్షంగా ప్రదానం చేయనున్నట్లు చెప్పారు. గత విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరచిన 44 మంది విద్యార్థులకు బంగారు, 40 మందికి రజత పతకాలను, నగదు బహుమతులను అందించనున్నట్లు ఆయన చెప్పారు. స్నాతకోత్సవానికి నేషనల్ అకాడమీ ఆఫ్ సైన్సెస్, ఇండియా అధ్యక్షుడు ప్రొఫెసర్ వినోద్ కె. సింగ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తారని పేర్కొన్నారు. బాబా మెమోరియల్ సెంటర్, ముంబై ఎండీ, ఎపీ పీడియాట్రిక్ హీమాటో-ఆంకాలజీ విభాగ ఛైర్‌పర్సన్ ప్రొఫెసర్ శ్రీపాద్ బనవల్లి గౌరవ అతిథిగా హాజరు కానున్నారని తెలిపారు. స్నాతకోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కార్యక్రమ సంధానకర్త , వర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు తెలిపారు. డిగ్రీలు తీసుకునే విద్యార్థులందరికీ ఇప్పటికే సమాచారం అందించామని, 27 వ తేదీ ఉదయం 9 గంటలకు యూనివర్సిటీ వేదిక వద్దకు చేరుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమానికి డాక్టర్ కె.సుబ్రహ్మణ్యం, డాక్టర్ కె.రామకృష్ణ ప్రధాన కన్వీనర్లుగా వ్యవహరించనున్నట్లు తెలిపారు. సమావేశంలో యూనివర్సిటీ ప్రో చాన్సలర్ డాక్టర్ కేఎస్ జగన్నాథరావు, ఎంహెచ్ఎస్ డీన్ డాక్టర్ ఎం.కిశోర్ బాబు పాల్గొన్నారు.

స్నాతకోత్సవ పోస్టర్ ఆవిష్కరిస్తున్న యూనివర్సిటీ ప్రతినిధులు

పీఎంవీబీఆర్‌వై ప్రయోజనాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలి

గుంటూరు వెస్ట్: జిల్లాలోని వ్యాపార, పారిశ్రామిక రంగానికి చెందిన ఉద్యోగులు, యజమానులకు ప్రధాన మంత్రి విక్షిత్ భారత్ రోజ్ ఘర్ యోజన పథకం (పీ.ఎం.వీ.బీ.ఆర్.వై) ప్రయోజనాలు అందించేలా సంబంధిత శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ. తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లోని వీడియో సమావేశ మందిరంలో బుధవారం పీఎంవీబీఆర్‌వై పథకంపై ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ, కార్మిక శాఖ, పరిశ్రమల శాఖ, ఈఎస్ఐ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సేవ, తయారీ రంగ పరిశ్రమలలో ఉద్యోగాల సృష్టిని పెంచేందుకు ప్రధాని నరేంద్ర మోదీ పీఎంవీబీఆర్‌వై పథకం ద్వారా కార్మికులకు, యజమానులకు ప్రత్యేక ప్రయోజనాలను అందిస్తున్నారని తెలిపారు . అనంతరం కలెక్టర్, అధికారులు సంబంధిత బ్రోచర్‌ను ఆవిష్కరించారు. సమావేశంలో కార్మిక శాఖ డెప్యూటీ కమిషనర్ ఎ.గాయత్రి, అసిస్టెంట్ కమిషనర్ కె. శ్రీనివాస రావు, అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ పి.గోపాల్‌సింగ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారి నాగేశ్వరరావు, ఈఎస్ఐ అధికారి కె. చెన్నకేశవులు, అధికారులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్‌అన్సారియా

విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించాలి

విద్యార్థుల్లో ఒత్తిడిని తగ్గించి, విద్యా ప్రమాణాలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా బుధవారం తెలిపారు. పాఠశాల విద్యా ప్రమాణాలు మెరుగు పరిచేందుకు జిల్లా యంత్రాంగం వినూత్న కార్యక్రమం ప్రారంభించిందని తెలిపారు. ముఖ్యంగా తొమ్మిది, పదవ తరగతి విద్యార్థుల్లో చదువు పట్ల ఆసక్తి, ఉన్నత విద్య, ఉద్యోగ అవకాశాలు పట్ల అవగాహన కల్పించడం ద్వారా పది పరీక్షలలో నూరు శాతం ఫలితాలు సాధించడం లక్ష్యంగా 'మన బడి – మన బాధ్యత' కార్యక్రమాన్ని అమలు చేస్తున్నామని వివరించారు.. జిల్లాలోని 185 ఉన్నత పాఠశాలలకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. విద్యార్థులకు ప్రత్యేక అధికారులు మార్గదర్శిగా, కౌన్సెలింగ్ అందిస్తారని తెలిపారు.

జిల్లా ప్రజలకు అంబటి క్రిస్మస్ శుభాకాంక్షలు

పట్నంబజారు(గుంటూరు ఈస్ట్) : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి అంబటి రాంబాబు జిల్లా ప్రజలకు బుధవారం శుభాకాంక్షలు తెలియజేశారు. క్రైస్తవుల జీవితాల్లో క్రిస్మస్ పండుగ సుఖసంతోషాలు నింపాలని, ప్రతి కుటుంబంలో ఆనంద కాంతులు వెల్లివిరియాలని ఆయన ఆకాక్షించారు .

మహిళల ఆర్థిక స్వావలంబనకు బ్యాంకు కృషి

చెక్కును అందజేస్తున్న ఇండియన్ బ్యాంక్ అధికారులు

మధురానగర్(విజయవాడసెంట్రల్): ఇండియన్ బ్యాంక్ మహిళల స్వయంసమృద్ధి, మహిళా సాధికారతకు కృషి చేస్తుందని, బ్యాంక్ సేవలను సద్వినియోగం చేసుకుని మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించాలని బ్యాంక్ జనరల్ మేనేజర్, ఆర్‌బీడీ వి.చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. విజయవాడ ఏ ప్లస్ కన్వెన్షన్‌లో బుధవారం ఇండియన్ బ్యాంక్ విజయవాడ జోన్ ఆధ్వర్యాన ఎస్‌హెచ్‌జీ అవుట్ రీచ్ క్యాంపెయిన్ జరిగింది. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జీ అవుట్ రీచ్ క్యాంపెయిన్‌లో ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో రూ.1150 కోట్ల స్వయం సహాయక బృందాలకు రుణాలను మంజూరు చేశామని వెల్లడించారు. ఎంతో మంది తమ చిన్న వ్యాపార అవసరాల కోసం అధిక వడ్డీలకు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద అప్పులు చేసి తమ జీవితాలను కష్టతరం చేసుకుంటున్నారని అన్నారు. ఇండియన్ బ్యాంక్ ద్వారా స్వయం సహాయక బృందాల కోసం కొత్త స్కీములను రూపొందిస్తున్నామని చెప్పారు. బ్యాంకు ద్వారా తక్కువ వడ్డీరేటుకు రుణాలు పొందవచ్చన్నారు. మహిళలకు సాధికారత కల్పించి వారిని లక్షాధికారులుగా మార్చటానికి ఉద్దేశించిన 'సీడ్స్ టు సక్సెస్' ప్రచారం, లక్షపతి దీదీ గురించి మహిళలకు వివరించారు. ఈ సందర్భంగా మహిళల సందేహాలను నివృత్తి చేశారు. విజయవాడ జోనల్ మేనేజర్ ఎం.రాజేష్ మాట్లాడుతూ స్వయం సహాయక బృందాలకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రత్యేకత కలిగిన 4 మైక్రోశాట్ బ్రాంచీలు విజయవాడ జోన్‌లో ఉన్నాయని తెలిపారు. ఉమ్మడి కృష్ణా జిల్లాలో సుమారు 5 వేల స్వయం సహాయక బృందాలకు ఆర్థిక సాయం అందిస్తోందని, 43 బ్రాంచీలు స్వయం సహాయక బృందాల ఆర్థిక అవసరాలను తీర్చటానికి నిరంతరం పనిచేస్తున్నాయని, బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఫీల్డ్ జనరల్ మేనేజర్ ప్రణేష్ కుమార్, జోనల్ మేనేజర్ ఎన్.గౌరీశంకర్‌రావు, రాష్ట్ర అధికారులు ఏఎన్‌వీ నాంచారరావు, ఉమ్మడి కృష్ణా జిల్లాలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

ఏసుక్రీస్తు బోధనలు ఆచరణీయం

జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్

నగరంపాలెం(గుంటూరు వెస్ట్) : ప్రపంచానికి శాంతి, ప్రేమ, సహనం, త్యాగ సందేశాన్ని అందించిన ఏసు క్రీస్తు బోధనలు మానవాళికి ఆచరణీయమైనవని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రజలు అందరూ శాంతి, సమాధానాలతో, ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాలతో క్రిస్మస్ పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. తోటి మనుషులపై ప్రేమ, నిస్సహాయులపై కరుణ, సహనం, త్యాగం వంటి విలువలు సమాజాన్ని మరింత బలపరుస్తాయని ఆయన తెలిపారు. క్రిస్మస్ పర్వదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో వెలుగులు నింపాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రధాన చర్చిలు, ప్రార్థనా మందిరాల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.

జిల్లాలో మోటారు సైకిళ్ల తనిఖీలు

నగరంపాలెం(గుంటూరు వెస్ట్) : జిల్లాలో దక్షిణ సబ్ డివిజన్, గుంటూరు తూర్పు, గుంటూరు పశ్చిమ సబ్ డివిజన్లలో పోలీసులు బుధవారం రాత్రి వాహన తనిఖీలు జరిపారు. గుంటూరు రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠీ ఆదేశాల మేరకు జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ నేతృత్వంలో ఆయా సబ్ డివిజన్లలో తనిఖీలు కొనసాగాయి. ఇష్టానుసారంగా వాహనాలు నడపడం, ముగ్గురితో ప్రయాణించడం, పరిమితికి మించి వేగంగా ప్రయాణించే మోటారుసైకిళ్లను గుర్తించారు. ఆకతాయిలను అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వారికి కౌన్సెలింగ్ ఇచ్చారు. తూర్పు సబ్ డివిజన్‌లో 17, గుంటూరు పశ్చిమ సబ్ డివిజన్‌లో ఏడు, దక్షిణ సబ్ డివిజన్‌లో ఇరవై ద్విచక్ర వాహనాలను సీజ్ చేశారు. కార్యక్రమాన్ని జిల్లా ఏఎస్పీ (పరిపాలన) జీవీ.రమణమూర్తి పర్యవేక్షించారు.

వినియోగదారులు హక్కులతో పాటు బాధ్యతలను నెరవేర్చాలి

జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ

గుంటూరు ఎడ్యుకేషన్: వినియోగదారులు హక్కులతో పాటు బాధ్యతలను సైతం నెరవేర్చాలని జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాత్సవ పేర్కొన్నారు. పాత బస్టాండ్ సెంటర్లోని జిల్లా పరీక్షా భవన్‌లో జాతీయ వినియోగదారుల దినోత్సవం సందర్భంగా జిల్లాస్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సైన్స్ అధికారి షేక్ గౌసుల్‌మీరా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న జేసీ అశుతోష్ శ్రీవాత్సవ మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోఉన్న తరుణంలో నకిలీ వస్తువుల జాడ్యం మార్కెట్లను పట్టి పీడిస్తోందని అన్నారు. దీనిని అధిగమించేందుకు వినియోగదారుల సమాచార కేంద్రం ద్వారా కేసులు వేసి పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. మరో అతిథి జిల్లా వినియోగదారుల కమిషన్ అధ్యక్షురాలు, జిల్లా జడ్జి కె.విజయలక్ష్మి మాట్లాడుతూ వినియోగదారులు కొనుగోలు చేసే వస్తువుల నాణ్యతను నిర్ధారించుకోవాలని, వీలైనంత వరకు ఐఎస్ఐ, హాల్‌మార్క్ చిహ్నాలు కలిగిన వస్తువులను కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం విజేతలకు నగదు బహుమతులు, మెమెంటోలు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ సందర్భంగా వ్యాసరచనలో తెలుగు, ఇంగ్లిషు మీడియం వారీగా గుంటూరు ఆక్స్‌ఫర్డ్ స్కూల్ విద్యార్థిని భవిత, నారాకోడూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని కృష్ణతులసి, ఎలక్యూషన్‌లో మంగళగిరి మున్సిపల్ హైస్కూల్ విద్యార్థిని కనకపుట్లమ్మ, నారాకోడూరు జెడ్పీ హైస్కూల్ విద్యార్థిని సాక్షి ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచారు. కార్యక్రమంలో జిల్లా పౌరసరఫరాల శాఖాధికారి కోమల పద్మ, ఎంఈవోలు అబ్దుల్ ఖుద్దూస్, హవీలా, నాగేంద్రమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులతో జేసీ అశుతోష్ శ్రీవాత్సవ, జిల్లా జడ్జి విజయలక్ష్మి, డీఈవో సలీమ్‌బాషా

అంతర్ జిల్లాల క్రికెట్ చాంపియన్ గుంటూరు

విజేతగా నిలిచిన జట్టుకు ట్రోఫీ, మెడల్స్ అందజేసిన వికాస్ గ్రూప్ కరస్పాండెంట్ సత్యన్నారాయణరెడ్డి

విజయవాడ రూరల్: నున్నలోని గ్రీన్ హిల్స్ మైదానంలో మూడు రోజుల పాటు జరిగిన అంతర్ జిల్లాల స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ బాలికల క్రికెట్ టోర్నమెంట్ బుధవారం ముగిసింది. స్కూల్ అండర్-17 బాలికల విభాగంలో గుంటూరు జిల్లా జట్టు విజేతగా నిలవగా, చిత్తూరు జిల్లా ద్వితీయ, కర్నూలు జిల్లా మూడో స్థానంతో సరిపెట్టుకున్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో గుంటూరు జట్టు నిర్ణీత ఓవర్లలో 78 పరుగులు చేయగా, చిత్తూరు జట్టు 62 పరుగులు మాత్రమే చేయగలిగింది. దీంతో గుంటూరు జట్టు 16 పరుగుల తేడాతో విజయం సాధించింది. మూడో స్థానం కోసం జరిగిన మ్యాచ్‌లో కర్నూలు జట్టు కడప జట్టుపై విజయం సాధించింది. కర్నూలు జట్టు 101 పరుగులు చేయగా, కడప జట్టు 68 పరుగులకే కుప్పకూలి ఓటమి పాలైంది. ముగింపు కార్యక్రమంలో వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ కరస్పాండెంట్ నరెడ్ల సత్యనారాయణరెడ్డి ట్రోఫీ, పతకాలు అందజేశారు. ప్రిన్సిపాల్ నక్కనబోయిన గోపాలకృష్ణ, ఎస్‌జీఎఫ్‌ఏపీ అండర్-17 బాలికల అంతర్-జిల్లా క్రికెట్ చాంపియన్‌షిప్ అబ్జర్వర్ భూపాల్ రెడ్డి పాల్గొన్నారు.

నమ్మించి ముంచిన స్వర్ణకారుడు!

- 84 మందికి రూ.3.84 కోట్లు ఇవ్వాలని ఆరోపణ
- పోలీసులను ఆశ్రయించిన బాధితులు

యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన బాధితుల్లో కొందరు

యడ్లపాడు: ఓ స్వర్ణకారుడు నమ్మించి భారీ మోసానికి పాల్పడ్డాడు. ఆభరణాలు చేసిస్తానని చెప్పి సుమారు 84 మంది బాధితుల నుంచి రూ.3.84 కోట్ల విలువైన నగదు, బంగారాన్ని వసూలు చేసి అదృశ్యమయ్యాడు. ఈ ఘటన పల్నాడు జిల్లా యడ్లపాడులో బుధవారం కలకలం రేపింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...యడ్లపాడు గ్రామం రచ్చబండ సెంటర్ సమీపంలో నివసించే ఏలూరి కామేశ్వరరావు అనే వ్యక్తి స్వర్ణకారుడు. గతంలో అతని తండ్రికి మంచి పేరు ఉండటంతో చుట్టుపక్కల గ్రామస్తులు కొత్త ఆభరణాల తయారీ కోసం పెద్ద మొత్తంలో బంగారం, అడ్వాన్స్ నగదు అందజేశారు. కొంతకాలంగా నగలు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్న కామేశ్వరరావు, ఏడాదిగా బాధితులకు కంటికి కనిపించకుండా తిరుగుతున్నాడు. బాధితులు ఫోన్ చేస్తే మాత్రం 'త్వరలోనే ఇచ్చేస్తాను' అని నమ్మబలుకుతూ వాయిదాలు వేస్తూ వస్తున్నాడు. చివరకు మోసపోయామని గ్రహించి బుధవారం ఫిర్యాదు చేసేందుకు సుమారు 84 మంది బాధితులు వచ్చారని తెలిపారు. సుమారు రూ.3.84 కోట్లు నష్టపోయినట్లుగా బాధితులు పేర్కొంటున్నారని వెల్లడించారు. లిఖితపూర్వక ఫిర్యాదులు ఇవ్వాలని కోరామన్నారు. కేసు నమోదు చేసి, పూర్తిస్థాయి విచారణ అనంతరం మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఎస్ఐ టి. శివరామకృష్ణ తెలిపారు.

మద్యం మత్తులో టీడీపీ నేత వీరంగం

- జగనన్న జన్మదిన ఫ్లెక్సీ చించివేత
- ప్రశ్నించిన తుళ్లూరు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడిపై అక్రమంగా కేసు

తాడికొండ: మద్యం మత్తులో తెలుగుదేశం పార్టీ నాయకుడు వీరంగం వేసిన ఘటన తుళ్లూరు మండలం దొండపాడులో మంగళవారం రాత్రి జరిగింది. ఈ ఘటనలో అతనిపై కేసు నమోదు చేయాల్సిన పోలీసులు పక్షపాతంగా వ్యవహరించారు. ఫ్లెక్సీ చించి దుర్భాషలాడిన వ్యక్తిని ప్రశ్నించినందుకు వైఎస్సార్ సీపీ తుళ్లూరు మండల అధ్యక్షుడుపై కేసు నమోదు చేసి అధికార పార్టీ భక్తిని చాటుకున్నారు. వివరాల ప్రకారం.. దొండపాడుకు చెందిన టీడీపీ నాయకుడు పాలేటి సాంబశివరావు మంగళవారం రాత్రి అతిగా మద్యం తాగాడు. జన్మదినం సందర్భంగా రోడ్డుపై ఏర్పాటు చేసిన మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఫ్లెక్సీ వద్ద దుర్భాషలాడుతూ, పార్టీ మండల అధ్యక్షుడు మైనేని నాగమల్లేశ్వరరావు ముఖాన్ని చించివేసి వీరంగం సృష్టించాడు. దీనిపై నాగమల్లేశ్వరరావు ప్రశ్నించగా 'నా ఇష్టం ' అంటూ ఇష్టారాజ్యంగా మాట్లాడుతూ, దాడికి పాల్పడటంతో స్థానికులు కల్పించుకొని పంపించి వేశారు. అయితే, రాత్రికి రాత్రి ఫ్లెక్సీలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముఖాన్ని పూర్తిగా చించి, దుర్భాషలాడింది చాలక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడుపై పోలీసులు కేసు నమోదు చేసి అధికార పార్టీ భక్తి చాటుకున్నారు. తన తప్పేమి లేకపోయినా తప్పుడు కేసు నమోదు చేశారని, ఫ్లెక్సీ చించి తనపై దాడికి పాల్పడిన సాంబశివరావుపై కేసు నమోదు చేయలేదంటూ మైనేని నాగమల్లేశ్వరరావు ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా పోలీసులు స్పందించి తనపై దాడికి పాల్పడిన సాంబశివరావుపై కేసు నమోదు చేసి, న్యాయం చేయాలని బాధితుడు నాగ మల్లేశ్వరరావు కోరుతున్నారు.

సాక్షి Smart Economic Display Advertisement Feature

సాక్షి క్లాసిఫైడ్స్

REAL ESTATE

PLOT FOR SALE

■ అతి తక్కువ ధరకే గుంటూరు జిల్లా అంగలకుదురులో నాలుగు సెంట్లు స్థలం అమ్మకానికి కలదు. ఒక సెంట్ 5 లక్షలు. సంప్ర: 95155 20741

■ గుంటూరు నుండి కేవలం 6 కి.మీ. బుడంపాడు మెయిన్ రోడ్డు దగ్గర్లో వెంచర్స్. 40 అ. 33 అ. రోడ్లు, కరెంట్., స్పాట్ రిజిస్ట్రేషన్. గజం. 9 వేలు, 15 వేలు మాత్రమే. 83175 28192

■ గుంటూరు జిల్లా, చేబ్రోలు గ్రామంలో 172 చ.గ.ల పడమర ఫేసింగ్ నివాస ఖాళీ స్థలం అమ్మకానికి కలదు. 16లక్షలు. 6303031167, 89859 65594

GOLD FINANCE

■ బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్) ఫోన్ : 81422 92071

WANTED

■ గుంటూరు మాస్టర్‌మైండ్స్ కాలేజి నందు క్లాసు ఇన్ ఛార్జ్‌స్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్ గా పనిచేయుటకు పురుషులు కావలెను. జీతము: 14000/- నుండి 21000/- వరకు ఇవ్వబడును. అర్హతలు: ఇంటర్ మరియు పి.జి వరకు, వయస్సు: 22 సంవత్సరాలు నుండి 45 సంవత్సరాలు వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యి ఉండాలి. సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 91000 69089

■ ఇంటిపని, ఆవులు, గేదెలు, డ్రైవింగ్, ఆర్గానిక్ వ్యవసాయం తెలిసిన వారు కావలెను. పాలు పితుకుట & డ్రైవింగ్ వచ్చిన వారికి ప్రాధాన్యత ఉచిత వసతి + ఆకర్షణీయమైన జీతము. 98481 32048

■ సె॥ గార్డ్స్ అమరావతి కొత్త CRDA ప్రాంతంలో 12 గం కావలెను వ 45 Q: 10th P/F, జీతం: 17 వేలు+ PF, ESI. ✆ 94903 80213, 94902 48039

■ గ్రీన్ అర్బిట్ సర్వీసెస్ ప్రాజెక్ట్‌లో ఫీల్డ్ వర్క్ చేయుటకు మండలాల వారీగా PRO లు కావలెను. అర్హత: 10th–డిగ్రీ, జీతం: 15,000–18000. సంప్రదించండి ॥ 8008899861, 8179316238

■ ప్రముఖ సెక్యూరిటీ సంస్థలు వినుకొండ ఏరియాలలో 8గం॥ పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ M/F కావలెను. జీతం: 12,000. సంప్ర॥ 9515524430

గుంటూరు
7075167663
7075167541

గమనిక

క్లుప్తంగా

ప్రజలందరికీ క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

తాడికొండ: తాడికొండ నియోజకవర్గ ప్రజలకు వైఎస్సార్ సీపీ నియోజ వర్గ ఇన్‌చార్జి వనమా బాల వజ్రబాబు (డైమండ్) క్రిస్మస్ పండుగ శుభా కాంక్షలు తెలియజేశారు. క్రీస్తు జననం లోకా నికి శుభ వర్తమానమని.. ఇజ్రాయేల్ పాప పరి హారార్థం బెత్లెహేములో పశువుల పాకలో మనుష్య రూపంలో పుట్టి యేసు లోకానికి వెలుగు ఇచ్చారని వివరించారు. క్రీస్తు పుట్టిన రోజును నియోజకవర్గ ప్రజలు సుఖ సంతో షాలతో నిర్వహించుకోవాలని ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు.

కార్మిక సమస్యలను పరిష్కరించాలి

తాడేపల్లి రూరల్: ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలు ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని యూనియన్ నాయకులు కూర పాటి స్టీవెన్ డిమాండ్ చేశారు. బుధవారం తాడేపల్లి పట్టణ పరిధి బ్రహ్మానందపురంలో కార్మికులు నిర్వహిస్తున్న దీక్షా శిబిరాన్ని నాయ కులు టి.నాగేశ్వరరావు, గురవయ్య, సాంబశి వరావులతో కలిసి ప్రారంభించారు. ఈ సంద ర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కార్మికులు గత 386 రోజులుగా తమకు రావాల్సిన బకా యిల కోసం దీక్షలు నిర్వహిస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరు తున్నామన్నారు. దీక్షల్లో అన్నమ్మ, రమాదేవి, లక్ష్మమ్మ, రిబ్కా, శారద కూర్చొన్నారు. కార్యక్రమంలో నాయకులు సుభాని, శరమ్మ, యోహోషువా, ఇమాంబీ, ఆశీర్వాదం, ఏసోబు, పిచ్చయ్య, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ సీఎం పర్యటనలో జేబుదొంగల హల్‌చల్

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధి ఇప్ప టం గ్రామంలో డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా జనసైనికులు, టీడీపీ నాయకులు అక్కడకు చేరుకున్నారు. వీరితో పాటు తాడేపల్లికి చెం దిన కొందరు జేబుదొంగలు కూడా చొర బడి కార్యకర్తలతో కలిసిపోయారు. డిప్యూటీ సీఎం తిరిగి వెళుతున్న క్రమంలో పవన్‌ను కలిసేందుకు టీడీపీ, జనసేన నాయకులు ప్రయత్నించారు. దీంతో జరిగిన తోపులాటను ఆసరాగా చేసుకుని టీడీపీ మండల అధ్యక్షులు దాసరి కృ ష్ణ జేబులో చెయ్యి పెట్టి జేబులోని రూ.7 వేలను దొంగిలించారు. వెనక్కి తిరిగి లోపు అక్కడి నుంచి దొంగలు పరారయ్యారు.

పాస్టర్లకు నూతన వస్త్రాల పంపిణీ

మంగళగిరి టౌన్: క్రిస్మస్ పండుగను పురస్క రించుకుని మంగళగిరి నియోజకవర్గ వ్యాప్తం గా పాస్టర్ దంపతులకు బుధవారం స్థానిక టీడీపీ నాయకులు నూతన వస్త్రాలు అందజే శారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. మంత్రి నారా లోకేష్ సొంత ఖర్చులతో నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 750 మంది పాస్టర్ల దంపతులకు నూతన వస్త్రాలు పంపిణీ చేసినట్లు పేర్కొన్నారు. ఈ సంద ర్భంగా మంత్రి లోకేష్‌కు పాస్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

సృజనాత్మకతను చాటుకున్న విద్యార్థులు

తెనాలిఅర్బన్: కొత్త సంవత్సరం వేళ కొత్త ఆలోచనలతో ఎన్ఎస్ఆర్ ఎస్ఎంహెచ్ విద్యా ర్థులు ముందుకు సాగుతున్నారు. 100 మందికి పైగా విద్యార్థులు తమ సృహస్తాలతో నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డులను తయారు చేసి అందరినీ అబ్బురపరిచారు. మారీసుపేటలోని ఎన్ఎస్ఆర్ ఎస్ఎంహెచ్ స్కూల్ విద్యార్థులు 100 మంది నూతన సంవత్సర రోజున పం పిణీ చేసేందుకు అవసరమైన గ్రీటింగ్ కార్డులను బుధవారం తయారు చేశారు. వాటిని పెన్సిల్, స్కెచ్‌పెన్, పెంటింగ్‌లతో అం దంగా రూపొందించారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
99122 25447 (మంగళగిరి)
7075167541 (తాడికొండ)
Office mail : sakshigntadvt@gmail.com

క్రిస్మస్ వేడుకలకు వేళాయె!

ప్రత్యేక ప్రార్థనల్లో విశ్వాసులు

దుగ్గిరాలలో వేడుకలకు ముస్తాబయిన ఏఈఎల్‌సీ చర్చి

దుగ్గిరాల: దుగ్గిరాల మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రార్థనా మందిరాలు క్రిస్మస్ వేడుక లకు సిద్ధమయ్యాయి. ఈ సందర్భంగా క్రీస్తు మం దిరాలను విద్యుత్ దీపాలతో అలంకరించారు. క్రీస్తు జననాన్ని తెలిపేలా ఏర్పాటు చేసిన పశు వుల పాక నమూనా, స్టార్లు ఆకర్షణీయంగా నిలిచాయి.

మంగళగిరి టౌన్: శాంతి, ప్రేమ, కరుణతో మాన వాళికి శుభ సందేశం అందించిన కరుణామ యుడి జన్మదిన వేడుకలకు మంగళగిరి నియోజ కవర్గం ముస్తాబయింది. ఇప్పటికే పలు ప్రాం తాల్లోని చర్చిలను విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు. బుధవారం అర్ధరాత్రి నుంచి పలు ప్రార్థనా మందిరాల్లో క్రిస్మస్ ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. మంగళగిరి పట్టణ పరిధి పాత లూథరన్ చర్చి, పార్క్‌రోడ్డులోని ఆర్సీఎం చర్చి, పాత బస్టాండ్ వద్ద గల టౌన్ చర్చి, బాప్టిస్ట్ పేట చర్చితో పాటు తాడేపల్లి, దుగ్గిరాలలో ప్రార్థనా మందిరాలు విద్యుత్ దీపాలతో దేదీ ప్యమానంగా వెలుగుతున్నాయి. గురువారం ఉదయం చర్చిల్లో క్రైస్తవులు క్రిస్మస్ ఆరాధనను భక్తిశ్రద్ధలతో నిర్వహించనున్నారు.

అందంగా మందిరాలు ముస్తాబు..

తాడికొండ: క్రిస్మస్‌కు గ్రామాల్లోని చర్చిలు అందం గా ముస్తాబయ్యాయి. బెత్లెహేములో ఏసుక్రీస్తు జననానికి సంబంధించిన సూచనలు తెలిపే క్రిస్మస్ స్టార్లను ఇప్పటికే గ్రామాల్లో భారీగా ఏర్పాటు చేశారు. పండుగ సందర్భంగా చర్చి లను సుందరంగా అలంకరించారు. బాలయేసు పుట్టిన సందర్భంగా గ్రామాల్లో తేరు ప్రదర్శనలు నిర్వహించి భారీగా మేళతాళాలు, బాణసంచా నడుమ ఊరేగిస్తారు. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో సందడి వాతావరణం నెలకొంది. బుధవారం అర్ధరాత్రి అన్ని చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి క్రీస్తు పుట్టినరోజు విశిష్ట తను పాస్టర్లు విశ్వాసులకు తెలియజేయను న్నారు.

విద్యుత్ దీపాల వెలుగుల్లో కాంతులీనుతున్న రావెల చర్చి

విద్యుత్ దీపాల వెలుగులో పాత మంగళగిరి లూథరన్ చర్చి

ఆకర్షణీయంగా పశువుల పాక

తాడేపల్లిలో వినూత్నంగా శాంటాక్లాజా

రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు చేసుకోవాలి

తాడేపల్లి రూరల్: తాడేపల్లి రూరల్ పరిధి కుంచనపల్లి, గుండిమెడ గ్రామాల్లో పంట వేసిన రైతులందరూ రైతు సేవా కేంద్రాల్లో పంట నమోదు చేయించు కోవాలని మండల వ్యవసాయ అధికారిణి పి.శిరీష పేర్కొన్నారు. బుధవారం ఆయా గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆమె మాట్లాడుతూ.. రబీ 2025 పంట నమోదు కార్యక్రమం ప్రారంభమైందని, పంట వేసిన రైతులు తమ పేర్లను నమోదు చేయించుకోవాలని సూచించారు. మొక్కజొన్న వేస్తున్న రైతులు క్లోరాంట్రి నిలి ప్రోల్, థయామిథాక్సమ్ కెమికల్‌లో విత్తనశుద్ధి చేసుకోవాలని వివరించారు. ఇలా చేయడం వల్ల తొలి 25 రోజులు కత్తెర పురుగు, గులాబీరంగు పురుగు నుంచి పంటకు రక్షణ లభిస్తుందని తెలియజేశారు.

మాట్లాడుతున్న తాడేపల్లి మండల వ్యవసాయ అధికారిణి శిరీష

విత్తనశుద్ధి చేయని రైతులు వేపనూనె 150 పీపీఎం ఎక రానికి ఒక లీటరు పిచికారీ చేసుకోవాలని సూచిం చారు. కార్యక్రమంలో ఏఈవోలు పావని, రమేష్, వీఏఏ అఖిల్, రైతులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు

ఫిరంగిపురం: మండల కేంద్రంలోని బాలఏసు దేవాలయంలో క్రీస్తు జయంతికి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేసినట్లు సీఐ శివరామకృష్ణ అన్నారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో బందోబస్తుకు వచ్చిన సిబ్బందికి బుధవారం పలు సూచనలు ఇచ్చారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భద్రతా ఏర్పా ట్లలో భాగంగా జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆదేశాల మేరకు జిల్లాలోని పలు పోలీస్‌స్టేషన్ల నుం చి నలుగురు సీఐలు, 10మంది ఎస్ఐలు, 100మం ది వరకు పోలీసులు వచ్చారని చెప్పారు. ఉత్సవా లల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా, ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా అప్ర మత్తంగా ఉండాలన్నారు. నరసరావుపేట నుంచి వచ్చే వాహనాలకు గాలిబాలి ప్లేగ్రౌండులోను, గుం

మాట్లాడుతున్న సీఐ శివరామకృష్ణ

టూరు నుంచి వచ్చే వాహనాలకు మార్నింగ్ స్టార్ కళాశాల స్టేడియంలో, సత్తెనపల్లి నుంచి వచ్చే వాహనాలకు రైల్వే గేటు సమీపంలో ఏర్పాట్లు చేశామన్నారు. ఆయన వెంట ఎస్ఐలు సురేష్, శ్రీని వాసరావు, సిబ్బంది ఉన్నారు.

చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలి

దుగ్గిరాల: పని హక్కులను కాలరాస్తూ మహాత్మా గాం ధీ పేరు తొలగించి వీబీ జీ రాంజీ పేరుతో తెచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ సీపీఎం నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బుధవారం దుగ్గి రాల మండలం చిలువూరు గ్రామంలో నాయకుల శని వారం తలపెట్టిన చలో రాజ్ భవన్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ కరపత్రాలు పంపిణీ చేశారు. సెంటర్‌లో వీబీ రాంజీ కొత్త చట్టం జీవో ప్రతులను దహనం చేసి నిరసన తెలిపారు. అనం తరం వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం పేరు మార్చడం దుర్మార్గం అని పేర్కొన్నారు. కార్యక్రమం లో నాయకులు జెట్టి బాలరాజు, ఎం.కోటేశ్వరరావు,

జీవో కాపీ ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

కె.ధర్మయ్య, కె.కోటేశ్వరరావు, ఆర్.భూషణం, డి.నాగే శ్వరరావు, పాప, శశి, శ్రీనివాసరావు, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలి

తెనాలిటౌన్: ఎరువుల షాపులు, సొసైటీల ద్వారా రైతులకు విక్రయించే యూరియా, డీఏపీ, ఇతర కాం ప్లెక్స్ ఎరువులు ఎమ్మార్పీ ధరలకే విక్రయించాలని ఏడీఏ ఆర్.విజయబాబు సూచించారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులోని మండల వ్యవసా యాధికారి కార్యాలయంలో బుధవారం తెనాలి సబ్ డివిజన్ పరిధిలోని తెనాలి, కొల్లిపర, దుగ్గిరాల మం డలాల ఎరువుల డీలర్లు, వ్యవసాయాధికారులతో సమావేశం నిర్వహించారు. ఏడీఏ విజయబాబు పాల్గొని మాట్లాడారు. రబీ సీజన్‌గా రైతులు జొన్న, మొక్కజొన్న పంటలు వేసినట్లు తెలిపారు. వీటికి అవసరమైన యూరియా, డీఏపీ, ఇతర కాంప్లెక్స్ ఎరువులు ఎమ్మార్పీ ధరకే విక్రయించాలని స్పష్టం చేశారు. ధరల పట్టిక షాపుముందు ప్రదర్శించాలని అన్నారు. రికార్డులు, రిజిస్టర్లు ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు.

రాజ్యాధికారమే లక్ష్యంగా సంఘాన్ని బలోపేతం చేయాలి

మంగళగిరి టౌన్: రాజ్యాధికా రమే లక్ష్యంగా సంఘాన్ని బలో పేతం చేయాలని ఏపీ బీసీ సం క్షేమ సంఘ రాష్ట్ర అధ్యక్షులు కేశన శంకరరావు పిలుపుని చ్చారు. మంగళగిరి పట్టణ పరిధిలోని సంఘ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం సం ఘ పునఃనిర్మాణంలో భాగంగా జిల్లా, రాష్ట్రస్థాయి పదవులను కేటాయిస్తూ పలువురికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడు తూ.. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో సంఘ నిర్మాణం పటిష్టంగా ఉందన్నారు. ప్రతి గ్రామంలో బీసీ జెండాలు ఎగిరేలా సంఘం ఎజెండాను ప్రతి ఒక్కరికీ చేర్చేలా కృషి చేయాలన్నారు. ప్రజా సంఘాన్ని రాజకీయ పార్టీగా మార్చి రానున్న 2029 ఎన్నికల్లో బీసీల రాజ్యాధికార సాధనకు కృషిచేసేలా బలోపేతం చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ క్రాంతి కుమార్, రాష్ట్ర యువజన విభాగ అధ్యక్షులు పారేపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నియామక పత్రాలు అందజేస్తున్న కేశన

ఆటో ఢీకొని వ్యక్తి మృతి

తాడికొండ: ఎదురుగా ఆటో నిర్లక్ష్యంగా రావడంతో ఓ వ్యక్తి ప్రమాదానికి గురై మృతి చెం దిన ఘటన తాడికొండ మం డలంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బడేపురం గ్రామానికి చెందిన ఉప్పలపాటి సుదర్శనరావు(43) ట్రావెల్స్ కార్లు బాడుగకు నడుపుతూ జీవనం సాగి స్తున్నారు. ఇందులో భాగంగా మంగళవారం ఉదయం 8 గంటలకు పని నిమిత్తం బయటకు వెళ్లిన ఆయన రాత్రి 10 గంటల సమయంలో తిరుగు ప్రయాణం అయ్యారు. లాం మలుపు వద్దకు రాగానే ఎదురుగా అధిక వేగంతో వస్తున్న ఆటో ఆయన మీదకు దూసుకురావడంతో ప్రమాదంలో తలకు బలమైన గాయమైంది. స్థానికులు గుంటూరు జీజీహెచ్‌కు తరలించగా చికిత్స పొందుతూ అక్కడ మరణించారు. మృతుడి భార్య శివపార్వతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కె.వాసు తెలిపారు. కాగా లాం వద్ద మలుపు ప్రమాదాలకు నిల యంగా మారిందని.. స్థానిక ప్రభుత్వ భూమిని ఆక్ర మించి వేసిన అక్రమ నివాసం తొలగించాలని గతం లో గ్రీవెన్స్‌లో పలువురు ఫిర్యాదు చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆక్రమణలు తొలగించి సూచీ బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

పారిశుద్ధ్య కార్మికుల సమ్మె విరమణ

ఫిరంగిపురం: మండల కేంద్రంలో పారిశుద్ధ్య కార్మి కులు వేతనాలు రాకపోవడంతో సీఐటీయూ మండల కార్యదర్శి షేక్.మస్తాన్‌వలి ఆధ్వర్యంలో మంగళవారం సమ్మెలో భాగంగా నిరసన వ్యక్తం చేశారు. కాగా ఎంపీ డీవో పి.శివసుబ్రహ్మణ్యం ఆదేశంతో వారికి ఇన్‌చార్జి పంచాయతీ కార్యదర్శి షేక్.ఫిరోజ్ రెండు నెలల వేత నాలు బుధవారం చెల్లించారు. మిగిలిన నాలుగు నెలల వేతనాలు పంచాయతీ నిధుల లభ్యతను బట్టి చెల్లించనున్నట్లు తెలిపారు. దీంతో కార్మికులు సమ్మెను విరమించి విధుల్లో చేశారు.

అనాధాశ్రమంలో చలపతి విద్యార్థుల క్రిస్మస్ వేడుకలు

మోతడక(తాడికొండ): క్రిస్మస్ పండుగను పురస్కరిం చుకుని మోతడక చలపతి ఇంజినీరింగ్ కళాశాల టెక్నో క్రాట్స్ సీఎస్‌సీ అసోసియేషన్ ఆధ్వర్యంలో వేడు కలు ఘనంగా నిర్వహించారు. గుంటూరు, పట్టాభి పురంలోని మాతృశ్రీ అనాధాశ్రమంలో విద్యార్థులు కేక్ కట్ చేసి చిన్నారులతో కలిసి ఆనం దాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారులకు అవసరమైన పలు వస్తు వులు అందజేసి మిఠాయిలు పంచారు. ఆటలు, పాటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ కె.నాగ శ్రీనివాసరావు, విద్యార్థులు పాల్గొన్నారు.

గంజాయిని నిరోధించడమే లక్ష్యం

తెనాలి రూరల్: గంజాయి నిర్మూలనే లక్ష్యంగా పోలీసులు పని చేస్తున్నారని డీఎస్పీ బి.జనార్దన రావు తెలిపారు. అదే లక్ష్యంతో సం కల్పం పేరిట నిర్వహిస్తున్న అవగా హన కార్యక్రమాన్ని బుధవారం స్థానిక లెక్చరర్స్ కాలనీలోని మహిత జూనియర్ కళాశాలలో నిర్వహించారు.

రాత్రి సమయంలో రయ్.. రయ్

భద్రతా చర్యలు పాటించని టిప్పర్ యజమానులు

తాడేపల్లి రూరల్: కృష్ణాయపాలెం, యర్రబాలెం, పెనుమాక తదితర గ్రామాల్లో మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ మట్టిని బయటకు తరలి స్తున్నారు. రాత్రి సమయంలో ఈ మట్టి బయటకు పంపిస్తుండడంతో టిప్పర్ డ్రైవర్లు పెద్ద శబ్దంతో హారన్లు కొడుతూ భద్రతా చర్యలు లేకుండా వాహన నడుపుతుండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. మంగళవారం అర్ధరాత్రి ఉండవల్లి సుందరయ్య చౌక్, బోటుయార్డు, ఎన్టీఆర్ కరకట్టపై నల్లమట్టి రోడ్డుపై పడింది. దీంతో ఆ మట్టి తడిగా ఉండడంతో మట్టి కుప్పలను ఢీకొని 10 నుంచి 15 మంది వాహనదారులు కిందపడి స్వల్ప గాయాల పాలయ్యారు. ఉండవల్లి సుందరయ్య చౌక్ వద్ద భారీగా మట్టిపడడంతో అటుగా వస్తున్న టీడీపీ మండల అధ్యక్షులు, ద్విచక్రవాహనంపై వెళు తున్న వారు పడడం గమనించి, మట్టి తవ్వకాలు నిర్వహిస్తున్న టిప్పర్లని నిలిపివేసి పోలీసులకు సమాచారం ఇచ్చారు. పార్టీ నుంచి టిప్పర్లను వదిలివేయాలని ఒత్తిడి రావడంతో వాటిని వది లివేసి, తాడేపల్లి ఎస్ఐ ఖాజావలికి సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలానికి తన సిబ్బందితో వచ్చిన ఖాజావలి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుని రోడ్డుపై ఉన్న మట్టిని తొల

రోడ్డుపై పడిన నల్లమట్టి

రహదారిపై నిలిపివేసిన టిప్పర్లు

గించారు. అధికారులు టిప్పర్ యజమానులపై చర్యలు తీసుకుని రాజధాని గ్రామాలకు వెళ్లే ప్రజల ప్రాణాలు కాపాడాలని పలువురు కోరు తున్నారు.

డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణమే లక్ష్యం

డీఎస్పీ మురళీకృష్ణ

తాడేపల్లి రూరల్: డ్రగ్స్, ఇతర మాదక ద్రవ్యాలు లేని సమాజాన్ని నిర్మించడమే పోలీసుల లక్ష్యంగా పనిచేస్తున్నారని రేంజ్ ఐజీ సర్వశ్రేష్ఠ తిపాఠి, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ గుంటూరు జిల్లా వ్యాప్తంగా డ్రగ్స్ నియంత్రణపై అవగాహన సదస్సులు నిర్వ హిస్తున్నారు. దానిలో భాగంగా నార్త్ సబ్ డివిజ న్‌లో మా సిబ్బంది వినూత్న రీతిలో ప్రచారం నిర్వ హిస్తున్నారని నార్త్ సబ్ డివిజన్ డీఎస్పీ మురళీకృష్ణ అన్నారు. బుధవారం తాడేపల్లి పోలీస్‌స్టేషన్‌లో డ్రగ్స్ నియంత్రణపై నిర్వహిస్తున్న ప్రచారంపై ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మురళీకృష్ణ మాట్లాడుతూ.. ఉన్నతా ధికారుల ఆదేశాల మేరకు సబ్ డివిజన్‌లో అన్ని పోలీస్‌స్టేషన్‌లలో ఉన్న సీఐలు, ఎస్ఐలు వినూత్న రీతిలో ఆడియో క్యాసెట్లు తయారు చేసి యువ

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ మురళీకృష్ణ

కులు, తల్లిదండ్రులు, విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్నారని తెలిపారు. ప్రతి కాలేజీ, ఫ్యాక్టరీ, ఇతర సంస్థల్లో ప్రజలు ఎక్కువగా ఉండే దగ్గర డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాలను వివరించి అవగాహన కల్పిస్తున్నామని.. భవిష్యత్తులో డ్రగ్స్ లేని సమా జాన్ని నిర్మించడమే పోలీసుల లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

పరీక్షలకు సన్నద్ధం కావాలి

తాడేపల్లి రూరల్: రానున్న పదో తరగతి పరీక్ష లకు విద్యార్థులు సన్నద్ధం కావాలని తాడేపల్లి ఎమ్మార్వో డి.సీతారామయ్య సూచించారు. తాడే పల్లి పట్టణ పరిధి జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రానున్న 10వ తరగతి పరీక్షల నేప థ్యంలో విద్యార్థులకు పలు సూచనలు చేశారు. విద్యాశక్తి, 100 రోజుల సంసిద్ధత కార్యక్రమం గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. పరీక్ష లకు సిద్ధమవుతున్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థు లకు మార్చి 10వ తేదీ వరకు విద్యాశాఖ నిర్వ హించ తలపెట్టిన 100 రోజుల కార్యక్రమంలో విద్యార్థులు భాగస్వాములు కావాలని పేర్కొ న్నారు. చదువులో వెనుకబడిన విద్యార్థులు మం చి మార్కులు సాధించేలా ప్రోత్సహించాలని

విద్యార్థులకు సూచనలు చేస్తున్న సీతారామయ్య

ఉపాధ్యాయులకు సూచించారు. ప్రభుత్వ పథ కాలు సజావుగా సాగుతున్నాయో లేదో పరిశీలిం చి సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠ శాల ప్రధానోపాధ్యాయులు భీమిరెడ్డి తాతిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలతో భవిష్యత్తు నాశనం

మంగళగిరి టౌన్: మాదక ద్రవ్యాల అలవాటుతో భవిష్యత్తు నాశనం అవుతుందని.. మాదక ద్రవ్యాల నివారణకు సమష్టిగా కృషి చేయాలని మంగళగిరి పట్టణ ఎస్ఐ వల్లపు శ్రీహరిబాబు సూచించారు. మంగళగిరి పట్టణం అరవింద పాఠశాలలో విద్యార్థులకు సంకల్పం కార్యక్రమం లో భాగంగా మాదక ద్రవ్యాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడు తూ.. ప్రతి ఒక్కరూ మాదక ద్రవ్యాలకు వ్యతిరే కంగా పోరాటం చేయాలన్నారు. డ్రగ్స్ వినియో గంతో భవిష్యత్తు అంధకారం అవుతుందని, వాటిని దూరంగా ఉండాలని సూచించారు. డ్రగ్స్ విక్రయాలు, కొనుగోలు, లేదా ఎవరైనా తీసుకుం టే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఇచ్చిన వారి విషయాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. మాదక ద్రవ్యాల నియంత్రణకు

విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ శ్రీహరిబాబు

పోలీస్‌శాఖ యువతలో చైతన్యం తీసుకువచ్చేం దుకే సంకల్పం కార్యక్రమం చేపట్టినట్లు పేర్కొన్నారు. అనంతరం విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో పాఠశాల యాజ మాన్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలపై లోకేష్ స్పందించాలి

మంగళగిరి టౌన్: ఎంబుక్ కార్మికులు ఎదుర్కొం టున్న సమస్యల పరిష్కారానికి మంత్రి నారా లోకేష్ స్పందించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఏపీ మున్సిపల వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎంటీఎంసీ కార్యాలయం ఎదుట ఆరో రోజు నిరసన దీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిరంకుశంగా వ్యవహరి స్తున్నాయని విమర్శించారు. ఎంబుక్ కార్మికులకు రూ.10 వేల వేతనంతో నైట్ డ్యూటీలు చేయించారని,

నిరసన వ్యక్తం చేస్తున్న ఎంబుక్ కార్మికులు

ప్రస్తుతం పగలు డ్యూటీలు వేస్తున్నారని, వీరికి ఆప్కాస్ కార్మికులులా రూ.21 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. చెంగయ్య, వెంకటేశ్వర్లు, జవహర్ లాల్, వాసంతి, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్-1 (ఆర్ఏసీపీసీ-1), కె.కె.టవర్స్, మొదటి అంతస్థు, యం.జి.రోడ్డు, విజయవాడ-520 010, యన్‌టీఆర్ జిల్లా.

ఇ-వేలం ద్వారా వాహనము అమ్మకం

ఈ దిగువ ఉదహరించిన ఖాతాదారు మా బ్యాంకు నుండి వాహనములు కొనుగోలు నిమిత్తం లోను సౌకర్యమును పొందియున్నారు. బ్యాంకుకు చెల్లించవలసిన వాయిదాలను సక్రమంగా చెల్లించనందున బ్యాంకు వారు వాహనములను స్వాధీనం చేసుకొని "ఎక్కడ ఉన్నది ఉన్నట్లుగానే ఏది ఉన్నది ఉన్నట్లుగానే మరియు ఏది ఉంటే అది ఉన్నది ఉన్నట్లుగానే" వేలం ద్వారా దిగువ తెలిపిన తేదీన అమ్ముటకు నిర్ణయించినారు. వాహనముల లోన్ ఖాతాకు అసలు బకాయిసొమ్ము, వడ్డీ మరియు ఇతర ఖర్చులు రాబట్టుకొనుటకై ఇ-వేలమునకు ఆహ్వానించడమైనది.

వ. నెం.	ఋణగ్రహీత పేరు & ఖాతా నెం. & బ్రాంచి పేరు	వాహన వివరములు, రిజిస్ట్రేషన్ నెం., మోడల్	రిజర్వు ధర & ఇఎమ్‌డి	వేలం సమయం	వాహన వివరములకు సంప్రదించవచ్చు
1	శ్రీమతి ముప్పాల సుధారాణి అకౌంట్ నెం.42466883845 బ్రాంచి: సూర్యారావుపేట (11098)	Volvo XC90 B6 AP40 BD 9999 / 2023 / Petrol / ENGINE NO. 4955906	Rs.50,40,000/- & Rs.5,04,000/-	11.00 AM to 5.00 PM	8985644774 Rahamtulla

ఇ-వేలం తేది మరియు సమయం: 07-01-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 5.00 గం॥ల వరకు

బిడ్ పెంపుదల: బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.5,000/- లతో గుణింపు ఆన్‌లైన్‌లో హెచ్చించవలెను.

నియమనిబంధనలు: (1) రిజర్వు ధర కన్నా తక్కువ ధరకు వాహనము అమ్మబడదు. (2) విజయవంతమైన పాటదారుడు బిడ్ మొత్తం మీద 15% మొత్తము వెంటనే చెల్లించవలెను, మిగిలిన సొమ్మును 7 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా ఇప్పటివరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. (3) వేలం వాయిదా వేయుటకు రద్దుచేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. (4) వాహనం రిజిస్ట్రేషన్ బాధ్యత విజయవంతమైన బిడ్డర్‌ది మాత్రమే మరియు రిజిస్ట్రేషన్ పేరు మారిన తరువాత మాత్రమే వాహనం ఇవ్వబడును. (5) వాహనం పార్కింగ్ యార్డు యొక్క అద్దె విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను. (6) ఇతర వివరములకు అధీకృత అధికారి, SBI, HLC-1 (RACPC-1), విజయవాడ, సెల్: 9424690028, 8985644774 నందు మరియు ఇ-వేలం కొరకు please visit https://baanknet.com నందు సందర్శించగలరు.
గమనిక: వాహనం యొక్క రిజిస్ట్రేషన్ పేరు మార్పునకు మరియు వాహనం యొక్క రిజిస్ట్రేషన్ ఛార్జీలు విజయవంతమైన బిడ్డర్ చెల్లించవలెను. బ్యాంక్ వారికి ఎటువంటి సంబంధం లేదు. *షరతులు మరియు నిబంధనలు వర్తిస్తాయి.

తేది: 24-12-2025, ప్రదేశం: విజయవాడ
సం/- అధీకృత అధికారి, SBI, RACPC-I, విజయవాడ

క్లుప్తంగా...

పెన్సిల్ గుచ్చుకుని.. బాలుడి మృతి

స్కూల్ మైదానంలో పరుగెడుతుండగా గొంతు కింద భాగంలో దిగిన పెన్సిల్

విహార్ (ఫైల్)

కూసుమంచి (ఖమ్మం): ప్రమాదవశాత్తు కింద పడ్డ బాలుడి చేతిలోని పదునైన పెన్సిల్ గొంతు కిందభాగంలో దిగడంతో మృత్యువాతపడ్డాడు. ఈ ఘటన ఖమ్మం జిల్లాలో చోటుచేసుకుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం నాయకన్ గూడెంకు చెందిన మేడవరపు ఉపేంద్రాచారి – మౌనిక దంపతులకు కుమారుడు విహార్ (8), కుమార్తె వర్షిత సంతానం. విహార్ స్థానిక ప్రైవేట్ పాఠశాలలో యూకేజీ, వర్షిత ఎల్‌కేజీ చదువుతున్నారు. రోజులాగే బుధవారం ఉదయం పిల్లలిద్దరూ బస్సులో పాఠశాలకు వెళ్లారు. మధ్యాహ్నం మూత్రవిసర్జన కోసం విహార్ మిగతా విద్యార్థులతో కలిసి వెళ్లాడు. ఆ తర్వాత పాఠశాల మైదానంలో పరుగెత్తుకుని వస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడ్డాడు. అయితే బాలుడి చేతిలో పదునుగా చెక్కిన పెన్సిల్ ఉండటంతో బోల్తా పడగానే బాలుడి గొంతు కింది భాగంలో అది దిగబడింది. దీంతో తీవ్ర రక్తస్రావం అవుతుండటంతో విద్యార్థులు పైకి లేపి ఉపాధ్యాయులకు తెలిపారు. కరస్పాండెంట్ నాగార్జున, ఉపాధ్యాయులు వచ్చి బాలుడిని తొలుత స్థానిక ఆర్‌ఎంపీ వద్దకు తీసుకొచ్చారు. అక్కడి నుంచి అంబులెన్స్‌లో ఖమ్మం తరలిస్తుండగా ఊపిరి వదిలాడు. కాగా, ఉదయం ఆనందంగా ఇంటి నుంచి వెళ్లిన పిల్లలు ఇంకాసేపట్లో వస్తారని తల్లిదండ్రులు ఎదురుచూస్తుండగా ప్రమాదం విషయం తెలియడంతో ఆస్పత్రికి చేరుకుని కన్నీరుమున్నీరయ్యారు. విహార్ మరణంపై అనుమానాలు ఉన్నాయని తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై నాగరాజు తెలిపారు.

అమరావతిలో నేడు వాజ్‌పేయి విగ్రహావిష్కరణ

సాక్షి, అమరావతి: మాజీ ప్రధాని వాజ్‌పేయి శత జయంతి నేపథ్యంలో గురువారం అమరావతిలో ఆయన స్మృతివనంతోపాటు విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు బీజేపీ ఏపీ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ తెలిపారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా నిర్వహించనున్న బహిరంగసభలో కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, సీఎం చంద్రబాబుతోపాటు పలువురు మంత్రులు పాల్గొంటారని తెలిపారు.

ఉప్పర శివానికి పీఎం రాష్ట్రీయ బాల పురస్కార్

సాక్షి, అమరావతి : కర్నూలు జిల్లా మద్దికెర గ్రామానికి చెందిన జవహర్ నవోదయ విద్యార్థిని హోసూరు ఉప్పర శివానికి ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కార్ (పీఎంఆర్‌బీపీ)–2025 లభించింది. ఉప్పర లలిత, వీరప్ప దంపతుల కుమార్తె శివానికి చిన్నతనంలోనే పోలియో సోకింది. పుట్టుకతోనే దివ్యాంగురాలు (కుడి చేయి లేదు). తల్లి రెండు నెలల క్రితం మరణించింది. తండ్రి ఆకు కూరలు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఈ క్రమంలో ప్రతిభకు వైకల్యం అడ్డంకి కాదని నిరూపిస్తూ శివాని.. పారా స్పోర్ట్స్ క్రీడాకారిణిగా రాణిస్తోంది. ఎఫ్ 46 సబ్ జూనియర్ విభాగంలో షాట్ పుట్, జావెలిన్ త్రో ఈవెంట్లలో అంతర్జాతీయ, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయి పోటీల్లో పతకాలు సాధించింది. ఇటీవల గుజరాత్ ఎఫ్ 46 విభాగంలో జావెలిన్ త్రోలో పాల్గొని బంగారు పతకం సాధించింది. ప్రస్తుతం శివాని ఇంటర్ చదువుతోంది. దేశవ్యాప్తంగా ఈ నెల 26న జరిగే వీర్ బల్ దివస్ వేడుకల్లో శివాని పీఎంఆర్‌బీపీ పురస్కారాన్ని అందుకుంటారు. శివానికి పురస్కారం రావడంపై అమరావతి ఏపీటీఎఫ్ తరఫున సంఘం అధ్యక్షుడు సివి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు.

సినిమా టికెట్ల ధరల పెంపునకు ఒకే విధానం

జీవో తీసుకొస్తామన్న మంత్రి దుర్గేష్

అమరావతి : కొత్త సినిమా విడుదలైనప్పుడల్లా టికెట్ల ధరల పెంపు విషయంలో అప్పటికప్పుడు ఆదేశాలిచ్చే పరిస్థితులు లేకుండా అన్ని సినిమాలకు ఒకే విధానం వర్తించేలా సమగ్ర జీవో తీసుకురావాలని భావిస్తున్నట్లు సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఏపీలో సినిమా టికెట్ల రేట్ల హేతుబద్ధీకరణపై కమిటీ బుధవారం సచివాలయంలో సమావేశమైంది. అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ సినిమా బడ్జెట్‌ను బట్టి విడివిడిగా జీవోలు ఇచ్చే పద్ధతికి స్వస్తి పలికి, ఒకే విధానం కింద టికెట్ల ధరలు ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఇందుకోసం త్వరలోనే డిస్ట్రిబ్యూటర్లు, నిర్మాతలతో సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. సినీ పరిశ్రమ సమస్యలు కూడా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. లో బడ్జెట్, హై బడ్జెట్ సినిమాలకు ఎంత ధర ఉండాలనే అంశంపై కమిటీ చర్చిస్తోందన్నారు. ఎంత శాతం ఆంధ్రప్రదేశ్‌లో చిత్రీకరించాలన్న అంశంపై కూడా నిబంధనలు నిర్ణయిస్తామన్నారు.

ఆగస్టు 1 నుంచి బీఎల్‌వోలకు పెరిగిన వేతనం అమలు

సాక్షి, అమరావతి: ఓటర్ల జాబితా తయారీలో కీలకపాత్ర పోషించే బూత్ లెవల్ ఆఫీసర్లు (బీఎల్‌వో), సూపర్‌వైజర్ల గౌరవ వేతనాలను పెంచుతూ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వివేక్ యాదవ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. పెరిగిన వేతనాలు ఆగస్టు 1, 2025 నుంచి అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు.

సాహో ఇస్రో!

విజయవంతంగా కక్ష్యలోకి చేరిన బ్లూ బర్డ్ బ్లాక్‌-2 ఉపగ్రహం

సూళ్లూరుపేట: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చరిత్రలో మరో కలికితురాయి. వాణిజ్య ప్రయోగాల్లో కీలక ముందడుగు. తిరుపతి జిల్లా శ్రీహరికోటలోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ (షార్) నుంచి బుధవారం చేపట్టిన బాహుబలి రాకెట్ 'లాంచ్ వెహికల్ మార్క్ (ఎల్‌వీఎం3)–ఎం6' ప్రయోగం విజయవంతమైంది. దీనిద్వారా అమెరికాకు చెందిన 6,499 కిలోల బరువైన అడ్వాన్స్‌డ్ కమ్యూనికేషన్స్ ఉపగ్రహం 'బ్లూ బర్డ్ బ్లాక్–2'ను దిగ్విజయంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు. ఇస్రో చరిత్రలో ఇదే భారీ ఉపగ్రహం కావడం విశేషం. అమెరికా సంస్థ ఏఎస్‌టీ స్పేస్ మొబైల్‌తో కలిసి ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఈ ప్రయోగం చేపట్టింది.

ఆసాంతం సజావుగా ప్రక్రియ

మంగళవారం ఉదయం 8.59 గంటలకు మొదలైన కౌంట్‌డౌన్... బుధవారం ఉదయం 8.59 గంటలకు రెండో ప్రయోగ వేదిక నుంచి 43.5 మీటర్ల పొడవైన ఇస్రో బాహుబలి రాకెట్ ఎల్‌వీఎం3–ఎం6 నిప్పులు చిమ్ముతూ నింగిలోకి దూసుకెళ్లడం ద్వారా పూర్తయింది. మూడు దశల్లో ప్రయోగం సాగింది. భూమి నుంచి బయల్దేరిన 16 నిమిషాల అనంతరం 'బ్లూ బర్డ్ బ్లాక్–2' ఉపగ్రహం... వ్యోమ నౌక నుంచి విడివడింది. 520 కిలోమీటర్ల ఎత్తులో ఉన్న కక్ష్యలోకి విజయవంతంగా చేరింది. ఈ విషయాన్ని ఏఎస్‌టీ సంస్థ కూడా ధ్రువీకరించింది.

ఇస్రో శాస్త్రవేత్తలకు వైఎస్ జగన్ అభినందనలు

సాక్షి, అమరావతి : ఎల్‌వీఎం3 – ఎం6/బ్లూబర్డ్ బ్లాక్ 2 మిషన్ విజయవంతంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలకు ఆయన అభినందనలు తెలిపారు. 'ఇస్రో శాస్త్రవేత్తలు శాటిలైట్‌ని విజయవంతంగా కక్ష్యలోకి చేర్చడం మన శాస్త్రీయ నైపుణ్యానికి నిదర్శనం. దేశానికి స్ఫూర్తినిస్తూ నిరంతరం కృషి చేస్తున్న శాస్త్రవేత్తలు, ఇంజినీర్లకు అభినందనలు' అని వైఎస్ జగన్ బుధవారం 'ఎక్స్'లో పోస్టు చేశారు.

మిన్నంటిన హర్షధ్వానాలు...

రాకెట్‌లో ఒక్కొక్క దశ అద్భుతంగా పనిచేస్తూ వెళ్లడం ...బాహుబలి రాకెట్‌గా పేరుగాంచిన ఎల్‌వీఎం3 వరుసగా తొమ్మిదోసారి విజయవంతం కావడంతో కంట్రోల్ రూమ్‌లోని శాస్త్రవేత్తలు హర్షధ్వానాలు చేశారు. తాము ఊహించిన అద్భుతం సాధ్యమైందని, ఇస్రో చరిత్రలో ఇది చెరిగిపోని రికార్డు అని, తమలో సరికొత్త ఉత్సాహం నింపిందని పొంగిపోయారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని ఆనందం పంచుకున్నారు.

ఎక్కడినుంచైనా హలోహలో...

ఉపగ్రహాల నుంచి నేరుగా మొబైల్ ఫోన్లకు కనెక్టివిటీ లక్ష్యంతో బ్లూబర్డ్ బ్లాక్–2 మిషన్‌ను తలపెట్టారు. ప్రపంచంలో ఏ మూలన ఉన్నా, ఏ వేళలో అయినా, ఎవరికైనా 4జీ, 5 జీ వాయిస్, వీడియో కాల్స్, మెసేజ్‌లు, ప్రసారాలు అందించాలన్నది ఏఎస్‌టీ సంస్థ లక్ష్యం. బ్లూబర్డ్ బ్లాక్–2 ఉపగ్రహాన్ని అమెరికాలోని టెక్సాస్‌లో అభివృద్ధి చేశారు. విప్లవాత్మక సాంకేతిక పరిజ్ఞానం కలిగి ఉంది. దీనికి 64 చదరపు మీటర్ల వినూత్న యాంటెన్నా ఉంది. భూమికి తక్కువ దూరంలోని లియో ఆర్బిట్ నుంచి పనిచేస్తుంది.

వాణిజ్య ప్రయోగాల్లో మరోసారి సత్తా చాటారు

ఎల్‌వీఎం3–ఎం6 రాకెట్ ప్రయోగం దిగ్విజయం కావడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. ఇస్రో శాస్త్రవేత్తలను అభినందించారు. ప్రపంచ వాణిజ్య ప్రయోగాల్లో మన దేశ సత్తాను మరోసారి చాటారని కొనియాడారు. అంతరిక్ష రంగంలో భారత్ అత్యున్నత శిఖరాలకు చేరుతోందంటూ ట్వీట్ చేశారు.

–ఇస్రో శాస్త్రవేత్తలకు ప్రధాని మోదీ అభినందనలు

ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రయోగం...

ఎల్‌వీఎం3–ఎం6 ప్రయోగం ప్రపంచంలోనే అత్యుత్తమ ప్రయోగాల్లో ఒకటి అని ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్ పేర్కొన్నారు. శాస్త్రవేత్తలను అభినందించిన ఆయన... ఎల్‌వీఎం ప్రయోగాల్లో వైఫల్యం లేని విషయాన్ని గుర్తుచేశారు. ఈ రాకెట్‌ను అతితక్కువ సమయంలో రూపొందించి దిగ్విజయంగా ప్రయోగించామన్నారు. భారత దేశ భూభాగం నుంచి ఎగిరిన అతిపెద్ద రాకెట్ ఇదేనన్నారు. గగన్‌యాన్‌కు సిద్ధమవుతున్న నేపథ్యంలో తాజా విజయం ఆత్మవిశ్వాసం అందిస్తుందని చెప్పారు. ఎల్‌వీఎం3–ఎం6 విజయంతో ప్రపంచంలో ఇస్రో స్థాయిని మరింత పెంచిందన్నారు.

–ఇస్రో ఛైర్మన్ డాక్టర్ వి.నారాయణన్

జేఈఈ ప్రశ్నావళి @ ఏఐ!

జాతీయ ప్రవేశ పరీక్షల్లో కీలకపాత్ర పోషించనున్న కృత్రిమ మేధ

- డేటా ఆధారిత ప్రశ్నపత్రాల రూపకల్పన
- తొలుత జేఈఈ మెయిన్స్‌తో ప్రయోగం
- తర్వాత అన్ని పోటీ పరీక్షలకు ఏఐ టూల్
- కేంద్రానికి బాంబే ఐఐటీ నివేదిక
- సవాళ్లను తేలికగా తీసుకోవద్దంటున్న మద్రాస్ ఐఐటీ



సాక్షి, హైదరాబాద్: జాతీయ పోటీ పరీక్షల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలకపాత్ర పోషించబోతోంది. కేంద్ర విద్యాశాఖ ఈ దిశగా కీలక నిర్ణయం తీసుకోనుంది. ప్రధానంగా జేఈఈ మెయిన్స్‌లో వీలైనంత త్వరగా ఏఐని అందుబాటులోకి తేనున్నారు. కాన్సెప్ట్ క్లారిటీ మాడ్యూల్స్‌ను రంగంలోకి దించబోతున్నారు. ఐఐటీ ముంబై ఇందుకు సంబంధించిన అధ్యయనం పూర్తిచేసింది. సాధ్యాసాధ్యాలపై కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చింది. ఐఐటీలు, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీతో కేంద్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు త్వరలో సమావేశం ఏర్పాటు చేయబోతున్నారు. వచ్చే ఏడాది జరిగే జేఈఈ మెయిన్స్ రెండో విడత పరీక్షలో కొంతమేర దీన్ని అనుసరించాలని నిర్ణయించినట్టు ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. ఈ ప్రయోగంలో ఎదురయ్యే సవాళ్లపై సమీక్షిస్తారు. మార్పులు, చేర్పుల తర్వాత 2027లో పూర్తిస్థాయిలో ఏఐని అందుబాటులోకి తేవాలని భావిస్తున్నారు. తొలుత జేఈఈ వరకూ పరిమితం చేసి, ఆ తర్వాత నీట్, ఇతర ప్రవేశ పరీక్షలకు ఏఐని అందుబాటులోకి తేవాలనే యోచనలో ఉన్నారు.

సెక్యూరిటీ మాడ్యూల్స్‌పై కసరత్తు

జేఈఈ పరీక్షను దేశవ్యాప్తంగా 10 లక్షల మందికి పైగా విద్యార్థులు రాస్తున్నారు. ఆన్‌లైన్ విధానంలో జరిగే ఈ పరీక్షకు ప్రశ్నపత్రం రూపకల్పన మొదలు, మూల్యాంకనం వరకూ జాగ్రత్తగా వ్యవహరించాల్సి ఉంటుంది. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో పటిష్టమైన సెక్యూరిటీ ఫీచర్స్ ఉండాలని ఐఐటీ–బాంబే కేంద్రానికి సూచించింది. ప్రతీ పోటీ పరీక్షకు ప్రత్యేక లాంగ్ లెర్నింగ్ మాడ్యూల్స్ అవసరం ఉందని పేర్కొంది. ప్రశ్నపత్రాల తయారీ, ఏఐ ఆధారిత డేటా అనలిటిక్స్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపింది. అమెరికా, కెనడా, ఆస్ట్రేలియాతోపాటు పలు దేశాల్లో ఏఐ ఆధారిత మాడ్యూల్స్‌ను ప్రత్యేకంగా రూపొందించారు. సైబర్ నేరాలకు సాధ్యం కాని ఫైర్‌వాల్స్ రూపొందించినట్లు ముంబై–ఐఐటీ అధ్యయనంలో వెల్లడైంది. ప్రస్తుతం జేఈఈ ప్రశ్నపత్రాన్ని దాదాపు పది సెట్లుగా తయారు చేస్తారు. ఇందులో కఠినం, మధ్యస్థం, సాధారణ ప్రశ్నలు ఉంటాయి. వీటిలో సాఫ్ట్‌వేర్ ఆధారంగానే పది సెట్ల నుంచి ప్రశ్నలు ఎంపికవుతాయి. ఏఐ టెక్నాలజీతో చాప్టర్స్, సిలబస్ ఆధారంగా డేటాను ఫీడ్ చేస్తారు. వీటిలో ఏఐ మాడ్యూల్స్ అవసరమైన ప్రశ్నలను ఎంపిక చేస్తాయి. తుది కూర్పు తర్వాత ప్రశ్నపత్రం కేంద్రీకృత అధికారి పాస్‌వర్డ్‌తోనే పరీక్ష కేంద్రాల్లో ఓపెన్ అవుతుంది. అందువల్ల ఎట్టి పరిస్థితుల్లోనూ హాక్ అవ్వడానికి, ప్రశ్నపత్రం లీక్ అయ్యేందుకు ఆస్కారం ఉండదని నిపుణులు అంటున్నారు. ఏఐకి అందించే డేటా కూడా అత్యంత గోప్యంగా ఉండాలని చెబుతున్నారు.

సమస్యల పరిష్కారంపై సాధన

డేటా ప్రైవసీ, అల్గారిథమ్‌లో కొన్ని సమస్యలు న్నాయని ఐఐటీ–మద్రాస్ నిపుణులు అంటున్నారు. ఫీడ్ చేసే డేటా ఇతర సంస్థలకు వెళ్తే, ఏఐ టూల్ అక్కడా ఉంటే ప్రశ్నలు కొన్ని ముందే తెలిసే వీలుందని భావిస్తున్నారు. సంప్రదాయంగా జరిగే ప్రశ్నపత్రం కూర్పులో మేథ్స్, ఫిజిక్స్‌లో ట్విస్ట్ చేసే ప్రశ్నల తయారీ కోసం ఏఐకి సరికొత్త మాడ్యూల్స్ అందించాలి. లేకపోతే చాప్టర్ ఆధారంగానే సాధారణ ప్రశ్నావళి వస్తుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏఐ ప్రపంచవ్యాప్తంగా ఉంటుంది.. అనేక దేశాల డేటా కేంద్రాలకు సమన్వయం అవుతుంది. కాబట్టి ప్రశ్నావళి రూపకల్పనలో ఇతర డేటాను ఏఐ తీసుకుంటే, విద్యార్థులు గందరగోళానికి గురయ్యే అవకాశం ఉంటుంది. దేశంలోని పోటీ పరీక్షలకు, అందులోనూ ప్రతీ సబ్జెక్టుకు విస్తృతమైన దేశీయ డేటాను డేటా సెంటర్‌కు ఫీడ్ చేయడం, దాన్ని నిర్వహించడంపై కసరత్తు జరగాలని సూచిస్తున్నారు.

కోచింగ్‌లోనూ ఏఐ దూకుడు

- వాస్తవానికి ఆన్‌లైన్ కోచింగ్ కేంద్రాలు, కార్పొరేట్ కాలేజీలు ఇప్పటికే ఏఐని విరివిగా వాడుతున్నాయి. విద్యార్థి బలాలు, బలహీనతలు, వ్యక్తిగత స్టడీప్లాన్, రోజువారీ ప్రాక్టీస్ ప్రశ్నలు, సందేహాల నివృత్తికి 6.5 లక్షల మంది జేఈఈ రాసే విద్యార్థులు ఏఐ, చాట్‌బాట్‌ను వాడుతున్నారు. గత రెండేళ్ల ప్రశ్నల ఆధారంగా ట్రెండ్ అనాలసిస్‌ను ఏఐ అందిస్తోంది.
- విద్యార్థి స్థాయికి అనుగుణంగా ప్రశ్నలు తయారు చేస్తూ మాక్ టెస్టులు, అడాప్టివ్ లెర్నింగ్ టెస్టులను ఏఐ ట్యూటర్లు అందిస్తున్నాయి. సమయ పాలన, స్కోర్, ర్యాంకు అంచనాలను ఎప్పటికప్పుడు విశ్లేషించే ఏఐ అనుసంధాన ప్రిపరేషన్ మాడ్యూల్స్ అందుబాటులోకి వచ్చాయి.
- ఏఐ ప్రాక్టరింగ్‌తో ఫేస్ రికగ్నిషన్, విద్యార్థి ప్రవర్తనను గుర్తించే ఎల్‌ఎల్‌ఆర్‌ఎంలు రెండేళ్లుగా ప్రాచుర్యంలోకి వచ్చాయి. దీని ఆధారంగా పోటీ పరీక్షల్లో విద్యార్థిస్థాయి, ఆందోళనను ఆన్‌లైన్‌లో అందిస్తున్నారు. సలహాలు, సూచనలు ఏఐ నుంచి అందుతున్నాయి.
- ఏఐ ఆధారిత డిజిటల్ ప్లాట్‌ఫాంతో స్మార్ట్ కోచింగ్ వల్ల గ్రామీణ విద్యార్థులు నాణ్యమైన కంటెంట్ అందుకుంటున్నారు. ఆబ్జెక్టివ్ ప్రశ్నల్లో వేగంగా ఫలితాలు వస్తున్నాయి.

కోర్టు హాల్‌లో పోలీసుల దౌర్జన్యం

కోర్టు హాల్ నుంచి శివయ్యను లాక్కెళ్తున్న పోలీసులు

పోలీసుల తీరుకు నిరసనగా కోర్టు ఎదుట ధర్నా చేస్తున్న న్యాయవాదులు

- గంజాయి కేసులో సరెండర్ కావడానికి వచ్చిన నిందితుడు
- న్యాయమూర్తి నిర్ణయం తీసుకోక ముందే పోలీసుల ఓవరాక్షన్
- బెంచ్ దగ్గర కూర్చున్న నిందితుడిని మఫ్టీలో వచ్చి లాక్కెళ్లిన వైనం
- న్యాయస్థానంలో ఇది పద్ధతి కాదని వాదించిన న్యాయవాది తోసివేత
- పోలీసు అధికారులపై బార్ అసోసియేషన్ ఫిర్యాదు

పత్తికొండ (కర్నూలు) : గంజాయి కేసులో నిందితుడిగా ఉన్న ఓ వ్యక్తి సరెండర్ కావడానికి న్యాయస్థానానికి వచ్చి, సరెండర్ పిటిషన్ దాఖలు చేయగా... న్యాయమూర్తి నిర్ణయం తీసుకోక ముందే బెంచ్ దగ్గర కూర్చున్న నిందితుడిపై మఫ్టీలో వచ్చిన ఎస్‌ఐలు దౌర్జన్యం చేశారు. కోర్టు హాల్‌లోకి ప్రవేశించి ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ నిందితుడి చొక్కా పట్టుకొని లాక్కెళ్లారు. అడ్డుకున్న న్యాయవాదిని నెట్టివేసి జీపులో బలవంతగా తీసుకెళ్లారు. ఈ ఘటన కర్నూలు జిల్లా పత్తికొండలో బుధవారం కలకలం రేపింది. చిప్పగిరి మండలం డేగులపాడుకి చెందిన శివయ్య పొలంలో గంజాయి సాగు చేస్తుండటంతో మూడు రోజుల కిందట చిప్పగిరి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. దీంతో అతడు భయపడి పత్తికొండ కోర్టులో సరెండర్ కావడానికి వెనుక వైపు నుంచి గోడదూకి వచ్చాడు. వెంటనే న్యాయవాది ద్వారా పిటిషన్ దాఖలు చేశాడు. దీనిపై న్యాయమూర్తి నిర్ణయం తీసుకోవాల్సి వుండగా... ఇంతలో చిప్పగిరి, పత్తికొండ ఎస్‌ఐలు విజయ్‌కుమార్, సతీష్‌కుమార్ మఫ్టీలో కోర్టు హాలులోకి దూసుకొచ్చారు. అక్కడే బెంచీ దగ్గరలో కూర్చున్న శివయ్యను బలవంతగా బయటకు లాక్కెళ్లారు. కోర్టు హాలులోకి వచ్చి ఇలా దౌర్జన్యంగా తీసుకెళ్లడం ఎంత వరకు న్యాయమంటూ న్యాయవాదులు ప్రశ్నించినా లెక్కచేయకుండా వారిని పక్కకు నెట్టివేశారు. న్యాయవాదులపై దురుసుగా ప్రవర్తించి పోలీసు వాహనంలో శివయ్యను అక్రమంగా తీసుకెళ్లారు.

యూనిఫామ్ లేకుండా ప్రాంగణంలోకి ప్రవేశం

కోర్టు ప్రాంగణంలో ఉన్న వారిని అరెస్ట్ చేయకూడదన్న నిబంధనలను పోలీసులు గాలికొదిలేశారు. కనీసం యూనిఫామ్ లేకుండా అక్రమంగా కోర్టు హాల్‌లోకి ప్రవేశించి న్యాయస్థానాన్ని అగౌరవపర్చిన తీరు రాష్ట్రంలో ఖాకీల దుర్మార్గానికి అద్దం పడుతోంది. ఎస్‌ఐల దురుసు ప్రవర్తన న్యాయవాదులను విస్మయానికి గురిచేసింది. దీంతో వారిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఎదుట న్యాయవాదులు పెద్ద ఎత్తున ధర్నా చేశారు. ఈ సందర్భంగా భారీగా వాహనాల రాకపోకలు స్తంభించడంతో రూరల్ సీఐ పులిశేఖర్ అక్కడికి చేరుకుని ఎస్‌ఐలపై చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. అయితే పోలీసుల తీరుపై బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు డీఎస్పీ వెంకటరామయ్యకు ఫిర్యాదు చేశారు.

తహసీల్దార్ సీట్లో ఎమ్మెల్యే పల్లా

టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే పల్లా శ్రీనివాసరావు రాజ్యాంగ నిబంధనలకు తిలోదకాలిచ్చేసి గాజువాక తహసీల్దార్ సీట్లో బుధవారం సమీక్ష పేరిట కూర్చున్నారు. సదరు తహసీల్దార్ బత్తుల శ్రీనివాసరావు ఎమ్మెల్యే పక్కన చేతులు కట్టుకుని కూర్చున్నారు. ఈ ఘటనపై రెవెన్యూ వర్గాలు మండిపడుతూ మెజిస్ట్రేటివ్ అధికారుల సీట్లలో ఎమ్మెల్యే ఎలా కూర్చుంటారని ప్రశ్నిస్తున్నాయి.

– సాక్షి ప్రతినిధి, విశాఖపట్నం

హైకమాండ్‌ను ఇబ్బంది పెట్టను

పార్టీ కార్యకర్తగానే కొనసాగుతా..
కర్ణాటక డిప్యూటీ సీఎం శివకుమార్ కీలక వ్యాఖ్యలు

శివాజీనగర/మైసూరు: కర్ణాటక ముఖ్యమంత్రి పీఠం విషయంలో డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న డీకే బుధవారం కర్ణాటక భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, 'సీఎం సిద్ధరామయ్య హైకమాండ్ కోర్టులో బంతి వేశారు. హైకమాండ్‌కు సమస్య కలిగించబోను. రాహుల్‌గాంధీని ఇబ్బంది పెట్టడం నాకు ఇష్టం లేదు. పార్టీ కార్యకర్తగానే ఉండేందుకు ఇష్టపడతాను' అని పేర్కొన్నారు. ఢిల్లీలో హైకమాండ్ నేతలు ఎవరితోనూ తాను సమావేశం కాలేదని కూడా స్పష్టం చేశారు. సీఎం మార్పుపై ఎలాంటి ఊహాగానాలు లేవని, అల్పాహార విందులు మామూలు విషయాలేనని అన్నారు. మైసూరులో సీఎం సిద్ధరామయ్యకు మద్దతుగా ఆయన వర్గీయులు బీసీ, దళిత (అహింద) సమావేశం జరపబోతున్నారన్న వార్తలను ప్రస్తావించగా, అదంత మంచిది కాదని సమాధానం చెప్పారు. ముఖ్యమంత్రి కుర్చీ మార్పిడి వ్యవహారంలో సీఎం సిద్ధరామయ్య పట్టువీడకపోవడం.. హైకమాండ్ కూడా అంటీ ముట్టనట్లుగా వ్యవహరించడం.. స్థానికంగానే ఈ సమస్యను పరిష్కరించుకుంటారంటూ ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రకటన వంటి పరిణామాల నేపథ్యంలో శివకుమార్ తాజా వ్యాఖ్యలకు ప్రాధాన్యత సంతరించుకుంది. దీంతో ఈ అంశంపై తదుపరి పరిణామాలపై ఆసక్తి నెలకొంది.

సిద్దరామయ్య సీఎం కుర్చీ భద్రం: మంత్రి జమీర్

కాగా, సిద్ధరామయ్య సీఎం కుర్చీ భద్రంగా ఉందని కర్ణాటక గృహ నిర్మాణ మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ బుధవారం విలేకరులతో అన్నారు. 2028 వరకు ఆయనే సీఎంగా కొనసాగుతారని పేర్కొన్నారు. 'హైకమాండ్ తప్ప వేరే ఎవరి వల్లా సీఎం సీటు నుంచి సిద్ధరామయ్యను తొలగించడం సాధ్యం కాదు' అని వ్యాఖ్యానించారు.

2025 రైతుల పాలిట చీకటి సంవత్సరం

సాగును సంక్షోభంలోకి నెట్టిన చంద్రబాబు ప్రభుత్వం

- ఏ పంటకూ దక్కని కనీస గిట్టుబాటు ధర
- యూరియానూ అందించలేని అసమర్థత
- అన్నదాత సమస్యలపై వైఎస్సార్‌సీపీ నేత నాగిరెడ్డి ఆవేదన

సాక్షి, అమరావతి: అన్నదాతను ఆదుకోవడంలో, కనీస మద్దతు ధర కల్పించడంలో చంద్రబాబు ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని వైఎస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ ఎంవీఎస్ నాగిరెడ్డి విమర్శించారు. తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబు ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని పూర్తిగా విస్మరించినందున 2025 రైతుల పాలిట చీకటి సంవత్సరంగా మిగిలిపోయిందని ఆవేదన వెలిబుచ్చారు. రైతులకు కనీసం బస్తా యూరియా కూడా ఇవ్వలేని అసమర్థ ప్రభుత్వంగా ఇది నిలిచిపోయిందని విమర్శించారు. 'అధికార పార్టీ నేతల అండదండలతో యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతోంది. బాధ్యత గల ప్రతిపక్షంగా ప్రశ్నిస్తే తిరిగి వైఎస్సార్‌సీపీ నేతలపైనే కేసులు పెట్టడం దారుణం. మంత్రులు ప్రజల్లోకి వెళ్తున్నప్పుడు, వారిని అధికార పార్టీ రైతులే నిలదీస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి' అని ఆయన డిమాండ్ చేశారు.

జగన్ 'భరోసా'కు తూట్లు

'వైఎస్ జగన్ నేతృత్వంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రైతుల ప్రయోజనాల కోసం విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చింది. జగన్ హయాంలో ఉచిత పంటల బీమా, రైతు భరోసా ఉండేవి. ఇన్ పుట్ సబ్సిడీ, సున్నావడ్డీ రుణాలు, కనీస మద్దతు ధర కల్పించాం. రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా జగన్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలు, కార్యక్రమాలు అన్నింటినీ సీఎం చంద్రబాబు నిలిపివేశారు. 40 ఏళ్లుగా రైతుల ప్రతినిధిగా ఉన్న నా జీవితంలో వ్యవసాయంలో ఇంతటి సంక్షోభాన్ని మునుపెన్నడూ చూడలేదు. ఈ ఏడాది రూ.25 వేల కోట్ల విలువైన రైతుల సంపద హరించుకుపోయింది. కొనుగోళ్లకు సంబంధించి కూడా భారీ బకాయిలు పేరుకుపోతున్నాయి. వాటి కోసం కలెక్టరేట్ల వద్ద రైతులు ఆందోళన చేసినా ప్రభుత్వం స్పందించడం లేదు. ప్రతీ పంట, ప్రతీ రైతు పరిస్థితి ఇంతే..' అని నాగిరెడ్డి పేర్కొన్నారు. వైఎస్సార్‌సీపీ నిర్ణయాత్మక ప్రతిపక్షంగా రైతుల సమస్యలను లేవనెత్తుతోందని, వారి సమస్యల పరిష్కారమే ధ్యేయంగా నిరంతరం కార్యాచరణ చేపడుతుందని ఆయన స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రజలకు, రైతులు తదితరులకు క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.

వందే భారత్, ఆర్టీసీ బస్సుకు త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

ఎన్‌ఎస్‌గేట్ వద్ద పట్టాలపై నిలిచిన బస్సును తోస్తున్న ప్రయాణికులు

చెన్నేకొత్తపల్లి (అనంతపురం): ఆర్టీసీ బస్సుతోపాటు వందే భారత్ రైలుకు త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు బుధవారం ఉదయం రామగిరి మండలం పేరూరు నుంచి ప్రయాణికులతో ధర్మవరానికి బయలుదేరింది. చెన్నేకొత్తపల్లి మండలం ఎన్‌ఎస్ గేట్ వద్దకు బస్సు చేరుకోగానే ధర్మవరం వైపు నుంచి బెంగళూరు వైపుగా వెళ్లే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు వచ్చే సమయం కావడంతో రైల్వే గేట్‌ను గేట్‌మెన్ కిందకు దించడానికి ఉపక్రమించాడు. సరిగ్గా అదే సమయంలో బస్సు రైలు పట్టాలపై ఆగిపోయింది. మళ్లీ స్టార్ట్ కాలేదు. దీంతో ప్రయాణికులు, రైల్వే గేట్‌మెన్ తీవ్ర ఆందోళనకు గురయ్యారు. సమీపంలోని ప్రజలు, కొందరు ప్రయాణికులు వెంటనే బస్సును వెనక్కు నెట్టేశారు. తర్వాత ఒకటి రెండు నిమిషాల వ్యవధిలోనే వందే భారత్ రైలు బెంగళూరు వైపుగా దూసుకెళ్లింది. త్రుటిలో పెను ప్రమాదం తప్పడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

సర్వ మానవాళికి శుభ సందేశం క్రిస్మస్

ఆత్మస్వరూపుడు శరీరధారిగా ఏతెంచిన రోజు ❄ సర్వమానవాళికీ గొప్ప శుభదినం

శుభవార్త ప్రకటించిన దేవుని దూతలు ❄ మానవులతో దేవుడు తిరిగి మమేకమైన రోజు

దేవుడు ఈ లోకాన్ని ఎంతగానో ప్రేమించాడు. అందుకనే తొలి మానవుడిని తన స్వరూపంలో తన పోలిక చొప్పున నేలమంటితో నిర్మించాడు. తొలి భార్య భర్తలైన హవ్వ ఆదాములతో అందమైన ఏదెను తోట ఏర్పాటు చేసి స్నేహితునిలా కొనసాగాడు. అయితే దుష్టుడైన సాతాను ప్రభావంతో వారు దేవుని ఆజ్ఞ మీరారు. ఆజ్ఞాతిక్రమమే పాపం. పాపం వలన వచ్చే జీతం మరణం. ఫలితంగా మానవులకు మరణం సంప్రాప్తమైంది. భూమి శపింపబడింది. భూమిపై మానవ మనుగడ కష్టతరంగా మారింది.

అయితే తాను సృష్టించిన మానవుడిని మాత్రం దేవుడు ఎప్పుడూ విడిచి పెట్టలేదు. భూమిపై అక్రమం, స్వార్థం, హింస పెరిగిన తరుణంలో మానవులను రక్షించేందుకు నాయకులను, న్యాయాధిపతులను, రాజులను, ప్రవక్తలను ఏర్పాటు చేసినా మానవుని స్వభావంలో ఎటువంటి మార్పు లేకుండా పోయింది. పాపానికి నరుడు బానిసగా మారిపోయాడు. మోసకరమైన హృదయంతో చీకటితో నిండిన జగతిలో నరకానికి వారసుడయ్యాడు. నరక పాత్రుడైన మానవుడ్ని రక్షించి నిత్య జీవం ఇచ్చేందుకు తిరిగి దేవునితో అనుసంధానం చేసేందుకు పరలోక దేవుడే నరరూపధారుడై రెండు వేల సంవత్సరాల క్రితం దివి నుంచి ఈ భువిపైకి వచ్చేందుకు సిద్ధ పడ్డాడు. మానవుల పట్ల దేవుని అపారమైన ప్రేమకు గొప్ప తార్కాణమే క్రిస్మస్.

క్రీస్తు జననం

సర్వాధికారియైన దేవాది దేవుని జననం ఎంతో ఆశ్చర్యం, ఆనందం, అద్భుతం. జగముల నేలే రారాజు అతి సామాన్యుడిగా, దీనుడుగా ఈ ధరిత్రిపై అరుదెంచాడు. అందుకు యూదా దేశంలోని బేత్లెహేము వేదికైంది. ఆ కాలంలో యూదా ప్రాంతం అంతా రోమా చక్రవర్తి కైసరు ఔగుస్తు ఏలుబడిలో ఉంది. హేరోదు యూదా ప్రాంతానికి అధినేతగా యూదుల రాజుగా కొనసాగుతున్నాడు. గలిలయ ప్రాంతంలో అతి సామాన్య కుటుంబంలో పుట్టి నజరేతు వాడైన యోసేపుకు ప్రదానం చేయబడిన పరిశుద్ధురాలైన కన్యక మరియ గర్భంలో జన్మించడానికి సిద్ధమయ్యాడు. క్రీస్తు జననం శుభవార్త దేవుని ప్రధాన దూతయైన గబ్రియేలు ముందుగా మరియకు తెలియచేశాడు. దయాప్రాప్తురాలా అంటూ శుభ వచనం పలికి దేవుని కృప పొందిన నీవు పురుష సంయోగం లేకుండా కన్యకగానే గర్భము ధరించి ఓ కుమారునికి జన్మనిస్తావు. ఆయనకు యేసు అని పేరు పెడతావు అతడు సర్వోన్నత దేవుని కుమారుడనబడతాడు అని దేవునిదూత చెప్పడంతో నవ యవ్వనంలో ఉన్న మరియ ఎంతో భయపడింది. ఇది ఎలా సాధ్యం అంటున్న తరుణంలో 'మరియా భయపడకు ఇది కేవలం దేవుని పరిశుద్ధాత్మ శక్తితోనే జరుగుతుంది. సర్వోన్నతుని శక్తి నిన్ను ఆవరిస్తుంది, పుట్టబోవు శిశువు పరిశుద్ధుడై దేవుని కుమారుడనబడతాడు...' అన్న దూత పలుకులను మరియ వినయంగా స్వీకరించింది. మరియ తన ప్రమేయం లేకుండా గర్భవతి అయిందని తెలిసిన యేసేపు ఆమెను రహస్యంగా వదిలివేయాలని భావిస్తాడు. ఎందుకంటే ఆ రోజుల్లో వివాహం కాకుండా ఏ స్త్రీ అయినా గర్భవతి అయితే బహిరంగంగా రాళ్ళతో కొట్టి చంపడం యూదుల ఆచారం. అదే సమయంలో ఈ శుభ వర్తమానం దూత ద్వారా యోసేపుకు చేరుతుంది. యేసేపూ భయపడవద్దు మరియను చేర్చుకొనుటకు సందేహింప వద్దు. పరిశుద్ధాత్మ వలన ఈ కార్యం జరుగుతుంది. ఆమె కుమారునికి యేసు అని పేరుపెట్టాలి ఎందుకంటే తన ప్రజలను వారి పాపములనుండి ఆయనే రక్షిస్తాడు. క్రీస్తు పుట్టుకకు వందల సంవత్సరాలకు ముందే యెషయా, మీకా లాంటి ప్రవక్తల ద్వారా చేసిన ప్రవచనాల నెరవేర్పు జరిగింది. మరియ సుతుడికి ఇమ్మానుయేలను పేరు పెట్టబడుతుంది దానికి అర్థం 'దేవుడు మనకు తోడు'. యెషయా క్రీస్తు జననాన్ని ప్రవచిస్తూ 'ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింప బడెను, ఆయన భుజము మీద రాజ్య భారముండును, ఆశ్చర్యకరుడు, ఆలోచన కర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధాన కర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును అని పేర్కొన్నాడు. క్రీస్తుకు ముందుగా నడవడానికి వృద్ధ దంపతులైన జెకర్యా, ఎలీసబెతులకు కుమారుడిగా బాప్తీస్మమిచ్చు యోహాను అనుగ్రహించ బడ్డాడు. ఆయన పరిశుద్ధుడు కాబట్టి ఎటువంటి పాపము చేయకుండా పరిశుద్ధత కలవారినే దేవుడు ఏర్పాటు చేసుకున్నాడు.

చరిత్ర సాక్షిగా..

మానవ చరిత్రలో యేసు నమోదు చేయబడ్డాడు. సర్వలోకమునకు ప్రజా సంఖ్య రాయాలని రోమా చక్రవర్తి కైసరు ఔగుస్తు వలన ఆజ్ఞ వచ్చింది. యోసేపు దావీదు వంశములో పుట్టిన వాడు గనుక తనకు ప్రదానం చేయబడిన నిండు చూలాలైన మరియను తీసుకొని గలలియలోని నజరేతు నుండి యూదాలోని బేత్లెహేముకు బయలు దేరాడు. ఎంతో ప్రయాసతో కూడిన ప్రయాణం ముగించుకొని బేత్లెహేము గ్రామం చేరుకున్నారు. అప్పటికే జనాభా సంఖ్యలో రాయబడటానికి వచ్చిన ప్రజలతో బేత్లెహేము గ్రామం క్రిక్కిరిసి పోయింది. ఓ సత్రపు యజమాని దయతలచి తన పశువుల కొట్టంలో ఉండటానికి వీరికి చోటిచ్చాడు. ప్రసవ దినములు నిండటంతో మరియ శిశువును కని పొత్తి గుడ్డలలో చుట్టి పశువుల తొట్టిలో పరుండ బెట్టింది. అవని అంతా ఆయనదే అయినా స్థలం లేక రాజుల రాజుకు చివరకు పశువుల తొట్టె పవళించే పాన్పుగా మారిపోయింది. మనలను ధనవంతులుగా చేసేందుకు ఆయన దరిద్రుడాయేను అన్న లేఖనాల నెరవేర్పు నిజమైంది.

> **దేవుడే ఎందుకు దిగి వచ్చాడు?**
>
> క్రీస్తు రాకకు ప్రధాన కారణం పాపులను రక్షించుటకే. తొలి మానవుడు ఆదాము ద్వారా వచ్చిన పాపపు బీజం తీసివేయడానికి తన పరిశుద్ధ రక్తం ద్వారా సిలువపై బలిదానం ద్వారా ధరవాసులందరికి పాప విమోచన కోసం మనుషుల మధ్య నివసించేందుకు సర్వాధికారియైన దేవుడు శరీర ధారి అయ్యాడు. అంతేకాదు యేసు ప్రభు ప్రజలందరికీ రక్షణ సువార్త అందించడం, పాపపు చెరలో వున్న వారికి విడుదల, అంధకారమైన జీవితాల్లో వెలుగు నింపడం, బాధల్లో నలిగి పోయినవారికి ఓదార్పు విడుదల ఇచ్చేందుకే నేను వచ్చానని ప్రకటించాడు.

దివిలో భువిలో సంబరాలు

యేసు జన్మించిన వెంటనే అటు పరలోకంలోనూ ఇటు ధాత్రిలోనూ సంబరాలు మొదలయ్యాయి. ముందుగా పొలంలో గొర్రెలు కాసుకుంటున్న గొర్రెల కాపరుల వద్దకు ప్రభువు దూత శుభవర్తమానం వెళ్ళింది. ఆ దూత ద్వారా కలిగిన ప్రకాశమైన వెలుగును చూసి వారు భయపడగా దూత భయపడ వద్దని చెప్పి ప్రజలందరికీ కలుగబోవు మహా సంతోషకరమైన సువార్తమానము తెచ్చానని 'దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టాడని ఆయనే ప్రభువైన క్రీస్తు' అని ప్రకటించడం జరిగింది. అనంతరం పరలోకం నుంచి దూతల మహా సైన్యసమూహము 'సర్వోన్నతమైన స్థలములలో దేవునికి మహిమయు, ఆయన కిష్టులైన మనుష్యులకు భూమి మీద సమాధానం కలుగును గాక' అంటూ స్తోత్ర గీతాలతో దేవుని మహిమ పరచారు. గొర్రెల కాపరులు వెళ్ళి పశువుల తొట్టిలో పండుకున్న శిశువును చూచి ఎంతో సంబరపడి శిశువును గూర్చి తాము చూసిన సంగతులన్నీ ఊరంతా ప్రచారం చేశారు.

యేసు జననం సందర్భంగా ఆకాశంలో ఒక అరుదైన నక్షత్రం వెలసింది. అది చూసిన తూర్పుదేశపు జ్ఞానులు ముగ్గురు తారను వెంబడించి ముందుగా యెరూషలేము చేరుకొని హేరోదు రాజును కలిసి యూదుల రాజుగా పుట్టినవాడు ఎక్కడ అని అడిగి తెలుసుకొని బేత్లెహేము చేరుకొని బాల యేసును చూసి అత్యానందభరితులై సాగిలపడి పూజించి తాము తెచ్చిన బంగారము, సాంబ్రాణి, భోళము ప్రభువుకు కానుకగా సమర్పించారు. అలా క్రీస్తు జననం దివిని భువిని ఏకం చేసింది. దేవుడితో మరల మానవుడు పోగొట్టుకున్న సమాధానం కల్పించింది. అందుకే క్రిస్మస్ సర్వ లోక వేడుకగా మారిపోయింది. సామాన్యులకు, జ్ఞానులకు ఒకే పీట వేసింది. అప్పటినుంచే ప్రపంచ చరిత్ర రెండుగా విభజింపబడింది. క్రీస్తుకు పూర్వం, క్రీస్తు శకంగా పిలువబడింది.

క్రిస్మస్ అంటే ఆరాధన

క్రిస్మస్ అంటే దేవుని నిండు మనసుతో ఆరాధించడం. మనకోసం పరలోక భాగ్యాన్ని వదులుకొని పవిత్రులుగా, పరిశుద్ధులుగా ఎలా జీవించాలో ఆచరణాత్మకంగా చూపించిన ఆ ప్రభువును వేనోళ్ళ స్తుతించడమే నిజమైన క్రిస్మస్. ఆరాధన అంటే అల్లరితో కూడిన ఆట, పాటలు కాదు అంబరాన్ని అంటే సంబరాలు జరపడం కాదు, విందులు వినోదాల్లో తెలియాడటం కాదు, హంగు ఆర్భాటం ఆడంబరాల్లో మునిగితేలడం కాదు.. దేవుని ఆరాధించు వారు ఆత్మతోను సత్యంతోనూ ఆరాధించాలి. క్రీస్తును హృదయం లో కలిగి ఉండటమే క్రిస్మస్. అదే క్రీస్తుకు కావాల్సిన ఆరాధన. నశించి పోయే ఆత్మలకు నిత్యజీవము వర ప్రసాదంగా అందించాడు. నీతివంతమైన జీవితం, మారుమనస్సు, రక్షణ ద్వారా ఇది సాధ్యం అని చెప్పాడు అంతేకాదు ఈ లోకాన్ని జయించడానికి కావలసిన ప్రేమ, కరుణ, జాలి, దయ, శాంతం, సహనం, తగ్గింపు, వినయం, ఓర్పు ఎలా కలిగి వుండాలో తన జీవితం ద్వారా నేర్పించాడు. అన్నిటికీ మించి చీకటిలో బతుకుల్లో గొప్ప వెలుగు నింపేందుకు యేసు ఈ లోకానికి వచ్చాడు. నేను లోకమునకు వెలుగునైయున్నాను అని ప్రకటించాడు. ఆయనతో నడిచే వారు జీవపు వెలుగు కలిగి ఉంటారు. ఈ క్రిస్మస్ శుభ వేళ మనందరం క్రీస్తు స్వారూప్యంలోకి మారాలన్నది ఆ కరుణామయుని అభిలాష. అట్టి కృప దేవుడు మనందరికీ దయచేయును గాక! ఆమేన్ !!!

మీ అందరికీ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు.

– స్టెర్జి రాజన్ బందెల
సీనియర్ పాత్రికేయులు

దేవుని ఇశ్రాయేలును ఏలబోవువాడు

'. . . ఇశ్రాయేలీయులను ఏలబోవువాడు నీలో నుండి వచ్చును ' – మీకా 5:2.

ఇశ్రాయేలు రాజు పుట్టుక వైభవం చూస్తే అది బహు ఆశ్చర్యకరం. 'నీలో' అన్న పదం ఇక్కడ భౌగోళిక ప్రదేశాన్ని సూచిస్తుంది. యూదా గోత్రపువారి కుటుంబాలు నివసించే బేత్లెహేము స్వల్ప గ్రామముగా ఎంచబడినట్టు చెప్పబడుతుంది. యేసు బేత్లెహేములో పుట్టుటకు కారణం చూస్తే, రోమన్ చక్రవర్తి అగస్టస్ జారీచేసిన ఆజ్ఞనుబట్టి ప్రజలంతా తమ తమ పట్టణాలకు, గ్రామాలకు, పుట్టి పెరిగిన ప్రాంతాలకు బయలుదేరారు. తమ పూర్వీకులు నివసించిన చోటనే జనాభా లెక్కలు అనే ప్రజా సంఖ్యలో తమ పేర్లు, వివరాలు నమోదు చేసుకోవాల్సి ఉంటుంది. గలిలయలోని నజరేతు నుండి యూదయలోని బెత్లెహేము అనబడే దావీదు ఊరికి మరియ, యోసేపులు ఈ కారణం చేతనే వెళుతుంటే లేఖనముల నెరవేర్పులో భాగంగా మరియకు యేసు పుట్టినట్టు పరిశుద్ధ బైబిలనే రాజ గ్రంథపు సుస్పష్ట వివరణ. అపొస్తలులైతే క్రీస్తు శరీర ధారిగా వచ్చాడని ఉన్నతంగా అంతటా చాటారు. వారంతా క్రీస్తు మరణం అనంతరం ఇదే సువార్తగా ప్రత్యేకంగా చాటారు. క్రీస్తు మరణ, సమాధి, పునరుత్థానం అను సువార్తకు ఆయన శరీర ధారి అన్నదే బహు కీలకాధారము. బెత్లెహేము చిన్న చూపు చూసే గ్రామమైన అది దావీదు పట్టణం పరిధిలో ఉంది (మత్త 5:2). గలిలయ ప్రాంతం నజరేతులో ధర్మశాస్త్రోపదేశకులు, పండితులు, ప్రవక్తలు, జ్ఞానులు వంటి వారు ఎక్కడా లేరు. ఇలాంటి పెద్దలు ప్రముఖులు అంతా రాజధాని, మత, ఆరాధనలకు కేంద్రమైన యెరూషలేము చుట్టూనే ఉంటారు. ఇలాంటి పెద్దలచేత చిన్నచూపు చూపబడే పరిసరాల్లోనే యేసు పెరిగి పెద్దవాడయ్యాడు. యేసు నజరేతు అను ఊరివాడుగా పిలువబడుతూ నజరేయుడగు యేసుగా ఎంచబడ్డాడు. ఎందుకంటే యేసు పెరిగిన ఊరు నజరేతు. యేసు ప్రసిద్ధి చెందక ముందు ఆయన దేవుని పరిచర్య ప్రారంభించిన మొదలులోనే నజరేతులో నుండి మంచిదేదైన రాగాలదా? అన్నది నతనయేలు ఫిలిప్పును అడిగిన ప్రశ్న. మంచివాడొక్కడే, సత్పురుషుడు ఒక్కడే. ఆయనే తండ్రియైన దేవుడు అంటూ వివిధ సందర్భాలలో యేసు చెప్పడంతో ఆ మాటలు విని నజరేతు నుండి మంచే వచ్చింది అనుకున్నారు యూదులలోని శ్రేష్టమైన భక్తులు. అధికారం గల రాజసంతో కూడిన యేసు దివ్య వాక్కులు, అసాధారణ బోధలు విన్న వారంతా మంత్రముగ్ధులయ్యేవారు.

ఈ సందర్భంగా మోషే ప్రవచనం దాని నెరవేర్పు గమనిస్తే సద్భక్తికి అది ఎంతో ప్రోత్సాహకరంగా ఉంటుంది. 'ప్రభువైన దేవుడు నావంటి ఒక ప్రవక్తను మీ సహోదరులలో నుండి మీకొరకు పుట్టించును. ఆయన మీతో ఏమి చెప్పినను అన్ని విషయములలో మీరు ఆయన మాట వినవలెను' – ద్వితీ 18:18,19.

'నీలో' అన్నది యేసు పుట్టి పెరిగిన ఊర్లను సూచిస్తుంటే,

'మీలో' అన్నది యూదా జాతిని సూచిస్తూ ఉంది.

నావంటి ఒక ప్రవక్త మీలో నుండి అనగా మీ సహోదరులలో నుండి మీ కొరకు పుట్టును అన్నది యూదా గోత్రంలో క్రీస్తు పుట్టడం ద్వారా ఆ దైవిక ప్రవచనం నెరవేరింది (అపొ. కా. 3:22,23). దేవుడు అబ్రాహాముతో నీలో నుండి రాజులు వస్తారు. నీ సంతానం విస్తరిస్తుంది అని చెప్పాడు. యేసుక్రీస్తు అబ్రాహాము సంతానమై ఉన్నాడు. ఏకంగా ఉన్న ఇశ్రాయేలు రాజ్యాన్ని ముగ్గురు పాలించారు. వారిలో దావీదు ఒక్కడే దేవునికి లోబడి పరిపాలన చేశాడు. ఇశ్రాయేలు రాజ్యం రెండుగా విభాగింపబడి యూదా రాజ్యం అనేది కొత్తగా ఏర్పడింది.

యూదా రాజ్యాన్ని ఇరవైమంది రాజులతో పాటు ఒక రాణి కూడా పాలించింది. ఇశ్రాయేలు రాజుల సంఖ్య పంతొమ్మిది మంది. ఈ మొత్తం రాజులైన నలభై రెండు మందిలో ఏ ఒక్కరూ దేవునికి, దేవుని రాజ రాజ్యాంగానికి విలువిచ్చి పాలించలేదు. దేవుని పక్షాన ఆత్మసంబంధంగా ఏలే క్రీస్తు దేవుని ఇశ్రాయేలును పాలించుటకు రావాల్సిన అవశ్యకత ఆగత్యం తక్షణమే ఏర్పడిన కారణాన క్రీస్తు శరీరధారిగా రావడం అనివార్యమైంది.

> ఒకప్పుడు ఈ భూమి మీద దేవుని నివాసం ఏదెను వనము. ఆది దంపతులైన ఆదాము, హవ్వలను బట్టే దేవుడు ఏదెను వనమునకు వచ్చేవాడు. చల్లపూట వేళలలో ఆదాము, హవ్వలను పరామర్శిస్తూ ఆ మహా దేవుడు ఏదెనుకు రాక పోకలు సాగించేవాడు.
>
> ఈ పితరుల యుగంలో – నేను అబ్రాహాము దేవుడను, ఇస్సాకు దేవుడను, యాకోబు దేవుడను అంటూ దేవ దేవుడు తన చిరునామాను ఇలా చెప్పకుంటూ వచ్చాడు . వినయ సంపన్నులైన వారి ఆత్మ వికాస హృదయమను ఇల్లే ఆయన నివాసం. యాకోబుకు ఇశ్రాయేలు అను కొత్త పేరు దేవుడే పెట్టాడు. ఈ ఇశ్రాయేలు ఇంకా ఉన్నతంగా దేవుని చిరునామాను మార్చేశాడు. ఇశ్రాయేలీయుల దేవుడే దేవుడు అంటూ ఆయనను గొప్ప చేశాడు.
>
> ఇక మోషే యుగంగా చెప్పబడే ధర్మ శాస్త్ర యుగంలో మాత్రం – దేవుని నివాసాన్ని చూస్తే, దేవుని నివాసం ప్రత్యక్ష గుడారం. అక్కడే దేవుడు అగ్ని రూపంలో తన ప్రజలకు దర్శనమిస్తూ తన స్వరాన్ని వినిపిస్తూ ఉండేవాడు. ఆ రోజులలో, సకల యుగములలో రాజైన అద్వితీయ సత్య దేవునికి యెరూషలేము నివాస (చిరునామా) కేంద్రం కూడా. మహారాజు పట్టణంగా క్రీస్తు పేర్కొన్న యెరూషలేము యెహోవా అనబడే సత్య దేవుని ఇల్లుగా వర్ధిల్లింది.

భూ భౌతిక సంబంధులను ఏలుటకు కాక దేవుని ఇశ్రాయేలును అనగా ఆత్మ సంబంధులు అనే పర సంబంధులను, ఇట్టి పరదేశులు, యాత్రికులను ఏలుటకు క్రీస్తు వచ్చాడు. ఇది వాస్తవం. అయితే అందరూ దేవుని ఇశ్రాయేలుగా మార్చబడితే క్రీస్తును ప్రభువుగా అంగీకరించి ఆయన ఏలుబడికి తలవంచితే వారికి ప్రతిరోజు పర్వదినమే. ప్రేమను బట్టి చేసే ఆ ఏలుబడి మహాత్మ్యం ఆ వైభవం అలాంటిది మరి. దేవుని ఇశ్రాయేలును ఏలబోవువాడు సర్వోన్నతుని కుమారుడుగా దేవుని పక్షాన ఏలుచున్నాడు. మరియకు ప్రత్యక్షమైన దూత చెప్పినట్టుగానే యాకోబు వంశస్తులను యుగ యుగములు ఏలే క్రీస్తు రాజ్యం అంతం లేనిదై సూర్యుడు ఉన్నంతవరకు ఈ భూమి మీద ఉంటుంది. అటు తరువాత సృష్టి అంతమందు క్రీస్తు సంఘమనే రాజ్యము దేవుని చేతుల్లోకి వెళ్ళిపోతుంది అన్నది గ్రంథరాజ సమాచారం.

– జేతమ్

బులియన్
(బంగారం 10 గ్రా.: వెండి కిలో)
డిసెంబర్ 24న ముగింపు రూ.లలో

	హైదరాబాద్	విజయవాడ	విశాఖపట్నం	రాజమండ్రి	ప్రొద్దుటూరు	చెన్నై
బంగారం (24 క్యారెట్లు)	1,40,910	1,38,400	1,38,930	1,41,080	1,40,500	1,39,630
బంగారం (22 క్యారెట్లు)	1,26,670	1,26,867	1,27,350	1,31,170	1,29,260	1,28,000
వెండి	2,26,500	2,22,740	2,44,000	2,26,600	2,24,000	2,44,000

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

'అర్జున' అవార్డు రేసులో ధనుష్ శ్రీకాంత్, పుల్లెల గాయత్రి

భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పుల్లెల గాయత్రి, బధిర షూటర్ ధనుష్ శ్రీకాంత్ ప్రతిష్టాత్మక క్రీడా పురస్కారం 'అర్జున' అవార్డును అందుకోనున్నారు. అవార్డుల ఎంపిక కోసం నియమించిన కమిటీ 24 మంది పేర్లను సిఫారసు చేసింది. వీరిలో హైదరాబాద్‌కు చెందిన గాయత్రి, శ్రీకాంత్‌లకు చోటు దక్కింది. ఈ జాబితాకు కేంద్ర ప్రభుత్వ ఆమోద ముద్ర వేయడం లాంఛనమే. భారత బ్యాడ్మింటన్ జట్టు చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ కుమార్తె అయిన 22 ఏళ్ల గాయత్రి కొన్నేళ్లుగా మహిళల డబుల్స్‌లో నిలకడగా విజయాలు సాధిస్తోంది. 2022 కామన్వెల్త్ క్రీడల్లో రజత, కాంస్యాలు గెలిచిన భారత జట్లలో సభ్యురాలైన ఆమె... భాగస్వామి ట్రీసా జాలీతో కలిసి నాలుగు బీడబ్ల్యూఎఫ్ టోర్నీలు గెలిచింది. మరో నాలుగు టోర్నీల్లో రన్నరప్‌గా నిలిచింది. 23 ఏళ్ల ధనుష్ శ్రీకాంత్ 10 మీటర్ ఎయిర్ రైఫిల్ విభాగంలో రెండేళ్ల క్రితం జూనియర్ వరల్డ్ కప్‌లో స్వర్ణంతో వెలుగులోకి వచ్చాడు. 2021, 2025 డెఫ్ ఒలింపిక్స్‌లలో కలిపి అతను మొత్తం 4 స్వర్ణాలు సాధించాడు.

ఒకే రోజు 22 సెంచరీలు

విజయ్ హజారే ట్రోఫీలో తొలి రోజు శతకాల మోత

భారత దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో పరుగుల వరద పారింది. టోర్నీ తొలి రోజు బుధవారం రికార్డు స్థాయిలో 22 సెంచరీలు నమోదయ్యాయి. సుదీర్ఘ విరామం అనంతరం దేశవాళీల్లో ఆడుతున్న స్టార్ ప్లేయర్లు విరాట్ కోహ్లి (ఢిల్లీ), రోహిత్ శర్మ (ముంబై) శతకాల మోత మోగిస్తే... బిహార్ యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ త్రుటిలో డబుల్ సెంచరీ మిస్ అయ్యాడు. టి20 ప్రపంచకప్‌నకు ఎంపికైన ఇషాన్ కిషన్ (జార్ఖండ్) మెరుపు సెంచరీతో కదంతొక్కితే... అదే మ్యాచ్‌లో దేవదత్ పడిక్కల్ (కర్ణాటక) భారీ శతకంతో చెలరేగాడు. ఒడిశా ప్లేయర్ స్వస్తిక్ సమల్ ఈ టోర్నీ చరిత్రలో ఎనిమిదో డబుల్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా రికార్డుల్లోకి ఎక్కితే... 32 బంతుల్లోనే సెంచరీ చేసిన బిహార్ కెప్టెన్ సకీబుల్ గని లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో వేగవంతమైన సెంచరీ చేసిన భారత ఆటగాడిగా నిలిచాడు.

బిహార్ 574/6

- పురుషుల లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో ప్రపంచ రికార్డు స్కోరు
- వైభవ్ సూర్యవంశీ వీరంగం
- 84 బంతుల్లో 16 ఫోర్లు, 15 సిక్సర్లతో 190
- 32 బంతుల్లోనే సకీబుల్ గని రికార్డు సెంచరీ
- అరుణాచల్ ప్రదేశ్‌పై 397 పరుగుల తేడాతో బిహార్ గెలుపు
- విజయ్ హజారే టోర్నీలో రికార్డుల వెల్లువ

బంతి మీద పగబట్టినట్టు... బౌలర్లతో ఆజన్మ విరోధం ఉన్నట్టు... సింగిల్స్ తీయడమే తెలియదన్నట్టు... బిహార్ బ్యాటర్లు బౌండరీలతో చెలరేగిపోయారు. బంతి ఎక్కడపడ్డా దాన్ని గీత దాటించడమే లక్ష్యంగా అరుణాచల్ ప్రదేశ్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. ఫలితంగా విజయ్ హజారే వన్డే టోర్నీలో బిహార్ జట్టు ప్రపంచ రికార్డు స్కోరు నమోదు చేసింది. 14 ఏళ్ల ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ రికార్డులు తిరగరాస్తూ త్రుటిలో డబుల్ సెంచరీ మిస్ చేసుకోగా... సకీబుల్ గని లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో భారత్ తరఫున 'ఫాస్టెస్ట్ సెంచరీ' తన పేరిట రాసుకున్నాడు. ఆయుశ్ లోహారుక కూడా శతకంతో విజృంభించడంతో బిహార్ కొండంత స్కోరు చేసింది. ఛేదనలో అరుణాచల్ ప్రదేశ్ 177 పరుగులకు ఆలౌటై 397 పరుగుల తేడాతో పరాజయం మూటగట్టుకుంది.

రాంచీ: దేశవాళీ వన్డే క్రికెట్ టోర్నమెంట్ విజయ్ హజారే ట్రోఫీలో అద్భుతం ఆవిష్కృతమైంది. ప్లేట్ గ్రూప్‌లో భాగంగా బుధవారం జరిగిన పోరులో బిహార్ జట్టు రికార్డుల దుమ్ము దులిపింది. యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ (84 బంతుల్లో 190; 16 ఫోర్లు, 15 సిక్సర్లు), కెప్టెన్ సకీబుల్ గనీ (40 బంతుల్లో 128 నాటౌట్; 10 ఫోర్లు, 12 సిక్సర్లు), ఆయుశ్ లోహారుక (56 బంతుల్లో 116; 11 ఫోర్లు, 8 సిక్సర్లు) సెంచరీలతో కదంతొక్కడంతో మొదట బ్యాటింగ్ చేసిన బిహార్ 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 574 పరుగులు చేసింది. లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో ఇదే అత్యధిక స్కోరు. అనంతరం లక్ష్యఛేదనలో అరుణాచల్ ప్రదేశ్ 42.1 ఓవర్లలో 177 పరుగులకు ఆలౌటైంది. బౌలర్లు వరుస విరామాల్లో వికెట్లు పడగొట్టి 397 పరుగుల తేడాతో బిహార్‌కు విజయాన్ని అందించారు.

దంచుడే దంచుడు...

మెరుపులా మొదలైన బిహార్ ఇన్నింగ్స్... ఉరుములా ప్రత్యర్థులను భయపెట్టి... తుఫానులా చుట్టేసి... చివరకు సునామీలా రికార్డులన్నిటినీ తిరగరాసింది. ఇప్పటికే సీనియర్ స్థాయిలో భారీ సెంచరీలతో ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్న బిహార్ యువ ఓపెనర్ వైభవ్ సూర్యవంశీ... అరుణాచల్ ప్రదేశ్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. వరుస బౌండరీలతో చెలరేగిపోయాడు. ఈ క్రమంలో 25 బంతుల్లో హాఫ్‌సెంచరీ పూర్తి చేసుకున్న వైభవ్... ఆ తర్వాత మరింతగా రెచ్చిపోయాడు. మరో 11 బంతుల్లోనే 50 పరుగులు జోడించి 36 బంతుల్లో శతకం నమోదు చేసుకున్నాడు. తద్వారా లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో శతకం బాదిన అత్యంత పిన్నవయస్కుడిగా రికార్డు సృష్టించాడు. తొలి వికెట్‌కు 14.3 ఓవర్లలో 158 పరుగులు జతచేసిన వైభవ్... 59 బంతుల్లోనే 150 పరుగుల మార్క్ అందుకొని... డివిలియర్స్ పేరిట ఉన్న రికార్డును తిరగరాశాడు. డబుల్ సెంచరీకి 10 పరుగుల దూరంలో వైభవ్ అవుటయ్యాడు.

సకీబుల్ విధ్వంసం...

వైభవ్ వెనుదిరగడంతో ఊపిరి పీల్చుకుందాం అనుకున్న అరుణాచల్ ప్రదేశ్ బౌలర్లకు బిహార్ సారథి సకీబుల్ గనీ పట్టపగలే చుక్కలు చూపించాడు. ప్రతి బంతిని బౌండరీకి తలరించడమే లక్ష్యంగా భారీ షాట్లతో పరుగుల వరద పారించాడు. ఈ క్రమంలో అతడు 32 బంతుల్లోనే సెంచరీ మార్క్ అందుకొని లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో భారత్ తరఫున ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా రికార్డుల్లోకి ఎక్కాడు. ఈ మ్యాచ్‌లో 128 పరుగులు చేసి సకీబుల్ బౌండరీల ద్వారానే 112 పరుగులు రాబట్టాడు. ఓవరాల్‌గా ఈ మ్యాచ్‌లో బిహార్ ప్లేయర్లు 49 ఫోర్లు, 38 సిక్సర్లు బాదారు.

వైభవ్

సకీబుల్ గని

తొలిరోజు సెంచరీ వీరులు

ప్లేయర్	జట్టు	స్కోరు	ప్రత్యర్థి
విరాట్ కోహ్లి	ఢిల్లీ	131	ఆంధ్ర
రోహిత్ శర్మ	ముంబై	155	సిక్కిం
ఇషాన్ కిషన్	జార్ఖండ్	125	కర్ణాటక
దేవదత్	కర్ణాటక	147	జార్ఖండ్
వైభవ్	బిహార్	190	అరుణాచల్
సకీబుల్ గని	బిహార్	128	అరుణాచల్
ఆయుశ్	బిహార్	116	అరుణాచల్
యశ్ దూబే	మధ్యప్రదేశ్	103	రాజస్తాన్
విష్ణు వినోద్	కేరళ	102	త్రిపుర
శుభమ్	జమ్మూకశ్మీర్	129	చండీగఢ్
అమన్ మోఖడే	విదర్భ	110	బెంగాల్
ధ్రువ్ షోరే	విదర్భ	136	బెంగాల్
స్నేహల్	గోవా	107	ఛత్తీస్‌గఢ్
స్వస్తిక్ సమల్	ఒడిశా	212	సౌరాష్ట్ర
బిప్లబ్	ఒడిశా	100	సౌరాష్ట్ర
సమ్మర్ గజ్జర్	సౌరాష్ట్ర	132	ఒడిశా
హిమాన్షు	హరియాణా	126	రైల్వేస్
రవి సింగ్	రైల్వేస్	109	హరియాణా
రికీ భుయ్	ఆంధ్ర	122	ఢిల్లీ
జితిన్	మణిపూర్	101	నాగాలాండ్
అర్పిత్	మేఘాలయ	104	మిజోరం
కిషన్ లింగ్డో	మేఘాలయ	106	మిజోరం

574/6 పురుషుల లిస్ట్ 'ఎ' (దేశవాళీ+అంతర్జాతీయ వన్డేలు) క్రికెట్‌లో ఇదే అత్యధిక స్కోరు. 2022-23 విజయ్ హజారే ట్రోఫీలో అరుణాచల్ ప్రదేశ్‌పైనే తమిళనాడు చేసిన స్కోరు (506/2) రెండో స్థానానికి చేరింది.

1 పురుషుల లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో వేగంగా 150 పరుగులు చేసిన ప్లేయర్‌గా వైభవ్ సూర్యవంశీ నిలిచాడు. తాజా మ్యాచ్‌లో అతడు 59 బంతుల్లో ఈ మార్క్ అందుకున్నాడు. 2015లో వెస్టిండీస్‌పై దక్షిణాఫ్రికా స్టార్ ఏబీ డివిలియర్స్ 64 బంతుల్లో 150 పరుగులు చేసి రెండో స్థానంలో ఉన్నాడు.

32 ఈ మ్యాచ్‌లో సకీబుల్ సెంచరీకి తీసుకున్న బంతులు. లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో భారత్ తరఫున ఇదే ఫాస్టెస్ట్ సెంచరీ. ఓవరాల్‌గా లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో వేగవంతమైన సెంచరీల జాబితాలో మెక్‌గుర్క్ (29 బంతుల్లో), డివిలియర్స్ (31 బంతుల్లో) తొలి రెండు స్థానాల్లో ఉన్నారు.

38 ఈ మ్యాచ్‌లో బిహార్ ఇన్నింగ్స్‌లో నమోదైన సిక్స్‌లు. లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో ఇదే అత్యధికం. 2019లో మలేసియాపై కెనడా కొట్టిన 28 సిక్సల రికార్డు బద్దలైంది.

1 విజయ్ హజారే టోర్నీలో ఒకే జట్టు తరఫున మూడు సెంచరీలు నమోదవడం ఇదే తొలిసారి. ఓవరాల్‌గా లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో 1995లో హైదరాబాద్‌తో మ్యాచ్‌లో విల్స్ ఎలెవన్ జట్టు తరఫున సచిన్ టెండూల్కర్, గగన్ ఖోడా, సంజయ్ మంజ్రేకర్ శతకాలు చేశారు.

1 లిస్ట్ 'ఎ' క్రికెట్ చరిత్రలో సెంచరీ చేసిన అతిపిన్న వయస్కుడిగా వైభవ్ సూర్యవంశీ (14 సంవత్సరాల 272 రోజులు) రికార్డు నెలకొల్పాడు. జహూర్ ఇలాహీ (15 ఏళ్ల 209 రోజులు; 1986లో పాక్ ఆటోమొబైల్స్ కార్పొరేషన్) పేరిట ఉన్న రికార్డును వైభవ్ తిరగరాశాడు.

మరిన్ని క్రీడా వార్తలు సాక్షి ప్లస్ స్పోర్ట్స్ ఈ-పేపర్‌లో

ఇటు కోహ్లి... అటు రోహిత్

'శత'క్కొట్టిన సీనియర్ ప్లేయర్లు

ఆంధ్రపై ఢిల్లీ; సిక్కింపై ముంబై గెలుపు

బెంగళూరు: స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ సెంచరీలతో కదం తొక్కారు. సుదీర్ఘ విరామం అనంతరం విజయ్ హజారే ట్రోఫీలో ఆడిన ఈ ఇద్దరూ... అద్వితీయ ఫామ్ కొనసాగిస్తూ తమ జట్లను గెలిపించారు. ఎలైట్ గ్రూప్ 'డి'లో భాగంగా జరిగిన పోరులో కోహ్లి ప్రాతినిధ్యం వహిస్తున్న ఢిల్లీ జట్టు 4 వికెట్ల తేడాతో ఆంధ్ర జట్టుపై గెలిచింది. మొదట ఆంధ్ర 50 ఓవర్లలో 8 వికెట్లకు 298 పరుగులు చేసింది. రికీ భుయ్ (122; 11 ఫోర్లు, 7 సిక్స్‌లు) సెంచరీ సాధించాడు. అనంతరం ఢిల్లీ 37.4 ఓవర్లలో 6 వికెట్లకు 300 పరుగులు చేసి నెగ్గింది. కోహ్లి (101 బంతుల్లో 131; 14 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ చేశాడు. లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో కోహ్లికిది 58వ శతకం. ఈ క్రమంలో విరాట్ లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో వేగంగా 16,000 పరుగులు పూర్తి చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. సచిన్ టెండూల్కర్ 391 ఇన్నింగ్స్‌ల్లో ఈ మార్క్ అందుకోగా... కోహ్లి 330 ఇన్నింగ్స్‌లో 16 వేల పరుగుల మైలురాయి దాటాడు.

రోహిత్ తగ్గేదేలే!

ఎలైట్ గ్రూప్ 'సి'లో జైపూర్ వేదికగా జరిగిన మ్యాచ్‌లో ముంబై జట్టు 8 వికెట్ల తేడాతో సిక్కింపై నెగ్గింది. మొదట సిక్కిం 7 వికెట్ల నష్టానికి 236 పరుగులు చేసింది. అనంతరం ముంబై 30.3 ఓవర్లలో 2 వికెటకు 237 పరుగులు చేసి గెలిచింది. రోహిత్ శర్మ (94 బంతుల్లో 155; 18 ఫోర్లు, 9 సిక్స్‌లు) వీరవిహారం చేశాడు. జాతీయ జట్టుకు ఆడాలంటే దేశవాళీల్లోనూ ఆడాలని బీసీసీఐ స్పష్టం చేయడంతో చాన్నాళ్ల తర్వాత కోహ్లి, రోహిత్ విజయ్ హజారే టోర్నీలో బరిలోకి దిగారు.

సాక్షి సినిమా

వడ్డీ కాంతమ్మగా...

అక్షర గౌడ

'నేను కాంతమ్మను... చెప్పిన తేదీకి వడ్డీ చెల్లించకపోతే జాగ్రత్త' అనే టైపులో అక్షర గౌడ మాస్ క్యారెక్టర్‌లో కనిపించనున్నారు. సుడిగాలి సుధీర్ హీరోగా రూపొందుతున్న 'హైలెస్సో' చిత్రంలో వడ్డీ కాంతమ్మ పాత్రలో కనిపించనున్నారామె. ప్రసన్న కుమార్ కోట దర్శకత్వంలో వజ్ర వారాహి సినిమాస్ బ్యానర్‌పై శివ చెర్రీ, రవికిరణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. బుధవారం (డిసెంబరు 24) అక్షర జన్మదినం సందర్భంగా ఈ చిత్రంలో వడ్డీ కాంతమ్మగా ఆమె చేస్తున్న కీలక పాత్ర లుక్‌ని విడుదల చేశారు. గ్రామీణ నేపథ్యంలో సాగే ఈ సినిమాలో నటాషా సింగ్, నక్ష శరణ్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానున్న ఈ చిత్రానికి సంగీతం: అనుదీప్ దేవ్, కెమెరా: సుజాత సిద్ధార్థ్.

కయాదు లోహార్, విశ్వక్ సేన్

ధీరే... ధీరే

ధీరే... ధీరే అంటూ పాట అందుకున్నారు విశ్వక్ సేన్, కయాదు లోహర్. ఈ ఇద్దరూ హీరో, హీరోయిన్లుగా నటిస్తున్న 'ఫంకీ' చిత్రంలోని పాట ఇది. సినిమాలో వచ్చే ఈ తొలి పాటను బుధవారం విడుదల చేశారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందించిన ఈ పాటకు దర్శకుడు కేవీ అనుదీప్ సాహిత్యం అందించగా సంజిత్ హెగ్డే, రోహిణి సోరట్ ఆలపించారు. 'జాతి రత్నాలు' ఫేమ్ కేవీ అనుదీప్ దర్శకత్వంలో శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య 'ఫంకీ' చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ''ఈ పాటలో విశ్వక్-కయాదుల జోడీ, పాటలోని కొత్తదనం యువతకు చేరువయ్యేలా ఉంటుంది'' అని తాజాగా విడుదల చేసిన 'ధీరే... ధీరే' పాట గురించి యూనిట్ పేర్కొంది. విభిన్నమైన కథాంశంతో, ఆద్యంతం అలరించే హాస్యంతో ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించేలా ఈ సినిమా ఉంటుందని, 'ఫంకీ' అనేది ప్రేక్షకులకు ఓ మంచి వినోదాల విందు అని దర్శక-నిర్మాతలు పేర్కొన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 13న ఈ చిత్రం రిలీజ్ కానుంది.

నా బిడ్డ ఎవరో తెలుసా?

'నా బిడ్డ సచ్చిందన్నారు... కానీ మట్టే ఒణికిపోయింది నా బిడ్డ రక్తాన్ని దాసలేక, గాలే ఆగిపోయింది నా బిడ్డ ఊపిరి మోయలేక, అగ్గే బూడిదయ్యింది మండుతున్న నా బిడ్డని సూడలేక... ఆఖరికి సావే సచ్చిపోయింది నా బిడ్డని సంపలేక... నా బిడ్డ ఎవరో తెలుసా?' అంటూ శక్తిమంతమైన వాయిస్ ఓవర్‌తో విడుదలైంది 'మైసా' టీజర్. రష్మికా మందన్నా లీడ్ రోల్‌లో రూపొందుతున్న ఫిమేల్ సెంట్రిక్ యాక్షన్ ఎంటర్‌టైనర్ మూవీ ఇది. రవీంద్ర పుల్లే దర్శకత్వంలో పాన్ ఇండియా స్థాయిలో అన్‌ఫార్ములా ఫిల్మ్స్ ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. బుధవారం విడుదలైన ఈ చిత్రం టీజర్ కూతురు మైసా (రష్మికా మందన్నా) శక్తిని ఆమె తల్లి పరిచయం చేసే సంభాషణలతో సాగింది. చివరగా రష్మిక గర్జనతో టీజర్ ముగుస్తుంది. తల్లి పాత్ర పలికే సంభాషణలకు ఈశ్వరీ రావు వాయిస్ వినిపించింది. దీంతో రష్మిక తల్లి పాత్రలో ఆమె కనిపిస్తారని ఊహించవచ్చు. గోండు తెగకు చెందిన శక్తిమంతమైన మహిళగా రష్మిక ఈ చిత్రంలో కనిపించనున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ జరుపుకుంటోన్న ఈ చిత్రంలో ఈశ్వరీ రావు, గురు సోమసుందరం, రావు రమేశ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. అంతర్జాతీయ స్టంట్ కొరియోగ్రాఫర్ ఆండీ లాంగ్ యాక్షన్ సీక్వెన్సులు సమకూరుస్తున్న ఈ చిత్రానికి సంగీతం: జేక్స్ బిజోయ్, కెమెరా: శ్రేయాస్ పి. కృష్ణ.

రష్మికా మందన్నా

మూడేళ్ల నిరీక్షణకు ఫలితం దక్కుతుంది

- ప్రదీప్ అద్వైతం

''చాంపియన్' కథని 2021లో రోషన్‌కి చెప్పాను. అప్పటినుంచి ఈ సినిమా కోసం వెయిట్ చేశాడు. మరో సినిమా చేసుకునే చాన్స్ ఉన్నప్పటికీ మూడేళ్లు ఈ సినిమా కోసం ఆగాడు. ఇప్పుడిప్పుడే పైకి రావాలనుకుంటున్న హీరో ఒక సినిమా కోసం మూడేళ్లు ఆగడం మామూలు విషయం కాదు. నేను రాసుకున్న మైఖేల్ విలియమ్స్ పాత్రకి రోషన్ రెండొందల శాతం న్యాయం చేశాడు. తన మూడేళ్ల నిరీక్షణకు 'చాంపియన్'తో తగిన ఫలితం దక్కుతుందని నమ్మకంగా చెబుతున్నా'' అని డైరెక్టర్ ప్రదీప్ అద్వైతం తెలిపారు. రోషన్, అనస్వరా రాజన్ జోడీగా నటించిన చిత్రం 'చాంపియన్'. సి. అశ్వినీదత్, జీ స్టూడియోస్ సమర్పణలో స్వప్న సినిమా, ఆనంది ఆర్ట్ క్రియేషన్స్, కాన్సెప్ట్ బ్యానర్స్‌పై ప్రియాంకా దత్ నిర్మించిన ఈ సినిమా నేడు విడుదల కానుంది. ఈ సందర్భంగా చిత్రదర్శకుడు ప్రదీప్ అద్వైతం మాట్లాడుతూ– ''బైరాన్‌పల్లి సంఘటన ఆధారంగా తెరకెక్కించిన ఫిక్షనల్ స్టోరీ 'చాంపియన్'. బైరాన్‌పల్లి, మైఖేల్ విలియమ్స్... రెండు వేర్వేరు కథలు. మైఖేల్ సికింద్రాబాద్‌లో పుట్టి, పెరిగిన ఫుట్‌బాల్ ప్లేయర్. ఇంగ్లాండ్ వెళ్లడం అతని కల. ఇందులో హీరో క్యారెక్టర్ ఆంగ్లో ఇండియన్. అలాంటి ఫీచర్స్ ఉండే హీరో ఎవరా అని చూస్తున్నప్పుడు రోషన్ 'పెళ్లి సందడి' రిలీజైంది. రోషన్ అయితే బాగుంటుందని స్వప్నగారు అన్నారు. తనకి, శ్రీకాంత్‌కి కథ నచ్చడంతో ఈ మూవీ ఆరంభమైంది. రోషన్, అనస్వర జోడీ బాగుంటుందనుకున్నాం. ఈ సినిమాకి తనే తెలుగు డబ్బింగ్ చెప్పింది. కల్యాణ్ చక్రవర్తిగారి పాత్ర చాలా ముఖ్యమైనది. మా కథ, పాత్ర నచ్చడంతో 30 ఏళ్ల తర్వాత ఆయన రీ ఎంట్రీ ఇస్తున్నారు. ఆయన భార్య పాత్రలో అర్చనగారు కనిపిస్తారు. మిక్కీ జే మేయర్ కెరీర్‌లో బెస్ట్ ఆల్బమ్ ఇది. మా మూవీ ట్రైలర్ చూసిన తర్వాత రామ్‌చరణ్‌గారు 'లగాన్'తో పోల్చడం చాలా సర్‌ప్రైజింగ్‌గా అనిపించింది. 'చాంపియన్' మూవీ ఫస్ట్ రోషన్ కోసం, ఆ తర్వాత నిర్మాతల కోసం, ఆ తర్వాత నా కోసం పెద్ద విజయం సాధించాలని కోరుకుంటున్నాను'' అని చెప్పారు.

యాక్షన్... థ్రిల్ షురూ

రవిబాబు

రవిబాబు హీరోగా నటిస్తూ, దర్శకత్వం వహిస్తున్న చిత్రం 'రేజర్'. సురేష్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సురేష్ బాబు నిర్మిస్తున్నారు. ఈ మూవీ టైటిల్ గ్లింప్స్‌ని విడుదల చేశారు మేకర్స్. ''డార్క్ అండ్ క్రైమ్ యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందుతోన్న చిత్రం 'రేజర్'. పాత్ర ఇంటెన్సిటీకి తగ్గట్టుగా పవర్‌ఫుల్ పెర్ఫార్మెన్స్‌తో అలరించబోతున్నారు రవిబాబు. చిత్రీకరణ చివరి దశకు చేరుకున్న 'రేజర్' మూవీ రవిబాబు కెరీర్‌లో మరో వైవిధ్యమైన ప్రయత్నంగా నిలుస్తుంది. ఈ చిత్రంలోని ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే ప్రకటిస్తాం. 2026 వేసవిలో మా సినిమాను విడుదల చేస్తాం'' అని చిత్రబృందం పేర్కొంది.

శ్రీనివాస్ మన్నె, సిరి, త్రిగుణ్, వంశీ, శ్రీవిష్ణు, దామోదర ప్రసాద్, బన్నీ వాసు, అఖిల్ రాజ్, హెబ్బా

ఈషా ప్రేక్షకులను వెంటాడుతుంది

- శ్రీవిష్ణు

''హారర్ సినిమాలంటే నాకు ఇష్టం. ఇలాంటి సినిమాలు మిగిల్చే అనుభూతి చాలా రోజులు గుర్తుండిపోతుంది. 'ఈషా' థియేట్రికల్ ఎక్స్‌పీరియన్స్ కూడా చాలా రోజులు ప్రేక్షకులను వెంటాడుతుంది. మంచి ట్విస్టులతో రూపొందిన ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుందనే నమ్మకం ఉంది'' అని హీరో శ్రీవిష్ణు తెలిపారు. త్రిగుణ్, అఖిల్‌రాజ్ హీరోలుగా, హెబ్బా పటేల్, సిరి హనుమంతు హీరోయిన్లుగా నటించిన చిత్రం 'ఈషా'. శ్రీనివాస్ మన్నె దర్శకత్వంలో కేఎల్ దామోదర ప్రసాద్ సమర్పణలో హేమ వెంకటేశ్వరరావు నిర్మించారు. ఈ సినిమాని వంశీ నందిపాటి, బన్నీ వాసు నేడు విడుదల చేస్తున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌కి అతిథిగా హాజరైన శ్రీవిష్ణు బిగ్ టికెట్‌ను లాంచ్ చేశారు. ఈ సందర్భంగా కేఎల్ దామోదర ప్రసాద్ మాట్లాడుతూ– ''మా 'ఈషా' టిక్కెట్ ధరలు అందరికీ అందుబాటులో (రూ. 99) ఉంటాయి'' అని చెప్పారు. ''ప్రేక్షకులు అంగీకార పత్రంపై సైన్ చేశాకే 'ఈషా' చూడాల్సి ఉంటుంది'' అన్నారు వంశీ నందిపాటి. ''హారర్ సినిమా లవర్స్ మా 'ఈషా'ని ఎంజాయ్ చేస్తారు'' అని బన్నీ వాసు చెప్పారు. ''ఈషా' ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది'' అని శ్రీనివాస్ మన్నె, అఖిల్ రాజ్, త్రిగుణ్, హెబ్బా పటేల్, సిరి హనుమంతు, నిర్మాత వెంకట్ పేర్కొన్నారు.

దేవిలాంటి పాత్రలు ఒక్కసారే వస్తాయి

- అర్చనా అయ్యర్

''శంబాల' ప్రారంభమైన ఐదు నిమిషాల్లోనే ప్రేక్షకులు ఆ ప్రపంచంలోకి వెళ్తారు. ఇలాంటి చిత్రాన్ని థియేటర్లో చూస్తేనే ఆ వైబ్ వస్తుంది. అన్ని రకాల భావోద్వేగాలను టచ్ చేస్తూ తీసిన 'శంబాల' ప్రేక్షకులను అలరిస్తుంది'' అని హీరోయిన్ అర్చనా అయ్యర్ చెప్పారు. ఆది సాయికుమార్ హీరోగా యుగంధర్ ముని దర్శకత్వం వహించిన చిత్రం 'శంబాల'. రాజశేఖర్ అన్నభీమోజు, మహీధర్ రెడ్డి నిర్మించిన ఈ చిత్రం నేడు విడుదలవుతోంది. ఈ నేపథ్యంలో అర్చనా అయ్యర్ మాట్లాడుతూ– ''నేను తెలుగమ్మాయినే. మాది చిత్తూరు జిల్లా. అయితే ఎడ్యుకేషన్ మొత్తం బెంగళూరులోనే జరిగింది. 'శంబాల'లో నాది కేవలం స్టెప్పులు వేసే పాత్ర కాదని ముందే చెప్పారు. నా కెరీర్ ఆరంభంలోనే 'శంబాల' లాంటి చిత్రం, ఈ చిత్రంలో దేవిలాంటి పాత్ర చేయడం నా లక్‌గా భావిస్తున్నాను. ఇలాంటి పాత్రలు కెరీర్‌లో మళ్లీ మళ్లీ రావు. ఒక్కసారే వస్తాయి. 'శంబాల' ప్రీమియర్లకు మంచి స్పందన వచ్చింది. చాలా మంది దర్శకులు ఫోన్ చేసి, నన్ను అభినందిస్తున్నారు. ప్రస్తుతం పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలో ఓ మూవీ చేస్తున్నాను. పాత్ర డిమాండ్ చేస్తే రొమాంటిక్ సీన్లు చేస్తాను. అలాగే ఛాలెంజింగ్ రోల్స్ చేయాలని ఉంది'' అని చెప్పారు.

వినోదాల సుమతీ శతకం

సాయి సుధాకర్, శైలి, అమర్‌దీప్, ఎంఎం నాయుడు

అమర్‌దీప్ చౌదరి, శైలి చౌదరి జంటగా నటిస్తున్న చిత్రం 'సుమతీ శతకం'. ఎంఎం నాయుడు దర్శకత్వంలో సాయి సుధాకర్ కొమ్మాలపాటి నిర్మిస్తున్నారు. ఫిబ్రవరి 6న ఈ చిత్రం విడుదల కానుంది. హైదరాబాద్‌లో జరిగిన కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు ఈ చిత్రం టీజర్‌ని విడుదల చేశారు. 'సుమతీ శతకం' మంచి విజయం సాధించాలని అతిథులు అశోక్ కొల్ల, కంఠమనేని శివ, బెల్లంకొండ సురేష్, వంశీ నందిపాటి ఆకాంక్షించారు. సుధాకర్ కొమ్మాలపాటి మాట్లాడుతూ– ''మంచి తెలుగుదనం ఉన్న టైటిల్ 'సుమతీ శతకం'. మా సినిమా మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నాను'' అని చెప్పారు. ''నన్ను నమ్మి సినిమా తెరకెక్కించేందుకు ముందుకు వచ్చిన నిర్మాతకి, టీమ్‌కి థ్యాంక్స్'' అని ఎంఎం నాయుడు పేర్కొన్నారు. ''ఈ సినిమా ప్రేక్షకులను వినోదపరుస్తుంది'' అన్నారు అమర్‌దీప్. ''సుమతీ శతకం' నాకు తొలి చిత్రం. అవకాశం ఇచ్చిన దర్శక-నిర్మాతలకు ధన్యవాదాలు'' అని శైలి చౌదరి చెప్పారు. ఈ కార్యక్రమంలో సంగీత దర్శకుడు సుభాష్ ఆనంద్, నటుడు అర్జున్ అంబటి, యష్నీ గౌడ, కొమ్మాలపాటి శ్రీధర్ తదితరులు మాట్లాడారు.

సాక్షి బిజినెస్

గురువారం
25-12-2025

స్టాక్‌ మార్కెట్లు

(తొలి రెండు రాత్రి 11.30 గంటలకు)

దేశీ సూచీలు

సెన్సెక్స్ ▽	నిఫ్టీ ▽
116	35
85,409	26,142

విదేశీ సూచీలు

నాస్‌డాక్‌	23,615	▲	53
డోజోన్స్‌	48,738	▲	295
ఎఫ్‌టీఎస్‌ఈ 100	9,889	▲	24
డాక్స్‌	24,412	▲	128
షాంఘై	3,941	▲	21
నికాయ్‌	50,344	▽	69

•అమెరికా •బ్రిటన్‌ •జర్మనీ •చైనా •జపాన్‌

ఫారెక్స్‌ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్‌ డాలర్‌	ఎస్‌బీఐ	89.15	90.17
£	బ్రిటన్‌ పౌండ్‌	ఎస్‌బీఐ	119.50	122.53
€	యూరో	ఎస్‌బీఐ	104.30	107.15
¥	జపాన్‌ యెన్‌ (100)	ఎస్‌బీఐ	56.83	58.23
AU$	ఆస్ట్రేలియా డాలర్‌	ఎస్‌బీఐ	57.57	61.43
S$	సింగపూర్‌ డాలర్‌	థామస్‌కుక్‌	66.58	71.33
SAR	సౌదీ రియాల్‌	థామస్‌కుక్‌	23.05	24.55
UAE D	యూఏఈ దిర్హామ్‌	థామస్‌కుక్‌	23.55	24.81
¥	చైనా యువాన్‌	థామస్‌కుక్‌	11.92	13.75

సెజ్‌ ఔషధాలకు ట్యాక్స్‌ రిలీఫ్‌

- దేశీయంగా లభ్యతను పెంచడంపై ఫోకస్‌
- బడ్జెట్‌లో ప్రతిపాదించే అవకాశం
- ముందుగా కొన్ని ఉత్పత్తులకే పరిమితం

న్యూఢిల్లీ: దేశీయంగా కీలక ఔషధాల లభ్యత పెరిగేలా, ధరలు తగ్గేలా చర్యలు తీసుకోవడంపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. ఇందులో భాగంగా ప్రత్యేక ఆర్థిక మండళ్లలో (సెజ్‌) తయారు చేసి, దేశీయంగా విక్రయించే ఔషధాలపై కస్టమ్స్‌ సుంకాలను ఎత్తివేసే ప్రతిపాదనను పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం సెజ్‌లలో తయారై, దేశీయ మార్కెట్లో అమ్మే ఔషధాలపై 10 శాతం సుంకాలు వర్తిస్తున్నాయి. ఒకవేళ తాజా ప్రతిపాదన ఆచరణ రూపం దాలిస్తే సదరు సుంకాల ప్రస్తావన లేకుండా పలు టీకాలు, కీలక ఔషధాలను దేశీయంగా తక్కువ ధరకే విక్రయించేందుకు వీలవుతుంది. అయితే, ఏకమొత్తంగా అన్ని ఔషధాలకు కాకుండా కొన్ని ఉత్పత్తులకు మాత్రమే మినహాయింపులను వర్తింపచేయొచ్చని భావిస్తున్నారు. వచ్చే ఆర్థిక సంవత్సర బడ్జెట్‌లో ఈ మేరకు ప్రతిపాదనను చేసే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ముందుగా ఎంపిక చేసిన కొన్ని టీకాలు, కొన్ని కీలకమైన ఔషధాలు, ప్రభుత్వం నిర్ణయించే ఉత్పత్తులకు మినహాయింపునివ్వొచ్చని పేర్కొన్నాయి.

వైద్య పరికరాలకు కూడా..

దేశీయంగా స్టార్టప్‌ వ్యవస్థని కూడా ప్రోత్సహించే దిశగా కొన్ని మెడికల్‌ డివైజ్‌ల తయారీ సంస్థలు, బయోటెక్‌ సంస్థలకు కూడా ఇదే తరహాలో సుంకాల నుంచి మినహాయింపులనిచ్చే అవకాశాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. దిగుమతులపై ఆధారపడాల్సి వస్తున్న ఉత్పత్తులను, దేశీయంగా తయారు చేసేందుకు పెట్టుబడులు పెట్టేలా కంపెనీలను ప్రోత్సహించేందుకు ఇది ఉపయోగపడొచ్చని భావిస్తున్నట్లు పేర్కొన్నాయి. మన ఫార్మా రంగం గణనీయంగా ఎదుగుతోందని, పలు రాష్ట్రాలు ఫార్మా సెజ్‌లను ఏర్పాటు చేస్తున్నాయని వివరించాయి. ఈ నేపథ్యంలో పెట్టుబడులను ఆకర్షించేందుకు ఇలాంటి ప్రతిపాదనలు తోడ్పడగలవని వివరించాయి. అక్టోబర్‌ 1 నుంచి బ్రాండెడ్‌, పేటెంటెడ్‌ ఔషధాల దిగుమతులపై అమెరికా 100 శాతం సుంకాలను ప్రకటించడంతో దేశీయంగా ఔషధాలను విక్రయించుకునేందుకు సుంకాల నుంచి మినహాయింపునివ్వాలంటూ సెజ్‌ యూనిట్లు కోరుతుండటంతో ప్రభుత్వ తాజా యోచన ప్రాధాన్యం సంతరించుకుంది. సెజ్‌ల నుంచి ఎగుమతవుతున్న ఉత్పత్తుల్లో హైపర్‌టెన్షన్‌, మధుమేహం, కార్డియోవాస్కులర్‌ వ్యాధుల్లాంటి వాటి చికిత్స కోసం ఉపయోగించే ట్యాబ్లెట్లు, క్యాప్సూల్స్‌, ఇంజెక్టబుల్‌ ఔషధాలు ఉంటున్నాయి. వీటికి దేశీ మార్కెట్లో కూడా గణనీయంగా డిమాండ్‌ ఉంటోంది. ప్రస్తుతం దేశీ ఫార్మా మార్కెట్‌ 60 బిలియన్‌ డాలర్ల స్థాయిలో ఉన్నట్లు అంచనా. భారత్‌కి అంతర్జాతీయంగా జనరిక్‌ ఔషధాల విభాగంలో 20 శాతం వాటా, టీకాల సరఫరాలో 60 శాతం వాటా ఉంది.

సిల్వర్‌ సెన్సేషన్‌

- ధర @ రూ. 2.27 లక్షలు
- ఈ ఏడాది రూ. 1,37,300 జంప్‌

న్యూఢిల్లీ: వెండి ధర ప్రతిరోజూ కొత్త రికార్డు స్థాయికి దూసుకెళ్తోంది. ఆలిండియా సరాఫా అసోసియేషన్‌ ప్రకారం బుధవారం న్యూఢిల్లీ బులియన్‌ మార్కెట్లో కేజీ వెండి రేటు మరో రూ. 9,750 పెరిగి రూ. 2,27,000కు చేరింది. దీనితో దేశీయంగా ఈ ఏడాది వెండి ధర ఏకంగా రూ. 1,37,300 (156 శాతం) పెరిగినట్లయింది. గతేడాది (2024) డిసెంబర్‌ 31న ధర రూ. 89,700గా నమోదైంది. తాజాగా అంతర్జాతీయంగా స్పాట్‌ మార్కెట్లో వెండి రేటు ఔన్సుకి (31.1 గ్రాములు) 72 డాలర్ల స్థాయిని కూడా అధిగమించింది. డాలరు బలహీనంగా ఉండటం, అమెరికా ఫెడరల్‌ రిజర్వ్‌ ఉదార ద్రవ్య విధానం అమలు చేయొచ్చన్న అంచనాలు, భౌగోళిక–రాజకీయ ఉద్రిక్తతలు మొదలైనవి వెండి, పసిడి రేట్లు ఎగియడానికి కారణంగా నిలుస్తున్నాయని హెచ్‌డీఎఫ్‌సీ సెక్యూరిటీస్‌ సీనియర్‌ అనలిస్ట్‌ (కమోడిటీస్‌) సౌమిల్‌ గాంధీ తెలిపారు.

స్టోన్‌పీక్‌ చేతికి క్యాస్ట్రాల్‌

- బీపీ లూబ్రికెంట్‌ బిజినెస్‌ల విక్రయం
- 65 శాతం వాటా విలువ రూ. 90,000 కోట్లు
- క్యాస్ట్రాల్‌ ఇండియాకు ఓపెన్‌ ఆఫర్‌

న్యూఢిల్లీ: ప్రపంచ లూబ్రికెంట్స్‌ బిజినెస్‌ విభాగం క్యాస్ట్రాల్‌లో 65 శాతం వాటా విక్రయిస్తున్నట్లు బ్రిటిష్‌ ఎనర్జీ దిగ్గజం బీపీ పీఎల్‌సీ తాజాగా ప్రకటించింది. ఇందుకు యూఎస్‌ ఇన్వెస్ట్‌మెంట్‌ దిగ్గజం స్టోన్‌పీక్‌తో ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు పేర్కొంది. 10.1 బిలియన్‌ డాలర్ల(సుమారు రూ. 90,000 కోట్లు) ఎంటర్‌ప్రైజ్‌ విలువలో మెజారిటీ వాటాను అమ్మివేస్తున్నట్లు వెల్లడించింది. మిగిలిన 35 శాతం వాటాను బీపీ రెండేళ్లపాటు కొనసాగించనుంది. వాటా విక్రయం ద్వారా రుణ భారాన్ని తగ్గించుకోవడంతోపాటు కంపెనీకి కీలకమైన చమురు, గ్యాస్‌ వెలికితీత విభాగంపై బీపీ మరింత దృష్టి సారించనున్నట్లు బీపీ తాత్కాలిక సీఈవో కేరల్‌ హౌల్‌ పేర్కొన్నారు.

షేరు జూమ్‌

బీపీ పీఎల్‌సీ మెజారిటీ వాటా విక్రయ వార్తల నేపథ్యంలో క్యాస్ట్రాల్‌ ఇండియా షేరు బీఎస్‌ఈ, ఎన్‌ఎస్‌ఈలలో 9% జంప్‌చేసి రూ. 202ను దాటింది. చివరికి 2 శాతం లాభంతో రూ. 189 వద్ద ముగిసింది. కాగా.. క్యాస్ట్రాల్‌లో సాధారణ వాటాదారుల వద్ద నుంచి 26 శాతం వాటా(25.71 కోట్లకుపైగా షేర్లు) కొనుగోలుకి స్టోన్‌పీక్‌ సంస్థలతోపాటు.. మోషన్‌ జేవీకో లిమిటెడ్‌ ఓపెన్‌ ఆఫర్‌ ప్రకటించింది. మెజారిటీ వాటా కొనుగోలు నేపథ్యంలో సెబీ నిబంధనల ప్రకారం రూ. 5 ముఖ విలువగల ఒక్కో షేరుకీ రూ. 194.04 ధర ఆఫర్‌ చేసింది.

హాయర్‌ ఇండియాలో భారతీకి వాటా

- 49 శాతం @ రూ. 17,956 కోట్లు
- వార్‌బర్గ్‌ పింకస్‌తో కలసి పెట్టుబడి

న్యూఢిల్లీ: కన్జూమర్‌ ఎలక్ట్రానిక్స్‌ దిగ్గజం దేశీ యూనిట్‌ హాయర్‌ ఇండియాలో డైవర్సిఫైడ్‌ దిగ్గజం భారతీ ఎంటర్‌ప్రైజెస్‌ వ్యూహాత్మక పెట్టుబడులకు తెరతీస్తోంది. యూఎస్‌ పీఈ దిగ్గజం వార్‌బర్గ్‌ పింకస్‌తో కలసి 49 శాతం వాటా కొనుగోలు చేయనున్నట్లు తెలియజేసింది. అయితే డీల్‌ విలువను వెల్లడించపప్పటికీ 2 బిలియన్‌ డాలర్లు(రూ. 17,956 కోట్లు) వెచ్చించనున్నట్లు సంబంధిత వర్గాలు తెలియజేశాయి. చైనీస్‌ హాయర్‌ గ్రూప్‌ అనుబంధ సంస్థ హాయర్‌ ఇండియాలో వార్‌బర్గ్‌తో కలసి వ్యూహాత్మక పెట్టుబడులను చేపట్టనున్నట్లు పేర్కొంది. తద్వారా ఏసీలు, టీవీల తయారీ దిగ్గజంలో సంయుక్తంగా 49 శాతం వాటా సొంతం చేసుకోనున్నట్లు తెలియజేసింది. హాయర్‌ గ్రూప్‌ యాజమాన్యం 49 శాతం వాటాను అట్టిపెట్టుకుంటుందని.. మిగిలిన 2% వాటా సంస్థ మేనేజ్‌మెంట్‌ టీమ్‌ చేతిలో ఉంటుందని వివరించింది. హాయర్‌ ఇండియా వాషింగ్‌ మెషీన్లు, ఏసీలు, టీవీలు, రిఫ్రిజిరేటర్స్‌సహా పలు కిచెన్‌ అప్లయెన్సెస్‌ తయారు చేసే సంగతి తెలిసిందే. కంపెనీలో వాటా కొనుగోలుకి సజ్జన్‌ జిందాల్‌ గ్రూప్‌ జేఎస్‌డబ్ల్యూ, ముకేశ్‌ అంబానీ దిగ్గజం రిలయన్స్‌ ఇండస్ట్రీస్‌ పోటీ పడినట్లు తెలుస్తోంది. హాయర్‌ ఇండియా విజన్‌.. మేడిన్‌ ఇండియా, మేడ్‌ ఫర్‌ ఇండియాకు తాజా భాగస్వామ్యం దన్నునిస్తుందని భారతీ ఎంటర్‌ప్రైజెస్‌ పేర్కొంది. స్థానిక ప్రాధాన్యత, తయారీ సామర్థ్య విస్తరణ, నూతన ప్రొడక్టుల ఆవిష్కరణలు ఇందుకు తోడ్పాటునివ్వనున్నట్లు తెలియజేసింది. తద్వారా మార్కెట్లో మరింత లోతుగా విస్తరించనున్నట్లు అభిప్రాయపడింది.

'సాక్షి ప్లస్‌' ఈ-పేపర్‌లో ..
భాగ్యనగరంలో ఇళ్ల అమ్మకాలు డీలా..!
లిస్టింగ్‌పై 3 కంపెనీల కన్ను

ఆకాశంలో కొత్త పోటీ

అల్‌హింద్‌ ఎయిర్‌, ఫ్లై ఎక్స్‌ప్రెస్‌లకు అనుమతి

న్యూఢిల్లీ: దేశీ గగన తలంపై త్వరలో కొత్త ఎయిర్‌లైన్స్‌ రెక్కలు విప్పుకోనున్నాయి. ఇటీవలే ఇండిగో సంక్షోభంతో విమర్శలు ఎదుర్కొంటున్న ప్రభుత్వం.. ఈ రంగంలో పోటీని పెంచేందుకు వీలుగా రెండు కొత్త సంస్థల కార్యకలాపాలకు పచ్చజెండా ఊపింది. కేరళకు చెందిన అల్‌హింద్‌ గ్రూప్‌ కంపెనీ అల్‌ హింద్‌ ఎయిర్‌, ఫ్లైఎక్స్‌ప్రెస్‌ సంస్థలకు పౌర విమానయాన శాఖ నిరభ్యంతర పత్రం (ఎన్‌వోసీ) మంజూరు చేసింది. మరోవైపు ఇప్పటికే ఎన్‌వోసీని సొంతం చేసుకున్న శంఖ్‌ఎయిర్‌ సైతం 2026 మొదటి త్రైమాసికంలో కార్యకలాపాలు ప్రారంభించనున్నట్లు బుధవారం ప్రకటించింది. వచ్చే రెండు మూడేళ్లలో 20–25 ఎయిర్‌క్రాఫ్ట్‌లకు తమ సామర్థ్యాలను పెంచుకుంటామని సంస్థ చైర్మన్‌, ఎండీ శర్వణ్‌కుమార్‌ విశ్వకర్మ కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్‌ నాయుడుతో భేటీ అనంతరం మీడియాకు తెలిపారు. దేశీయంగా 9 విమానయాన సంస్థలు సేవలు అందిస్తుండగా, ఇండిగో, ఎయిర్‌ఇండియా 90 శాతం వాటా కలిగి ఉన్నాయి.

నష్టాల్లోనే మార్కెట్లు

- రిలయన్స్‌, ఐసీఐసీఐ బ్యాంక్‌ షేర్లలో లాభాల స్వీకరణ

ముంబై: రిలయన్స్‌ ఇండస్ట్రీస్‌(–1%), ఐసీఐసీఐ బ్యాంక్‌(–0.26%), ఇన్ఫోసిస్‌(–0.35%) షేర్లలో లాభాల స్వీకరణతో దేశీయ స్టాక్‌ సూచీలు రెండోరోజూ నష్టపోయాయి. అంతర్జాతీయ మిశ్రమ సంకేతాలు, రూపాయి బలహీనత అంశాలూ ప్రతికూల ప్రభావం చూపాయి. ఫలితంగా సెన్సెక్స్‌ 116 పాయింట్లు నష్టపోయి 85,409 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 35 పాయింట్లు కోల్పోయి 26,142 వద్ద నిలిచింది. ఉదయం ఫ్లాటుగా మొదలైన సూచీలు రోజంతా పరిమిత శ్రేణిలో ట్రేడయ్యాయి. క్రిస్మస్‌ సెలవులు, సంవత్సరాంతం నేపథ్యంలో ఇన్వెస్టర్లు ఆచితూచి వ్యవహరించారు. ఇంట్రాడేలో సెన్సెక్స్‌ 85,342–85,738 శ్రేణిలో ట్రేడైంది. నిఫ్టీ 26,123 వద్ద కనిష్టాన్ని, 26,236 వద్ద గరిష్టాన్ని నమోదు చేసింది. అంతర్జాతీయ ఈక్విటీ మార్కెట్లు లాభాల్లో ట్రేడవుతున్నాయి.

- బీఎస్‌ఈలో రంగాల వారీ ఇండెక్సుల్లో ఆయిల్‌ అండ్‌గ్యాస్‌ 0.76%, ఐటీ 0.68%, సర్వీసెస్‌ 0.64%, ఇంధన 0.58%, ఐటీ 0.44% నష్టపోయాయి. మిడ్‌, స్మాల్‌ క్యాప్‌ సూచీలు 0.37%, 0.14% పడిపోయాయి.

క్రిస్మస్‌ సందర్భంగా నేడు ఈక్విటీ, ఫారెక్స్‌, ఎంసీఎక్స్‌ మార్కెట్లకు సెలవు. తిరిగి ట్రేడింగ్‌ యథావిధిగా శుక్రవారం ప్రారంభం అవుతుంది.

భవిత

స్పర్ధయా వర్ధతే విద్య

కెరీర్‌ కౌన్సెలింగ్‌
మీ సందేహాలు, సలహాలు పంపించాల్సిన
ఈ- మెయిల్‌ sakshieducation@gmail.com

నేటి భవిత ఈ పేపర్‌లో..
» సివిల్స్‌, గ్రూప్స్‌, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం: సోషియాలజీ » టెట్‌/డీఎస్సీ ప్రత్యేకం: ఫిజికల్‌ సైన్స్‌
» గ్రూప్స్‌, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం: ఇండియన్‌ ఎకానమీ » బ్యాంక్‌ ఎగ్జామ్స్‌ ప్రత్యేకం: కంప్యూటర్‌ అవేర్‌నెస్‌

ఇంటర్‌తో.. కొలువు + కోర్సు

ప్రభుత్వ ఉద్యోగం.. అందులోనూ సుస్థిర కెరీర్‌, సమున్నత గౌరవం కల్పించే హోదా! ఉద్యోగంతోపాటు బీఏ, బీటెక్‌ డిగ్రీలు కూడా అందిస్తే.. అంతకంటే కావల్సింది ఏముంటుంది. దీనికి మార్గంగా నిలుస్తోంది.. యూనియన్‌ పబ్లిక్‌ సర్వీస్‌ కమిషన్‌ నిర్వహించే.. నేషనల్‌ డిఫెన్స్‌ అకాడమీ, నేవల్‌ అకాడమీ ఎగ్జామినేషన్‌!! ఇంటర్మీడియెట్‌ అర్హతతోనే ఈ పరీక్షలో విజయం సాధించి త్రివిధ దళాల్లో శిక్షణకు ఎంపికైతే నెలకు రూ.56,100 స్టయిఫండ్‌ లభిస్తుంది. శిక్షణ పూర్తయ్యాక పర్మనెంట్‌ కమిషన్‌ ర్యాంకు హోదాతో కొలువుతోపాటు.. బ్యాచిలర్‌ డిగ్రీ సర్టిఫికెట్‌ కూడా అందుకోవచ్చు. యూపీఎస్సీ ప్రతి ఏటా రెండుసార్లు ఎన్‌డీఏ, ఎన్‌ఏ ఎగ్జామ్‌ను నిర్వహిస్తుంది. తాజాగా ఎన్‌డీఏ, ఎన్‌ఏ(1)-2026 నోటిఫికేషన్‌ విడుదల చేసింది. ఈ నేపథ్యంలో.. ఎన్‌డీఏ, ఎన్‌ఏ(1)-2026 పోస్టులు, ఎంపిక ప్రక్రియ, పరీక్ష విధానం, ప్రిపరేషన్‌ తదితర వివరాలు..

» ఎన్‌డీఏ అండ్‌ ఎన్‌ఏ(1)-2026 నోటిఫికేషన్‌ విడుదల
» రాత పరీక్ష, ఎస్‌ఎస్‌బీ ఇంటర్వ్యూ ద్వారా ఎంపిక
» త్రివిధ దళాల్లో పర్మనెంట్‌ కమిషన్డ్‌ ర్యాంకు కొలువు
» శిక్షణ సమయంలో నెలకు రూ.56,100 స్టయిఫండ్‌

మొత్తం 394 పోస్టులు

- ఎన్‌డీఏ, ఎన్‌ఏ(1)–2026 ద్వారా నేషనల్‌ డిఫెన్స్‌ అకాడమీ, నేవల్‌ అకాడమీల్లో మొత్తం 394 పోస్టులను భర్తీ చేయనున్నారు. నేషనల్‌ డిఫెన్స్‌ అకాడమీలోని పోస్టులలో భాగంగానే ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్‌లకు వేర్వేరుగా ఖాళీలను ప్రకటించారు. ఆర్మీ–208 పోస్టులు, నేవీ–42 పోస్టులు, ఎయిర్‌ఫోర్స్‌ ఫ్లయింగ్‌ విభాగం–92 పోస్టులు, ఎయిర్‌ఫోర్స్‌ గ్రౌండ్‌ డ్యూటీ (టెక్నికల్‌)–18 పోస్టులు, ఎయిర్‌ఫోర్స్‌(గ్రౌండ్‌ డ్యూటీ(నాన్‌ టెక్నికల్‌)–10 పోస్టులు, నేవల్‌ అకాడమీలో(10+2 క్యాడెట్‌ ఎంట్రీ స్కీమ్‌) 24 పోస్టులు ఉన్నాయి.
- నేవల్‌ అకాడమీకి మాత్రం కేవలం పురుష అభ్యర్థులే అర్హులని పేర్కొన్నారు

అర్హతలు

- **ఆర్మీ వింగ్‌:** ఏదైనా గ్రూప్‌లో ఇంటర్మీడియెట్‌ ఉత్తీర్ణత ఉండాలి.
- **ఎయిర్‌ఫోర్స్‌, నేవీ, నేవల్‌ అకాడమీ:** మ్యాథ్స్‌, ఫిజిక్స్‌ , కెమిస్ట్రీ సబ్జెక్ట్‌లుగా ఇంటర్మీడియెట్‌ ఉత్తీర్ణులవ్వాలి. ద్వితీయ సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.
- **వయసు:** జూలై 2, 2007 – జూలై 1, 2010 మధ్య జన్మించి ఉండాలి.

రెండంచెల ఎంపిక ప్రక్రియ

ఎన్‌డీఏ, ఎన్‌ఏకు రెండు దశల ఎంపిక ప్రక్రియ నిర్వహిస్తున్నారు. అవి.. రాత పరీక్ష, ఎస్‌ఎస్‌బీ ఇంటర్వ్యూ. తొలి దశలో యూపీఎస్సీ.. ఎన్‌డీఏ, ఎన్‌ఏ రాత పరీక్షను నిర్వహిస్తుంది. ఇందులో చూపిన ప్రతిభ ఆధారంగా అభ్యర్థులు దరఖాస్తు సమయంలో పేర్కొన్న తమ ప్రాథమ్యాలను పరిగణనలోకి తీసుకుని మెరిట్‌ జాబితా రూపొందిస్తారు. ఈ జాబితాలో నిలిచిన వారికి తదుపరి దశలో సదరు విభాగాల్లో (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ ఫోర్స్‌) ఎస్‌ఎస్‌బీల ఆధ్వర్యంలో ప్రత్యేక పరీక్షలు ఉంటాయి. వీటిలోనూ ఉత్తీర్ణత సాధిస్తే త్రివిధ దళాల్లో పర్మనెంట్‌ కమిషన్డ్‌ ర్యాంకుతో కొలువు ఖరారవుతుంది.

శిక్షణ, డిగ్రీ సర్టిఫికెట్‌

ఎంపికైన అభ్యర్థులకు నేషనల్‌ డిఫెన్స్‌ అకాడమీ, నేవల్‌ అకాడమీల్లో శిక్షణనిస్తారు. ఆర్మీ, ఎయిర్‌ఫోర్స్‌, నేవీ విభాగాలకు సంబంధించి నేషనల్‌ డిఫెన్స్‌ అకాడమీ పుణెలో, నేవల్‌ అకాడమీ అభ్యర్థులకు ఎజిమలలోని నేవల్‌ అకాడమీలో శిక్షణ ఉంటుంది. అభ్యర్థులు దరఖాస్తు సమయంలోనే తమకు ఆసక్తి ఉన్న విభాగాలను ప్రాధాన్యత క్రమంలో పేర్కొనాల్సి ఉంటుంది. శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి బీఏ, బీఎస్సీ, బీటెక్‌ పట్టాలు కూడా అందజేస్తారు. అంటే ఒకే సమయంలో కొలువు, ఉన్నత విద్య రెండింటినీ సొంతం చేసుకునే అవకాశం లభిస్తుంది.

మూడేళ్ల శిక్షణ

నేషనల్‌ డిఫెన్స్‌ అకాడమీ–పుణెలో మూడేళ్ల శిక్షణ ఉంటుంది. మొదటి రెండున్నరేళ్లు అన్ని విభాగాల అభ్యర్థులకు ఒకే విధంగా శిక్షణ ఇస్తారు. చివరి ఆరు నెలలు అభ్యర్థులు ఎంపికైన విభాగం ఆధారంగా ఫిజికల్‌ ట్రెనింగ్‌ ఉంటుంది. ఇలా మొత్తం మూడేళ్ల శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు వారు ఎంపిక చేసుకున్న కోర్సు ఆధారంగా జేఎన్‌యూ–ఢిల్లీ నుంచి బీఏ, బీఎస్సీ, బీఎస్సీ(కంప్యూటర్‌ సైన్స్‌) డిగ్రీలను అందిస్తారు. ఎయిర్‌ఫోర్స్‌, నేవల్‌ విభాగాలను ప్రాథమ్యంగా ఎంపిక చేసుకున్న వారికి బీటెక్‌ చదివేందుకు కూడా అవకాశం ఉంటుంది.

10+2 క్యాడెట్‌ ఎంట్రీ

ఎన్‌ఏ 10+2 క్యాడెట్‌ ఎంట్రీ స్కీమ్‌కు ఎంపికైన వారికి నేవల్‌ అకాడమీ(ఎజిమల)లో నాలుగేళ్లపాటు ప్రత్యేకంగా శిక్షణనిస్తారు. ఆ తర్వాత వీరికి అప్లైడ్‌ ఎలక్ట్రానిక్స్‌ అండ్‌ కమ్యూనికేషన్‌ ఇంజనీరింగ్‌, మెకానికల్‌ ఇంజనీరింగ్‌, నేవల్‌ ఆర్కి టెక్చర్‌, ఎలక్ట్రానిక్స్‌ అండ్‌ కమ్యూనికేషన్‌ బ్రాంచ్‌లలో ఏదో ఒక బ్రాంచ్‌తో బీటెక్‌ సర్టిఫికెట్‌ అందిస్తారు.

ఆకర్షణీయ వేతనం

శిక్షణ సమయంలో నెలకు రూ.56,100 స్టయిఫండ్‌ అందిస్తారు. ఈ ఫీల్డ్‌ ట్రెనింగ్‌ కూడా విజయవంతంగా పూర్తి చేసుకున్న వారికి రూ.56,100–రూ.1,77,500 వేతన శ్రేణి లభిస్తుంది. ప్రారంభంలో ఆర్మీ విభాగంలో లెఫ్టినెంట్‌, నేవీ విభాగంలో సబ్‌ లెఫ్టినెంట్‌, ఎయిర్‌ఫోర్స్‌ విభాగంలో ఫ్లయింగ్‌ ఆఫీసర్‌ కేడర్‌తో కెరీర్‌ ప్రారంభమవుతుంది.

900 మార్కులకు రాత పరీక్ష

- ఎన్‌డీఏ, ఎన్‌ఏ ఎంపిక ప్రక్రియలో తొలి దశ రాత పరీక్షను రెండు పేపర్లలో మొత్తం 900 మార్కులకు నిర్వహిస్తారు. రెండు పేపర్లు కూడా పూర్తిగా ఆబ్జెక్టివ్‌ విధానంలో ఉంటాయి. ఇందులో పేపర్‌–1 మ్యాథమెటిక్స్‌ 300 మార్కులకు, పేపర్‌–2 జనరల్‌ ఎబిలిటీ టెస్ట్‌ 600 మార్కులకు ఉంటాయి. పరీక్ష సమయం ప్రతి పేపర్‌కు రెండున్నర గంటల చొప్పున ఉంటుంది. జనరల్‌ ఎబిలిటీ టెస్ట్‌లో పార్ట్‌–ఎ పేరుతో 200 మార్కులకు ప్రత్యేకంగా ఇంగ్లిష్‌ విభాగం నుంచి ప్రశ్నలు అడుగుతారు. జనరల్‌ నాలెడ్జ్‌ విభాగం పేరుతో పార్ట్‌–బిని నిర్వహిస్తారు. పార్ట్‌–బికి 400 మార్కులుంటాయి. ఇందులో మొత్తం ఆరు విభాగాలు(ఫిజిక్స్‌, కెమిస్ట్రీ, జనరల్‌ సైన్స్‌, హిస్టరీ, భారత స్వాతంత్ర్యోద్యమం, జాగ్రఫీ, కరెంట్‌ ఈవెంట్స్‌) నుంచి ప్రశ్నలడుగుతారు. పేపర్‌–1, పేపర్‌–2లలో నిర్దేశిత కటాఫ్‌ మార్కులు సాధించిన వారిని విజేతలుగా ప్రకటిస్తారు.

ఎస్‌ఎస్‌బీ ఎంపిక ప్రక్రియ ఇలా

ఎన్‌డీఏ, ఎన్‌ఏ రాత పరీక్షలో విజయం సాధించి మెరిట్‌ జాబితాలో నిలిచిన అభ్యర్థులకు మలి దశలో మరో 900 మార్కులకు ఎస్‌ఎస్‌బీ టెస్ట్‌/ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. అభ్యర్థులు తాము దరఖాస్తు చేసుకున్న సమయంలో పేర్కొన్న ప్రాథమ్యతలు, రాత పరీక్షలో పొందిన మెరిట్‌ ఆధారంగా.. నిర్దేశిత విభాగం ఆధ్వర్యంలో ఎస్‌ఎస్‌బీ(సర్వీసెస్‌ సెలక్షన్‌ బోర్డ్‌) నిర్వహించే ఇంటెలిజెన్స్‌ అండ్‌ పర్సనాలిటీ టెస్ట్‌లోనూ నెగ్గాల్సి ఉంటుంది. ఎయిర్‌ఫోర్స్‌ విభాగాన్ని ప్రాథమ్యంగా ఎంపిక చేసుకున్న అభ్యర్థులు ఎస్‌ఎస్‌బీ తర్వాత నిర్వహించే కంప్యూటరైజ్డ్‌ పైలట్‌ సెలక్షన్‌ సిస్టమ్‌లో కూడా విజయం సాధించాల్సి ఉంటుంది.

ముఖ్య సమాచారం

- **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌లో
- **ఆన్‌లైన్‌ దరఖాస్తు చివరి తేదీ:** 2025, డిసెంబర్‌ 30
- **ఎన్‌డీఏ, ఎన్‌ఏ పరీక్ష తేదీ:** 2026, ఏప్రిల్‌ 12,
- **తెలుగు రాష్ట్రాల్లో పరీక్ష కేంద్రాలు:** అనంతపురం, తిరుపతి, విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్‌, వరంగల్‌
- **పూర్తి వివరాలకు వెబ్‌సైట్‌:** upsc.gov.in

రాత పరీక్షలో రాణించాలంటే

- పేపర్‌–1లో మంచి మార్కులు సాధించాలంటే.. అల్జీబ్రా, మ్యాట్రిక్స్‌ అండ్‌ డిటర్మినెంట్స్‌, అనలిటికల్‌ జామెట్రీ, ఇంటిగ్రల్‌ కాలిక్యులస్‌, డిఫరెన్షియల్‌ ఈక్వేషన్స్‌, వెక్టార్‌ అల్జీబ్రా, స్టాటిస్టిక్స్‌, ప్రాబబిలిటీ, ట్రిగ్నోమెట్రీ అంశాలపై పట్టు సాధించాలి. ఇందుకోసం ఇంటర్మీడియెట్‌ స్థాయి పుస్తకాలను అధ్యయనం చేయాలి. అదే విధంగా ప్రాక్టీస్‌ టెస్ట్‌లు, మాక్‌ టెస్ట్‌లు రాయడం కూడా మేలు చేస్తుంది. బేసిక్‌ ప్రిన్సి పుల్స్‌, వివిధ సిద్ధాంతాలు, సూత్రాలు, ఫార్ము లాలపై పట్టు సాధించాలి. ప్రాక్టీస్‌కు అధిక ప్రాధాన్యం ఇవ్వాలి.
- పేపర్‌–2లో విజయానికి బేసిక్‌ ఇంగ్లిష్‌ గ్రామర్‌, వొకాబ్యులరీ, రీడింగ్‌ కాంప్రహెన్షన్‌లనై పట్టు సాధించాలి. జనరల్‌ నాలెడ్జ్‌కు సంబంధించి.. ఫిజిక్స్‌, కెమిస్ట్రీ, జనరల్‌ సైన్స్‌, చరిత్ర–భారత స్వాతంత్ర్యోద్యమం, జాగ్రఫీ, కరెంట్‌ అఫైర్స్‌లను క్షుణ్నంగా అవగాహన చేసుకోవాలి. పాత ప్రశ్న పత్రాలు, ఆయా విభాగాలకు ఇచ్చిన వెయిటేజీ ఆధారంగా ప్రిపరేషన్‌ ప్రణాళిక రూపొందించుకోవాలి.
- ఫిజిక్స్‌లో ఎలక్ట్రోమాగ్నటిజం, మెకానిక్స్‌, డైన మిక్స్‌లోని అంశాలకు ప్రాధాన్యం ఇవ్వాలి.
- కెమిస్ట్రీలో కెమికల్‌ అనాలసిస్‌, ఇనార్గానిక్‌ కాంపౌండ్స్‌, పిరియాడిక్‌ టేబుల్స్‌, కాన్సెప్ట్‌ ఆఫ్‌ ఫిజికల్‌ కెమిస్ట్రీ, ఈక్విలిబ్రియమ్‌, థర్మోడైనమి క్స్‌, క్వాంటమ్‌ మెకానిక్స్‌పై ప్రధానంగా దృష్టి సారించాలి.
- జనరల్‌ సైన్స్‌లో వ్యాధులు–కారకాలు, ప్లాంట్‌ అనాటమీ, మార్ఫాలజీ, యానిమల్‌ కింగ్‌డమ్‌లపై అవగాహన పెంచుకోవాలి.
- కరెంట్‌ అఫైర్స్‌ కోసం పరీక్ష జరిగే తేదీకి ముందు ఆరు నెలల వ్యవధిలో సంభవించిన సమకాలీన పరిణామాలపై దృష్టి సారించాలి.
- హిస్టరీకి సంబంధించి స్వాతంత్రోద్యమ సంఘటనలు, రాజులు–రాజ్య వంశాలు, చారిత్రక కట్టడాలు, యుద్ధాలు–సంబంధిత అంశాలను అధ్యయనం చేయాలి.
- భౌగోళిక శాస్త్రానికి సంబంధించి ప్రకృతి వనరులు, విపత్తులు, నదులు, పర్వతాలు, పర్యావరణం వంటి అంశాల్లో పట్టు సాధించడం మేలు చేస్తుంది.

విద్య, ఉద్యోగ సమాచారం

సీయూఈటీ పీజీ-2026 ప్రవేశాలు

నేషనల్‌ టెస్టింగ్‌ ఏజెన్సీ(ఎన్‌టీఏ).. 2026–27 విద్యా సంవత్సరానికి సంబంధించి దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ యూనివర్శిటీల్లో పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు కామన్‌ యూనివర్శిటీ ఎంట్రన్స్‌ టెస్ట్‌(సీయూఈటీ) నిర్వహిస్తుంది.

» **కోర్సులు:** లాంగ్వేజెస్‌, సైన్స్‌, హ్యూమానిటీస్‌, కామర్స్‌ అండ్‌ మేనేజ్‌మెంట్‌, ఎంటెక్‌/హయ్యర్‌ సైన్సెస్‌.
» **అర్హత:** ఏదైనా గుర్తింపు పొందిన యూనివర్శిటీ నుంచి బ్యాచిలర్‌ డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి. చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు.
» **ఎంపిక విధానం:** కంప్యూటర్‌ ఆధారిత పరీక్ష ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్‌ దరఖాస్తు ప్రారంభతేది:** 14.12.2025.
» **ఆన్‌లైన్‌ దరఖాస్తులకు చివరితేది:** 14.01.2026.
» **ఆన్‌లైన్‌ రాతపరీక్ష:** మార్చి 2026.
» **వెబ్‌సైట్‌:** https://exams.nta.ac.in/

హెచ్‌ఏఎల్‌, లక్నోలో 156 ఆపరేటర్‌ పోస్టులు

లక్నోలోని హిందూస్థాన్‌ ఏరోనాటిక్స్‌ లిమిటెడ్‌(హెచ్‌ఏఎల్‌) ఆపరేటర్‌ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం పోస్టుల సంఖ్య:** 156.
» **విభాగాలు:** ఎలక్ట్రానిక్స్‌, ఫిట్టింగ్‌, గ్రైండింగ్‌, ఇన్‌స్ట్రుమెంట్‌ మెకానిక్‌ /ఇన్‌స్ట్రుమెంటేషన్‌), మెషినింగ్‌, టర్నింగ్‌.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఐటీఐ ఉత్తీర్ణులై ఉండాలి.
» **వయసు:** 25.11.2025 నాటికి జనరల్‌/ఈడబ్ల్యూఎస్‌ అభ్యర్థులకు 28 ఏళ్లు, ఎస్సీ/ఎస్టీ అభ్యర్థులకు 33 ఏళ్లు, ఓబీసీ అభ్యర్థులకు 31 ఏళ్లు ఉండాలి.
» **వేతనం:** నెలకు రూ.22,000.
» **ఎంపిక విధానం:** రాతపరీక్ష ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్‌ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.
» **ఆన్‌లైన్‌ దరఖాస్తు ప్రారంభతేది:** 15.12.2025.
» **ఆన్‌లైన్‌ దరఖాస్తులకు చివరితేది:** 25.12.2025.
» **హాల్‌టికెట్‌ల డౌన్‌లోడ్‌ తేది:** 31.12.2025.
» **వెబ్‌సైట్‌:** https://hal-india.co.in/

క్లుప్తంగా...

టెట్ మ్యాథ్స్, సైన్స్ 'కీ' విడుదల

సాక్షి, అమరావతి: ఏపీ టెట్–2025లో భాగంగా 2ఏ మ్యాథమెటిక్స్, సైన్స్ పేపర్ల ప్రాథమిక 'కీ'ని విడుదల చేసినట్టు సెట్ కన్వీనర్ కృష్ణారెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ లాగిన్ ద్వారా ఈనెల 29 వరకు అభ్యంతరాలను తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు.

డైట్ విద్యార్థి ఆత్మహత్య

వసతిగృహంలో ఉరి వేసుకుని బలవన్మరణం

నెల్లిమర్ల: విజయనగరం జిల్లా నెల్లిమర్ల సమీపంలోని వేణుగోపాలపురం ప్రభుత్వ డైట్ కళాశాల విద్యార్థి కూనేటి మహేష్(22) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కళాశాల సమీపంలో ఉన్న వసతి గృహంలోని రీడింగ్ రూమ్‌లో ఉరివేసుకుని చనిపోయాడు. మంగళవారం అర్ధరాత్రి ఘటన జరగ్గా, బుధవారం ఉదయం 6 గంటలకు తోటి విద్యార్థులు గమనించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని, పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని జిల్లా కేంద్ర ఆస్పత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అశోక్ కుమార్ తెలిపారు. విద్యార్థి మహేష్ స్వగ్రామం పార్వతీపురం మన్యం జిల్లా సాలూరు మండలంలోని జిల్లేడువలస. బలవన్మరణానికి ముందు విద్యార్థి రాసిన సూసైడ్ నోట్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో మహేష్ తన కుటుంబ పరిస్థితి, ఆత్మహత్యకు గల కారణాలను రాసినట్లు తెలిసింది.

బీటెక్ కోర్సులకు ఫీజుల మూల్యాంకనం

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని ప్రైవేట్ అన్ఎయిడెడ్ ప్రొఫెషనల్, హయ్యర్ ఎడ్యుకేషన్ ఇన్‌స్టిట్యూషన్లు (ఇంజనీరింగ్ కళాశాలలు) అందించే బీటెక్ కోర్సుల ఫీజు పునః మూల్యాంకనం చేస్తూ బుధవారం ఉన్నత విద్య కార్యదర్శి కోన శశిధర్ ఉత్తర్వులు జారీ చేశారు. 2023–24 నుంచి 2025–26 బ్లాక్ పిరియడ్‌లో కోర్సుల ఫీజులు నిర్ణయంపై పలు కళాశాలలు హైకోర్టును ఆశ్రయించాయి. ఈ క్రమంలో హైకోర్టు కళాశాలల సమగ్ర పనితీరు నివేదికలను అనుసరించి ఫీజులు నిర్ణయించాలని ఆదేశించింది. ఇందులో ఉన్నత విద్య రెగ్యులేటరీ అండ్ మానిటరింగ్ కమిషన్‌కు కేవలం 31 కళాశాలలు మాత్రమే వివరాలు సమర్పించాయి. వీటిని మూల్యాంకనం చేసిన తర్వాత కేవలం 7 కళాశాలలకు మాత్రమే ఫీజులు రివిజన్ వర్తించింది.

బ్లాక్ స్పాట్స్.. డేంజర్ బెల్స్

రాష్ట్ర రహదారులపై 787 ప్రమాదకర ప్రదేశాలు

2025లో నవంబర్ నాటికే 18,837 రోడ్డు ప్రమాదాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలో రోడ్డు ఎక్కాలంటేనే వాహనదారులు బెంబేలెత్తాల్సి వస్తోంది. గుంతలమయంగా, ప్రమాదకర మలుపులతో ఉన్న రోడ్లపై వాహనం నడపడమంటే సర్కస్ ఫీట్లు చేసినట్లే. గమ్యం చేరేవరకూ ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని డ్రైవింగ్ చేయాల్సి వస్తోంది. రాష్ట్రంలో పెరుగుతున్న రహదారి ప్రమాదాలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయి. అయినా సరే ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్న బ్లాక్ స్పాట్లపై మాత్రం చంద్రబాబు ప్రభుత్వం మొద్దునిద్ర వీడటం లేదు. బ్లాక్ స్పాట్లే వాహనదారుల ప్రాణాలకు స్పాట్‌పెడుతున్నాయని పోలీసు శాఖ ఇటీవల సమర్పించిన నివేదిక స్పష్టం చేసింది. ఆ నివేదికలోని ప్రధాన అంశాలు..

ఏమిటీ బ్లాక్ స్పాట్?

భారతీయ రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ప్రకారం.. ఏదైనా రహదారి 5 కి.మీ. పరిధిలో గడిచిన మూడేళ్లలో అత్యంత దారుణ ప్రమాదాలు 5 జరిగి దానిలో 10 మందికిపైగా మరణించినా లేదా తీవ్రంగా గాయపడినా దానిని 'బ్లాక్‌స్పాట్'గా గుర్తిస్తారు.

వామ్మో! రోడ్డు ప్రమాదాలు

బ్లాక్ స్పాట్లపై ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఈ ఏడాది రాష్ట్రంలో రోడ్లు ప్రమాదాలు పెరిగాయి. ఈ ఏడాది నవంబర్ 30నాటికే ఏకంగా 18,837 రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. వాటిలో ప్రాణాలను బలిగొన్న తీవ్రమైన ప్రమాదాలు 8,237 ఉన్నాయి. ఈ ప్రమాదాల్లో 8,466 మంది దుర్మరణం చెందారు. 10,600 మంది తీవ్రంగా గాయపడ్డారు. గతేడాది కంటే మొత్తం రోడ్డు ప్రమాదాలు 2.2% పెరగగా... వాటిలో ప్రాణాలను బలిగొన్న తీవ్రమైన ప్రమాదాలు 4.6% పెరగడం ఆందోళన కలిగిస్తోంది. రోడ్డు ప్రమాదాల్లో మృతులు 4.6% పెరగ్గా తీవ్రంగా గాయపడినవారి సంఖ్య 0.4% పెరిగింది.

- అత్యధికంగా 45% ద్విచక్ర వాహనాలే ప్రమాదానికి గురయ్యాయి.
- 44% ప్రమాదాలు జాతీయ రహదారులపై, 22% రాష్ట్ర రహదారులపై సంభవించాయి.
- జాతీయ, రాష్ట్ర రహదారులుకాని రోడ్లపై 34% ప్రమాదాలకు కేంద్రమయ్యాయి.
- మధ్యాహ్నం 3 గంటల నుంచి రాత్రి 9 గంటల మధ్యలోనే అత్యధికంగా 39% ప్రమాదాలు సంభవించాయి.
- తిరుపతి, విశాఖ, ఎన్టీఆర్, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, గుంటూరు జిల్లాల్లో కలిపి 29% రోడ్డు ప్రమాదాలు జరిగాయి.

787 బ్లాక్ స్పాట్లు

రాష్ట్రంలో రహదారులపై అత్యధికంగా ప్రమాదాలకు కారణమవుతున్న బ్లాక్ స్పాట్లు 787 ఉన్నాయి. రోడ్ల నిర్మాణంలో డిజైన్ లోపం, ప్రమాదకర మలుపులు, రోడ్ల నిర్వహణ లోపం, గుంతలమయంగా ఉండటంతో ఆ ప్రదేశాల్లో తరచూ రోడ్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అత్యధికంగా బ్లాక్ స్పాట్లు ఉన్న జిల్లాల్లో తిరుపతి (100), ఎన్టీఆర్ (76), కృష్ణా (56), కాకినాడ (43), విశాఖ(40) జిల్లాలు తొలి 5 స్థానాల్లో ఉన్నాయి. మొత్తం 787 బ్లాక్ స్పాట్లు రాష్ట్రంలో 76 పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉన్నాయి. వాటిలో 44 పోలీస్‌స్టేషన్లు ఏలూరు, విశాఖ, అన్నమయ్య, కాకినాడ, కృష్ణా, ఎస్పీఎస్ఆర్ నెల్లూరు, తిరుపతి జిల్లాల్లోనే ఉండటం గమనార్హం.

రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగిన టాప్ 5 పోలీస్ స్టేషన్ల పరిధి

- నల్లపాడు (గుంటూరు జిల్లా)
- చంద్రగిరి (తిరుపతి జిల్లా)
- ఒంగోలు తాలుకా (ప్రకాశం జిల్లా)
- దేవరాపల్లి (తూర్పు గోదావరి జిల్లా)
- రాజానగరం (తూర్పు గోదావరి జిల్లా)

చంద్రబాబుది అధికార దుర్వినియోగం

- ఆధారాలతో సిట్ నిగ్గుతేల్చిన కేసును 'మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్' పేరుతో మూసేయడం సరైనదేనా?
- మాజీమంత్రి కన్నబాబు

కాకినాడ రూరల్: రాష్ట్రంలో రాజ్యాంగానికి విలువ లేకుండా పోయిందని, చట్టాలకు గౌరవంలేదని, తనపై కేసులను తానే తొలగించుకునేందుకు చంద్రబాబు ఇష్టారాజ్యంగా అధికార దుర్వినియోగానికి తెగబడుతున్నారని మాజీమంత్రి, వైఎస్సార్‌సీపీ నేత కురసాల కన్నబాబు మండిపడ్డారు. కాకినాడలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. సీఎం చంద్రబాబు తనపై ఉన్న కేసులను ఎత్తివేయించుకునేందుకు కొత్త విధానాన్ని ప్రవేశపెడుతున్నారని ఆరోపించారు. విచారణ జరుపుకునేది ఆయనే.. తీర్పులిచ్చేది ఆయనే.. కేసులు మూసేసుకునేదీ ఆయనేనన్నారు. తీవ్ర ఆరోపణలతో తనపై ఉన్న కేసులను నీరుగార్చుకునే కొత్త విధానాన్ని ప్రవేశపెడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థలను అపహాస్యం చేసే పరిస్థితిని చంద్రబాబు తీసుకొచ్చారన్నారు. కన్నబాబు ఇంకా ఏమన్నారంటే..

ఆధారాలతో సహా దొరికిపోయినా..

2014–19లో రాష్ట్రంలో నిరుద్యోగులు, విద్యార్థులకు నైపుణ్యాలు నేర్పిస్తామని చెప్పి రూ.వందల కోట్లు మింగేశారు. ఆధారాలతో సహా 'సిట్' ఈ బాగోతం నిగ్గుతేల్చింది. చంద్రబాబు ఈ కేసులో అరెస్టయ్యారు. సీఎం హోదాలో ఆయనే ఇప్పుడు తనపై కేసును తీసేసుకుంటున్నారు. కేసులు ఎలా మూసివేయాలో సీఎం హోదాలో ఆయన అధికారులకు చెబుతున్నారు. దేశ చరిత్రలో తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటూ, అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ చట్టాలను, న్యాయవ్యవస్థలను, దర్యాప్తు సంస్థలను తన చెప్పుచేతల్లో ఉంచుకోవాలని చంద్రబాబు ప్రయత్నిస్తుండడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ అంటూ కొత్త పాట..

నిజాలు నిగ్గుతేల్చే క్రమంలో పొరబాటు జరిగిందంటూ మిస్టేక్ ఆఫ్ ఫ్యాక్ట్స్ అని కొత్త పాట పాడుతూ కేసు క్లోజ్ చేసే వ్యవహారం ఎంతవరకు సరైంది? చంద్రబాబు బెయిల్‌ను సవాల్ చేస్తూ ఇప్పటికీ సుప్రీంకోర్టులో పిటిషన్ పెండింగ్‌లో ఉన్నా సీఐడీ కేసు మూసివేయాలని చూస్తోంది. అప్పట్లో జీఎస్టీ ఈడీలే కదా అసలు కేసుపెట్టి అరెస్టుచేసింది.. మరి అక్రమాలు జరగలేదని వారి ముందు అధికారులు చెబుతారా? స్కిల్ స్కాంతో పాటు ఫైబర్ నెట్ కుంభకోణంలో రూ.300 కోట్లు కొట్టేశారు. అలాగే, లిక్కర్ స్కాం ప్రివిలేజ్ ఫీజు రద్దు పేరుతో దాదాపు రూ.5,200 కోట్ల స్కాం జరిగింది. కానీ, స్కిల్ స్కాంలో మాత్రం దొరికిపోయారు. మొత్తం సూత్రదారి చంద్రబాబు అని నిర్ధారణ కావడంతో ఆయన 52 రోజులు రాజమండ్రి జైలులో ఉన్నారు. కానీ, 2024లో ఆయన సీఎం అవడంతో ఇప్పుడు ఆ కేసు తీసేయడానికి చూస్తున్నారు.

కేసులు తీసెయ్యొచ్చా!?

అసలు.. ప్రభుత్వం మారితే కేసులు తీసెయ్యొచ్చా? చంద్రబాబు డైరెక్షన్‌లో ఢిల్లీలో సుప్రీంకోర్టు లాయర్ ఒకరు ఈ మొత్తం వ్యవహారాన్ని నడిపిస్తున్నారని టీడీపీ నాయకులే చెప్పుకుంటున్నారు. తునిలో కాపుల ఆందోళనకు సంబంధించి రైల్వేశాఖ కేసులు కొట్టేస్తే చంద్రబాబు వాటిని తిరగతోడడానికి చూశారు. ప్రజల వ్యతిరేకతతో వెనక్కి తగ్గారు. కానీ, చంద్రబాబు మాత్రం ఇప్పుడు తన విషయంలో క్లీన్ చిట్ ఇచ్చుకుంటున్నారు. కేసులు తొలగించుకునేందుకు దుర్మార్గమైన పద్ధతులు పాటిస్తున్నారు.

నడిరోడ్డుపై తుపాకీతో భార్య హత్య

భువనేశ్వరి(ఫైల్)

దొడ్డబళ్లాపురం: బెంగళూరులో దారుణం జరిగింది. విడాకుల నోటీసు ఇచ్చిన భార్యను రోడ్డుపైనే తుపాకీతో కాల్చిచంపాడో కసాయి భర్త. వివరాల్లోకెళ్తే.. తమిళనాడులోని సేలం జిల్లాకు చెందిన బాలమురుగన్ (40), భువనేశ్వరి(38) దంపతులు. 2018లో బెంగళూరుకు వచ్చారు. భువనేశ్వరి యూనియన్ బ్యాంకులో అసిస్టెంట్ మేనేజర్ కాగా, భర్త సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా పనిచేస్తున్నాడు. ఇటీవల బాలమురుగన్ భార్యపై అనుమానం పెంచుకుని, ఎవరితో మాట్లాడినా గొడవపడుతూ వేధిస్తున్నాడు. అతని వేధింపులను తట్టుకోలేక ఆమె కొన్ని నెలల నుంచి ఇద్దరు పిల్లలను తీసుకుని రాజాజినగర్‌లో విడిగా జీవిస్తోంది. ఇటీవలే విడాకుల నోటీసును భర్తకు పంపించడంతో అతడు మరింత కోపోద్రిక్తుడిగా మారాడు.

పిస్టల్‌తో 4 రౌండ్ల కాల్పులు..

మంగళవారం సాయంత్రం 7 గంటల సమయంలో ఆమె బస్సు దిగి రాజాజినగర పారిశ్రామికవాడలో ఇంటికి నడుచుకుంటూ వెళ్తోంది. ఆ సమయంలో కాపుగాసిన భర్త బాలమురుగన్ ఆమెతో మాట్లాడడానికి ప్రయత్నిస్తూ పిస్టల్ తీసి 4 రౌండ్లు కాల్పులు జరిపాడు. రెండు తూటాలు తలలోకి, రెండు భుజాల్లోకి దూసుకుపోవడంతో భువనేశ్వరి అక్కడే కుప్పకూలిపోయింది. ఆ సమయంలో పెద్ద కుమారుడు ఆమె వెంటే ఉన్నాడు. ఆమెను కొందరు ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే చనిపోయింది. నిందితుడు దగ్గరిలోని మాగడి పోలీసు స్టేషన్‌కు వెళ్లి లొంగిపోయాడు.

కాసులతో బేరం.. పదోన్నతులు ఘోరం

▶ మొదటి పేజీ తరువాయి

మొత్తం ప్రిన్సిపాల్స్ జాబితాలో 1 నుంచి 62 వరకు ఉన్న వారితో నియామకాలు సక్రమంగానే చేపట్టారు. 63 నుంచి 340 వరకు సీనియారిటీని పట్టించుకోలేదు. ఏపీపీఎస్సీ ద్వారా జేఎల్స్‌గా నియమితులైన వారిని కాదని, స్కూల్ అసిస్టెంట్లు నుంచి జేఎల్స్‌గా వచ్చిన వారు, జాబితాలో జూనియర్ స్థాయి వారిని ఆర్ఐవో, డీవీఈవోలుగా నియమించడంపై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సాధారణంగా ప్రభుత్వ శాఖల్లో జూనియర్ అసిస్టెంట్‌కు పదోన్నతి కల్పిస్తే సీనియర్ అసిస్టెంట్ అవుతారు. తర్వాత సెక్షన్ సూపరింటెండెంట్‌గా పదోన్నతి కల్పిస్తారు. జూనియర్ అసిస్టెంట్ నుంచి నేరుగా సూపరింటిండెంట్‌గా పదోన్నతి ఇవ్వడం అసాధ్యం. కానీ చంద్రబాబు ప్రభుత్వంలో ఇంటర్మీడియెట్ విద్యామండలిలో దీనిని సుసాధ్యం చేశారు. విద్యావ్యవస్థలో ఎప్పటి నుంచో ఉన్న నిబంధనలను కాదని 'ఇనిషియల్ గెజిటెడ్ ర్యాంక్' పాయింట్‌కు కొత్త భాష్యం చెబుతూ కొందరు జూనియర్ లెక్చరర్లకు జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లుగా (డీవీఈవో) పదోన్నతులు కల్పించారు.

ఇంటర్ విద్యా మండలిలో జూనియర్ లెక్చరర్లను సీనియారిటీ ప్రకారం ప్రిన్సిపాల్స్‌గా పదోన్నతి కల్పిస్తారు. ప్రిన్సిపాల్స్ సీనియారిటీ ఆధారంగా జిల్లా ఒకేషనల్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్లు(డీవీఈవో)గా పదోన్నతి ఇస్తారు. కానీ, కొందరు ప్రిన్సిపాల్స్‌కు పదోన్నతి, సీనియారిటీతో సంబంధం లేకుండా జీవో 283లోని లోపాలను అడ్డుపెట్టుకుని నేరుగా డీవీఈవో పదోన్నతులు ఇచ్చారు. దీనిపై కొందరు హైకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే.

సీనియర్ ప్రిన్సిపాల్స్‌కు అన్యాయం

సర్వీసు నిబంధనల ప్రకారం జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ కావాలంటే జేఎల్స్ గెజిటెడ్ ఆఫీసర్ టెస్ట్(జీవోటీ), ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టెస్ట్(ఈవోటీ) పాసవ్వాలి. డీవీఈవోలుగా పదోన్నతి పొందాలంటే తప్పనిసరిగా ప్రిన్సిపాల్ అయ్యుండాలి. కానీ. అవేం పట్టించుకోలేదు. జీవో 283లో డెప్యూటీ డీవీఈవోలు, ప్రిన్సిపాల్స్‌కు ఉద్దేశించిన 'ఇనిషియల్ గెజిటెడ్ కేడర్ సర్వీస్' అంశాన్ని జేఎల్స్‌గా సర్వీసులో చేరినప్పటి నుంచి సీనియారిటీని లెక్కించాలని కొత్త భాష్యం చెప్పి పదోన్నతులు కల్పించారు. ఈ అంశం తప్పుగా జరిగిందని కొందరు హైకోర్టును ఆశ్రయించారు. ఈ వివాదం ముగియకుండానే తాజాగా డీఐఈవో, ఆర్ఐవోలుగా జూనియర్లను నియమించడంపై గొడవ మొదలైంది. ఇప్పటికే ఏడు జిల్లాల్లో ఈ తరహా నియామకాలు జరగ్గా.. ఇదే తరహాలో మరికొందరికి అవకాశం కల్పించేందుకు రంగం సిద్ధమైనట్టు తెలుస్తోంది. దీనివెనుక పెద్దఎత్తున నగదు చేతులు మారినట్టు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. జరిగిన తప్పులపై డైరెక్టరేట్‌కు ఫిర్యాదు చేస్తే పరిగణనలోకి తీసుకుని సరిదిద్దాల్సింది పోయి కనీసం పట్టించుకోకపోవడంపై అనుమానాలకు బలం చేకూరుస్తోంది.

రైతుపై దాడికి పులులు యత్నం

ట్రాక్టర్‌తో భయపెట్టి తప్పించుకున్న రైతు, డ్రైవర్



పారిపోతున్న ఓ పులి(ఇన్‌సెట్‌లో) దాడి నుంచి బయటపడ్డ ట్రాక్టర్ డ్రైవర్, రైతు

మైసూరు: పొలంలో దుక్కి దున్నుతుండగా రెండు పెద్ద పులులు రైతుపై దాడికి యత్నించాయి. ఈ ఘటన కర్ణాటకలోని మైసూరు జిల్లా హుణసూరు తాలూకా నేగత్తూరులో నాగరహొళె అభయారణ్యం పరిధిలో జరిగింది. బుధవారం మధ్యాహ్నం జమీర్ పొలంలో ట్రాక్టర్ డ్రైవర్ వర్షిత్ గౌడతో కలిసి దుక్కి దున్నుతున్నాడు. ఈ సమయంలో 2 పులులు అడవి నుంచి వచ్చి ట్రాక్టర్‌పైకి లంఘించాయి. భయపడిన జమీర్, వర్షిత్‌గౌడ ప్రాణభయంతో కేకలు వేస్తూ, ట్రాక్టర్‌ను అడ్డదిడ్డంగా నడిపారు. దీంతో భయపడిన పులులు పారిపోయి అక్కడికి దగ్గరలోని పొలంలో మేత మేస్తున్న ఆవుపై దాడి చేశాయి. వర్షిత్‌గౌడ ట్రాక్టర్‌తో అక్కడకు దూసుకెళ్లడంతో పులులు మళ్లీ అడవిలోకి పారిపోయాయి. పులి దాడితో ఆవు మెడ భాగంలో తీవ్ర గాయమైంది. పులులు దాడి చేస్తున్నా అటవీ అధికారులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు మండిపడుతున్నారు.

తమిళనాడులో ఘోర ప్రమాదం

- రెండు కార్లు ఢీకొనడంతో ఘటనా స్థలిలోనే ఏడుగురు మృతి

సాక్షి, చెన్నై: వేగంగా వెళ్తన్న ఓ బస్సు టైరు పేలడంతో అదుపు తప్పి రెండు కార్లను ఢీకొన్న ప్రమాదంలో మొత్తం ఏడుగురు చనిపోయిన ఘటన బుధవారం రాత్రి తమిళనాడులో చోటు చేసుకుంది. తిరుచ్చి నుంచి చెన్నైకు తమిళనాడు ప్రభుత్వ బస్సు కడలూరు జిల్లా దిట్టకుడి వద్ద జాతీయ రహదారిలో వేగంగా వెళ్తుండగా ముందు భాగంలోని టైరు అకస్మాత్తుగా పేలింది. దీంతో బస్సు అదుపు తప్పి రోడ్డు మధ్యలో ఉన్న డివైడర్‌ను దాటి అటువైపు రోడ్డులోకి దూసుకెళ్లింది. అదే సమయంలో చెన్నై నుంచి తిరుచ్చి వైపు వెళ్తున్న రెండు కార్లు ఈ బస్సును ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో రెండు కార్లు పూర్తిగా నుజ్జునుజ్జయి అందులో ఉన్న ఏడుగురు అక్కడికక్కడే మృతి చెందారు. అలాగే బస్సులోని కొందరు ప్రయాణికులు గాయపడగా స్థానికులు ఆస్పత్రికి తరలించారు. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని కార్లలోనే ఇరుక్కున్న ఏడుగురి మృతదేహాలను బయటకు తీశారు. పోస్టుమార్టం నిమిత్తం పెరంబలూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది.

304 కేజీల గంజాయి స్వాధీనం

దమ్మపేట: డీసీఎం వ్యాన్‌లో ఎండు గంజాయిని తరలిస్తుండగా తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఒడిశా నుంచి చెన్నైకి గంజాయి తరలిస్తున్నారనే సమాచారంతో బుధవారం అచ్యుతాపురం క్రాస్ వద్ద తనిఖీ చేపట్టారు. అశ్వారావుపేట నుంచి సత్తుపల్లి వైపునకు వెళ్తున్న డీసీఎంను తనిఖీ చేయగా వ్యాన్ ట్రాలీ ముందు భాగంలో రహస్యంగా తయారు చేసిన చాంబర్‌లో 304 కేజీల గంజాయి పట్టుబడింది. దీని విలువ రూ.1.52 కోట్లు ఉంటుందని అంచనా. విశాఖ జిల్లాకు చెందిన వంతల ఏమలయ్య, తమిళనాడుకు చెందిన బి.అర్జున్, కారులో ఉన్న తమిళనాడుకు చెందిన షణ్ముగం, దేవాకర్‌ను అరెస్ట్ చేయడంతో పాటు విక్రమ్, సాధు, డీసీఎం, కారు యజమానులపై కేసు నమోదు చేసినట్లు డీఎస్పీ అబ్దుల్ రెహమాన్ తెలిపారు.

Published and Printed by Dhananjaya Reddy Rakkasi on behalf of Jagati Publications Limited, Published at D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP) and Printed at Jagati Publications Limited, D. No. 5 - 625, Vadlamudi Road, Atmakur Village, Mangalagiri Mandal, Guntur Dist-522 503, (AP)., EDITOR: Dhananjaya Reddy Rakkasi, (Responsible for selection of news under the PRB act) Phone No : 0863-2512581 Fax No: 0863-2512584, RNI Regn No. APTEL/2008/23801. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.

కొత్త ట్రెండ్.. కరెన్సీ మాల

రాజకీయ నాయకులు, ప్రముఖులకు వివిధ సందర్భాల్లో అనుచరగణం భారీ పూలమాలలు వేస్తుంటారు. అయితే ఒకటి, రెండు రోజుల్లో అవి చెత్తకుప్ప లోదర్శనమిస్తుంటాయి. ఇప్పుడు ట్రెండ్ మారింది. కరెన్సీ నోట్లతో చేసిన మాలలను నేతలకు వేస్తూ అభిమానాన్ని చాటుకుంటున్నారు. కావాల్సిన పనులు చేయించుకునేందుకు ఇదొక మార్గమనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. నెల్లూరులోని మినీబైపాస్ రోడ్డు జేమ్స్ గార్డెన్ వద్ద పూల దుకాణాల్లో వీటిని విక్రయిస్తున్నారు. - సాక్షి ఫొటోగ్రాఫర్, నెల్లూరు

విక్రయానికి సిద్ధం చేస్తూ..

నగదుతో చేసిన మాలలు

దుకాణంలో రెడీగా ఉన్నాయిలా..

రూ.500, రూ.100, రూ.20 నోట్లను రూపొందించారిలా..

క్లుప్తంగా...

ఏపీఎస్ఎఫ్ఎల్ సీటీవోగా రాజా కిషోర్

సాక్షి, అమరావతి: ఏపీ స్టేట్ ఫైబర్‌నెట్ లిమిటెడ్ (ఏపీఎస్ఎఫ్ఎల్) చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ (సీటీవో)గా వై.రాజా కిషోర్‌ను, జనరల్ మేనేజర్ (బిజినెస్ ఆపరేషన్స్)గా ఎల్.హరికృష్ణను ప్రభుత్వం నియమించింది. ఈ మేరకు రాష్ట్ర పెట్టుబడులు మౌలిక వసతుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎంటీ కృష్ణ బాబు బుధవారం ఉత్తర్వులిచ్చారు.

పట్టణ స్థానిక సంస్థలకు జరిమానా వడ్డీ రూ.59.19 లక్షలు విడుదల

సాక్షి, అమరావతి: పట్టణ స్థానిక సంస్థలకు 2024–25 ఆర్థిక ఏడాదిలో కేంద్రం విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులను ఆ స్థానిక సంస్థలకు ప్రభుత్వం బదిలీ చేయడంలో తొమ్మిది రోజుల పాటు జాప్యం చేసింది. ఈ జాప్యానికి జరిమానా వడ్డీ కింద రూ.59.19 లక్షల అదనపు నిధులను విడుదల చేస్తూ ఆర్థిక శాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.

జెడ్పీ ఉపాధ్యాయుల పీఎఫ్ డిజిటలైజేషన్ చేయాలి

సాక్షి, అమరావతి: జిల్లా పరిషత్, మండల పరిషత్ యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయుల పీఎఫ్ సేవింగ్స్ వివరాలను డిజిటలైజేషన్ చేయాలని ఏపీటీఎఫ్ అమరావతి రాష్ట్ర అధ్యక్షుడు సీవీ ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం జరుగుతున్న మాన్యువల్ విధానంలో ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు వివరాలను తెలుసుకోలేకపోతున్నారని వివరించారు. దీంతో ఉపాధ్యాయులు అసౌకర్యానికి గురవుతున్నారన్నారు. డిజిటలైజేషన్ చేస్తే నెలవారీ వివరాలను ఎప్పటికప్పుడు తెలుసుకునే అవకాశం ఉంటుందని, తాము దరఖాస్తు చేసుకున్న లోన్ వివరాలను కూడా ఆన్‌లైన్‌లో అప్‌డేట్ చేయాలని కోరారు.

రేషన్ కార్డులపై వచ్చే నెల నుంచి గోధుమ పిండి

సాక్షి, అమరావతి : రేషన్ కార్డులపై జనవరి నెల నుంచి గోధుమ పిండిని పంపిణీ చేయనున్నట్టు ప్రభుత్వం ప్రకటించింది. ఇందుకోసం కిలో రూ.20 ధరగా నిర్ణయిస్తూ బుధవారం పౌర సరఫరాల శాఖ ఎక్స్ అఫిషియో కార్యదర్శి సౌరబ్ గౌర్ ఉత్తర్వులు జారీ చేశారు. పంపిణీ చేసేందుకు రేషన్ షాపు డీలర్లకు రూపాయి కమీషన్ ఇవ్వనుంది. అల్పాదాయ వర్గాల వారికి పంపిణీ చేసేందుకు వీలుగా కేంద్రం గోధుమలు సరఫరా చేస్తుండగా, వాటిని పిండి రూపంలో ప్యాకింగ్ చేసి పంపిణీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

పిన్నెల్లి సోదరుల బెయిల్ పిటిషన్‌పై విచారణ వాయిదా

మాచర్ల రూరల్: పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం, గుండ్లపాడులో జరిగిన జంట హత్యల కేసులో రిమాండ్‌లో ఉన్న వైఎస్సార్‌సీపీ పల్నాడు జిల్లా అధ్యక్షుడు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో బుధవారం విచారణ జరిగింది. జడ్జి శ్రీరాం శ్రీనివాస కళ్యాణ్ విచారణను జనవరి 7కు వాయిదా వేశారు. మరోవైపు పోలీసులు వీరిని మరోసారి కస్టడీకి ఇవ్వాలని దాఖలు చేసిన పిటిషన్‌పై కూడా సుదీర్ఘ వాదనలు కొనసాగాయి. కస్టడీ పిటిషన్‌పై తీర్పును జడ్జి 26కి వాయిదా వేశారు.

కేజీబీవీ విద్యార్థినులకు ఉపకార వేతనాలు

సాక్షి, అమరావతి: రాష్ట్రంలోని కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయా (కేజీబీవీ)ల్లో చదువుకుంటున్న బాలికలకు సమగ్ర శిక్ష ఉపకార వేతనాలను విడుదల చేసింది. 2025–26కి గాను రూ.1000 చొప్పున విద్యార్థినుల తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేశారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో టైప్–3 కేజీబీవీల్లో 93 వేల మంది, టైప్–4 స్కూళ్లలో మరో 14 వేలు మొత్తంగా 1.07 లక్షల మంది విద్యార్థినులు చదువుతున్నారు. వీరికి నెలకు రూ.100 చొప్పున పది నెలలకు రూ.1000 ఇవ్వాల్సి ఉంది. ఇందుకోసం రూ.10.70 కోట్ల నిధులను విడుదల చేశారు.

210 ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ల ఏర్పాటు

సాక్షి, అమరావతి: వాడిపడేసే ప్లాస్టిక్‌ను మళ్లీ ఉపయోగించేందుకు రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో 202 చోట్ల 210 ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్‌మెంట్ యూనిట్ల ఏర్పాటుకు పరిపాలనపరమైన అనుమతులిస్తూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్‌కుమార్ బుధవారం ఉత్తర్వులిచ్చారు. ఒక్కో యూనిట్‌కు రూ.16 లక్షల చొప్పున 210 యూనిట్లకు రూ.33.60 కోట్లతో నిర్మాణానికి టెండర్ల ప్రక్రియను చేపట్టాలని స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఎండీని ఆదేశించారు.

జీతాల్లో కోతలు.. జీవితాలతో ఆటలు

మారుమూల పల్లెల్లోని ప్రజలకు వైద్యసేవలు అందిస్తూ అండగా నిలుస్తున్న ఆపద్బాంధవులకు కష్టమొచ్చింది. గ్రామీణుల జీవితాల్లో వెలుగులు నింపే ఉద్యోగులకు ఆపదొచ్చింది. పల్లె సంజీవని 104 అంబులెన్స్ ఉద్యోగులతో నిర్వహణా సంస్థ చెలగాటమాడుతోంది. అరకొర సిబ్బంది..రోజుకు పది గంటలకు పైగా విధులు.. అదనపు పని ఒత్తిడి. కనీసం సెలవులు ఇవ్వకుండా వేధింపులు.. మహిళా ఉద్యోగుల పరిస్థితి మరింత దారుణం. ఇదేమని అడిగిన వారిపై లేనిపోని నిందలేసి వేటు వేస్తోంది. ప్రభుత్వ పెద్దల అండదండలతో భవ్య హెల్త్ కేర్ సర్వీసెస్ యాజమాన్యం నిరంకుశంగా వ్యవహరిస్తోందంటూ సిబ్బంది రోడ్డెక్కారు. యాజమాన్యం వేధింపులను ఆపాలని కోరుతూ కలెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు.

- 104 ఉద్యోగులను వేధిస్తున్న సమస్యలు
- సిబ్బంది కొరతతో అదనపు భారం
- అరకొర వేతనాలతో అవస్థలు
- చెప్పా పెట్టకుండానే జీతాల్లో కోతలు
- మహిళా ఉద్యోగులకు సైతం సెలవులు ఇవ్వకుండా వేధింపులు
- భవ్య సర్వీసెస్‌కు ప్రభుత్వ పెద్దల అండ
- యాజమాన్యం వైఖరిపై మండిపడుతున్న ఉద్యోగులు



భవ్య యాజమాన్యం వేధింపులు ఆపాలి

భవ్య యాజమాన్యం 104 ఉద్యోగులకు అన్ని రకాలుగానూ దగా చేస్తోంది. పూర్తి వేతనాలను చెల్లించకపోగా ప్రతినెలా రూ.500 కోత విధించడం దారుణం. అసలే అరకొర జీతాలతో ఉద్యోగులు కుటుంబాలను పోషించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. జీతాలు పెంచడానికి బదులు కోతలు విధించడం దుర్మార్గం. ఉద్యోగుల పే స్లిప్పులను ఇవ్వక పోవడం నిబంధనలను ఉల్లంఘించడమే. ఈ తరహా వేధింపులను యాజమాన్యం ఆపాలి. లేకపోతే పోరాటాలను మరింత ఉధృతం చేస్తాం.

– అబ్బూరి శ్రీనివాసరావు, ఏపీ 104 ఎంఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు

మహిళా ఉద్యోగుల హక్కులను కాపాడాలి

జిల్లాలోని ఏడుగురు మహిళా ఉద్యోగులు 104లో విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ శాఖలన్నింటిలోనూ మహిళలకు ప్రత్యేక సెలవులు ఇస్తారు. కానీ 104లో పనిచేస్తున్న మహిళా ఉద్యోగులకు ఎలాంటి సెలవులు ఇవ్వకపోవడం విచారకరం. ఒకవేళ సెలవు పెట్టినా ఇంటి వద్ద నుంచి పనిచేయాల్సిందిగా ఒత్తిడి చేస్తున్నారు. మహిళా సాధికారిత గురించి చెబుతున్న ప్రభుత్వం 104లో పనిచేస్తున్న మహిళల ప్రాథమిక హక్కులను కాపాడాలి.

– మాకం లక్ష్మి, డేటా ఎంట్రీ ఆపరేటర్

ఒంగోలు టౌన్: ప్రకాశం జిల్లాలో 729 గ్రామాలకు గాను '104' వాహనాలు కేవలం 47 మాత్రమే ఉన్నాయి. ఒక్కో వాహనంలో ఒక డ్రైవర్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ (డీఈఓ) ఉంటారు. మొత్తం మీద 94 మంది సిబ్బంది పనిచేయాల్సి ఉండగా ప్రస్తుతం 88 మంది మాత్రమే ఉన్నారు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చాక భవ్య హెల్త్ కేర్ సర్వీసెస్ 104 కాంట్రాక్ట్ చేపట్టింది. ప్రభుత్వంతో చేసుకున్న ఒప్పందం ప్రకారం మొత్తం ఉద్యోగులలో 10 శాతం బఫర్ సిబ్బందిని నియమించాల్సి ఉంది. అయితే ఇప్పటి వరకు బఫర్ ఉద్యోగులను నియమించలేదు.

అదనపు పనిభారంతో సతమతం...

సరిపడా సిబ్బంది లేకపోయినప్పటికీ భవ్య యాజమాన్యం పట్టించుకోవడంలేదని ఎంఎంయూ ఎంప్లాయిస్ యూనియన్ ఆరోపిస్తోంది. ఒక ఉద్యోగి చేత ఇద్దరు ఉద్యోగుల పనిని చేయించుకుంటోందని మండిపడుతున్నారు.

రెండు వాహనాలకు ఒక డ్రైవర్‌కు డ్యూటీ వేయడం, ఒక డీఈఓతో రెండు వాహనాల డేటా ఎంట్రీ చేయిస్తున్నారు. దీంతో 104 ఉద్యోగులకు ఊపిరాడని పరిస్థితి నెలకొంటోంది. రోగులకు సేవలందించడంతో పాటుగా ప్రతి రోజూ వివిధ రికార్డులను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఆరు రకాల రికార్డులు పూర్తి చేయడమే కాకుండా ఎంఓ యాప్‌ను కూడా ఆన్‌లైన్ చేయాలి. దీనికితోడు ఇటీవల భవ్య యాప్ తీసుకొచ్చి దానిని కూడా ఆన్‌లైన్ చేయమని ఒత్తిడి చేస్తున్నారు. దీంతో 104 ఉద్యోగులకు అసలు పనికంటే కొసరు పనే ఎక్కువైపోయిందని వాపోతున్నారు.

సెలవులివ్వకుండా హక్కులు హరి...

కొంతమంది ఉద్యోగులకు ఇంటి వద్ద తల్లిదండ్రులు ఉన్నారు. భార్య, బిడ్డల బాధ్యతలు చూడాల్సి ఉంటుంది. స్వయంగా అనారోగ్యం పాలవుతుంటారు. అత్యవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు కూడా 104 ఉద్యోగులకు యాజమాన్యం సెలవులు ఇవ్వడం లేదు. మరీ ముఖ్యంగా మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరిస్థితుల సమయంలో కూడా సెలవులివ్వకుండా వేధింపులకు పాల్పడుతోందని ఉద్యోగులు ఆరోపిస్తున్నారు. ఒకవేళ ఎవరైనా సెలవు పెట్టినప్పటికీ ఇంటి వద్ద నుంచే విధులు నిర్వహించమని ఒత్తిడి చేస్తున్నట్లు ఉద్యోగులు వాపోతున్నారు. సెలవు రోజు వేతనం మాత్రం కట్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగుల హక్కులు సరే మానవ హక్కులను కూడా యాజమాన్యం ఉల్లంఘిస్తోందని ప్రజా సంఘాల నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జీతంలో రూ.500 కోత...

గత ప్రభుత్వంలో సర్వీస్ ప్రొవైడర్‌గా వ్యవహరించిన అరవిందో ఇచ్చిన జీతాల కంటే ప్రస్తుతం భవ్య యాజమాన్యం తక్కువ జీతాలు చెల్లిస్తోంది. ఇస్తున్న అరకొర జీతాల్లో నుంచి ఉద్యోగులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా నెలకు రూ.500 కోత విధిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. ఎందుకు కోత విధిస్తున్నారో, ఎవరు విధిస్తున్నారో సమాధానం చెప్పేవారే లేకుండా పోవడంతో 104 ఉద్యోగులు దిక్కులు చూస్తున్నారు. ఏడు నెలలుగా ఉద్యోగులకు పే స్లిప్పులు ఇవ్వకుండా యాజమాన్యం దాగుడుమూతలు ఆడుతోంది. గతంలో ఇచ్చినట్లుగానే భవ్య యాజమాన్యం కూడా జీతాలు ఇస్తుందని అధికారులు ఇచ్చిన హామీ గాలిలో కలిసిపోయిందని ఉద్యోగులు ఆవేదన చెందుతున్నారు. నిబంధనల ప్రకారం ఈఎస్ఐ, పీఎఫ్‌లో యాజమాన్యం వాటా చెల్లించాల్సి ఉంది. కానీ 104 ఉద్యోగుల నుంచి కంపెనీ వాటా, ఉద్యోగి వాటా రెండూ వసూలు చేస్తున్నట్లు ఉద్యోగులు చెబుతున్నారు. అసలు ఉద్యోగులకు అపాయింట్‌మెంట్ ఆర్డర్లు కూడా ఇవ్వకపోవడంతో ఉద్యోగులు అభద్రతకు గురవుతున్నారు.

ప్రశ్నిస్తే వేటే...

భవ్య యాజమాన్యం ప్రభుత్వ నిబంధనలన్నిటినీ యథేచ్ఛగా ఉల్లంఘిస్తోందన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఉద్యోగులకు కనీసం సెలవులు కూడా ఇవ్వకుండా వేధిస్తోందని, చంద్రబాబు ప్రభుత్వంలోని పెద్దతలకాయల మద్దతుతో రెచ్చి పోతున్న యాజమాన్యం వైఖరిని ప్రశ్నించడం నేరమవుతోందని సిబ్బంది ఆరోపిస్తున్నారు. యాజమాన్యం చేస్తున్న అన్యాయాన్ని ప్రశ్నించడానికి అధికారిని కలవడానికి ప్రయత్నించిన యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మీద వేధింపులకు దిగినట్టు సమాచారం. సదరు నాయకుడు డేటా ఎంట్రీ ఆపరేటర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఆయన సెలవులో ఉన్నప్పుడు తనిఖీ పేరుతో వెళ్లిన అధికారి చేసిన హంగామా చూసి ఉద్యోగుల విస్తుపోయారు. 104 వాహనంలో కాలం చెల్లిన మందులు ఉన్నాయని డేటా ఎంట్రీ ఆపరేటర్ మీద వేటు వేయడంపై 104 ఉద్యోగుల యూనియన్ ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

భూగర్భ విద్యుత్ లైన్ల టెండర్ రద్దు చేయండి

సాక్షి, అమరావతి : రాజధాని సీఆర్‌డీఏ పరిధిలో భూగర్భ విద్యుత్ లైన్ల ఏర్పాటు టెండర్ నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైంది. అర్హత లేని కంపెనీకి టెండర్ కట్టబెట్టారని, టెండర్ నోటిఫికేషన్‌తోపాటు అందుకు అనుగుణంగా పర్చేజ్ ఆర్డర్లను రద్దు చేయాలని కోరుతూ న్యాయవాది కె.దీపక్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. ఈ వ్యాజ్యంపై బుధవారం ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ధర్మాసనం విచారణ జరిపింది. ఇరుపక్షాల వాదనలు విన్న ధర్మాసనం తీర్పును రిజర్వ్ చేస్తున్నట్లు ప్రకటించింది.

ఒబెరాయ్ హోటల్స్‌కు టీటీడీ భూమి కేటాయింపుపై పిల్ కొట్టివేత

సాక్షి, అమరావతి: తిరుమల తిరుపతి దేవస్థానాల (టీటీడీ)కు చెందిన భూమిని పర్యాటక శాఖ భూమితో మార్పిడి చేసుకుని, ఆ భూమిని ఒబెరాయ్ హోటల్స్‌కు చెందిన స్వరా హోటల్‌కు కేటాయించడాన్ని సవాలు చేస్తూ దాఖలైన వ్యాజ్యాన్ని హైకోర్టు కొట్టేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి (సీజే) జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, న్యాయమూర్తి జస్టిస్ చీమలపాటి రవి ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. అధిక విలువ కలిగిన భూమిని పర్యాటక శాఖకు ఇచ్చి, అందుకు ప్రతిగా తక్కువ విలువ కలిగిన భూమిని తీసుకునేందుకు టీటీడీ నిర్ణయించడాన్ని సవాలు చేస్తూ తిరుక్షేత్రాల రక్షణ సమితి ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలు చేసింది. పిటిషనర్ తరఫు సీనియర్ న్యాయవాది కేఎస్ మూర్తి వాదనలు వినిపిస్తూ, ఒబెరాయ్ హోటల్స్‌కు భూమిని ఇచ్చేందుకే భూ మార్పిడిని తెరపైకి తీసుకొచ్చారన్నారు. శ్రీవారి భక్తుల కోసం ఆ స్థలాన్ని ఉపయోగిస్తామని చెప్పిన టీటీడీ.. ఆ తర్వాత మాట మార్చిందన్నారు. ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపిస్తూ, మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ఆ భూమిని ఒబెరాయ్ హోటల్స్‌కు కేటాయించామన్నారు. వాదనలు విన్న ధర్మాసనం పిల్‌ను కొట్టేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

నాడు

నేడు

నాడు కళకళ..నేడు వెలవెల

రైతు సంక్షేమమే ధ్యేయంగా గత వైఎస్సార్ సీపీ హయాంలో ఆర్‌బీకే కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాల్లో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేవి. కియోస్క్ యంత్రాల ద్వారా రైతులకు కావాల్సిన సమాచారం దొరికేది. కానీ ఇదంతా గతం. చంద్రబాబు ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్‌బీకేలపై కక్ష కట్టింది. దీంతో ఆ కేంద్రాలు రైతులకు దూరమై నిరుపయోగంగా మారాయి. .

- సాక్షి, ఒంగోలు

బెదిరింపులతోనే మెడికల్ కాలేజీ టెండర్లకు బిడ్లు రాలేదు

- వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్

సాక్షి, అమరావతి : పీపీపీ పద్ధతిలో అప్పగించాలనుకున్న ప్రభుత్వ మెడికల్ కాలేజీలకు సంబంధించిన టెండర్లకు బిడ్లు రాకపోవడానికి బెదిరింపులే కారణమని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు. అమరావతిలో బీజేపీ బహిరంగ సభ వేదిక ఏర్పాట్లను ఆయన బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ విషయానికి సంబంధించి బెదిరింపులపై ఫిర్యాదు వస్తే చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. టెండర్ల గడువు పొడిగించడంపై అధికారులు మాట్లాడి నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి సమిష్టి కృషి

- సమగ్ర శిక్ష ఎస్పీడీ బి.శ్రీనివాసరావు

సాక్షి, అమరావతి: పాఠశాలల రూపురేఖలు మార్చడంలో సమిష్టి కృషితో పాటు, నాయకత్వ పాత్ర కీలకమని సమగ్ర శిక్ష స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్ బి.శ్రీనివాసరావు అన్నారు. విజయవాడలో ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రాంతీయ సమీక్షా ప్రణాళికా వర్క్‌షాప్‌నకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులతో చర్చించి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం, విద్యా ప్రమాణాల మెరుగుదలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సదస్సులో న్యూఢిల్లీకి చెందిన ఎన్‌సీఎస్ఎల్, ఎన్ఐఈపీఏ ప్రతినిధులు ప్రొఫెసర్ డాక్టర్ చారుస్మిత మాలిక్, ప్రొఫెసర్ డాక్టర్ యోగేష్ పహోరియా తదితరులు పాల్గొన్నారు.

నల్లమలలో పులి భద్రమేనా?

- అడవిలో కనిపించిన పులి పంజా ఉచ్చు
- అప్రమత్తమైన అటవీ అధికారులు

ఆత్మకూరురూరల్: నాగార్జునసాగర్ – శ్రీశైలం పెద్దపులుల అభయారణ్యం (ఎన్ఎస్‌టీఆర్)విస్తీర్ణంలో దేశంలోనే పెద్దది. రెండు తెలుగు రాష్ట్రాలలో 3,728 చ.కిమీ విస్తీర్ణంలో విస్తరించి ఉంది. ఇటీవల గుండ్ల బ్రహ్మేశ్వరం వన్యప్రాణి అభయారణ్యాన్ని కూడా ఎన్ఎస్‌టీఆర్‌లో విలీనం చేయడంతో 1,194 చ.కిమీ అదనంగా చేరింది. ఆంధ్రప్రదేశ్ ప్రాంతంలో 87 పెద్ద పులులు ఉన్నట్లు అధికారులు అంచనా వేశారు. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాలు నల్లమలలో పెద్దపులుల భద్రతపై అనుమానాలు కలిగిస్తున్నాయి. అడవిలో అక్రమార్కుల కారణంగా ఉచ్చులు పెరిగిపోతున్నాయి. మాంసాహారం కోసం పులి ఆహారమైన దుప్పులు, జింకలు, అడవి పందులను ఉచ్చులు పెట్టి చంపుతున్నారు. అప్పుడప్పుడు ఈ ఉచ్చులకు పెద్దపులులు చిక్కుకుని మరణించడం వంటి సంఘటనలు తరుచు జరుగుతున్నాయి.

నాగలూటిలో టైగర్ జా ట్రాప్ లభ్యం

ఇటీవల ఎన్ఎస్‌టీఆర్ పరిధిలోని ఆత్మకూరు అటవీ డివిజన్ లో నాగలూటి ప్రాంతంలో పెద్దపులులను బంధించేందుకు వాడే టైగర్ జా ట్రాప్ లభ్యమవడం అటు అటవీ అధికారులలోనూ, ఇటు వన్యప్రాణి ప్రేమికులలోను ఆందోళనకు కారణమైంది. ఇలాంటి ట్రాప్‌లు అంతర్జాతీయ స్మగ్లర్లు మాత్రమే వినియోగిస్తారన్న అనుమానాలున్నాయి. నల్లమలలో పులుల ప్రవర్ధనం స్మగ్లర్లను ఆకర్షించి ఉండవచ్చని పలువురు అభిప్రాయ పడుతున్నారు.

అనుమానితుల వివరాలు సేకరణ

పులులను పట్టుకునేందుకు వినియోగించే జాట్రాప్ నల్లమలలో కనిపించడంతో అప్రమత్తమైన అటవీ అధికారులు పలు చర్యలు చేపట్టారు. అందులో భాగంగా అపరిచితుల సమాచారం కోసం అటవీ సమీప పట్టణాలలోని లాడ్జీలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలకు ఆత్మకూరు పట్టణంలో ఒక లాడ్జి నుంచి మరో లాడ్జికి వారు వెళ్లేలోగా అక్కడ రిసెప్షన్‌లో ఉండాల్సిన రిజిస్టర్ మాయమైనట్లు గుర్తించారు. సీసీ కెమెరాలను పరిశీలించగా ఒక అగంతకుడు లాడ్జి రిసెప్షన్ వద్దకు వచ్చి అక్కడ అల్మారాలు వెతికి రిజిస్టర్‌ను తన చొక్కా లోపల పెట్టుకుని బయటకు వెళ్లడం కనిపించింది. అలా వెళ్లిన గుర్తు తెలియని వ్యక్తి గురించి అటవీ అధికారులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇదిలా ఉండగా ఇటీవల చిత్రమైన వేషధారణలో ఉన్న ఒక వ్యక్తి తరుచూ నంద్యాల అటవీ డివిజన్‌లో పలు చోట్ల కనిపించినట్లు అధికారులు గుర్తించారు. ఆ వ్యక్తి హిందీ మాత్రమే మాట్లాడుతూ కాస్త మతిస్థిమితం లేనట్టుగా ప్రవర్తిస్తున్నట్లు గుర్తించారు.

అనుమానంతో అతన్ని ఎంతగా ప్రశ్నించినా ఎలాంటి సమాచారం అధికారులకు వెల్లడికాలేదు. దీంతో ఎన్ఎస్‌టీ ఆర్ ఫీల్డ్ డైరెక్టర్ విజయకుమార్ అనుమానితుడి వేలి ముద్రలను నేషనల్ క్రైం రికార్డ్స్ బ్యూరోకు పంపించారు.అక్కడ నుంచి నివేదిక రావాల్సి ఉంది.

సిబ్బంది కొరత

పులి సంరక్షణకు సిబ్బంది కొరత తీవ్ర అంతరాయం కలిగిస్తోంది. పెద్దపులుల అభయారణ్యాలలో ప్రొటెక్షన్ వాచర్లపై ఆధార పడి ఉన్న సిబ్బందితోనే ఇబ్బంది పడుతూ అటవీ శాఖ పులి సంరక్షణకు పాటు పడుతోంది. కంటికి కనించని ప్రాంతాల్లో పన్నే ఉచ్చులను కనుక్కొని తొలగించడం వారికి కష్టసాధ్యమవుతోంది.

నల్లమలలో వృద్ధి చెందుతున్న పులి సంతతి



ఇటీవల లభించిన పులి ఉచ్చు

అవి బెత్లహేము పొలాలు.
చిమ్మ చీకటి రాత్రి కాపరులు గొర్రెలను కాస్తున్నారు. అడవి మృగాలు వాటికి హాని చేయకుండా కొందరు కావలిగా ఉండి, మరికొందరు నిద్రిస్తుండగా ఆకస్మికంగా పొలాలపై దేదీప్యమైన వెలుగు కనిపించి, మధురమైన గానాలు ఆకాశం నుండి వినిపించగా, గొర్రెల కాపరులు తత్తరిల్లారు. కాపరులు భయంతో ఆశ్చర్యంగా చూస్తుండగా ఒక గొప్ప శుభవార్త పరలోకము నుండి వచ్చిన దేవదూతలు సమూహముగా ఆకాశవాణి వలే వినిపింపచేశారు.
“భయపడకుడి ఇదిగో ప్రజలందరికి కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము నేను మీకు తెలియజేయుచున్నాను. దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టియున్నాడు ఈయన ప్రభువైన క్రీస్తు.” (లూకా 2:10,11) మెస్సయ్య కొరకు ఎదురుచూస్తున్న యూదులకు ఆ సమాచారము సమాధానం, సంతోషం కలిగించింది. ఇట్లు ఏసుప్రభు జన్మించిన రాత్రి దూతల శుభ సమాచారం ద్వారా క్రిస్మస్ ప్రారంభమైంది.

క్రిస్మస్ కాంతులు

కరుణగల రక్షకుడు క్రీస్తు సర్వేశ్వరుని తనయుడుగా జన్మించిన రోజు

దేవుని వాక్యం స్థితిగతులను సవాలు చేయు శక్తి గలదన్న విషయంలో ఇక్కడ రెండు విషయాలు చూస్తున్నాము. ఒకటి దేవుని వాక్యం, రెండు స్థితిగతులను సవాలు చేయగల శక్తి గలదన్న విషయం ఈ రెండు వాక్యాలుగా గమనార్హం. దేవుని వాక్యం అనేది చాలా ప్రాముఖ్యంగా శక్తిగలదన్న విషయాన్ని పరిశీలించాలి. బైబుల్ గ్రంథంలో వాక్యం రెండు రకాలు గలదిగా ఒకటి దేవుని వాక్యాన్ని చూస్తాం. వాక్యము (వర్డ్) సజనాత్మకమైన దేవుని వాక్యము, మనతో మాట్లాడే దేవుని వాక్యం (వర్డ్ దట్ స్పీక్స్), ఈ రెండు విషయాలు తెలుసుకొనేందుకు ప్రయత్నించాలి. బైబుల్ గ్రంథం పాతనిబంధన పరిశీలించినట్లయితే ఆదియందు దేవుడు భూమ్యాకాశములు సృజించబడ్డాయని స్పష్టీకరించింది. (ఆది: 1:1). ఆదికాండం ఒకటి, రెండు అధ్యాయాలలో సృష్టి ఏ విధంగా సృజించబడిందో స్పష్టీకరించబడింది. అయితే ప్రత్యేకంగా యోహాను సువార్తీకుడు స్పష్టంగా చెప్పాడు. అదేమనగా ఆదియందు వాక్యముండెనని వాక్యం దేవుని వద్ద ఉన్నదని, ఆ వాక్యం దేవుడై ఉన్నదని ఆయన ఆదియందు దేవుని వద్ద ఉన్నారని తెలియజేయబడింది. (పరి. యోహాను 1:1) ఇందులో మూడు విషయాలు గ్రహించగలిగితే యేసుక్రీస్తు ఎవరు? ఈ భూలోకంలో ఎలా జన్మించాడో అన్న విషయం తెలుసు కుంటాము. ఆ విషయం తెలుసుకున్నట్లయితే ''క్రిస్టమస్' పండుగ గూర్చి స్పష్టంగా అర్థం చేసుకోగలం.

క్రిస్టమస్ పండుగ గురించి, దైవజనుడైన ఆర్.ఆర్.కె. మూర్తి గురించి తెలియని ప్రజలుండరు. ఎందుకంటే రవి అస్తమించిన చోటను కూడా బ్రిటిష్ సామ్రాజ్యం విస్తరించబడినట్లు గతకాలంలో ఆయన చేసిన సువార్త క్రైస్తవులు వెళ్ళలేని క్రైస్తవేతరుల గృహాల్లో ఆయన ప్రసంగాలు 'విశ్వవాణి' అనే సువార్త మాధ్యమం ద్వారా (రేడియో) ప్రతి రాత్రి 7 గంటలకు ప్రసారం కాబడింది. ఆ విధంగా ప్రసారాలు ఆయన వాక్యం ద్వారా ఆంధ్ర ప్రజలు, అటు భారతదేశం అంతటా ప్రసారాలు వీక్షించారని గుర్తించబడిన దైవ సేవకుడు. అంతేకాదు సువార్తలో ''మతం వద్దు, యేసు వాక్యం ముద్దు'' అని చెప్పారు. కొందరు మారు మనస్సు కూడా పొందారన్న విషయం తెలిసినదే.

క్రిస్ అనగా క్రీస్తు, మాస్ అనగా ఆరాధన. ఆ లాగున క్రిస్మస్ అనే దైవారాధన దినోత్సవంగా జరుపుబడు పండుగే క్రిస్టమస్.

మహా దేవదూతలు సైన్యాలకు అధిపతియైన యెహోవా ''పరిశుద్ధుడు పరిశుద్ధుడు పరిశుద్ధుడు'' అని నిత్యం కొలువబడు దేవుడు అనగా 'ఎలోహీం' అనే హెబ్రూ పదం. దీనిని ఇశ్రాయేలీయులు ఉచ్చరించరు.
ఎందుకంటే అది పవిత్ర నామం. దాని అర్థం సర్వశక్తి గల దేవుడని అర్థం. ఆ పదానికి బదులు 'ఎదోనాయ్' అని సంబోధిస్తారు. అట్టి దేవుడైన సర్వేశ్వరుడి తనయుడు శరీరధారిగా జన్మించిన రోజు క్రిస్మస్.
శరీరధారిగా జన్మించాడు కాబట్టి అత్యధిక సంవత్సరాలు అనగా 969 సంవత్సరాలు జీవించిన మెతూషలా చనిపోయాడు. (ఆది: 5:27. అంతేకాదు మరణం జయించి బతుకు నరుడెవ్వరు లేరు. అందుచేత నరావతారిగా ఆయన జన్మించినందుననే మరణించాడు, నీ, నా పాపమనే దోష నిమిత్తం దోషరహితుడు చనిపోయాడు.

వాక్ అనే వాక్య రూపకమైన శబ్దం వివిధ భాషలలో అనగా హెబ్రూ భాషలో 'దాబార్' అని, గ్రీకులో 'లాగాస్' అని, ఇంగ్లీషులో 'వర్డ్' అని, సంస్కృతంలో 'వాక్' అని, తెలుగు లో వాక్యమని అంటారు. భారతీయ తత్వంలో 'ప్రణవనాదం' అంటారు. ఆ శబ్దమనే ప్రణవనాదం యేసునాథుడుగా జన్మించాడు.

ఈ రక్షకుడు జన్మించిన రోజైన క్రిస్మస్ పండుగను భక్తిశ్రద్ధలతో క్రైస్తవులు చర్చీలలో బాలయేసు భజన చేయుచు భక్తులు నూతన వస్త్రధారణతోనూ, సంగీతసునాదములతోను జరుపుకొంటారు. (మత్తయి: 1:21). సర్వేశ్వరుని తనయుడైన యేసుక్రీస్తు కృప మనందరికి తోడై యుండును గాక. ఆమెన్!

– కోట బిపిన్ చంద్రపాల్

“ఆది” అనే వాక్యం గూర్చి ఆలోచన చేస్తే “ఆది” అనగా ఆది లేని ఆది (బిగినింగ్ లెస్ బిగినింగ్)గా చూస్తాం. ఇంకా లోతుగా ఆలోచన చేస్తే త్రిత్వంలోని తండ్రి, కుమార, పరిశుద్ధాత్మ అనే త్రిత్వ దైవత్వంలోని రెండవ (కుమారుడైన) వ్యక్తే యేసు క్రీస్తుగా గమనించగలం. యెహొవా వాక్కు చేత భూమి, ఆకాశం సృజించబడ్డాయని, ఆయన (దేవుడు) వాక్కును పంపి వారిని స్వస్థపరచాడని స్పష్టీకరించబడింది. ఆయన (దేవుడు)వారు పడిన గుంటలో నుండి వారిని విడిపించాడు. (కీర్తన 33:6, 107:20) వచనాలలో చూస్తాం. ఆ వాక్యమే సర్వేశ్వరుని తనయుడైన యేసుక్రీస్తుగా నరావతారిగా శరీరధారిగా దివి నుండి భువికి దిగివచ్చి అనేకులను స్వస్థపరచాడు. పడిన గోతిలో నుండి అనగా పాపమనే దుష్కార్యాలను, ఉపమానాల ద్వారా ప్రబోధించి, తండ్రి అనుమతి ప్రకారం ఈ లోకంలో మన మధ్య నివసించిన కృపా సత్య సంపూర్ణుడైన యేసుక్రీస్తుగా జన్మించాడు. నేటికి 2025 సంవత్సరంలో ఆయన జయంతిని భారతదేశం, పాశ్చాత్య దేశాల వారు జరుపుకొనే పండుగే క్రిస్మస్.



ఏటేటా ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ జరుపుకొనుచున్నారు. పోప్ జూలియస్ వన్, క్రీస్తుశకం 353 డిసెంబర్ 25 నాడు క్రిస్మస్‌పే అధికారికంగా ప్రకటించారు. తేదీ ఏమైనా ప్రభువు జన్మ చరిత్రాత్మకం యేసును పశువుల శాలయందు తొట్టిలో మొదట ఆ రాత్రి కాపర్లు చూచి ఆయన జన్మ వార్తను మొదట మిషనరీల వలే ప్రకటించారు. దేవుడు సామాన్యులను తన పనిముట్లుగా ఎన్నుకుంటే అసమానంగా ఖ్యాతి లోనికి తెస్తారు. తదుపరి కాన్స్టంటైన్ చక్రవర్తి తల్లి హెలీన 328/30 బి.సి. యేసు జన్మస్థానాన్ని కొత్తగా నిర్మించి లాటిన్ భాషలో 'ఇచ్చట కన్య మరియ కుమారుడు పుట్టాడు,' అని వ్రాయించాడు. నేటికిని ఏసుప్రభు జన్మస్థానం బెత్లెహేములో ప్రపంచ వ్యాప్తంగా యాత్రికులు దర్శించి ధన్యలగుచున్నారు .
''ఇదిగో కన్యక గర్భవతియై కుమారుని కనును ఆయనకు ఇమ్మానుయేలు అని పేరు పెట్టుదురు. ఇమ్మానుయేలు అనగా దేవుడు మనకు తోడు అని అర్థము.'' (యెషయా 7:14) (మత్తయి 1:22) పరిశుద్ధాత్మ శక్తి వలన మరియ క్రీస్తుకు జన్మనిచ్చుటచే ఆయనకు జన్మ పాపము లేదు. ప్రభువు చెప్పినట్లు నాలో పాపమున్నదని ఎవరు స్థాపించుదురు అన్నట్లు ఆయన జన్మ, కర్మ పాపము లేని నరావతారుడు గనుక తన ప్రజలను వారి పాపముల నుండి రక్షించును అని అర్థమిచ్చు విధంగా యేసు అను పేరు పెట్టబడింది. పాప ప్రాయశ్చిత్తం చేయగలిగిన దేవుని గొర్రెపిల్ల క్రిస్మస్ నాడు జన్మించిన యేసే.
క్రిస్మస్ అనగా క్రీస్తు ఆరాధన క్రైసట్ మాస్. ప్రభువు ముప్పదిమూడున్నర సంవత్సరాల భూలోక యాత్రలో ఆయన దైవ కుమారునిగా సామర్థ్యము, సార్థక నామము యెషయా ప్రవక్త 700 సంవత్సరాలకు పూర్వమే ప్రవచించెను. ''ఏలయనగా మనకు శిశువు పుట్టెను మనకు కుమారుడు అనుగ్రహింపబడెను, ఆయన భుజము మీద రాజ్య భారం ఉండును. ఆశ్చర్యకరుడు, ఆలోచనకర్త, బలవంతుడైన దేవుడు, నిత్యుడగు తండ్రి, సమాధానకర్తయగు అధిపతి అని అతనికి పేరు పెట్టబడును.'' (యెషయా 9:6)

మానవులను మారుమనసు ద్వారా చనిపోయిన తర్వాత పరలోకానికి చేర్చుటకే భూలోకానికి యేసు క్రీస్తు క్రిస్మస్ నాడు అవతరించెను. సువార్తలలో యేసు చేసిన గొప్ప కార్యములు, సేవ ఫలితం చదివినప్పుడు ఇది ముమ్మాటికి నిజమని తెలియజేయుచున్నది.

క్రిస్మస్ లో మానవాళి ఎడల దేవుని ప్రేమ మిళితమై ఉన్నది. ''దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను కాగా తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడు నశింపక నిత్య జీవం పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. (యోహాను 3:16)

దేవుని కుమారుడు, మానవ కుమారులను దైవసుతులుగా చేయుటక జన్మించెనని పరిశుద్ధ అగస్టిన్ తెలిపెను. ప్రేమ లేనిచోట ప్రేమ విత్తటానికి, సమాధానం లేనిచోట సమాధానం ఇవ్వటానికి, దేవదూతలు వారి గాన ప్రతిగానములలో పాడారు. ''సర్వోన్నత స్థలములలో దేవునికి మహిమయు ఆయనకు ఇష్టలైన మనుషులకు భూమి మీద సమాధానమను కలుగును గాక.''(లుకా 2:14) హదయములో, కుటుంబములో, సమాజంలో, భూమిపై యుద్ధములు కలహములు లేక నెమ్మదిగా వర్ధిల్లుటయే క్రిస్మస్ యొక్క సంకల్పము.

మదర్ థెరిస్సా కు ఒక విలేకరి ప్రపంచ శాంతికి సూత్రం అడిగాడు. అప్పుడు ఆమె ఇంటికి వెళ్లి కుటుంబాన్ని ప్రేమించమని చెప్పారట. యేసు సమాధానకర్త. ఆమె ఐదు రూపాయలతో మానవసేవ ప్రారంభించింది. ప్రపంచ శాంతి బహుమతికి ఆమె యోగ్యురాలే. పాపం, శాపం సాతాను వల్ల స్వార్థం, ఒత్తిడి, ధనాశ వల్ల అసమాధానం పొంగుచున్న ఈ అల్పకాల జీవితంలో వెంట తీసుకుని వెళ్ళేది ఏమీ లేదు. మనము శూన్యమని గ్రహిస్తే శాంతికాముకులము ప్రధాతలు అవుతాము. సమాధాన కుమారుడు లేకుండా దేవుడు కుమారుడు కాడని రిచర్డ్ బ్యాక్స్టర్ అన్నారు.

క్రిస్మస్ వేళ ఎక్కడ చూసినా నక్షత్రాలు చూస్తాము. దానికి కారణము బైబిల్ లో బిలాము ప్రవక్త ప్రవచించిన ప్రకారము ''నక్షత్రం యాకోబులో ఉదయించును రాజ దండము ఇశ్రాయేలులో నుండి లేచును'' (సంఖ్య 24:17). తూర్పున ఆకాశమందు ఆనాడు వెలసిన నక్షత్రము (మత్తయి 2:2) నందు నెరవేరినది. ఆ నక్షత్రం చూచి జ్ఞానులైన రాజులు బెత్లెహేములో యేసును దర్శించి వారు బంగారము, సాంబ్రాణి, బోళమును కానుకలుగా అర్పించి, సమర్పించి హేరోదు రాజు యేసుని చంపగోరుచుండగా వారు వేరొక మార్గమున స్వదేశమునకు వెళ్లి క్రిస్మస్ చరిత్రలో నిలిచిపోయారు. బంగారం దైవత్వానికి, సాంబ్రాణి యాజకత్వమునకు, బోళము ఆయన మరణమునకు సాదశ్యంగా ఉన్నది అని గ్రహించి దూరము నుండి వచ్చిరి.

''సత్యమైనది దూరంగానూ బహులోతుగాను ఉన్నది'' (ప్రసంగి7:24) అని గ్రహించారు. విలువైనవి రక్షణ, దైవ ఆరాధన ఉచితమే గాని మానవుని ఇష్టం, కొంత ప్రయాస అవసరము అని జ్ఞానుల వృత్తాంతము నందు బైబిల్లో తెలియజేస్తుంది. లోకంలో ఉన్న పలు విధాల నక్షత్రాలు ఉన్నను తోటి వారికి పరలోకం చూపగలిగితేనే చరిత్ర, నిజ నక్షత్రాలు. ''బుద్ధిమంతులు అయితే ఆకాశమండలంలోని జ్యోతులను పోలినవారై ప్రకాశించెదరు. ఎవరు అనేకులను త్రిప్పుదురో వారు నక్షత్రము వలె నిరంతరము ప్రకాశించెదరు.''(దానియేలు 12:3). జీవించినప్పుడే కాక లోకానికి దారి చూపు ప్రకాశం కలిగియుండువారే నిజ నక్షత్రాలు. తత్కాల వుల్కల వల్ల ప్రయోజనం లేదు. ''యోహాను ప్రజ్వలించు ప్రకాశించు దీపము (యోహాను 5:13). ఒకసారి ఒక పంది ఒక ఆవు, నేను సమాజానికి సేవ చేస్తున్నామని పోటీ పడినయట. అయితే ఆవు నేను బ్రతికుండగానే పాలు ఇచ్చి లోకానికి మేలు చేస్తున్నాను, ఓ పంది నీవు చనిపోయిన తర్వాత మాత్రమే నీ యొక్క మాంసాన్ని ప్రజలకు ఇవ్వగలవు అని చెప్పిందట. నిజమే బ్రతికున్నప్పుడు చేయకుండా చనిపోయిన తర్వాత ఏదో చేస్తామనుకోవటం అది మిధ్యమాత్రమే.

క్రిస్మస్ అనగా మహా సంతోషం, మన అందరిలో మహా సంతోషం సమాదనం కలిగివుండుట. సాతాను క్రియలు విసర్జించుటవలన సమాధానకర్త ఏలును. నోవహు అనగా నెమ్మది. ఆయన కాలంలో జల ప్రళయం వచ్చినను తప్పించబడెను.

గిద్యోను బైబిల్ లో సమాధాన కర్త. క్రిస్మస్ అనగా పంచుట, ఇచ్చుట, నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించుట. క్రిస్మస్ లో, దేవాది దేవుడు మానవుడిగా తగ్గించుకున్నారు. (మత్త 11:28); (ఫిలిప్పి 2:5–8). దీనులదే పరలోకం. అందం, ఆస్తి, ఆధికారం మొదలైన అతిశయాలు అనర్థాలవుతాయి. యేసు పశువుల తొట్టిలో పరున్నను నేడు పరలోకములో తండ్రి కుడి పార్శ్వమున నుండి ఏలుచున్నాడు. క్రిస్మస్ అనగా చీకటిలో నుండి వెలుగు లోనికి వచ్చుట. కన్నులు పైకెత్తి చూచి పరలోక అశ్వర్యము పొందుట.

చైనాలో మిషనరీ గా వెళ్ళిన హడ్సన్ టైలర్ ఇలా అన్నాడు – వెయ్యి పౌండ్లు వున్న చైనాకే. వెయ్యి జీవితాలున్న ఉన్న చైనాకే సమర్పిస్తాను. ఈనాడు అభాగ్యులు, నిరాశపరులు, వ్యాధి బాధ కరువు కాటకములలో వున్న వారి స్వరం మనం వినగలిగితే మన పరిధిలో త్యాగం, ప్రేమ, చూపగలిగితే అదే నిజమైన క్రిస్మస్.
ఆ విధంగా భూమి మీద ఉన్న సమస్త ప్రజలకు ఈ సువార్త వల్ల మేలు చేయుటయే నిజ క్రిస్మస్.

అందరికీ క్రిస్మస్ శుభములు.

– తంటిపూడి ప్రభాకరరావు

యేసు అందరికీ రక్షకుడు గనుక అన్ని దేశముల వారికి, అన్ని తెగల, జాతుల, సకల మానవాళి కొరకై సిలువపై పాప ప్రాయశ్చిత్తంగా, తన నిర్దోషరక్తము చిందించుట కొరకు వచ్చుటచే, క్రిస్మస్ లో యేసును ఆరాధించుట భావ్యమే. క్రిస్మస్ లో దేవదేవుని ప్రణాళిక “ నశించిన దానిని వెదకి రక్షించుటకు మనుష్యకుమారుడు వచ్చెను. (లూకా 19:10) ఈనాడు, ఈ యుగంలో సమాజం పాపాలకు, వ్యసనాలకు బానిసలై, వ్యాధి బాధలకు లోనగుచు నశించుచున్నారు. అందుకే రక్షకుని అవసరత ఉన్నది. ఆయన పాపులను రక్షించుటకే పుట్టెను.

బిజినెస్ రీల్

అమెజాన్ ఐఎక్స్‌డీ ప్రోగ్రాంలో నిహార్ ఇన్ఫో

హైదరాబాద్: సరఫరా వ్యవస్థను పటిష్టం చేసుకునే దిశగా అమెజాన్ ఇంటర్–స్టేట్ ఎక్స్‌ప్రెస్ డెలివరీ (ఐఎక్స్‌డీ) ప్రోగ్రాంలో చేరినట్లు ఈ–కామర్స్ సంస్థ నిహార్ ఇన్ఫో గ్లోబల్ ఎండీ దివ్యేష్ నిహార్ తెలిపారు. ఐఎక్స్‌డీ నిబంధనలకు అనుగుణంగా తెలంగాణతో పాటు మహారాష్ట్ర, కర్నాటక తదితర రాష్ట్రాల్లో జీఎస్టీ రిజిస్ట్రేషన్లు పొందినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు కంపెనీ రెండు వేర్‌హౌస్‌లతో కార్యకలాపాలు సాగిస్తుండగా, ప్రోగ్రాంలో చేరడంతో సదరు రాష్ట్రాల్లోని 20కి పైగా అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ ఫుల్‌ఫిల్‌మెంట్ సెంటర్లను ఉపయోగించుకోవడానికి వీలవుతుందని పేర్కొన్నారు. సమర్థవంతంగా నిల్వలను పాటించేందుకు, వ్యయాల భారాన్ని తగ్గించుకుని దేశవ్యాప్తంగా లాజిస్టిక్స్, పంపిణీ సామర్థ్యాలను పెంచుకునేందుకు, వేగవంతంగా డెలివరీలు చేసేందుకు ఇది తోడ్పడుతుందని వివరించారు. కంపెనీ ప్రధానంగా ఎలక్ట్రానిక్స్, గృహోపకరణాలు మొదలైనవి ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లలో విక్రయిస్తోంది.

సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 115వ వ్యవస్థాపక దినోత్సవం

ముంబై: ప్రభుత్వ రంగ దిగ్గజం సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా తమ 115 వ్యవస్థాపక దినోత్సవాన్ని ముంబైలో జరుపుకొంది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక శాఖలో భాగమైన ఆర్థిక సేవల విభాగం కార్యదర్శి ఎం నాగరాజు పాల్గొన్నారు. తొలి స్వదేశీ బ్యాంక్ అయిన సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దేశ బ్యాంకింగ్ వ్యవస్థను పటిష్టం చేయడంలో, సమ్మిళిత ఆర్థిక వృద్ధి సాధనలో కీలక పాత్ర పోషిస్తోందని తెలిపారు. బ్యాంకు రుణాల్లో ఆర్ఏఎం (గ్రామీణ, వ్యవసాయ, చిన్న–మధ్య తరహా సంస్థలకు లోన్స్) వాటా 72 శాతంగా ఉండటం ఇందుకు నిదర్శనమని పేర్కొన్నారు. మరోవైపు, దేశవ్యాప్తంగా 4,556 శాఖలు, 21,492 టచ్ పాయింట్లతో విస్తృతంగా సేవలు అందిస్తున్నట్లు బ్యాంకు ఎండీ కల్యాణ్ కుమార్ తెలిపారు. వ్యాపార పరిమాణం రూ. 7,37,938 కోట్లకు చేరినట్లు వివరించారు.

కోడిగుడ్లు (హోల్‌సేల్-నెక్ / 100కు రూ.లలో)

25-12-2025

విశాఖ	675–00
చిత్తూరు	688–00
ఈస్ట్, వెస్ట్ గోదావరి	675–00
విజయవాడ	700–00
రిటైల్ ధర (డజను)	96.00
హైదరాబాద్	650–00
వరంగల్	652–00
రిటైల్ ధర	7.10

నిఫ్టీ 50

టాప్ 5 గెయినర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
TRENT	4,284.00	2.26
SHRIRAMFIN	974	1.69
APOLLOHOSP	7,177.00	1.46
BAJAJ-AUTO	9,174.00	0.82
ULTRACEMCO	11,770.00	0.79

నిఫ్టీ 50

టాప్ 5 లూజర్స్ (రూపాయల్లో)

Symbol	LTP	(%)Change
INDIGO	5,077.00	-1.55
ADANIENT	2,218.00	-1.37
DRREDDY	1,267.10	-1.28
WIPRO	268.14	-1.2
TMPV	359.25	-1.1

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్ఈ	8,328
ఎన్ఎస్ఈ	86,241
ఎన్ఎస్ఈ(డెరివేటివ్స్)	3,17,791
ఎఫ్ఐఐ	- 1,721
డీఐఐ	+ 2,381

ముడిచమురు... (బ్యారెల్)

నైమెక్స్ లైట్ స్వీట్	58.36 (రాత్రి 11.30కు)	$ 58.38 (క్రితం ముగింపు)
బ్రెంట్	62.23 (రాత్రి 11.30కు)	$ 62.38 (క్రితం ముగింపు)

లిస్టింగ్‌పై 3 కంపెనీల కన్ను

- సెబీ నుంచి తాజాగా గ్రీన్‌సిగ్నల్
- జాబితాలో ఈఎస్‌డీఎస్ సాఫ్ట్‌వేర్
- ధారివాల్ బిల్డ్‌టెక్, బీఎల్ఎస్ పాలి

ఓవైపు సెకండరీ మార్కెట్లు శాంట క్లాజ్ ర్యాలీలోనూ ఆటుపోట్లను చవిచూస్తుంటే మరోవైపు ఈ కేలండర్ ఏడాది(2025) అధిక ఇష్యూలు, అత్యధిక నిధుల సమీకరణతో ప్రైమరీ మార్కెట్లు సరికొత్త రికార్డుకు తెరతీశాయి. ఈ బాటలో ప్రైమరీ మార్కెట్లు ఏడాది చివరిలోనూ సందడి చేస్తున్నాయి. తాజాగా 3 కంపెనీల ప్రాస్పెక్టస్‌లకు క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ తాజాగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. వివరాలు చూద్దాం..

న్యూఢిల్లీ: గత వారం ఐపీవోకు వచ్చిన కేఎస్‌హెచ్ ఇంటర్నేషనల్ తాజాగా లిస్ట్‌కాగా.. ఈ వారం గుజరాత్ కిడ్నీ అండ్ సూపర్ స్పెషాలిటీసహా.. 4 ఎస్ఎంఈ పబ్లిక్ ఇష్యూలు ప్రారంభమయ్యాయి. ఈ బాటలో మరిన్ని కంపెనీలు ప్రైమరీ మార్కెట్లలో సందడి చేయనున్నాయి. ఇందుకు సెబీ తాజాగా గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఈ జాబితాలో ధారివాల్ బిల్డ్‌టెక్, ఈఎస్‌డీఎస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్స్, బీఎల్ఎస్ పాలిమర్స్ చేరాయి. ఈ మూడు కంపెనీలు లిస్టింగ్‌కు అనుమతించమంటూ సెబీకి ఈ ఏడాది ఏప్రిల్–సెప్టెంబర్ మధ్య ప్రాస్పెక్టస్‌లు దాఖలు చేశాయి. వీటి ప్రకారం ఈ సంస్థలన్నీ ఐపీవో ద్వారా కొత్తగా ఈక్విటీ జారీతో నిధుల సమీకరణను చేపట్టనున్నాయి. ఐపీవో తదుపరి బీఎస్ఈ, ఎన్ఎస్ఈలలో లిస్ట్‌కానున్నాయి.

కన్‌స్ట్రక్షన్ కంపెనీ

పబ్లిక్ ఇష్యూలో భాగంగా కన్‌స్ట్రక్షన్ కంపెనీ ధారివాల్ బిల్డ్‌టెక్ రూ. 950 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటిలో రూ. 300 కోట్లు రుణ చెల్లింపులకు వినియోగించనుంది. మరో రూ. 203 కోట్లు నిర్మాణ రంగ పరికరాల కొనుగోలుకి, రూ. 174 కోట్లు ముందస్తు రుణ చెల్లింపులకు వెచ్చించనుంది. మిగిలిన నిధులు సాధారణ కార్పొరేట్ అవసరాలకు కేటాయించనుంది. జాతీయ, రాష్ట్ర రహదారులు, పీఎంజీఎస్‌వై రోడ్లు, బ్రిడ్జిలు, రైల్వే ఓవర్‌బ్రిడ్జిలు, సొరంగ మార్గాలు నిర్మించే కంపెనీ రైల్వే, నీటిపారుదల, గ్రామీణ మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను చేపడుతోంది.

క్లౌడ్ ఇన్‌ఫ్రా సేవలు

క్లౌడ్, మేనేజ్‌డ్ సర్వీసుల సంస్థ ఈఎస్‌డీఎస్ సాఫ్ట్‌వేర్ సొల్యూషన్ ఐపీవోలో భాగంగా రూ. 600 కోట్ల విలువైన ఈక్విటీని తాజాగా జారీ చేయనుంది. వీటిలో రూ. 481 కోట్లు క్లౌడ్ కంప్యూటింగ్ ఎక్విప్‌మెంట్ కొనుగోలుతోపాటు డేటా సెంటర్ల మౌలిక సదుపాయాల ఏర్పాటుకు వెచ్చించనుంది. మిగిలిన నిధులు సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనుంది. కంపెనీ ప్రధానంగా ఐఏఏఎస్, ఎస్ఏఏఎస్ ఆధారిత క్లౌడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, డేటా సర్వీసులు, సాఫ్ట్‌వేర్ సొల్యూషన్లు అందిస్తోంది.

కస్టమ్ పాలిమర్ కాంపౌండ్స్

అవసరాలకుతగిన(కస్టమ్) పాలిమర్ కాంపౌండ్స్ రూపొందించే బీఎల్ఎస్ పాలిమర్స్ పబ్లిక్ ఇష్యూలో భాగంగా 1.7 కోట్ల ఈక్విటీ షేర్లను తాజాగా జారీ చేయనుంది. తద్వారా సమీకరించిన నిధుల్లో రూ. 70 కోట్లు కొన్ని ప్రొడక్టుల తయారీ సౌకర్యాల విస్తరణకు, రూ. 75 కోట్లు వర్కింగ్ క్యాపిటల్ అవసరాలకు వెచ్చించనుంది. మిగిలిన నిధులను సాధారణ కార్పొరేట్ అవసరాలకు కేటాయించనుంది. కంపెనీ టెలికం, విద్యుత్, రైల్వే, చమురు–గ్యాస్ తదితర రంగాలకు కస్టమ్ పాలిమర్ కాంపౌండ్స్ అందిస్తోంది.

సెబీకి టన్వో ఇంజినీరింగ్ ప్రాస్పెక్టస్ దాఖలు

గ్లోబల్ డిఫెన్స్ ఎలక్ట్రానిక్స్ పరికరాల తయారీ ప్రధాన కంపెనీ(ఓఈఎం) టన్వో ఇంజినీరింగ్ పబ్లిక్ ఇష్యూ బాట పట్టింది. ఇందుకు అనుమతించమంటూ క్యాపిటల్ మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా ప్రాస్పెక్టస్ దాఖలు చేసింది. ఐపీవోలో భాగంగా 1,80,85,246 ఈక్విటీ షేర్లను కంపెనీ ప్రమోటర్లు, ప్రస్తుత ఇన్వెస్టర్లు విక్రయానికి ఉంచనున్నారు. అయితే కొత్తగా ఈక్విటీ జారీ చేయబోదు. 2003లో ఏర్పాటైన కంపెనీ తొలిదశలో యూఎస్ రక్షణ శాఖ, సర్నాఫ్ కార్పొరేషన్‌తో కలసి పనిచేసింది. ఆపై 2012లో ప్రస్తుత ప్రమోటర్ల ఆధ్వర్యంలో రక్షణ రంగ పరికరాల తయారీపై దృష్టి పెట్టింది. కంపెనీ ప్రధానంగా సెన్సింగ్, ప్రాసెసింగ్, కమ్యూనికేషన్, గైడెన్స్ సిస్టమ్స్‌ను రూపొందిస్తోంది. విజిబుల్, ఇన్‌ఫ్రారెడ్, మల్టీసెన్సార్ ఇమేజింగ్ టెక్నాలజీలతోకూడిన టాక్టికల్, ప్లాట్‌ఫామ్ సిస్టమ్స్ తయారు చేస్తోంది. ప్రపంచస్థాయిలో రక్షణ రంగ దళాలకు ప్రొడక్టులను సరఫరా చేస్తోంది. 2025 సెప్టెంబర్30కల్లా దాదాపు రూ. 267 కోట్ల విలువైన ఆర్డర్‌బుక్‌ను కలిగి ఉంది. గత రెండు నెలల్లోనూ రూ. 72 కోట్ల విలువైన ఆర్డర్లను పొందింది.

వృద్ధికి మద్దతుగా 2026-27 బడ్జెట్

- దేశీ డిమాండ్ పెంచే చర్యలు
- ఈవై ఎకానమీ వాచ్ నివేదిక

న్యూఢిల్లీ: దేశీయంగా బలంగా ఉన్న డిమాండ్‌కు ప్రేరణనివ్వడం ద్వారా వచ్చే బడ్జెట్ (2026–27) వృద్ధికి మద్దతుగా నిలుస్తుందని ఈవై ఎకానమీ వాచ్ తన అంచనా వ్యక్తం చేసింది. వృద్ధికి అనుకూలమైన ఆర్‌బీఐ ద్రవ్య పరపతి విధానాన్ని సానుకూలంగా పేర్కొంది. ఆదాయపన్ను మినహాయింపులు, జీఎస్టీ సంస్కరణలతో కొంత ఆదాయం కోల్పోవాల్సి వస్తున్నప్పటికీ.. పన్నేతర ఆదాయం కింద బడ్జెట్‌లో పేర్కొనని అదనపు ఆదాయం, బడ్జెట్‌లో ప్రకటించిన కొన్ని రకాల వ్యయాలను తగ్గించుకోవడం ద్వారా ప్రభుత్వం నిర్దేశించుకున్న ద్రవ్య లోటు, మూలధన వ్యయాల లక్ష్యాలను చేరుకోవచ్చని అంచనా వేసింది. ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు ఇటీవలే పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ సుంకం, జాతీయ భద్రతా, ప్రజారోగ్యం సెస్సులను ప్రస్తావించింది. పొగాకు ఉత్పత్తులపై ఎక్సైజ్ డ్యూటీ, పాన్ మసాలాపై సెస్సును అమలు చేసే రెండు చట్టాలకు పార్లమెంట్ ఇటీవలే ఆమోదించడం తెలిసిందే. ''ఇక ముందూ భారత్ వృద్ధికి మద్దతుగా దేశీ డిమాండ్‌పైనే ఆధారపడడం కొనసాగొచ్చు. దీనికితోడు ఆర్‌బీఐ వృద్ధి ఆధారిత విధానంతో 2026–27 బడ్జెట్ వృద్ధికి మద్దతుగా ఉంటుందని అంచనా వేయొచ్చు''అని ఈవై ఇండియా ముఖ్య విధాన సలహాదారు డీకే శ్రీవాస్తవ తెలిపారు. అంతర్జాతీయంగా నెలకొన్న పరిస్థితులతో వాస్తవ జీడీపీ వృద్ధికి ఎగుమతుల రూపంలో సమకూరేది ప్రతికూలంగా ఉండొచ్చని ఈవై ఎకానమీ వాచ్ పేర్కొంది. రెండో త్రైమాసికం జీడీపీ వృద్ధి (సెప్టెంబర్ క్వార్టర్)లో ఎగుమతుల వాటా మైనస్ 2.1 శాతంగా ఉన్నట్టు గుర్తు చేసింది. జూన్ త్రైమాసికంలో ఇది మైనస్ 1.4 శాతంగా ఉందని, అక్క డి నుంచి పెరిగినట్టు తెలిపింది. వాణిజ్య అనిశ్చితులు సమసిపోయే వరకు ఇదే పరిస్థితి కొనసాగొచ్చని అంచనా వేసింది. భారత్ మధ్య కాలానికి 6.5% వృద్ధిని కొనసాగించొచ్చని శ్రీవాస్తవ అభిప్రాయపడ్డారు.

ఆల్మటీలో ఆర్ సీ ప్లాస్టో డీలర్ల సమావేశం

హైదరాబాద్: వాటర్ ట్యాంకుల తయారీ సంస్థ ఆర్ సీ ప్లాస్టో ట్యాంక్స్ అండ్ పైప్స్ ... కజకిస్థాన్‌లోని ఆల్మటీలో డీలర్ల సమావేశాన్ని ఘనంగా నిర్వహించింది. దేశవ్యాప్తంగా 94 మంది డీలర్లు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ఉత్తమ ప్రతిభ ప్రదర్శించిన డీలర్లను సత్కరించి, ప్రోత్సహించడం, వ్యాపార లక్ష్యాల సాధనలో వారికి నూతన దృక్పథాల పట్ల అవగాహన కల్పించడం ఈ సమావేశ ప్రధాన ఉద్దేశమని కంపెనీ వివరించింది. ఈ సందర్భంగా సంస్థ డైరెక్టర్లు నీలేష్ అగర్వాల్, విశాల్ అగర్వాల్, స్పర్ష్ అగర్వాల్‌లు కంపెనీ రాబోయే ప్రణాళికలు, నూతన ఆవిష్కరణలు, భవిష్యత్ వ్యూహాలపై డీలర్లకు వివరించారు. ఇలాంటి ప్రోత్సాహక, భాగస్వామ్య కార్యక్రమాలను భవిష్యత్తులోనూ కొనసాగిస్తామని వారు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సెలబ్రిటీ మోటివేషనల్ స్పీకర్ అష్నీర్ గ్రోవర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయన తన అనుభవాలు, ఆలోచనలను పంచుకుంటూ, లక్ష్య సాధనకు ప్రేరణనిచ్చారు. డీలర్లలో కొత్త ఉత్సాహం, ఆత్మవిశ్వాసాన్ని నింపిన ఆయన ప్రసంగం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

దేశంలో అతిపెద్ద సోప్ బ్రాండ్‌గా సంతూర్

ఏడాదిలో రూ.2,850 కోట్ల విలువైన అమ్మకాలు

బెంగళూరు: విప్రో కన్జూమర్ కేర్ అండ్ లైటింగ్ సంస్థకు చెందిన 'సంతూర్' సబ్బు దేశంలోనే అతిపెద్ద సోప్ బ్రాండ్‌గా అవతరించింది. గడిచిన ఏడాది కాలంలో రూ.2,850 కోట్ల విలువైన సంతూర్ సోప్‌ల అమ్మకాలు జరిగినట్లు ఇన్వాయిస్డ్ సేల్స్ (ఇండాస్) డేటా వెల్లడించింది. ప్రతి భారతీయ మహిళకు ''యవ్వనమైన, కాంతివంతమైన చర్మం''అనే ట్యాగ్‌లైన్‌తో సంతూర్ గుర్తింపు పొందింది. తర్వాత 'సంతూర్ మామ్' ప్రచారంతో కస్టమర్లను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా కంపెనీ సీఈఓ వినీత్ అగర్వాల్ మాట్లాడుతూ... ''కస్టమర్ల అవసరాలపై లోతైన అవగాహన, వ్యూహాలను కఠిన క్రమశిక్షణతో అమలు చేయడం, దీర్ఘకాలంలో స్థిరమైన విలువను సృష్టిస్తుందనే నమ్మకం, ఆకర్షణీయమైన ప్రకటనలు విజయానికి కారణమయ్యాయి. 1986లో కేవలం రూ.60 కోట్ల ఆదాయంతో ప్రారంభమైన సంతూర్, వ్యూహాత్మక విస్తరణతో 2018లో రూ.2,000 కోట్ల మైలురాయిని దాటింది. ప్రస్తుతం రూ.2,850 కోట్ల ఆదాయంతో లైఫ్‌బాయ్‌ను అధిగమించి దేశంలోనే నంబర్ వన్ సబ్బు బ్రాండ్‌గా నిలిచింది'' అని అన్నారు.

మూడేళ్లలో రూ. 1,600 కోట్ల ఆదాయం

సుప్రియా లైఫ్‌సైన్స్ లక్ష్యం

న్యూఢిల్లీ: వచ్చే మూడేళ్లలో రూ. 1,600 కోట్ల ఆదాయాన్ని లక్ష్యం నిర్దేశించుకున్నట్లు సుప్రియా లైఫ్ సైన్స్ ఎండీ సలోనీ వాఘ్ తెలిపారు. 2024–25లో ఆదాయం రూ. 706 కోట్లుగా ఉండగా, ఈసారి 20 శాతం వృద్ధి అంచనా వేస్తున్నట్లు చెప్పారు. లోటి ఎంఐడీసీ, అంబర్‌నాథ్ ప్లాంట్ల విస్తరణ కూడా పూర్తయితే, 2026 జనవరి–ఫిబ్రవరి నుంచి ఆదాయం పెరుగుతుందని పేర్కొన్నారు. పాతాళగంగ ప్లాంటు మూడేళ్లలో అందుబాటులోకి రాగలదన్నారు. కొత్త ఉత్పత్తుల రాకతోపాటు ప్రస్తుతమున్న ప్రొడక్టుల మార్కెట్ విస్తరించడం ఇందుకు దోహదపడగలదని వాఘ్ చెప్పారు. ఏటా 3–4 కొత్త ఉత్పత్తులను ప్రవేశపెట్టనున్నట్లు వివరించారు. అంబర్‌నాథ్, పాతాళగంగా ప్రాజెక్టులపై దశలవారీగా సుమారు రూ. 510 కోట్లు ఇన్వెస్ట్ చేస్తున్నట్లు తెలిపారు. తమ అమ్మకాల్లో 84 శాతం వాటా అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ఉంటోందని తెలిపారు. ఇందులో 40 శాతం వాటా యూరప్‌ది కాగా లాటిన్ అమెరికాది 22 శాతం ఉందని వివరించారు. సంక్లిష్టమైన ఏపీఐలపై (యాక్టివ్ ఫార్మా ఇంగ్రీడియెంట్స్) ప్రధానంగా దృష్టి పెడుతున్నట్లు చెప్పారు.

పన్ను చెల్లింపుదారులను పెంచుకోవాలి

- తద్వారా మరింత ఆదాయానికి మార్గం
- ఇందుకు టెక్నాలజీని వినియోగించుకోవాలి
- ప్రైవేటు పెట్టుబడులను ప్రోత్సహించాలి
- బడ్జెట్‌పై థింక్ చేంజ్ ఫోరమ్ సూచనలు

న్యూఢిల్లీ: వృద్ధిని మరింత వేగవంతం చేయడానికి, ఉపాధి అవకాశాల కల్పనకు ప్రత్యక్ష పన్ను చెల్లింపుదారులను మరింత విస్తృతం చేసుకోవడంతోపాటు.. ప్రైవేట్ రంగ పెట్టుబడులను ప్రోత్సహించడంపై 2026–27 బడ్జెట్‌లో దృష్టి సారించాలని 'థింక్ చేంజ్ ఫోరమ్' (టీసీఎఫ్) సూచించింది. పన్నులను సులభతరం చేయడం వల్ల ఆదాయాన్ని పెంచుకోవచ్చని ఇటీవలి జీఎస్టీ 2.0 సంస్కరణలు నిరూపించినట్టు పేర్కొంది. పన్ను వసూళ్లను పెంచుకునేందుకు అధిక పన్ను రేట్లు ఉండాలన్న దీర్ఘకాలిక నమ్మకాన్ని ఇది సవాలు చేసినట్టు తెలిపింది. జీఎస్టీ సంస్కరణల సూత్రాలను ప్రత్యక్ష పన్నులకూ విస్తరించాలని సూచించింది. విధానపరమైన స్పష్టత, నిబంధనల అమలు ఆధారిత వృద్ధి ఉండాలని పేర్కొంది. పరిహార సెస్సు ముగిసిన తర్వాత ఎంఆర్‌పీ ఆధారిత పన్నుల వ్యవస్థను నిలిపివేయాలని సూచించింది. ఉత్పాదకతను పెంచే పెట్టుబడులకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని, చట్టవిరుద్ధ/దొంగ రవాణాతో కూడిన సమాంతర ఆర్థిక వ్యవస్థకు వ్యతిరేకంగా చర్యలు తీసుకోవాలని కోరింది.

పన్నుల నిష్పత్తిని పెంచుకోవాలి..

జీడీపీలో పన్నుల నిష్పత్తిని పెంచుకునేందుకు పన్ను చెల్లింపుదారులను విస్తృతం చేసుకోవడంపై తక్షణం దృష్టి సారించాలని థింక్ చేంజ్ ఫోరమ్ నివేదిక ప్రధానంగా సూచించింది. 140 కోట్ల జనాభాలో పన్ను చెల్లింపుదారులు కేవలం 2.5–3 కోట్లుగానే ఉన్న విషయాన్ని ప్రస్తావించింది. రేట్లను పెంచడం కాకుండా టెక్నాలజీ సాయంతో పన్ను చెల్లింపుదారులను విస్తృతం చేసుకోవాలని కోరింది. ఇందుకు గాను జీఎస్టీ, ఆదాయపన్ను, అధిక వినియోగ డేటాను అనుసంధానించాలని సూచించింది. గత దశాబ్ద కాలంలో కార్పొరేట్ లాభదాయకత పెరిగినప్పటికీ.. జీడీపీలో పెట్టుబడుల నిష్పత్తి 2011 నాటి గరిష్ట స్థాయికి దిగువనే ఉన్నట్టు తెలిపింది. కంపెనీల లాభాలు ఉత్పాదకతను పెంచే సామర్థ్య విస్తరణకు కాకుండా, ఆర్థిక సాధనాల్లోకి వెళుతున్నట్టు పేర్కొంది. కనుక పన్ను ప్రోత్సాహకాలతోపాటు, పరిశోధన, అభివృద్ధి (ఆర్‌అండ్‌డీ), ఉపాధి కల్పనను ప్రోత్సహించే చర్యలు చేపట్టాలని కోరింది.



భాగ్యనగరంలో ఇళ్ల అమ్మకాలు డీలా..!

- డిసెంబర్ త్రైమాసికంలో 19% తక్కువ
- దేశవ్యాప్తంగా ప్రముఖ నగరాల్లో ఇదే పరిస్థితి
- డేటా అనలైటిక్స్ సంస్థ ప్రాప్ ఈక్విటీ వెల్లడి

న్యూఢిల్లీ: హైదరాబాద్ సహా దేశవ్యాప్తంగా టాప్–9 నగరాల్లో ఇళ్ల అమ్మకాలు ప్రస్తుత త్రైమాసికంలో (అక్టోబర్–డిసెంబర్) 98,019 యూనిట్లకు పరిమితం అవుతాయని రియల్ ఎస్టేట్ డేటా అనలైటిక్స్ సంస్థ ప్రాప్ ఈక్విటీ అంచనా వేసింది. 2024 చివరి త్రైమాసికంలో విక్రయాలు 1,16,137 యూనిట్లతో పోల్చితే 16 శాతం తక్కువ అని తెలిపింది. 2021 జూలై–సెప్టెంబర్ త్రైమాసికం తర్వాత ఇంత తక్కువ విక్రయాలు మళ్లీ ఇదేనని పేర్కొంది. ఇప్పటి వరకు ఉన్న విక్రయ గణాంకాల ఆధారంగా డిసెంబర్ త్రైమాసికంపై తన అంచనాలతో ఒక నివేదికను విడుదల చేసింది. నవీ ముంబై, ఢిల్లీ–ఎన్‌సీఆర్ మినహా మిగిలిన ఏడు నగరాల్లో అమ్మకాలు తగ్గినట్టు తెలిపింది. ఆయా నగరాల్లోని ప్రధాన నివాస ప్రాంతాలకు సంబంధించిన డేటా ఆధారంగా ప్రాప్ ఈక్విటీ ఈ అంచనాలు రూపొందించింది. ''సంప్రదాయంగా అక్టోబర్–డిసెంబర్‌లో అమ్మకాలు బలంగా ఉంటుంటాయి. పండుగల సీజన్‌లో కొత్త ప్రాజెక్టుల ప్రారంభాలు కనిపిస్తుంటాయి. ఇటీవలి అమ్మకాల క్షీణత అన్నది మార్కెట్లో ప్రీమియమైజేషన్‌ను సూచిస్తోంది. దీంతో అమ్మకాలు తగ్గినప్పటికీ విలువలో వృద్ధి కనిపిస్తోంది'' అని ప్రాప్ ఈక్విటీ వ్యవస్థాపకుడు, సీఈవో సమీర్ జసూజ తెలిపారు.

నగరాల వారీ అంచనాలు..

- హైదరాబాద్‌లో ఇళ్ల అమ్మకాలు డిసెంబర్ త్రైమాసికంలో క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చి చూస్తే 19 శాతం తగ్గి 11,323 యూనిట్లుగా ఉండొచ్చు.
- చెన్నైలోనూ 3 శాతం తక్కువగా 4,542 యూనిట్లకు విక్రయాలు పరిమితం కావొచ్చు.
- బెంగళూరులో అమ్మకాలు 15,603 యూనిట్లుగా ఉంటాయి. క్రితం ఏడాది ఇదే కాలంతో పోల్చితే ఒక శాతం తక్కువ.
- కోల్‌కతాలో 11 శాతం తక్కువగా 3,995 యూనిట్లుగా ఉంటాయి.
- పుణెలో అమ్మకాలు ఏకంగా 31 శాతం తగ్గి 15,788 యూనిట్లకు పరిమితం అవుతాయి.
- థానేలో అమ్మకాలు 26 శాతం తగ్గి 16,987 యూనిట్లుగా ఉంటాయి.
- ముంబై మార్కెట్లోనూ 25 శాతం తక్కువగా 9,135 యూనిట్లకు విక్రయాలు పరిమితం అవుతాయి.
- నవీ ముంబైలో మాత్రం 13 శాతం అధికంగా 8,434 యూనిట్లు అమ్ముడుపోవచ్చు.
- ఢిల్లీ ఎన్‌సీఆర్ మార్కెట్లోనూ అమ్మకాలు 4 శాతం వృద్ధితో 12,212 యూనిట్లుగా ఉంటాయి.
- ఇక ఈ నగరాల్లో కొత్త ఇళ్ల యూనిట్ల సరఫరా సైతం 10 శాతం తగ్గి 88,427 యూనిట్లుగా ఉంటాయన్నది ప్రాప్ ఈక్విటీ అంచనా.

శామ్‌సొనైట్ ఉత్పత్తి మూడు రెట్లు పెంపు

- రూ. 250 కోట్ల పెట్టుబడి
- విస్తరణ కోసం కొత్త లొకేషన్ పరిశీలన

న్యూఢిల్లీ: అమెరికా లగేజీ తయారీ దిగ్గజం శామ్‌సొనైట్ భారత్‌లో తమ తయారీ సామర్థ్యాలను మూడింతలు పెంచుకుంది. ఇందుకోసం రూ. 250 కోట్లు ఇన్వెస్ట్ చేసింది. దీనితో ఉత్పత్తి సామర్థ్యం నెలకు 7 లక్షల యూనిట్లకు పెరిగినట్లు కంపెనీ ఇండియా సీఈవో జై కృష్ణన్ తెలిపారు. కోవిడ్ తర్వాత రెండు దశల్లో నాసిక్ ప్లాంటు విస్తరణను పూర్తి చేసినట్లు ఆయన చెప్పారు. ఇప్పుడిది ఉత్పత్తి పరిమాణంపరంగా హంగరీ, బెల్జియంలలోని గ్లోబల్ తయారీ హబ్‌లను కూడా మించిందని వివరించారు. ఇప్పటికే నాసిక్ ప్లాంటును పూర్తిగా వినియోగించుకుంటున్న నేపథ్యంలో తదుపరి దశ విస్తరణలో భాగంగా మరో కొత్త లొకేషన్ కోసం అన్వేషిస్తున్నామని, ఇది 12–18 నెలల వ్యవధిలో ఖరారు కావొచ్చని కృష్ణన్ చెప్పారు. దేశవ్యాప్తంగా 600 స్టోర్స్ ఉండగా, చిన్న పట్టణాలపై కూడా దృష్టి పెడుతూ వచ్చే కొన్నేళ్లలో వీటి సంఖ్యను 1,000కి పెంచుకోనున్నట్లు తెలిపారు.

పర్యటనలు పెరుగుతాయనే ఉద్దేశంతో కోవిడ్ పూర్వం 2019లో విస్తరణ చేపట్టగా, కోవిడ్ రాకతో వ్యాపారాలన్నీ నిల్చిపోయాయని ఆయన తెలిపారు. కానీ తాము విస్తరణ ప్రణాళికలను యథాప్రకారం అమలు చేయడం వల్ల, పరిస్థితి మారినప్పుడు సత్వరం అవకాశాలను అందిపుచ్చుకోవడానికి వీలయిందని చెప్పారు. నాసిక్ ప్లాంటు నుంచి యూరప్, మధ్యప్రాచ్యం, లాటిన్ అమెరికాకి కూడా ఎగుమతి చేస్తున్నట్లు వివరించారు. ప్రస్తుతం శామ్‌సొనైట్‌కి అమెరికా మార్కెట్ అగ్రస్థానంలో ఉండగా, చైనా, భారత్ వరుసగా రెండు, మూడో స్థానాల్లో ఉన్నాయి. కంపెనీ భారత్‌లో శామ్‌సొనైట్, అమెరికన్ టూరిస్టర్, కెమిలియెంట్ పేర్లతో మూడు బ్రాండ్స్ కింద లగేజీ సొల్యూషన్స్‌ని అందిస్తోంది. వీఐపీ, అరిస్ట్రోకాట్, సఫారీలాంటి బ్రాండ్స్‌తో పోటీపడుతోంది. 2024 క్యాలెండర్ సంవత్సరంలో భారత్‌లో అమ్మకాలు 18 శాతం క్షీణించి 210 మిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి.

'ఖేల్‌రత్న'కు హార్దిక్ సింగ్

- 'అర్జున అవార్డు' రేసులో 24 మంది
- తొలిసారి యోగా క్రీడాకారిణికి చోటు
- కేంద్ర ప్రభుత్వం ఆమోదించాక అధికారికంగా ప్రకటన

న్యూఢిల్లీ: భారత హాకీ జట్టు వైస్ కెప్టెన్ హార్దిక్ సింగ్ దేశ అత్యున్నత క్రీడా పురస్కారం 'ధ్యాన్‌చంద్ ఖేల్‌రత్న' అందుకోనున్నాడు. ఈ అవార్డుల ఎంపిక కమిటీ 'ఖేల్‌రత్న' కోసం ఒక్క హార్దిక్ పేరునే సిఫారసు చేసింది. 27 ఏళ్ల మిడ్‌ఫీల్డర్ హార్దిక్ వరుసగా రెండు ఒలింపిక్స్ (టోక్యో, పారిస్)లలో కాంస్యం గెలిచిన భారత జట్టులో సభ్యుడు. ఇటీవల ఆసియా కప్ గెలుచుకున్న టీమ్‌లో కూడా అతను ఉన్నాడు. ఒలింపిక్ పతక విజేత గగన్ నారంగ్, మాజీ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి అపర్ణ పొపట్, మాజీ హాకీ ప్లేయర్ ఎంఎం సోమయ అవార్డు ఎంపిక కమిటీలో ఉన్నారు. ఈ కమిటీ 24 మంది పేర్లను 'అర్జున అవార్డు' కోసం కూడా సిఫారసు చేసింది. సాధారణంగా కమిటీ సిఫారసు చేసిన పేర్లకే కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేయడం ఆనవాయితీ. కాబట్టి ఈ జాబితాకే అవార్డులు దక్కడం లాంఛనమే. గత ఏడాది చెస్ ప్రపంచ చాంపియన్ దొమ్మరాజు గుకేశ్, హాకీ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ సింగ్, పారా అథ్లెట్ ప్రవీణ్ కుమార్, షూటర్ మను భాకర్‌లకు 'ఖేల్‌రత్న' అందించారు.

క్రికెటర్లకు చోటు లేదు...

మహిళల చెస్ వరల్డ్ కప్ గెలుచుకున్న తొలి భారత మహిళగా గుర్తింపు తెచ్చుకున్న దివ్య దేశ్‌ముఖ్ పేరు 'అర్జున' జాబితాలో చోటు చేసుకుంది. తొలిసారి అర్జున కోసం యోగాసన అథ్లెట్ పేరును సిఫారసు చేయడం విశేషం. ఐదేళ్ల క్రితమే యోగాను కూడా భారత ప్రభుత్వం ఒక క్రీడగా గుర్తించింది. ఇందులో జాతీయ, ఆసియా చాంపియన్‌గా నిలిచిన ఆర్తి పాల్‌ను 'అర్జున' కోసం కమిటీ సిఫారసు చేసింది. ఆసియా క్రీడల్లో రజతం గెలుచుకున్న అథ్లెట్ తేజస్విన్ శంకర్, మహిళల బ్యాడ్మింటన్ డబుల్స్‌లో రాణిస్తున్న కేరళ ప్లేయర్ ట్రెసా జాలీలను కూడా ఎంపిక చేశారు. తాజా ప్రతిపాదనల్లో ఒక్క క్రికెటర్ పేరు కూడా లేకపోవడం విశేషం. 2023లో షమీ తర్వాత మరో క్రికెటర్‌కు అర్జున దక్కలేదు.

ఆర్తి

దివ్య దేశ్‌ముఖ్

'అర్జున'కు సిఫార్సు పొందిన ఆటగాళ్ల (24 మంది) జాబితా:
తేజస్విన్ శంకర్, ప్రియాంక, మొహమ్మద్ అఫ్సల్ (అథ్లెటిక్స్), దివ్య దేశ్‌ముఖ్, విదిత్ గుజరాతి (చెస్), నరేందర్ (బాక్సింగ్), ప్రణతి నాయక్ (జిమ్నాస్టిక్స్), రాజ్‌కుమార్ పాల్, లాల్‌రెమ్‌సియామి (హాకీ), సుర్జీత్, పూజ (కబడ్డీ), నిర్మలా భాటీ (ఖోఖో), పద్మనాభ్ సింగ్ (పోలో), అరవింద్ సింగ్ (రోయింగ్), అఖిల్ షెరాన్, మేహులి ఘోష్ (షూటింగ్), సుతీర్థ ముఖర్జీ (టేబుల్ టెన్నిస్), సోనమ్ మలిక్ (రెజ్లింగ్), ఆర్తి (యోగ), గాయత్రి, ట్రెసా జాలీ (బ్యాడ్మింటన్), ధనుశ్ శ్రీకాంత్ (డెఫ్ షూటింగ్), రుద్రాంశ్ ఖండేల్‌వాల్ (పారా షూటింగ్), ఏక్తా భ్యాన్ (పారా అథ్లెటిక్స్).

బుమ్రా, పంత్ క్షమాపణ చెప్పారు

'మరుగుజ్జు' ఉదంతంపై బవుమా స్పష్టీకరణ

బవుమా, బుమ్రా

జొహన్నెస్‌బర్గ్: భారత్‌తో ఇటీవల జరిగిన టెస్టు సిరీస్‌లో తన ఎత్తు విషయంలో ఎదుర్కొన్న వ్యాఖ్య గురించి దక్షిణాఫ్రికా కెప్టెన్ తెంబా బవుమా స్పందించాడు. కోల్‌కతాలో జరిగిన తొలి టెస్టులో భారత పేసర్ బుమ్రా, కీపర్ రిషభ్ పంత్ ఎల్బీడబ్ల్యూ అప్పీల్ విషయంలో చర్చించుకుంటూ బవుమా గురించి 'మరుగుజ్జు' అంటూ వ్యాఖ్యానించారు. దీనిపై కొంత వివాదం రేగింది. అయితే ఆ తర్వాత వారిద్దరు తనకు క్షమాపణలు చెప్పారని బవుమా స్పష్టం చేశాడు. నిజానికి ఆ సమయంలో సరిగ్గా ఏం జరిగిందో కూడా తనకు తెలీదని అతను వెల్లడించాడు. 'నిజానికి బుమ్రా, పంత్ నన్ను క్షమాపణలు కోరినప్పుడు అసలు ఎందుకు చెబుతున్నారో కూడా అర్థం కాలేదు. మా మీడియా మేనేజర్‌ను అడిగి వివరాలు తెలుసుకోవాల్సి వచ్చింది. వారి భాషలో నా గురించి ఏదోలా మాట్లాడుకున్నారని అర్థమైంది. ఆ రోజు ఆట ముగిసిన తర్వాత నా వద్దకు వచ్చి వారు సారీ చెప్పారు. మైదానంలో జరిగిన విషయాలు అక్కడే ముగిసిపోతాయి. కానీ ఏం అన్నారో మర్చిపోలేం కదా. అవి మరింత బాగా ఆడేందుకు ప్రేరణ అందిస్తాయి. అయితే నాకు ఎలాంటి విద్వేషభావం లేదు' అని బవుమా వివరించాడు. మరోవైపు గువాహటిలో జరిగిన రెండో టెస్టు సమయంలో భారత ఆటగాళ్లను 'మోకాళ్లపై కూర్చోబెడతాను' అంటూ దక్షిణాఫ్రికా కోచ్ షుక్రి కాన్రాడ్ అనడం కూడా తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ విషయంలో షుక్రిని తప్పుబట్టిన బవుమా... అతను మరింత మెరుగైన భాషను వాడాల్సిందని అభిప్రాయపడ్డాడు. భారత గడ్డపై కఠిన పరిస్థితులు ఎదురవుతాయని ఊహించానని...వాటిని అధిగమించి 25 ఏళ్ల తర్వాత టెస్టు సిరీస్ గెలవడం చాలా గొప్పగా అనిపించిందని బవుమా తన ఆనందాన్ని వ్యక్తపర్చాడు.

ఇషాన్ కిషన్ మెరుపు శతకం

39 బంతుల్లో 7 ఫోర్లు, 14 సిక్స్‌లతో 125

- అయినా జార్ఖండ్ ఓటమి
- 413 పరుగుల లక్ష్యాన్ని ఛేదించిన కర్ణాటక
- భారీ సెంచరీతో గెలిపించిన దేవ్‌దత్ పడిక్కల్

ఇషాన్ కిషన్

దేవ్‌దత్ పడిక్కల్

అహ్మదాబాద్: టి20 ప్రపంచకప్ కోసం ఎంపిక చేసిన భారత జట్టులో చోటు దక్కించుకున్న ఓపెనర్ ఇషాన్ కిషన్... దేశవాళీల్లో పరుగుల జోరు కొనసాగిస్తున్నాడు. ఇటీవల సయ్యద్ ముస్తాక్ అలీ టి20 టోర్నీలో చక్కటి ప్రదర్శనతో జార్ఖండ్‌కు తొలిసారి ట్రోఫీ అందించిన ఇషాన్... విజయ్ హజారే వన్డే టోర్నమెంట్ తొలి మ్యాచ్‌లోనూ సెంచరీతో కదంతొక్కాడు. ఎలైట్ గ్రూప్ 'ఎ'లో భాగంగా అహ్మదాబాద్ వేదికగా కర్ణాటకతో జరిగిన మ్యాచ్‌లో కెప్టెన్ ఇషాన్ 39 బంతుల్లో 7 ఫోర్లు, 14 సిక్స్‌ల సాయంతో 125 పరుగులు చేశాడు. ఈ క్రమంలో అతడు 33 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేసుకొని లిస్ట్ 'ఎ' క్రికెట్‌లో భారత్ తరఫున వేగవంతమైన సెంచరీ చేసిన ప్లేయర్‌గా నిలిచాడు. అయితే కాసేపటికే బిహార్ ఆటగాడు సకీబుల్ గనీ 32 బంతుల్లో శతకం పూర్తి చేసి ఇషాన్ రికార్డును తిరగరాశాడు. ఇషాన్ దంచి కొట్టినా ఈ మ్యాచ్‌లో జార్ఖండ్ పరాజయం పాలైంది. డిఫెండింగ్ చాంపియన్ కర్ణాటక 5 వికెట్ల తేడాతో జార్ఖండ్‌ను ఓడించింది. మొదట బ్యాటింగ్ చేసిన జార్ఖండ్ నిర్ణీత 50 ఓవర్లలో 9 వికెట్ల నష్టానికి 412 పరుగులు చేసింది. విరాట్ సింగ్ (68 బంతుల్లో 88; 8 ఫోర్లు, 4 సిక్స్‌లు), కుమార్ కుషాగ్ర (47 బంతుల్లో 63; 3 ఫోర్లు, 5 సిక్స్‌లు) హాఫ్‌సెంచరీలతో ఆకట్టుకున్నారు. కర్ణాటక బౌలర్లు ఏకంగా 47 ఎక్స్‌ట్రాలు సమర్పించుకోవడంతో జార్ఖండ్ జట్టు భారీ స్కోరు చేయగలిగింది. అభిలాష్ శెట్టి 4 వికెట్లు పడగొట్టాడు. అనంతరం లక్ష్యఛేదనలో కర్ణాటక 47.3 ఓవర్లలో 5 వికెట్లకు 413 పరుగులు చేసింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' దేవదత్ పడిక్కల్ (118 బంతుల్లో 147; 10 ఫోర్లు, 7 సిక్స్‌లు) భారీ సెంచరీతో జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. కెప్టెన్ మయాంక్ అగర్వాల్ (34 బంతుల్లో 54; 10 ఫోర్లు), అభినవ్ మనోహర్ (32 బంతుల్లో 56 నాటౌట్; 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధశతకాలు సాధించగా... ధ్రువ్ ప్రభాకర్ (22 బంతుల్లో 40 నాటౌట్; 6 ఫోర్లు, 1 సిక్స్), క్రిష్ణన్ శ్రీజిత్ (38), కరుణ్ నాయర్ (29), రవిచంద్రన్ స్మరణ్ (27) తలా కొన్ని పరుగులు చేశారు. జార్ఖండ్ బౌలర్లలో సౌరభ్ శేఖర్, ఉత్కర్ష్ సింగ్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. గ్రూప్ 'ఎ'లోనే భాగంగా జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో కేరళ 145 పరుగుల తేడాతో త్రిపురపై... తమిళనాడు 101 పరుగుల తేడాతో పాండిచ్చేరిపై... మధ్యప్రదేశ్ 99 పరుగుల తేడాతో రాజస్తాన్‌పై విజయాలు సాధించాయి.

స్వస్తిక్ డబుల్ సెంచరీ

ఒడిశా ఓపెనర్ స్వస్తిక్ సమల్ (169 బంతుల్లో 212; 21 ఫోర్లు, 8 సిక్స్‌లు) డబుల్ సెంచరీతో చెలరేగాడు. ఎలైట్ గ్రూప్ 'డి'లో భాగంగా ఆలూర్ వేదికగా సౌరాష్ట్రతో జరిగిన మ్యాచ్‌లో స్వస్తిక్ ఈ ఫీట్ నమోదు చేశాడు. తద్వారా విజయ్ హజారే టోర్నీలో ద్విశతకం నమోదు చేసుకున్న ఎనిమిదో ప్లేయర్‌గా స్వస్తిక్ నిలిచాడు. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్' స్వస్తిక్‌తో పాటు కెప్టెన్ బిప్లాబ్ సమంత్రాయ్ (91 బంతుల్లో 100; 7 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ సాధించినా జట్టును మాత్రం గెలిపించలేకపోయారు. ఈ పోరులో సౌరాష్ట్ర జట్టు 5 వికెట్ల తేడాతో ఒడిశాపై గెలుపొందింది. మొదట ఒడిశా 50 ఓవర్లలో 6 వికెట్లకు 345 పరుగులు చేసింది. స్వస్తిక్, బిప్లాబ్ ఇద్దరూ నాలుగో వికెట్‌కు 261 పరుగులు జోడించారు. అనంతరం ఛేదనలో సౌరాష్ట్ర 48.5 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 347 పరుగులు చేసింది. సమర్ గజ్జర్ (118 బంతుల్లో 132 నాటౌట్; 12 ఫోర్లు, 3 సిక్స్‌లు) సెంచరీ సాధించగా... చిరాగ్ జానీ (55 బంతుల్లో 86; 10 ఫోర్లు, 2 సిక్స్‌లు), విశ్వరాజ్ జడేజా (50; 9 ఫోర్లు) కీలక ఇన్నింగ్స్‌లు ఆడారు. ఇదే గ్రూప్‌లో భాగంగా జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో రైల్వేస్ 6 వికెట్ల తేడాతో హరియాణాపై... గుజరాత్ 8 వికెట్ల తేడాతో సర్వీసెస్‌పై విజయాలు సాధించాయి.

హైదరాబాద్ పరాజయం

తన్మయ్

ఎలైట్ గ్రూప్ 'బి'లో భాగంగా ఆడిన తొలి మ్యాచ్‌లో హైదరాబాద్ జట్టు పరాజయం పాలైంది. రాజ్‌కోట్ వేదికగా జరిగిన పోరులో ఉత్తరప్రదేశ్ 84 పరుగుల తేడాతో హైదరాబాద్‌పై గెలిచింది. మొదట ఉత్తర ప్రదేశ్ నిర్ణీత 50 ఓవర్లలో 5 వికెట్లకు 324 పరుగులు చేసింది. ధ్రువ్ జురెల్ (61 బంతుల్లో 80; 4 ఫోర్లు, 4 సిక్స్‌లు), ఆర్యన్ జుయల్ (96 బంతుల్లో 80; 9 ఫోర్లు, 1 సిక్స్), అభిషేక్ గోస్వామి (81 బంతుల్లో 81; 10 ఫోర్లు, 1 సిక్స్), కెప్టెన్ రింకూ సింగ్ (48 బంతుల్లో 67; 6 ఫోర్లు, 2 సిక్స్‌లు) హాఫ్‌సెంచరీలతో కదంతొక్కారు. హైదరాబాద్ బౌలర్లలో అర్ఫాజ్ అహ్మద్ 2 వికెట్లు పడగొట్టగా... రక్షణ్ రెడ్డి, తనయ్ త్యాగరాజన్, నితిన్ సాయి యాదవ్ తలా ఒక వికెట్ పడగొట్టారు. అనంతరం ఛేదనలో హైదరాబాద్ 43 ఓవర్లలో 240 పరుగులకు ఆలౌటైంది. ఓపెనర్ తన్మయ్ అగర్వాల్ (53; 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) హాఫ్ సెంచరీ సాధించగా... రాహుల్ బుద్ధి (47; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు), వరుణ్ గౌడ్ (45; 2 ఫోర్లు, 1 సిక్స్) ఫర్వాలేదనిపించారు. ఉత్తరప్రదేశ్ బౌలర్లలో 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ' జీషాన్ అన్సారీ 4 వికెట్లు పడగొట్టాడు. ఇదే గ్రూప్‌లో భాగంగా జరిగిన ఇతర మ్యాచ్‌ల్లో జమ్మూకశ్మీర్ 10 వికెట్ల తేడాతో చండీగఢ్‌పై... బరోడా 5 వికెట్ల తేడాతో అస్సాంపై... బెంగాల్ 3 వికెట్ల తేడాతో విదర్భపై విజయాలు సాధించాయి. ఎలైట్ గ్రూప్ 'సి'లో హిమాచల్ ప్రదేశ్ 95 పరుగుల తేడాతో ఉత్తరాఖండ్‌పై... గోవా 6 వికెట్ల తేడాతో ఛత్తీస్‌గఢ్‌పై... పంజాబ్ 51 పరుగుల తేడాతో మహారాష్ట్రపై గెలుపొందాయి.

సూర్య చరిష్మా ముందంజ

సాక్షి, విజయవాడ: జాతీయ సీనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్ మహిళల సింగిల్స్ విభాగంలో ఆంధ్రప్రదేశ్ క్రీడాకారిణి తామిరి సూర్య చరిష్మా శుభారంభం చేసింది. బుధవారం జరిగిన తొలి రౌండ్‌లో సూర్య చరిష్మా 21–11, 21–14తో శ్రియాన్షి పరదేశి (మధ్యప్రదేశ్)పై గెలిచింది. తెలంగాణకు చెందిన వెన్నెల తొలి రౌండ్‌లోనే నిష్క్రమించగా... మేఘన రెడ్డి ముందంజ వేసింది. వెన్నెల 17–21, 14–21తో ఆదర్శిని శ్రీ (తమిళనాడు) చేతిలో ఓడిపోయింది. మేఘన రెడ్డి 19–21, 21–17, 21–18తో పూర్వా భర్వే (మహారాష్ట్ర)పై విజయం సాధించింది. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన తనిష్క్, సాయి ఉత్తేజిత రావు, నవ్య కందేరి తొలి రౌండ్‌లోనే ఇంటిదారి పట్టారు. తనిష్క్ 15–21, 5–21తో ఇషారాణి బారువా (అస్సాం) చేతిలో, సాయి ఉత్తేజిత 15–21, 12–21తో దీప్షిక సింగ్ చేతిలో, నవ్య 13–21, 21–18, 14–21తో డియాంక వాల్దియా చేతిలో ఓడిపోయారు.

క్రికెటర్ల 'మద్యపానం'పై విచారణ: ఇంగ్లండ్ బోర్డు

మెల్‌బోర్న్: యాషెస్ సిరీస్‌ను ఇప్పటికే 0–3తో కోల్పోయి తీవ్ర విమర్శలు ఎదుర్కొంటున్న ఇంగ్లండ్ క్రికెట్ జట్టుకు సంబంధించి కొత్త వివాదం వెలుగులోకి వచ్చింది. మూడో టెస్టుకు ముందు లభించిన విరామంలో బీచ్ రిసార్ట్‌కు వెళ్లిన ఆటగాళ్లు నియంత్రణ కోల్పోయే రీతిలో మద్యం సేవించినట్లుగా వార్తలు వచ్చాయి. దీనిపై పూర్తి స్థాయిలో విచారణ జరుపుతామని ఇంగ్లండ్ క్రికెట్ బోర్డు (ఈసీబీ) మేనేజింగ్ డైరెక్టర్ రాబ్ కీ ప్రకటించారు. ముఖ్యంగా ఓపెనర్ బెన్ డకెట్‌కు సంబంధించిన వీడియో ఒకటి సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. చాలా ఎక్కువగా తాగేసిన అతను దారి తప్పినట్లుగా ఇందులో కనిపిస్తోంది. తిరిగి ఎలా వెళ్లాలో తెలుసా అంటూ ఒక మహిళ ప్రశ్నించగా 'తెలీదు' అంటూ డకెట్ జవాబిచ్చాడు. దీంతో పాటు మరో ఆటగాడు జాకబ్ బె క్లబ్‌లో డ్యాన్స్ చేస్తున్న వీడియో కూడా బయటకు వచ్చింది. రెండో టెస్టులో పరాజయం తర్వాత మళ్లీ కొత్తగా ఉత్తేజం పొంది సిద్ధం అయ్యేందుకు వీలుగా అంటూ హెడ్ కోచ్ బ్రెండన్ మెకల్లమ్ నాలుగు రోజుల పాటు ఈ రిసార్ట్ ప్రణాళికను రూపొందించాడు. ఈ సెలవు తర్వాత జట్టుపై ఎలాంటి విమర్శలు రాలేదు కానీ మూడో టెస్టులో ఓడి యాషెస్ కోల్పోవడంతో వారి షికారుపై చర్చ మొదలైంది. రిసార్ట్‌లో అంతా బాగా ప్రవర్తించారు అంటూ మొదట్లో ప్రకటించిన రాబ్ కీ...కారణాలు ఏమైనా అంతర్జాతీయ క్రికెటర్లు పరిమితికి మించి మద్యం తీసుకోవడం మంచిది కాదని, ఇప్పుడు పూర్తి స్థాయిలో విచారణ జరిపిస్తామని చెప్పాడు. యాషెస్ ఆడిన 6 ఇన్నింగ్స్‌లలో కలిపి డకెట్ మొత్తం 97 పరుగులే చేశాడు. 2017లో ఆస్ట్రేలియాలో జరిగిన యాషెస్ సిరీస్ సందర్భంగా సీనియర్ ప్లేయర్ జిమ్మీ అండర్సన్‌పై మద్యం ఒలకబోయడంతో డకెట్‌ను సస్పెండ్ చేసిన ఈసీబీ వెంటనే స్వదేశానికి పంపించేసింది.

ఆర్చర్ అవుట్...

యాషెస్ కోల్పోయి మిగతా మ్యాచ్‌లలో పరువు నిలబెట్టుకునే ప్రయత్నంలో ఉన్న ఇంగ్లండ్ జట్టుపై మరో దెబ్బ పడింది. టీమ్ ప్రధాన పేసర్ జోఫ్రా ఆర్చర్ పక్కటెముకల గాయంతో సిరీస్‌లోని మిగిలిన రెండు టెస్టులకు దూరమయ్యాడు. శుక్రవారం జరిగే నాలుగో టెస్టు కోసం ప్రకటించిన జట్టులో ఆర్చర్ స్థానంలో గస్ అట్కిన్సన్‌కు చోటు దక్కింది. ప్రధాన బ్యాటర్ ఒలీ పోప్‌పై కూడా ఈ మ్యాచ్‌లో వేటు పడింది. తాజా యాషెస్‌లో 6 ఇన్నింగ్స్‌లలో కలిపి 125 పరుగులే చేసిన పోప్ గత 16 ఇన్నింగ్స్‌లలో ఒక్క అర్ధ సెంచరీ కూడా నమోదు చేయలేదు. పోప్ స్థానంలో జాకబ్ బెతెల్‌ను టీమ్‌లోకి ఎంపిక చేశారు. ఇంగ్లండ్ తరఫున బెతెల్ ఇప్పటి వరకు 4 టెస్టులు ఆడాడు.

అల్జీరియా బోణీ

రబాట్ (మొరాకో): ఆఫ్రికా కప్ ఫుట్‌బాల్ టోర్నీలో మాజీ చాంపియన్ అల్జీరియా జట్టు శుభారంభం చేసింది. సుడాన్ జట్టుతో బుధవారం జరిగిన గ్రూప్ 'ఇ' లీగ్ మ్యాచ్‌లో అల్జీరియా 3–0 గోల్స్ తేడాతో గెలిచింది. అల్జీరియా తరఫున రియాద్ మెహ్రెజ్ రెండు గోల్స్ (2వ, 61వ నిమిషంలో)... ఇబ్రహీం మజా (85వ నిమిషంలో) ఒక గోల్ సాధించారు. ఫ్రాన్స్ దిగ్గజం జినెదిన్ జిదాన్ కుమారుడు లుకా జిదాన్ అల్జీరియా జట్టుకు గోల్ కీపర్‌గా వ్యవహరించాడు. తన కుమారుడి ఆటతీరు చూసేందుకు జినెదిన్ ఈ మ్యాచ్‌కు హాజరయ్యాడు. జినెదిన్ తల్లిదండ్రులది అల్జీరియా కాగా... వారి కుటుంబం ఫ్రాన్స్‌కు వలసవచ్చి స్థిరపడింది. గ్రూప్ 'ఇ'లోని మరో మ్యాచ్‌లో బుర్కినఫాసో 2–1తో ఈక్వెటోరియల్ గినీ జట్టుపై గెలిచింది.

వివాహబంధంలో వీనస్

ఫ్లోరిడా: అమెరికా సీనియర్ టెన్నిస్ క్రీడాకారిణి, మాజీ వరల్డ్ నంబర్‌వన్ వీనస్ విలియమ్స్ 45వ ఏట పెళ్లి చేసుకుంది. ఇటలీకి చెందిన నటుడు, మోడల్ ఆండ్రియా ప్రెటీని ఆమె వివాహమాడింది. దాదాపు ఏడాదిన్నరగా వీరి మధ్య స్నేహం కొనసాగుతోంది. ఈ ఏడాది జూలైలో ఇద్దరి మధ్య నిశ్చితార్థం జరిగింది. నిజానికి సెప్టెంబర్‌లోనే వీనస్, ప్రెటీ ఇటలీలో వీరిద్దరు పెళ్లి చేసుకున్నారు. అయితే వీనస్ విదేశీయురాలు కావడం ఈ పెళ్లికి ప్రభుత్వం తరఫున అధికారిక ముద్ర పొందేందుకు కనీసం ఎనిమిది నెలల సమయం పడుతుంది. దాంతో తన స్వస్థలం ఫ్లోరిడాలోని పామ్ బీచ్‌లో వీనస్ మళ్లీ పెళ్లి తంతువును నిర్వహించింది. అతి తక్కువ మంది కుటుంబసభ్యులు, సన్నిహితులు మాత్రమే దీనికి హాజరయ్యారు. సోదరి సెరెనా విలియమ్స్ కానుకగా ఇచ్చిన 'యాట్'పైనే ఐదు రోజుల పాటు పెళ్లి వేడుకలు జరగడం విశేషం. మహిళల సింగిల్స్‌లో 7 గ్రాండ్‌స్లామ్‌లు గెలుచుకున్న వీనస్ విలియమ్స్ డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్‌లో కలిపి మరో 16 గ్రాండ్‌స్లామ్‌లు సాధించింది. ఇటీవలే వాషింగ్టన్ డీసీ ఓపెన్‌ను గెలుచుకున్న వీనస్ టూర్ టైటిల్ సాధించిన రెండో అతి పెద్ద వయస్కురాలిగా నిలిచింది.

జకార్తా సిటీ (ఇండోనేసియా)లో క్రిస్మస్ వెలుగుల సందడి

మాస్కో సబ్‌వేలో బహుమతుల ఫాదర్ ఫ్రాస్ట్

ఎడాపల్లి (కేరళ)లోని చర్చిలో భారీ క్రిస్మస్ స్టార్

కీవ్ (ఉక్రెయిన్) క్రిస్మస్ పరేడ్‌లో ఉత్సాహంగా చిన్నారులు

2025 వెడ్డింగ్స్

రాయల్‌గా పెళ్లి.. రీల్స్ మళ్లీ మళ్లీ!

బంగారం ధర కొండెక్కి కూర్చుంది.. వెండి వెల వెలుగులు జిమ్ముతోంది.. అయితే ఏంటట..? పెళ్లి మాత్రం 'రాయల్'గా జరగాల్సిందే.. 2025 వెడ్డింగ్ సీజన్ కేవలం మూడు ముళ్ల ముచ్చట కాదు.. ఇప్పుడు అదొక భారీ 'ఇన్‌స్ట్రాగామ్ ఈవెంట్'. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వంటి ప్రముఖుల పెళ్లిళ్లు ఆగిపోయి వార్తల్లో నిలిచినా.. అదర్ జైన్, అర్మాన్ మాలిక్ వంటి స్టార్ల పెళ్లి సందడి ట్రెండ్ సెట్ చేసింది. కేవలం కోటీశ్వరులే కాదు, మధ్యతరగతి జంటలు కూడా 'లగ్జరీ' బాట పట్టడంతో వెడ్డింగ్ మార్కెట్ కళకళలాడుతోంది. ఇప్పుడు పెళ్లి అంటే కేవలం అక్షింతలు వేయించుకోవడం కాదు.. ఇన్‌స్టాలో ట్రెండ్ కావడం.. డెస్టినేషన్ వెడ్డింగ్‌లో మెరిసిపోవడం.. ఖర్చు భారమైనా, అప్పు లైనా.. పెళ్లి వేడుక మాత్రం 'బ్లాక్ బస్టర్' సినిమా రేంజ్‌లో ఉండాల్సిందేనని కుర్రకారు ఫిక్సయిపోయింది.

ఖర్చులో తగ్గేదే లే!

'వెడ్‌మిగుడ్' సంస్థ నివేదిక ప్రకారం.. 2025లో పెళ్లిళ్ల ఖర్చు సగటున 8 శాతం పెరిగింది. ఒక్కో పెళ్లి బడ్జెట్ సగటున రూ.39.5 లక్షలకు చేరింది. ఇక 2026లో ఈ ఖర్చు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు.

డెస్టినేషన్ వెడ్డింగ్‌కే ఓటు

ఇప్పుడు ప్రతి నలుగురిలో ఒకరు సొంతూరు వదిలి గోవా, జైపూర్ లేదా రిషికేష్ లాంటి ప్రాంతాల్లో 'డెస్టినేషన్ వెడ్డింగ్' సెలబ్రేట్ చేసుకున్నారు. రూ.కోటి మించిన బడ్జెట్ ఉన్న పెళ్లిళ్లలో 60 శాతం డెస్టినేషన్ వెడ్డింగ్స్‌వే. సగటున ఒక డెస్టినేషన్ వెడ్డింగ్ కోసం రూ.58 లక్షలు ఖర్చు చేస్తున్నారు. బాలి, వియత్నాం, థాయిలాండ్ వంటి దేశాలు ఇప్పుడు ఇండియన్ జంటలకు ఫేవరెట్ వెడ్డింగ్ స్పాట్లుగా మారిపోయాయి.

రీల్స్ కోసమే అసలు గోల..

గతంలో లాగా పాత ఫొటోలు, గంటల కొద్దీ వీడియోలు ఇప్పుడు ఎవరికీ అక్కర్లేదు. పెళ్లి పూర్తవగానే నిమిషాల్లో ఇన్‌స్టాలో పోస్ట్ చేయడానికి వీలుగా 'క్విక్ అండ్ క్వాలిటీ' కంటెంట్ కావాలి. అందుకే ఫొటోగ్రఫీ శైలి కూడా మారింది. క్యాండిడ్ షాట్స్, డాక్యుమెంటరీ స్టైల్ వీడియోల కోసం జంటలు ఎగబడుతున్నాయి. ఫొటోగ్రఫీ మార్కెట్‌లో అసైన్‌మెంట్లు కొంచెం తగ్గినా, డిమాండ్ మాత్రం పీక్స్‌లో ఉంది.

పాత బంగారానికే జై!

2025లో బంగారం ధర ఏకంగా 74 శాతం పెరిగి పెళ్లి కొడుకులు, పెళ్లి కూతుళ్ల తండ్రులకు చుక్కలు చూపించింది. వెండి ధర అయితే ఏకంగా 137 శాతం ఎగబాకింది. దీంతో చాలామంది కొత్త నగలు కొనేకంటే, ఇంట్లో ఉన్న పాత బంగారాన్ని కరిగించి కొత్త డిజైన్లు చేయించుకోవడానికే ప్రాధాన్యం ఇస్తున్నారు. ఈ రీసైక్లింగ్ ట్రెండ్ గతంతో పోలిస్తే 25 శాతానికి పైగా పెరిగింది.

హోటళ్లకు కాసుల వర్షం

హోటల్ రంగం కూడా ఈ వెడ్డింగ్ సీజన్‌లో భారీగా లాభపడుతోంది. మునుపటిలా ఒక రోజులో పెళ్లి ముగించకుండా, 2–3 రోజుల పాటు ఈవెంట్లను హోటల్స్‌లోనే ప్లాన్ చేస్తున్నారు. నవంబర్ నుంచి ఫిబ్రవరి వరకు సాగే ఈ 'పెళ్లిళ్ల సీజన్'.. హోటళ్ల వ్యాపారంలో దాదాపు 12 శాతం వృద్ధిని నమోదు చేసింది.

2026పై గురి..

ముందుముందు పెళ్లిళ్లలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వాడకం పెరగనుంది. ప్రణాళికల నుంచి చెల్లింపుల వరకు అంతా డిజిటల్ మయం కాబోతోంది. మొత్తానికి ధరల భారమున్నా.. భారతీయ పెళ్లిళ్ల గ్లామర్ మాత్రం తగ్గట్లేదు.

– సాక్షి, నేషనల్ డెస్క్

లాభపడాలన్నదే చైనా యత్నం

- భారత్, అమెరికా ఒక్కటి కావడం చైనాకు ఇష్టం లేదు
- అమెరికా కాంగ్రెస్‌కు 'డిపార్టుమెంట్ ఆఫ్ వార్' నివేదిక

న్యూయార్క్: వాస్తవాధీన రేఖ(ఎల్‌ఏసీ) వద్ద ఉద్రిక్తతలు తగ్గుముఖం పట్టడాన్ని అనుకూలంగా మార్చుకోవాలని, ఈ పరిణామాన్ని స్వలాభం కోసం వాడుకోవాలని చైనా భావిస్తున్నట్లు అమెరికాకు చెందిన 'డిపార్టుమెంట్ ఆఫ్ వార్' వెల్లడించింది. ఈ మేరకు అమెరికా కాంగ్రెస్‌కు వార్షిక నివేదిక సమర్పించింది. భారత్‌తో ద్వైపాక్షిక సంబంధాలను స్థిరీకరించుకోవాలన్నదే చైనా ప్రయత్నమని నివేదికలో ఉద్ఘాటించింది. భారత్–అమెరికా మధ్య సంబంధాలు బలపడడం, రెండు సన్నిహితంగా కలిసి పనిచేయడం చైనాకు ఎంతమాత్రం ఇష్టం లేదని స్పష్టంచేసింది. ఎల్‌ఏసీ వద్ద సైన్యాన్ని ఉపసంహరించుకోవాలని, స్నేహపూర్వక సంబంధాలు పునరుద్ధరించుకోవాలని భారత్, చైనాలు ఒప్పందానికి వచ్చిన సంగతి తెలిసిందే. అంతేకాకుండా నేరుగా విమానాలు నడపడం, వీసాలు జారీ చేయడం వంటి అంశాలపై నిర్ణయానికి వచ్చాయి. మొత్తానికి భారత్, చైనా సంబంధాలు పూర్వస్థితికి రావడానికి పరిస్థితులు చాలావరకు మెరుగయ్యాయి. భారత్‌తో వాణిజ్యానికి చైనా ప్రాధాన్యం ఇస్తోంది. భారత ప్రధాని మోదీ, చైనా అధినేత జిన్‌పింగ్ పలుమార్లు భేటీ అయ్యారు. 2020 జూన్‌లో గల్వాన్ లోయ ఘర్షణ తర్వాత భారత్, చైనా సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. సరిహద్దుల్లో ఇరుదేశాల సైన్యం మోహరించింది. ఇరుపక్షాల మధ్య చర్చల అనంతరం ఉద్రిక్తతలు తగ్గిపోవడం మొదలైంది. ఈ పరిణామాలను యూఎస్ డిపార్టుమెంట్ ఆఫ్ వార్ తన నివేదికలో విశ్లేషించింది. భారత్‌తో సంబంధాలకు చైనా అమితమైన ఉత్సాహం చూపిస్తోందని.. అదే సమయంలో చైనా చర్యలు, ఉద్దేశాలను భారత్ పూర్తిగా విశ్వసించడం లేదని స్పష్టంచేసింది. 2049 నాటికి ప్రపంచంలో అగ్ర రాజ్యంగా ఎదగాలన్నదే చైనా జాతీయ వ్యూహమని వివరించింది. చైనా వ్యూహంలో తైవాన్‌తోపాటు భారత్‌లోని అరుణాచల్‌ప్రదేశ్ కూడా ఉన్నాయని తెలియజేసింది.

సిగ్గు లేని దేశం...

- పాకిస్తాన్‌కు సిగ్గుపడడం నేర్పలేం
- దాడుల నుంచి ప్రజలను కాపాడుకోవడం పాపులిజం అవుతుందా?
- పాకిస్తాన్‌పై న్యాయ విద్యార్థి విరాన్ష్ భానుశాలీ ఆగ్రహం
- వాడీవేడిగా ఆక్స్‌ఫర్డ్ వర్సిటీ యూనియన్ డిబేట్

లండన్: ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ యూనియన్ డిబేట్‌లో భారత్, పాకిస్తాన్ విద్యార్థుల మధ్య వాడీవేడిగా సంవాదం జరిగింది. ప్రజలను మెప్పించి, ఎన్నికల్లో లబ్ధి పొందడం కోసమే పాకిస్తాన్‌పై భారత్ దాడులు చేస్తోందంటూ పాక్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని భారత విద్యార్థులు గట్టిగా తిప్పికొట్టారు. సిగ్గులేని దేశాన్ని సిగ్గుపడేలా చేయలేమని పరోక్షంగా పాకిస్తాన్‌ను ఎద్దేవా చేశారు. నవంబర్ 27న ఈ డిబేట్ జరిగింది. భారత్ తరఫున న్యాయ విద్యార్థి విరాన్ష్ భానుశాలీ, దేవార్చన్ బెనర్జీ, సిద్ధాంత్ నాగ్రాత్, పాకిస్తాన్ తరఫున మూసా హర్రాజ్, ఇస్రార్ ఖాన్, అహ్మద్ నవాజ్ పాల్గొన్నారు. పాకిస్తాన్ మంత్రి మొహమ్మద్ రజా హయత్ హర్రాజ్ కుమారుడే మూసా హర్రాజ్. భారత్‌లో ఏం జరిగినా పాకిస్తాన్‌పై నిందలు వేయడం అలవాటుగా మార్చుకున్నారని మూసా హర్రాజ్ ఆక్షేపించారు. ప్రేమికులు, భార్యాభర్తలు విడిపోయినా, అల్లరి మూక దాడి చేసినా దానికి పాకిస్తానే కారణం అంటే ఎలా? అని ప్రశ్నించారు. ఇండియా పాలకులు ఎన్నికల్లో లబ్ధి కోసం పాకులాడుతున్నారని, అందుకోసం పాకిస్తాన్‌ను ఉపయోగించుకుంటున్నారని విమర్శించారు. దీనిపై విరాన్ష్ భానుశాలీ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. తన వాదనతో పాక్ ప్రతినిధులను కంగు తినిపించారు. డిబేట్‌కు సంబంధించిన వీడియోను తాజాగా సోషల్ మీడియాలో వర్సిటీ అధికారులు అప్‌లోడ్ చేశారు. పాకిస్తాన్ దాష్టీకాలపై విరాన్ష్ భానుశాలీ వాదన వైరల్‌గా మారింది. ఒకరకంగా పాకిస్తాన్‌ను ఆయన కడిగిపారేశారు. పాక్ అండతో భారత్‌లో జరిగిన పలు ఉగ్రవాద దాడులను ప్రస్తావించారు.

'ఎలక్షనీరింగ్' అనడం మూర్ఖత్వం

''2008 నవంబర్ 26(26/11) దాడి నుంచి మా బంధువు తృటిలో తప్పించుకున్నారు. అప్పట్లో నేను స్కూల్లో చదువుకునేవాడిని. ముంబై నగరం మంటల్లో చిక్కుకోవడం టీవీలో చూశా. నా తల్లిదండ్రుల్లో ఆందోళనను గమనించా. మూడు రోజులపాటు ముంబై ప్రజలకు నిద్రలేదు. 1993లో జరిగిన వరుస బాంబు పేలుళ్లలో 250 మందికిపైగా మరణించారు. ఎన్నో విషాదాల నీడన నేను పెరగాల్సి వచ్చింది. పాకిస్తాన్ పట్ల ఇండియా వైఖరిని జనరంజకవాదం(పాపులిజం) అనడం సరైంది కాదు. ఈ డిబేట్‌లో మేము నెగ్గాలంటే గణాంకాలు కాదు.. క్యాలెండర్ ఉపయోగిస్తే సరిపోతుంది. 1993 మార్చి నెలలో మా ఇంటికి సమీపంలోనే దాడులు జరిగాయి. అప్పట్లో ఎలాంటి ఎన్నికలు లేవు. మూడేళ్ల తర్వాత ఎన్నికలు జరిగాయి. ఓట్ల అవసరం వల్ల ఈ దాడులు జరగలేదు. భారత ఆర్థిక రాజధానిని దెబ్బకొట్టాలని దావూద్ ఇబ్రహీం, ఐఎస్‌ఐ కుట్రలు సాగించాయి. ఇది పాపులిజం కాదు.. భారత్‌పై జరిగిన యుద్ధమే. 26/11 దాడుల తర్వాత అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం సంయమనం పాటించింది. నిజంగా ఎన్నికల్లో నెగ్గాలనుకుంటే యుద్ధ విమానాలతో పాక్‌పై దాడులు చేసేది. శత్రువుకు బుద్ధిచెప్పకపోతే శాంతి సాధ్యమవుతుందా? అందుకే పుల్వామా ఘటన తర్వాత పాకిస్తాన్‌లోని పఠాన్‌కోట్, ఊరీపై భారత సైన్యం దాడులకు దిగింది. ఈ ఏడాది మే నెలలో జరిగిన ఆపరేషన్ సిందూర్‌ను 'ఎలక్షనీరింగ్' అనడం మూర్ఖత్వం. అప్పుడు ఎన్నికలు లేవు. అలాంటప్పుడు ఎన్నికల్లో లాభపడడానికి దాడులు చేశారని ఎలా చెప్పగలరు? పహల్గాంలో ఉగ్రవాదులు 26 మంది పర్యాటకులను కాల్చిచంపారు. ఎన్నికల్లో ఎవరికి ఓటు వేశారని పర్యాటకులను అడగలేదు కదా! ఆపరేషన్ సిందూర్‌తో పాకిస్తాన్ భూభాగాలను భారత్ ఆక్రమించలేదు. ముష్కరులకు బుద్ధి చెప్పింది. ఇది పాపులిజం కాదు.. ప్రొఫెషనలిజం. ఉగ్రవాద దాడుల నుంచి ప్రజలను కాపాడుకోవడం పాపులిజం అవుతుందా? ప్రజలకు కనీసం తిండికూడా పెట్టలేని పాకిస్తాన్ ప్రభుత్వం భారత్‌ను బూచీగా చూపించి వారిని మభ్యపెడుతోంది. ప్రజల పేదరికాన్ని అధికారానికి నిచ్చెనగా వాడుకుంటోంది. భారత్ యుద్ధం కోరుకోవడం లేదు. పొరుగుదేశాలతో స్నేహాన్ని, వ్యాపారాన్ని కోరుకుంటోంది. భారతదేశ సహనాన్ని పాకిస్తాన్ పదేపదే పరీక్షిస్తోంది. ఇప్పటికైనా పద్ధతి మార్చుకోవాలి' అని భానుశాలీ తేల్చిచెప్పారు.

విరాన్ష్ భానుశాలీ(ఎడమ), మూసా హర్రాజ్

'ఉన్నావ్' దోషి విడుదల సిగ్గుచేటు

ఎక్స్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ

సాక్షి, న్యూఢిల్లీ: ఉన్నావ్‌లో జరిగిన గ్యాంగ్ రేప్ ఘటనలో దోషి కుల్దీప్ సెంగర్ జైలు నుంచి విడుదల కావడం దేశానికి సిగ్గు చేటు అని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఈ మేరకు బుధవారం రాహుల్ తన సామాజికమాధ్యమ 'ఎక్స్' ఖాతాలో ఒక పోస్ట్ పెట్టారు. మోదీ ప్రభుత్వం తీరుపై విమర్శలు చేశారు. సెంగర్‌కు బెయిల్‌ను తీవ్రంగా నిరసిస్తూ ఆందోళనకు దిగిన అత్యాచార బాధితురాలిని పోలీసులు ఈడ్చుకెళ్తున్న వీడియోని అత్యాచారాలకు వ్యతిరేకంగా పోరాడుతున్న యోగితా భయానా 'ఎక్స్'లో పోస్ట్ చేశారు. దీనిపై రాహుల్ గాంధీ స్పందించారు. ''సామూహిక అత్యాచార బాధితురాలి విషయంలో ప్రభుత్వం ఇంత నిర్దయంగా వ్యవహరించడం ఏ విధంగా సమర్థనీయం?. న్యాయం కోసం గొంతు వినిపించడానికి ధైర్యం చేయడమే ఆమె చేసిన తప్పా?. బాధితురాలు పదే పదే వేధింపులకు గురవుతూ ప్రాణభయంతో జీవిస్తుంటే దోషికి బెయిల్ మంజూరు చేయడం అత్యంత దారుణం. బెయిల్ రావడం చాలా నిరాశపరిచింది. ఇది సిగ్గుచేటు. అత్యాచారం చేసిన వారికి బెయిల్ ఇవ్వడం, బాధితులను నేరస్థుల్లా చూడడం ఇదేం న్యాయం ?. కేవలం ఒక మృత ఆర్థిక వ్యవస్థ కాదు ఇలాంటి అమానవీయ సంఘటనలతో మనం ఒక నిర్జీవ సమాజంగా విపరిణామం చెందుతున్నాం. ప్రజాస్వామ్యంలో అసమ్మతి గళం వినిపించడం హక్కు. దానిని అణచివేయడం నేరం. బాధితురాలు గౌరవం, భద్రత, న్యాయం పొందాలి. కానీ నిస్సహాయత, భయం, అన్యాయం కాదు'' అని రాహుల్ ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఒడిశాలో బాలికపై హత్యాచారం

నిందితుడి ఇంటిని నేలకూల్చిన స్థానికులు

భువనేశ్వర్/భద్రక్(ఒడిశా): ఒడిశాలో దారుణం చోటుచేసుకుంది. పదేళ్ల బాలికను గుర్తు తెలియన వ్యక్తి రేప్ చేసి చంపేశాడు. భద్రక్ జిల్లాలోని చాంద్‌బాలీ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బలిగావ్ సమీపంలో ఈ ఘటన జరిగింది. విషయం తెల్సి ఆగ్రహంతో స్థానికులు నిందితుని ఇంటిని నేలమట్టంచేశారు. మంగళవారం ఉదయం పాఠశాలకు బయల్దేరిన పదేళ్ల బాలిక తర్వాత కనిపించకుండా పోయింది. దీంతో బాలిక కుటుంబం వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేసింది. మంగళవారం సాయంత్రం చాంద్‌బాలీలోని పొదల్లో రక్తపుమడుగులో బాలిక మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారమిచ్చారు. విషయం రాత్రికల్లా దావానలంగా పలు ప్రాంతాలకు వ్యాపించి బుధవారం ఉదయంకల్లా అంతటా నిరసన ప్రదర్శనలు ఊపందుకున్నాయి. భువనేశ్వర్‌లో ముఖ్యమంత్రి అధికార నివాసం ఎదుట పలువురు విపక్ష బిజూజనతాదళ్ పార్టీ కార్యకర్తలు ధర్నాకు దిగారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు నిందితుని కోసం వేట మొదలెట్టారు. ఈ ఘటనలో అనుమానిత నిందితుడిని జగత్‌సింగ్‌పూర్ జిల్లాలో అరెస్ట్‌చేశామని భద్రక్ జిల్లా ఎస్పీ మనోజ్ రౌత్ చెప్పారు. ఘటనలో బాధితకుటుంబానికి రూ.10 లక్షల ఆర్థికసాయం ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ప్రకటించారు. కేసును సమగ్రంగా దర్యాప్తు జరిపి బాధిత కుటుంబానికి తగు న్యాయం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ఘటనపై విపక్షాలు ప్రభుత్వంపై దుమ్మెత్తిపోశాయి. బాలికలు, మహిళలపై లైంగిక దాడులను అడ్డుకోవడంలో రాష్ట్ర బీజేపీ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. రాష్ట్రంలో పాలన అస్తవ్యస్థంగా తయారైందని ధ్వజమెత్తాయి.

కెనడాలో భారతీయురాలి హత్య

టోరంటో: కెనడాలోని టోరంటో నగరంలో భారతీయురాలు హిమాన్షీ ఖురానా(30) దారుణ హత్యకు గురయ్యారు. అబ్దుల్ గఫూరీ(32) అనే వ్యక్తి ఆమెను హత్య చేసినట్లు పోలీసులు గుర్తించారు. అతడిపై కేసు నమోదు చేశారు. ఈ హత్యాకాండ శనివారం జరిగినట్లు పోలీసులు వెల్లడించారు. బాధితురాలు అదృశ్యమైనట్లు తొలుత పోలీసులకు ఫిర్యాదు అందింది. వారు ఆమె మృతదేహాన్ని ఇంట్లోనే గుర్తించారు. హిమాన్షీ ఖురానా మృతిపట్ల టోరంటోలోని భారత హైకమిషన్ విచారం వ్యక్తంచేసింది. బాధితురాలి కుటుంబానికి సానుభూతి తెలియజేసింది. దర్యాప్తు విషయంలో అధికారులకు సహకరిస్తామని వెల్లడించింది.

కశ్మీర్‌లో సైనికశిబిరంలో కాల్పులు!

ఆర్మీ అధికారి మృతి

జమ్మూ: జమ్మూకశ్మీర్‌లోని సాంబా జిల్లాలోని సైనిక శిబిరంలో కాల్పుల ఘటన చోటుచేసుకుంది. మంగళవారం అర్ధరాత్రి దాటాక జరిగిన ఈ ఘటనలో జూనియర్ కమీషన్డ్ ఆఫీసర్(జేసీఓ) అయిన సుర్జీత్ సింగ్ ప్రాణాలు కోల్పోయారు. జవాన్ అయిన సుర్జీత్ ప్రస్తుతం మిలటరీ క్యాంప్‌లో సుబేదార్‌గా విధులు నిర్వర్తిస్తున్నారని రక్షణశాఖ అధికార ప్రతినిధి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాల్పుల ఘటనపై దర్యాప్తు కొనసాగుతోందని, వివరాలను ఇప్పుడే వెల్లడించబోమని అధికార ప్రతినిధి చెప్పారు. '' విధి నిర్వహణలో వీరమరణం పొందిన సుర్జీత్‌కు రైజింగ్ స్టార్ కార్ప్స్ దళం ఘన నివాళులర్పిస్తోంది'' అని ఇండియన్ ఆర్మీ 'ఎక్స్' ఖాతాలో ఒక పోస్ట్‌పెట్టింది.

రాష్ట్రీయ ప్రేరణ స్థల్‌లో మోదీ ఆవిష్కరించనున్న విగ్రహాలు

నేడు జాతీయ స్మారకాన్ని ఆవిష్కరించనున్న మోదీ

లక్నోలో వాజ్‌పేయీ, శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్‌దయాళ్ విగ్రహాల ఆవిష్కరణ

న్యూఢిల్లీ: ప్రధాని మోదీ గురువారం ఉత్తర ప్రదేశ్‌లో కీలకమైన జాతీయ స్మారకాన్ని ప్రారంభించనున్నారు. మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయీ, బీజేపీ సిద్ధాంతకర్తలు శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ, పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయల భారీ కాంస్య విగ్రహాలను ఈ సందర్భంగా ప్రధాని మోదీ ఆవిష్కరించనున్నారు. నేడు(డిసెంబర్ 25) వాజ్‌పేయీ 101వ జయంతిని పురస్కరించుకుని లక్నోలో ఈ నేషనల్ మెమోరియల్, కాంప్లెక్స్‌ను ఆరంభిస్తున్నారు. ఈ సందర్భంగా బుధవారం మోదీ తన సామాజిక మాధ్యమ 'ఎక్స్' ఖాతాలో హిందీలో ఒక పోస్ట్ పెట్టారు. '' భారత రత్న, దివంగత వాజ్‌పేయీ జయంతి రోజున లక్నోలో రాష్ట్రీయ ప్రేరణ స్థల్ స్మారకం నా చేతుల మీదుగా ప్రారంభంకావడం నా అదృష్టం. వాజ్‌పేయీ, ఎస్పీ ముఖర్జీ, పండిత్ దీన్‌దయాళ్ విగ్రహాలు, ఈ ముగ్గురు దిగ్గజాలు దేశానికి చేసిన సేవను తెలిపే వివరాలతో అధునాతన మ్యూజియం సైతం ఇదే ప్రాంగణంలో అందుబాటులోకి రానుంది'' అని మోదీ చెప్పారు. ప్రారంభోత్సవంలో భాగంగా మోదీ ఆ తర్వాత భారీ బహిరంగ సభలో మోదీ ప్రసంగిస్తారు. 65 ఎకరాల విస్తీర్ణంలో రూ.230 కోట్ల వ్యయంతో ఈ మెమోరియల్, కాంప్లెక్స్‌ను నిర్మించారు. ముగ్గురు నేతల 65 అడుగుల ఎత్తయిన విగ్రహాలను ప్రతిష్ఠించారు. 98,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో తామర పువ్వు ఆకృతిలో మ్యూజియం కట్టారు.

ఇది నా కుటుంబానికి మరణశాసనమే

'ఉన్నావ్' దోషికి హైకోర్టు బెయిల్ ఇవ్వడంపై బాధితురాలి ఆక్రందన

ఉన్నావ్/న్యూఢిల్లీ: ఎనిమిదేళ్ల క్రితం దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన ఉత్తరప్రదేశ్‌లోని ఉన్నావ్‌లో బాలిక అపహరణ, అత్యాచారం కేసులో యావజ్జీవ కారాగార శిక్ష పడిన నాటి బీజేపీ ఎమ్మెల్యే కుల్దీప్ సింగ్ సెంగర్‌కు ఢిల్లీ హైకోర్టు తాత్కాలిక బెయిల్ మంజూరుచేయడంపై బాధితురాలు ధర్మాగ్రహం వ్యక్తంచేశారు. '' దారుణోదంతానికి ఒడిగట్టి దోషిగా తేలిన వ్యక్తికి హైకోర్టు మళ్లీ బెయిల్ మంజూరుచేయడమేంటి? ఇది నా కుటుంబానికి మరణశాసనం రాయడమే. బెయిల్ రద్దు డిమాండ్‌తో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తా'' అని ఆమె అన్నారు. బెయిల్‌ను తీవ్రంగా తప్పుబడుతూ బాధితురాలి తల్లితోపాటు మహిళా హక్కుల కార్యకర్త యోగితా భయానా మంగళవారం రాత్రి ఢిల్లీలోని ఇండియాగేట్ సమీప మండీ హౌస్ వద్ద బైఠాయించి ధర్నా చేశారు. దీంతో ఢిల్లీ పోలీసులు వెంటనే వారిని అక్కడి నుంచి బలవంతంగా తరలించారు. ఈ క్రమంలో బాధితురాలికీ గాయాలయ్యాయని యోగిత చెప్పారు. హైకోర్టు తీర్పుపై తర్వాత బాధితురాలు మాట్లాడారు. ''దోషికి ఇలాగే బెయిల్ ఇస్తూ పోతే దేశంలోని ఆడబిడ్డలకు రక్షణ అనేదిఉంటుందా? మా విషయంలో మాత్రం ఈ తీర్పు మరణశాసనమే. న్యాయం పొందటంలో ధనికులు లాభపడతారు. మాలాంటి పేదలు ఓడిపోతారు. తీర్పు తర్వాత మమ్మల్ని లాయర్లతోనూ కలవనివ్వట్లేరు. వాళ్లను కలిసేందుకు వెళ్తుంటే సీఆర్‌పీఎఫ్ జవాన్లు అడ్డుకుని తిరిగి ఇంటికి పంపేస్తున్నారు. నా కుటుంబ సభ్యులు, లాయర్లు, సాక్షులకు గతంలో ఇచ్చిన పోలీస్‌భద్రతనూ ఉపసంహరించారు. ఇప్పుడు మాకు ప్రాణహాని ఎక్కువైంది. మా గతేంటి? దోషిని బెయిల్‌పై విడుదలచేస్తే మమ్మల్ని అయినా జైలుకు పంపండి. అతడి మిగతా జైలుశిక్షను నేను అనుభవిస్తా. అక్కడయినా క్షేమంగా ఉంటాం. సరైన ఉపాధి లేదు. అక్కడయినా తినడానికి తిండి దొరుకుతుందేమో'' అని ఆవేదనతో చెప్పారు.

సోనియా, రాహుల్‌లతో భేటీ

ధర్నా తర్వాత బాధితురాలు తన తల్లితో కలిసి 10, జన్‌పథ్‌లోని సోనియాగాంధీ అధికారిక నివాసంలో సోనియా, రాహుల్‌గాంధీలను కలిశారు. నైతిక మద్దతు ఇవ్వాలని కోరారు. సుప్రీంకోర్టులో నేరాన్ని నిరూపించి దోషిని బోనులో నిలబెట్టేలా అత్యంత ప్రతిభావంతులైన లాయర్ల బృందాన్ని ఇవ్వాలని ఆమె ఇరునేతలను కోరారు. పూర్తి సహాయసహకారాలు అందిస్తామని ఇరునేతలు బాధిత కుటంబానికి హామీ ఇచ్చారు. అండగా నిలబడతామని భరోసా ఇచ్చారు. '' న్యాయం కోసం పోరాడుతున్నా. ప్రధాని మోదీని కలవాలని నిర్ణయించుకున్నా. న్యాయపోరాటం చేస్తున్నందుకు రాహుల్ అభినందించారు'' అని బాధితురాలు తర్వాత మీడియాతో చెప్పారు. '' అమలవుతున్న యావజ్జీవ కారాగారశిక్షను హఠాత్తుగా నిలుపుదలచేసి బెయిల్ ఇవ్వడం భారతదేశ చరిత్రలో ఇదే తొలిసారి అనుకుంటా. రేపిస్టులు అందరూ ఇలాగే విడుదలవుతారనే భయం ఇప్పుడు బాధితులందరి మనసుల్ని పురుగులా తొలిచేస్తోంది. ఇదే ప్రభుత్వం? ఇదేం పాలన?'' అని బాధితురాలు ఆగ్రహం వ్యక్తంచేశారు.

ఇండియాగేట్ సమీపంలో ధర్నా చేస్తున్న బాధిత కుటుంబం, కార్యకర్త యోగిత

బంధాలతో పెనవేసుకునే మానవ జీవితం..

సమాజం అనేది ఒక క్రమపూర్వకమైన సామాజిక సంబంధాల వ్యవస్థగా ఉంటుంది. ప్రమాణాలు, విలువలపై ఆధారపడిన వ్యవస్థీకృత సమూహాన్ని 'సామాజిక సంస్థ'గా పేర్కొనవచ్చు. ప్రాథమిక అవసరాలు తీర్చుకోవడానికి ఒక తరం నుంచి మరో తరానికి సంబంధాలు జాగ్రత్తగా కొనసాగుతాయి. ప్రతి సమాజంలోనూ బంధుత్వం, వివాహం, కుటుంబం, మతం, విద్య, ఆర్థిక, రాజకీయ సంస్థలు అనే ప్రాథమిక అంశాలుంటాయి.

బంధుత్వం

సమాజంలో మానవుడు ఒంటరిగా జీవించలేడు. పుట్టింది మొదలు మరణించే వరకు ప్రతి వ్యక్తి సమాజంలోని విభిన్న వ్యక్తులతో విభిన్న సంబంధాలను ఏర్పరచుకుంటాడు. సమాజంలో వ్యక్తుల మధ్య ఏదో ఒక రకమైన సంబంధం కొనసాగుతూనే ఉంటుంది. అయితే వీటిలో రక్త సంబంధాలు లేదా వివాహం ఆధారంగా ఏర్పడే బంధాలు దగ్గరగా ఉంటాయి.

రక్తసంబంధం వల్ల లేదా వివాహం ద్వారా ఏర్పడే సంబంధాన్ని 'బంధుత్వం' అంటారు. పుట్టిన ప్రతి వ్యక్తి ఒక కుటుంబంలోని సభ్యుడే. పుట్టుకతో ప్రతి వ్యక్తి నిస్సహాయుడిగా ఉంటాడు. ఈ దశలో అతడికి సంరక్షణ కల్పించడంలో తల్లి ప్రధానపాత్ర పోషిస్తుంది. వ్యక్తి మొదటగా తల్లిదండ్రుల ద్వారా ఆ కుటుంబ సభ్యుల మధ్య ఉన్న సంబంధాన్ని తెలుసుకొని దానికి అనుగుణంగా ప్రవర్తిస్తాడు.

అంతర్గత మానవ ప్రబోధన (ఇన్‌హెరెంట్ హ్యూమన్ డ్రైవ్)పై ఆధారపడి సర్వవ్యాప్తమైన బంధాలన్నింటిలో మౌలికంగా విలసిల్లేదే 'బంధుత్వం' (కిన్‌షిప్) అని డాక్టర్ ఎన్. మజుందార్ పేర్కొన్నారు.

బంధుత్వం - రకాలు

బంధుత్వం 2 రకాలు. అవి:
1. వైవాహిక బంధుత్వం
2. రక్త సంబంధ బంధుత్వం

వైవాహిక బంధుత్వం

వివాహం ద్వారా స్త్రీ, పురుషుల మధ్య ఏర్పడే సంబంధాన్ని 'వైవాహిక బంధుత్వం' అంటారు.

ఉదా: పెళ్లి ద్వారా సంబంధిత యువతీ యువకులకు ఇరుపక్షాల్లో వివిధ వ్యక్తులతో బంధుత్వం ఏర్పడుతుంది. వివాహం వల్ల ఏర్పడే బంధువులను వైవాహిక బంధువులుగా పేర్కొంటారు.

రక్త సంబంధ బంధుత్వం

ఒక కుటుంబంలో భార్య, భర్త, వారి పిల్లల మధ్య ఏర్పడే పరస్పర బంధాలను 'రక్త సంబంధ బంధుత్వం'గా పేర్కొంటారు. ఒక దంపతులకు పుట్టిన బిడ్డలందరి మధ్య రక్త సంబంధం ఉంటుంది. ఈ రక్త సంబంధాన్ని తెలిపేదే ఏకరక్త బంధుత్వం.

సమాజంలో ఏకరక్త బంధువులందరి మధ్య తప్పకుండా రక్తసంబంధం ఉంటుందని చెప్పలేం. కొంతమంది దత్తత తీసుకున్న శిశువును కూడా పుట్టిన బిడ్డగానే పరిగణిస్తారు. ఈ విధంగా రక్తసంబంధం సమాజ గుర్తింపు ఆధారంగా కూడా ఉంటుంది. సమాజం గుర్తించే బంధుత్వాన్ని సామాజిక బంధుత్వం (సోషియలాజికల్ కిన్‌షిప్)గా పేర్కొంటారు.

బంధుత్వ స్థానం (డిగ్రీ ఆఫ్ కిన్‌షిప్)

శాస్త్రీయ దృక్పథంలో బంధువులను 3 రకాలుగా వర్గీకరించవచ్చు. అవి:

I. ప్రాథమిక బంధుత్వం
II. ద్వితీయ బంధుత్వం
(గౌణ బంధుత్వం)
III. తృతీయ బంధుత్వం

ప్రాథమిక బంధుత్వం

బంధువర్గంలోని వ్యక్తులను దగ్గరి లేదా దూరపు బంధువులుగా వర్గీకరించవచ్చు. వీరిలో కొంత మంది చాలా సన్నిహితంగా, ప్రత్యేకంగా ఉంటారు.

ఉదా: తండ్రి – కుమారుడు
సోదరి– సోదరుడు
భార్య – భర్త

వీరిని ప్రాథమిక బంధువులుగా పిలుస్తారు. సామాజిక శాస్త్రవేత్త 'దూబే' ప్రకారం ప్రాథమిక బంధువులు 8 మంది. వారు..

1. భర్త – భార్య
2. తండ్రి– కుమారుడు
3. తల్లి – కుమార్తె
4. తండ్రి – కూతురు
5. తల్లి– కుమారుడు
6. సోదరులు
7. సోదరీమణులు
8. సోదరి – సోదరుడు

ద్వితీయ బంధువులు

ఒక వ్యక్తికి సంబంధించిన ప్రాథమిక బంధువుల ప్రాథమిక బంధువులు ఆ వ్యక్తికి ద్వితీయ బంధువులు అవుతారు.

ఉదా: తండ్రి సోదరుడు

తృతీయ బంధువులు

ఒక వ్యక్తి ద్వితీయ బంధువుల ప్రాథమిక బంధువులు ఆ వ్యక్తికి తృతీయ బంధువులు అవుతారు.

ఉదా: భార్య యొక్క బావ

యుర్డాక్ ప్రకారం ప్రతి వ్యక్తికి 33 ద్వితీయ, 151 తృతీయ బంధుత్వాలు ఉంటాయి.

బంధుత్వ పరిభాష

బంధువర్గంలోని వ్యక్తులను సంబోధించే వరసలనే 'బంధుత్వ పరిభాష' అంటారు.

ఉదా: సాధారణంగా తెలుగు భాషలో బంధువులను పిలవడానికి ఉపయోగించే నాన్న, అమ్మ, చెల్లి, అక్క, అత్త.

సివిల్స్, గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్
సోషియాలజీ

బంధుత్వ పరిభాషను మోర్గాన్ 2 రకాలుగా వర్గీకరించాడు.

1. **వర్గాత్మక వ్యవస్థ:** వర్గాత్మక వ్యవస్థలో వివిధ సంబంధీకులందరినీ ఒకే వర్గంలో చేర్చడంతోపాటు వారిని ఒకే పదంతో సంబోధిస్తారు.
   ఉదా: 'మామ' ఒక వర్గాత్మక పదం.

వర్గాత్మక వ్యవస్థలో బంధువులను సంబోధించే పద్ధతి ఆధారంగా బంధుత్వ పదాలను 3 రకాలుగా పేర్కొనవచ్చు.

ఎ. సంబోధన పదాలు
బి. అన్వయ పదాలు
సి. టెక్నానమీ

ఎ. **సంబోధన పదాలు:** ఒక వ్యక్తి తన బంధువులతో సంభాషించినప్పుడు వాడే పదాలనే సంబోధన పదాలు అంటారు.

ఉదా:
1. ఒక వ్యక్తి తన చెల్లితో సంభాషించినప్పుడు సోదరి అంటాడు.
2. ఒక వ్యక్తి తన తండ్రితో సంభాషించినప్పుడు 'నాన్నా' అని వాడతాడు.

బి. **అన్వయ పదాలు:** ఒక వ్యక్తి మూడో వ్యక్తితో తన బంధువుల్లో ఒకరి గురించి చెప్పేటప్పుడు ఉపయోగించే సంభాషణా పదమే 'అన్వయ పదం'.
ఉదా: ఒక వ్యక్తి తన నాన్న సోదరుడి గురించి మరో వ్యక్తికి చెప్పినప్పుడు నా 'చిన్నాన్న' అని వర్ణిస్తాడు. ఇక్కడ 'చిన్నాన్న' అనేది అన్వయ పదం.

సి. **టెక్నానమీ:** కొన్నిసార్లు కుటుంబంలోని ఓ బంధం గురించి మూడో వ్యక్తికి చెప్పినప్పుడు అతడి పేరు పెట్టి చెప్పకుండా ఒక ప్రత్యేకమైన బంధుత్వ పదాన్ని ఉపయోగిస్తారు. దీన్నే 'టెక్నానమీ' అంటారు.
ఉదా: ఒక మహిళ ఆమె భర్త గురించి మూడో వ్యక్తికి చెప్పేటప్పుడు అతడిని వారి పిల్లల తండ్రిగా పేర్కొంటుంది.

2. **వివరణాత్మక వ్యవస్థ:** ఇందులో ఒక సంబంధానికి ఒక పదాన్ని మాత్రమే సూచిస్తారు. వివరణాత్మక వ్యవస్థలో భాషా నిర్మిత పరంగా బంధుత్వ పదాలను 3 రకాలుగా వర్గీకరించవచ్చు.
   i. ప్రాథమిక పదాలు
   ii. ఉత్పన్న పదాలు
   iii. వివరణాత్మక పదాలు

i. ప్రాథమిక పదాలు: కుటుంబంలోని దగ్గరి బంధువులను పిలవడానికి ఉపయోగించేవి ప్రాథమిక పదాలు. వీటిని విభజించడానికి వీలుకాదు.

ఉదా: తండ్రి, తల్లి

ii. ఉత్పన్న పదాలు: ఉత్పన్న పదాలను విడదీయవచ్చు. వీటిలో ఒక ప్రాథమిక పదం, మరో ఉత్పన్న పదంతో కలిసి కొత్త పదంగా ఏర్పడుతుంది.

ఉదా: చిన్నమ్మ
ఇక్కడ చిన్న + అమ్మ = చిన్నమ్మ
చిన్న → ఉత్పన్న పదం
అమ్మ → ప్రాథమిక పదం

iii. వివరణాత్మక పదాలు: రెండు లేదా అంతకంటే ఎక్కువ ప్రాథమిక పదాలు కలవడం వల్ల ఒక కొత్త పదం ఏర్పడితే దాన్ని వివరణాత్మక పదం అంటారు.

ఉదా: నాన్నమ్మ → నాన్న+ అమ్మ
నాన్న → ప్రాథమిక పదం
అమ్మ → ప్రాథమిక పదం.

న్యూట్రాన్ రహిత ఏకైక మూలకం హైడ్రోజన్

ఆధునిక భౌతిక శాస్త్రం

ప్రపంచమంతా పదార్థంతో నిర్మితమైంది. పదార్థ ధర్మం అందులోని కణాలపై ఆధారపడి ఉంటుంది. కణాలు, పదార్థ ధర్మం గురించి వివరించడానికి ఈ ఆధునిక భౌతికశాస్త్రం దోహదపడుతుంది.

19వ శతాబ్దంలో 'మాక్స్‌ప్లాంక్' అనే భౌతిక శాస్త్రవేత్త 'క్వాంటం సిద్ధాంతం' ప్రతిపాదించారు. ఈ సిద్ధాంతం భౌతికశాస్త్ర విభాగంలో ఎన్నో అంశాలను వివరించడంతోపాటు నూతన ఆవిష్కరణలకు పునాది వేసింది. ఈ పాఠంపై అనేక పోటీ పరీక్షల్లో వస్తున్న ప్రశ్నలను దృష్టిలో ఉంచుకొని రూపొందించిన కొన్ని ముఖ్యాంశాలు.

- ఆటమ్ అంటే గ్రీకు భాషలో విభజించడానికి వీలులేనిది అర్థం.
- పరమాణువు అత్యంత సూక్ష్మమైన కణం అని డాల్టన్ అనే శాస్త్రవేత్త భావించారు. ఈయన 1808లో పరమాణు సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. డాల్టన్‌ను పరమాణు పితామహుడిగా అభివర్ణిస్తారు.
- పరమాణువును విభజించవచ్చని అభిప్రాయపడి, పరమాణు నమూనాను పుచ్చకాయతో పోల్చినవారు –జేజే థామ్సన్
- పుచ్చకాయలోని నల్లని గింజలు రుణావేశాన్ని కలిగి ఉంటాయి.
- పరమాణువులో ఉండే ప్రాథమిక కణాలు –ప్రోటాన్, ఎలక్ట్రాన్, న్యూట్రాన్
- పరమాణు కేంద్రకంలో ఉండే కణాలు –ప్రోటాన్‌లు, న్యూట్రాన్‌లు
- పరమాణు కేంద్రకంలో లేని కణం – ఎలక్ట్రాన్
- పరమాణు కేంద్రకం ధనావేశాన్ని కలిగి ఉంటుంది.
- ప్రాథమిక కణాల్లో ఆవేశ రహిత కణం – న్యూట్రాన్
- ప్రాథమిక కణాల్లో ద్రవ్యరాశి స్వల్పంగా ఉండే కణం – ఎలక్ట్రాన్
- పరమాణు పరిమాణాన్ని తెలిపేందుకు వాడే ప్రమాణం Å (ఆంగ్‌స్ట్రామ్).
  1Å= 10^{-8} సెం.మీ. లేదా 10^{-10} మీ.
- పరమాణు కేంద్రక వ్యాసార్ధాన్ని తెలిపే ప్రమాణం ఫెర్మి
  ఫెర్మి = 10^{-13}సెం.మీ. లేదా 10^{-15}మీ.

పొడవును కొలవడానికి ఉపయోగించే అతి చిన్న ప్రమాణమే ఫెర్మి. అమెరికాలో 1942, డిసెంబర్‌లో న్యూక్లియర్ రియాక్టర్‌ను తయారుచేసిన ఎన్‌రిక్ ఫెర్మి పేరు మీదనే ఈ ప్రమాణాన్ని తీసుకున్నారు.

- పొడవును కొలవడానికి వాడే అతిపెద్ద ప్రమాణం పార్‌సెక్.
  పార్‌సెక్ = 3.26 కాంతి సంవత్సరం
- పార్‌సెక్‌ను నక్షత్రాల మధ్య దూరం కొలవడానికి ఉపయోగిస్తారు.
- కాంతి శూన్యంలో ఒక సంవత్సర కాలంలో ప్రయాణించిన దూరాన్ని కాంతి సంవత్సరం అంటారు.
- భూమి, నక్షత్రాల మధ్య దూరాన్ని కాంతి సంవత్సరాల్లో కొలుస్తారు.
- కాంతి సంవత్సరం = 9.46×10^{12} కి.మీ.
  = 9.46×10^{15} మీ.
- పరమాణు కేంద్రకానికి ధనావేశం ఉంటుందని రూథర్‌ఫర్డ్ α – కణ పరిక్షేపణ ప్రయోగంతో వివరించారు. ఈయణ్ని పరమాణు కేంద్రక పితామహుడు అని పేర్కొంటారు. పరమాణు నిర్మాణాన్ని గ్రహమండల నమూనాతో వివరించారు.
- పరమాణు కేంద్రకంలో ఉండే కణాల మధ్య బలాలు – కూలుంబ్ బలాలు.
- పరమాణు కేంద్రకానికి, దానిచుట్టూ తిరిగే ఎలక్ట్రాన్‌కు మధ్య పని చేసే బలాలు – స్థిర విద్యుదాకర్షణ బలాలు
- పరమాణు కేంద్రకంలో ఉండే ప్రోటాన్‌ల సంఖ్యను పరమాణు సంఖ్య(z) అంటారు.
- పరమాణు కేంద్రకంలో ఉండే కణాల ద్రవ్యరాశుల మొత్తాన్ని పరమాణు ద్రవ్యరాశి అంటారు.
- కేంద్రకంలోని విడివిడి అనుఘటకాల మొత్తం ద్రవ్యరాశికి, కేంద్రకం మొత్తం ద్రవ్యరాశికి మధ్య ఉండే వ్యత్యాసాన్ని ద్రవ్యరాశి లోపం (Δm) అంటారు.
- ద్రవ్యరాశి లోపం అనేది కేంద్రక స్థిరత్వానికి కొలమానం.
- జర్మనీ దేశానికి చెందిన శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ద్రవ్యరాశి శక్తి తుల్యతా నియమాన్ని ప్రతిపాదించారు.

ఐన్‌స్టీన్ ప్రతిపాదనలు

- ద్రవ్యరాశి– శక్తి తుల్యతా నియమం
  $E = mc^2$
- సాపేక్షతా సిద్ధాంతం
- కాంతి విద్యుత్ ఫలితం. ఈ ఫలితాన్ని నిరూపించినందుకు 1921లో ఐన్‌స్టీన్‌కు నోబెల్ బహుమతి లభించింది.
- ఐన్‌స్టీన్‌ను మిలీనియం శాస్త్రవేత్తగా పిలుస్తారు.

టెట్/డీఎస్సీ- ప్రత్యేకం
ఫిజికల్ సైన్స్

- కేంద్రకంలోని కణాలను బంధించడానికి అవసరమయ్యే శక్తిని బంధన శక్తి అంటారు.
  కేంద్రక బంధన శక్తి (B.E.) =
  ద్రవ్యరాశి లోపం (Δm) × 931.5 mev
- ఒకే పరమాణు సంఖ్య కలిగి విభిన్న ద్రవ్యరాశి సంఖ్యలు, విభిన్న న్యూట్రాన్‌ల సంఖ్యలు ఉండే మూలకపు పరమాణువులను ఐసోటోపులు అంటారు.
- ఐసోటోపులను థామ్సన్, ఆస్టన్ కనుగొన్నారు.
- మానవ శరీరంలోని రక్త సరఫరాలో ఉండే లోపాలు తెలుసుకోవడానికి, హృదయస్పందనను నియంత్రించడానికి వాడే ఐసోటోపు – రేడియో సోడియం
- యంత్ర భాగాల అరుగుదల, మొక్కలు గ్రహించిన నీటిశాతం కనుగొనడానికి, మెదడులో ఏర్పడిన కణతి స్థానం గుర్తించడానికి వాడే ఐసోటోపు – రేడియో పాస్ఫరస్
- కాన్సర్ గడ్డల చికిత్సలో వాడే ఐసోటోపు – రేడియో కోబాల్ట్
  (కోబాల్ట్ ఉపయోగించి చేసే చికిత్సను కోబాల్ట్ థెరపీ అంటారు)
- శిలాజాల వయస్సును కనుగొనడానికి ఉపయోగించే పద్ధతి –కార్బన్ డేటింగ్
  (కార్బన్ డేటింగ్‌ను లిబ్బి అనే శాస్త్రవేత్త వివరించారు.)
- భూమి, శిలల వయస్సును అంచనా వేయడానికి, ఉపయోగించే ఐసోటోపు – యురేనియం డేటింగ్
- ఖనిజ లవణాలను కనుగొనడానికి ఉపయోగించే ఐసోటోపు –రేడియో సల్ఫర్
- రేడియో ఐసోటోపుల ఉత్పత్తిలో ప్రపంచంలో ప్రథమ స్థానంలో ఉన్న దేశం –భారత్
- ఒకే ద్రవ్యరాశి సంఖ్య కలిగి ఉండి, విభిన్న పరమాణు సంఖ్యలు, విభిన్న న్యూట్రాన్ సంఖ్యలు ఉండే మూలక కేంద్రాన్ని ఐసోబార్ అంటారు.
- ఒకే న్యూట్రాన్ సంఖ్య కలిగి, విభిన్న ద్రవ్యరాశి సంఖ్యలు, విభిన్న పరమాణు సంఖ్యలు ఉండే మూలక కేంద్రాన్ని ఐసోటోన్‌లు అంటారు.
- ఒకే పరమాణు సంఖ్య, ఒకే ద్రవ్యరాశి సంఖ్య, ఒకే న్యూట్రాన్ సంఖ్య కలిగి, విభిన్న రేడియోధార్మికతలు, విభిన్న భౌతిక ధర్మాలు ఉండే మూలక కేంద్రాన్ని ఐసోమర్ అంటారు.
- రేడియోధార్మికతను 1896లో ఫ్రెంచి భౌతిక శాస్త్రవేత్త ఎ.హెచ్. బెక్వరల్ వివరించారు.
- రేడియోధార్మికత కేంద్రక జలాల స్వభావంపై ఆధారపడి ఉంటుంది.
- ప్రకృతిలోని ప్రాథమిక బలాల్లో అత్యంత బలమైంది – బలమైన కేంద్రక బలం.
- ప్రకృతిలో అత్యంత బలహీనమైన బలం – గురుత్వాకర్షణ బలం.
- కేంద్రకంలోని బలాలను కూలుంబ్ వర్గీకరించారు.
- ఆవేశానికి ప్రమాణం –కూలుంబ్
- పరమాణు సంఖ్య అధికంగా ఉన్నా, స్థిరత్వ ధర్మాన్ని ప్రదర్శించే మూలకం –సీసం.
  (సీసం లాటిన్ పేరు ప్లంబం. కాబట్టి దీన్ని pb తో సూచిస్తారు)
- ప్రొటీయం, డ్యుటీరియం, ట్రిటియంలను ఏర్పరిచే మూలకం –హైడ్రోజన్
- హైడ్రోజన్‌ను హెన్రీ కావెండిష్ కనుగొన్నారు. ఇది అత్యంత తేలికైన మూలకం.
- న్యూట్రాన్ రహిత ఏకైక మూలకం – హైడ్రోజన్
- అయోడిన్ లోపం వల్ల కలిగే వ్యాధి – గాయిటర్
- పరమాణు సంఖ్య 83 కంటే ఎక్కువగా ఉండే మూలక కేంద్రకాలు అస్థిరత్వం వల్ల వికిరణాలను ఉద్గారం చేస్తూ స్వచ్ఛంద, విఘటనం చెందే దృగ్విషయాన్ని సహజ రేడియోధార్మికత అంటారు.
- సహజ రేడియోధార్మికతను ఎ.హెచ్. బెక్వరల్ వివరించారు.
- యురేనియం నుంచి విడుదలైన వికిరణాలను బెక్వరల్ కిరణాలు పిలుస్తారు.
- DAE అంటే..
  Department of Atomic Energy
- BRIT అంటే..
  Board of Radiation and Isotope Technology

ఎలక్ట్రాన్

- పరమాణువులోని మూల కణాల్లో మొదట కనుగొన్న కణం – ఎలక్ట్రాన్
- దీనిని 1897లో కనుగొన్నారు.
- ఎలక్ట్రాన్‌ను జె.జె.థామ్సన్ ప్రయోగపూర్వకంగా కనుగొన్నాడు.
- రుణావేశ కణానికి జి.జె. స్టోనీ ఎలక్ట్రాన్ అని పేరు పెట్టాడు.
- ఎలక్ట్రాన్ ద్రవ్యరాశి, ప్రోటాన్ ద్రవ్యరాశిలో 1837వ వంతు ఉంటుంది.
- ఎలక్ట్రాన్ ఆవేశం, ద్రవ్యరాశుల మధ్య నిష్పత్తిని ఎలక్ట్రాన్ విశిష్టావేశం అంటారు.
- ఎలక్ట్రాన్ విశిష్టావేశం (e/m) (సెం.మీ)
  విలువ: 1.759×10^{11} col / kg
- ఈ విలువను జేజే థామ్సన్ కనుగొన్నాడు.

న్యూట్రాన్

- న్యూట్రాన్‌ను 1932లో జేమ్స్ ఛాడ్విక్ కనుగొన్నాడు.
- న్యూట్రాన్‌కు కేంద్రకం బయట జీవితకాలం.. 13 నిమిషాలు.
- న్యూట్రాన్ ద్రవ్యరాశి విలువ ప్రోటాన్ మూలకణ ద్రవ్యరాశికి దాదాపుగా సమానంగా ఉంటుంది.
- కేంద్రక విచ్ఛిత్తి ప్రక్రియలో ఉపయోగపడే మూలకణం న్యూట్రాన్.

ప్రోటాన్

- ప్రోటాన్‌ను మొదట గోల్డ్ స్టెయిన్ గుర్తించాడు.
- 1920లో రూథర్‌ఫర్డ్ ప్రోటాన్‌ను ప్రయోగపూర్వకంగా కనుగొన్నాడు.
- ప్రోటాన్ ద్రవ్యరాశి: 1.0073 a.m.u.
- ప్రోటాన్ ఆవేశం $+1.602\times10^{-19}$ col
- పరమాణు కేంద్రకం ఆవేశానికి కారణమైన మూలకం ప్రోటాన్.

గతంలో అడిగిన ప్రశ్నలు

1. పరమాణువులోని న్యూక్లియర్ వ్యాసం?
   ఎ) 10^{-10} సెం.మీ.
   బి) 10^{-13} సెం.మీ.
   సి) 10^{10} సెం.మీ.
   డి) 10^{13} సెం.మీ.
2. ప్రోటాన్‌ను మొదట గుర్తించిన శాస్త్రవేత్త?
   ఎ) ఛాడ్విక్ బి) స్మిత్
   సి) థామ్సన్ డి) గోల్డ్ స్టెయిన్
3. ఎలక్ట్రాన్‌ను కనుగొన్న శాస్త్రవేత్త?
   ఎ) డా. ఎవంజిలానా విల్లెగాస్
   బి) పి.ఎస్. రామ్మనిన్
   సి) రూథర్‌ఫర్డ్
   డి) ఎవరూ కాదు
4. రేడియోధార్మికత కింది వాటిలో దేనికి సంబంధించింది?
   ఎ) అమెచ్యూర్ రేడియో
   బి) రేడియో ఖగోళం
   సి) మూలక కేంద్రం డి) పైవన్నీ
5. రేడియోధార్మికత లేని మూలకం?
   ఎ) హీలియం బి) రేడియం
   సి) థోరియం డి) యురేనియం
6. సాపేక్షతా సిద్ధాంతం కనుగొన్నవారు?
   ఎ) మార్కొని బి) ఐన్‌స్టీన్
   సి) జి.జె.స్టోనీ డి) బెర్లిన్

సమాధానాలు

1) బి; 2) డి; 3) డి; 4) సి; 5) ఎ; 6) బి.

విద్య, ఉద్యోగ సమాచారం

ఎన్ఎల్‌సీ ఇండియా లిమిటెడ్‌లో 575 అప్రెంటిస్‌లు

నైవేలి లిగ్నైట్ కార్పొరేషన్ (ఎన్ఎల్‌సీ) ఇండియా లిమిటెడ్.. గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అప్రెంటిస్ ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 575.
» **శిక్షణా వ్యవధి:** ఏడాది.
» **ఖాళీల వివరాలు:** గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌లు– 357, టెక్నీషియన్ (డిప్లొమా)అప్రెంటిస్‌లు–218.
» **విభాగాలు:** మెకానికల్/ఎలక్ట్రికల్/ సివిల్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/కెమికల్/మైనింగ్/కంప్యూటర్ సైన్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, మెడికల్ ల్యాబ్ టెక్నాలజీ/ మెడికల్ ల్యాబొరేటరీ టెక్నాలజీ, క్యాటరింగ్ టెక్నాలజీ అండ్ హోటల్ మేనేజ్‌మెంట్, ఫార్మసిస్ట్.
» **అర్హత:** 2021 నుంచి 2025 మధ్యలో సంబంధిత విభాగంలో డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.
» **స్టైపెండ్:** నెలకు గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌కు రూ.15,028, టెక్నీషియన్ అప్రెంటిస్‌కు రూ.12,524.
» **ఎంపిక విధానం:** డిప్లొమా, డిగ్రీలో సాధించిన మార్కుల ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
» **ఆన్‌లైన్ దరఖాస్తు ప్రారంభతేది:** 19.12.2025.
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 02.01.2025.
» **వెబ్‌సైట్:** https://www.nlcindia.in/

జీఆర్ఎస్ఈ, కోల్‌కతాలో 220 అప్రెంటిస్‌లు

కోల్‌కతాలోని గార్డెన్ రీచ్ షిప్‌బిల్డర్స్ అండ్ ఇంజనీర్స్ లిమిటెడ్(జీఆర్ఎస్ఈ) ట్రేడ్, టెక్నీషియన్, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌ల ఖాళీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

» **మొత్తం ఖాళీల సంఖ్య:** 220.
» **ఖాళీల వివరాలు:** ట్రేడ్ అప్రెంటిస్‌లు–120, గ్రాడ్యుయేట్ అప్రెంటిస్‌లు–40, టెక్నీషియన్ అప్రెంటిస్‌లు–60.
» **ట్రేడులు:** ఫిట్టర్, వెల్డర్, ఎలక్ట్రీషియన్, పైప్ ఫిట్టర్, కార్పెంటర్, డ్రాఫ్ట్స్‌మన్, పెయింటర్, మెకానిక్ రిఫ్రిజిరేషన్ అండ్ ఎయిర్ కండిషనింగ్, మెకానికల్, ఎలక్ట్రికల్, సివిల్, ఎలక్ట్రానిక్స్ అండ్ టెలికమ్యూనికేషన్ తదితరాలు.
» **అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత ట్రేడుల్లో ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ ఉత్తీర్ణులవ్వాలి.
» **స్టైపెండ్:** ట్రేడ్ అప్రెంటిస్ ఫ్రెషర్స్‌కు మొదటి ఏడాది రూ.8,200, రెండో ఏడాది రూ.9,020, ట్రేడ్ అప్రెంటిస్ ఎక్స్–ఐటీఐకు రూ.9,600 లేదా రూ.10,560, గ్రాడ్యుయేట్స్‌కు రూ.12,500 నుంచి రూ.15,000, టెక్నీషియన్‌లకు రూ.10,900.
» **వయసు:** నెలకు 01.12.2025 నాటికి ట్రేడ్ అప్రెంటిస్‌కు ఎక్స్–ఐటీఐ అభ్యర్థులకు 14 నుంచి 25 ఏళ్లు, ఐటీఐ ఫ్రెషర్స్‌కు 14 నుంచి 20 ఏళ్ల మధ్య ఉండాలి. గ్రాడ్యుయేట్, టెక్నీషియన్ అభ్యర్థులకు 14 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి.
» **ఎంపిక విధానం:** విద్యార్హతల మెరిట్ ఆధారంగా ఎంపికచేస్తారు.
» **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
» **ఆన్‌లైన్ దరఖాస్తులకు చివరితేది:** 10.01.2026.
» **వెబ్‌సైట్:** https://www.grse.in/

సరైన ప్రణాళికలే సమస్యకు పరిష్కారం!

భారతదేశంలో ఉపాధి స్థితిగతులు

అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అయిన భారతదేశంలో నిరుద్యోగ స్వభావం అభివృద్ధి చెందిన దేశాలకు భిన్నంగా ఉంటుంది. సార్థక డిమాండ్ లోపించడం వల్ల అభివృద్ధి చెందిన దేశాల్లో నిరుద్యోగం ఏర్పడుతుందని ఆర్థికశాస్త్ర నిపుణులు కీన్స్ అభిప్రాయపడ్డారు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో ప్రచ్ఛన్న నిరుద్యోగిత, వ్యవస్థాపరమైన నిరుద్యోగిత, అల్ప ఉద్యోగిత, రుతు సంబంధ నిరుద్యోగిత, విద్యావంతుల్లో నిరుద్యోగిత అనే వివిధ రకాలైన నిరుద్యోగం ఏర్పడుతుంది. స్వాతంత్ర్యానంతరం భారతదేశంలో నిరుద్యోగ సమస్య నివారణకు అనేక స్వయం ఉపాధి, వేతన ఉపాధి పథకాలను అమలు పరిచారు. అయినప్పటికీ పథకాల అమల్లో లోపాల కారణంగా ఇప్పటికీ నిరుద్యోగ సమస్య పరిష్కారం కాలేదు.

15 నుంచి 60 ఏళ్ల మధ్య వయసు కలిగి, పనిచేసే సామర్థ్యం, పని చేయాలనే కోరిక ఉన్న వ్యక్తులకు మార్కెట్‌లో నెలకొన్న వేతన రేట్ల వద్ద పని లభించని పరిస్థితిని 'నిరుద్యోగ స్థితి'గా పేర్కొనవచ్చు. నిరుద్యోగ సమస్యపై పరిశీలన కోసం బి. భగవతి నేతృత్వంలో ఒక కమిటీని నియమించారు. ఇది 1973 మేలో ప్రభుత్వానికి నివేదిక సమర్పించింది. దీని ప్రకారం.. 1971లో దేశంలో మొత్తం శ్రామిక శక్తి 180.4 మిలియన్లు కాగా, వీరిలో 148.4 మిలియన్ల మంది గ్రామీణ ప్రాంతాల్లో, 32 మిలియన్ల మంది పట్టణ ప్రాంతాల్లో ఉన్నారు. దేశంలో మొత్తం నిరుద్యోగితను 18.7 మిలియన్లుగా కమిటీ అంచనా వేసింది. వీరిలో 9 మిలియన్ల మందికి ఏవిధమైన ఉపాధి లేదు. మిగిలిన 9.7 మిలియన్ల మంది వారంలో 14 గంటల కంటే తక్కువ ఉపాధి పొందుతున్న వారున్నారు. మొత్తం 18.7 మిలియన్ల నిరుద్యోగుల్లో 16.1 మిలియన్ల మంది గ్రామీణ ప్రాంతాల్లో, 2.6 మిలియన్ల మంది పట్టణ ప్రాంతాల్లో ఉన్నారు. దేశంలో మొత్తం శ్రామిక శక్తిలో నిరుద్యోగిత వాటా 10.4 శాతం. గ్రామీణ ప్రాంతాల్లో ఇది 10.9 శాతంగా, పట్టణ ప్రాంతాల్లో 8.1 శాతంగా నమోదైంది.

నేషనల్ శాంపిల్ సర్వే అంచనాలు

దేశంలో పంచవర్ష ప్రణాళికల అమలు ప్రారంభమైన తర్వాత వివిధ సంస్థలు, వ్యక్తులు విభిన్న పద్ధతుల్లో నిరుద్యోగితను అంచనా వేశారు. వీటిలో ముఖ్యమైంది 'జాతీయ నమూనా సర్వే వ్యవస్థ'. నిరుద్యోగిత అంచనాల కోసం ప్రణాళికా సంఘం 1969లో దంత్‌వాలా అధ్యక్షతన ఒక కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ సిఫార్సుల మేరకు జాతీయ నమూనా సర్వే వ్యవస్థ తన 27వ రౌండు

నుంచి (1972–73) దేశ పరిస్థితులకు అనుగుణంగా నిరుద్యోగితను మూడు విధాలుగా విభజించి అంచనా వేస్తోంది. అవి:

1. సాధారణ స్థితి నిరుద్యోగిత
2. వారంవారీ స్థితి నిరుద్యోగిత
3. రోజూవారీ స్థితి నిరుద్యోగిత

సాధారణ స్థితి నిరుద్యోగిత: సర్వే చేసే తేదీకి ముందు ఒక సంవత్సర కాలానికి సంబంధించి మొత్తం కాలంలో నిరుద్యోగులుగా ఉన్న వారిని సాధారణ స్థితి నిరుద్యోగులుగా పరిగణిస్తారు. సంవత్సరంలో ఏ కొద్ది రోజులు పనిలో ఉన్నా, వారిని ఈ రకమైన నిరుద్యోగులుగా పరిగణించరు. 1977–78లో ఈ రకమైన నిరుద్యోగిత దేశంలో 4.23 శాతం కాగా, 1980లో ఇది 4.4 శాతానికి పెరిగింది. 2011–12లో ఈ రకమైన నిరుద్యోగం 2.2 శాతంగా నమోదైంది.

వారంవారీ స్థితి నిరుద్యోగిత: నిరుద్యోగితకు సంబంధించిన సర్వే జరిపే రోజుకు ముందు వారంలో ఏ ఒక్క గంట కూడా పని లభించని స్థితిని 'వారంవారీ స్థితి నిరుద్యోగిత' అంటారు. ఈ వారం రోజుల్లో ఏ ఒక్క రోజైనా ఒక్క గంట పని దొరికినా వారిని ఉపాధి పొందిన వారుగానే భావిస్తారు. 1977–78లో ఈ రకమైన నిరుద్యోగిత 4.48 శాతం నుంచి 4.54 శాతానికి పెరిగింది. 2009–10లో ఈ విధమైన నిరుద్యోగిత గ్రామీణ ప్రాంతాల్లో 3.3 శాతంగా, పట్టణ ప్రాంతాల్లో 4.2 శాతంగా, దేశంలో 3.6 శాతంగా నమోదైంది.

రోజూవారీ స్థితి నిరుద్యోగిత: నిరుద్యోగులకు సంబంధించి ఏడు రోజుల శ్రమ దినాల్లో నిరుద్యోగిగా ఉన్న శ్రమ దినాలు ఎన్ని ఉన్నాయో లెక్కించి, మొత్తం శ్రమ దినాల్లో నిరుద్యోగిత ఉన్న శ్రమదినాల నిష్పత్తిని 'రోజూవారీ స్థితి నిరుద్యోగిత' తెలియజేస్తుంది. 1977–78లో ఈ రకమైన నిరుద్యోగిత 8.18 శాతం కాగా, 1980లో 7.84 శాతానికి తగ్గింది. 2011–12లో ఈ రకమైన

గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

ఇండియన్ ఎకానమీ

నిరుద్యోగం 5.6 శాతంగా నమోదైంది.

ఉపాధి నాణ్యత సూచీలు

1. శ్రామికులు పొందిన వేతనాలు.
2. సంవత్సర కాలంలో క్యాజువల్ శ్రామికులు ఉపాధి పొందిన పని దినాలు.
3. సంఘటిత, అసంఘటిత రంగాల్లో ఉపాధి పొందిన శ్రామికుల వాటా.
4. మొత్తం ఉపాధిలో స్వయం ఉపాధి, శాశ్వతంగా వేతనాలు పొందిన ఉద్యోగస్థులు, క్యాజువల్ శ్రామికుల నిష్పత్తి.
5. ప్రాథమిక, ద్వితీయ, తృతీయ కార్యకలాపాల్లో ఉపాధి పంపిణీ.
6. విద్యా స్థాయి, నేర్పరితనానికి అనుగుణంగా శ్రామిక ఉత్పాదకత.

సంస్కరణల అనంతర కాలంలో ఉపాధి విధానాలు

ఎనిమిదో ప్రణాళిక (1992–97): 1990 ప్రారంభంలో అప్పటికే ఉన్న నిరుద్యోగిత (Backlog of unemployed) 28 మిలియన్లు కాగా, 1990–95 మధ్యకాలంలో శ్రామిక శక్తికి అదనంగా 37 మిలియన్ల మంది తోడవుతారని అంచనా వేశారు. ఎనిమిదో పంచవర్ష ప్రణాళికలో మొత్తం 65 మిలియన్ల మందిని నిరుద్యోగులుగా అంచనా వేశారు. 1995–2000 మధ్యకాలంలో శ్రామికశక్తికి అదనంగా 41 మిలియన్ల మంది తోడవుతారని, 2000 సంవత్సరం నాటికి ఉపాధి కోరుకునే వారి సంఖ్య 106 మిలియన్లకు చేరుకుంటుందని అంచనా వేశారు.

తొమ్మిదో ప్రణాళిక (1997–2002): ఈ ప్రణాళికలో 53 మిలియన్ల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉంటుందని భావించారు. 2002–07 మధ్యకాలంలో శ్రామిక శక్తికి అదనంగా 58 మిలియన్లు, 2007–12 మధ్యకాలంలో 55 మిలియన్ల మంది తోడవుతారని అంచనా వేశారు. ఉపాధి నాణ్యత తక్కువగా ఉండటంతో పాటు ఆదాయ స్థాయి తక్కువైనందువల్ల పేదరిక స్థాయి పెరుగుతుందని భావించారు. మొత్తం శ్రామికుల్లో 70 శాతం మంది నిరక్షరాస్యులుగా లేదా ప్రాథమిక స్థాయికంటే తక్కువ విద్యను అభ్యసించిన వారుగా ఉన్నట్లు ప్రణాళిక డాక్యుమెంట్‌లో పేర్కొన్నారు. అధిక ఉపాధి కల్పించే సామర్థ్యం ఉన్న రంగాలపై దృష్టి సారించడం ద్వారా ఉపాధి పెంపొందించాలనే వ్యూహాన్ని రూపొందించారు. ఈ వ్యూహంలో భాగంగా విధాన నిర్ణేతలు వ్యవసాయం, వాణిజ్యం, రవాణా, నిర్మాణ రంగాలపై దృష్టి సారించారు.

పదో ప్రణాళిక (2002–2007): పదో ప్రణాళికలో 50 మిలియన్ల మందికి ఉపాధి అవకాశాలు కల్పించాలని నిర్ణయించారు. ఈ మొత్తంలో స్వయం ఉపాధి పథకాల ద్వారా 20 మిలియన్లు, ఆర్థిక వృద్ధి రేటు పెంపు ద్వారా వివిధ రంగాల నుంచి 30 మిలియన్ల మందికి ఉపాధి అవకాశాలు లభ్యమవుతాయని అంచనా వేశారు. ఎంపిక చేసిన ప్రత్యేక కార్యక్రమాలు ఒకేసారి కాకుండా క్రమంగా ఉపాధి కల్పించగలవని ప్రణాళిక రచయితలు భావించారు. నూతన ఉపాధి అవకాశాల్లో 90 శాతం వరకు చిన్న, మధ్య తరహా సంస్థలకు, స్వయం ఉపాధికి వాటా ఉండగలదని విధాన నిర్ణేతలు భావించారు.

పదకొండో ప్రణాళిక (2007–2012): పదకొండో ప్రణాళిక ప్రారంభం నాటికి ఉపాధి కోసం వేచి ఉన్నవారి సంఖ్య 35 మిలియన్లు కాగా, పదకొండో ప్రణాళికా కాలంలో శ్రామిక శక్తికి అదనంగా 65 మిలియన్ల మంది తోడవుతారని అంచనా వేశారు. పదకొండో ప్రణాళికలో మొత్తం నిరుద్యోగుల సంఖ్యను 100 మిలియన్లుగా అంచనా వేశారు. ఈ ప్రణాళికలో 58 మిలియన్ల అదనపు ఉపాధి అవకాశాలను సృష్టించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. దీంతోపాటు విద్యావంతుల్లో నిరుద్యోగిత రేటును 5 శాతానికి తగ్గించడం, నైపుణ్యం కొరవడిన శ్రామికుల్లో వాస్తవిక వేతనాలను 20 శాతం పెంచడం లక్ష్యాలుగా తీసుకున్నారు.

ఆర్థిక సంస్కరణల కాలంలో ఉపాధి వృద్ధికి సంబంధించిన బలహీనతల గురించి పదకొండో పంచవర్ష ప్రణాళికలో కింది అంశాలను పేర్కొన్నారు.

1. 1993–94లో నిరుద్యోగిత రేటు 6.1 శాతం నుంచి 1999–2000లో 7.3 శాతానికి, 2004–05లో 8.3 శాతానికి పెరిగింది.
2. వ్యవసాయ శ్రామిక కుటుంబాల్లో నిరుద్యోగం 1993–94లో 9.5 శాతం కాగా, 2004–05లో 15.3 శాతానికి పెరిగింది.
3. 2004–05లో సాధారణ స్థితి నిరుద్యోగం 2.60 శాతానికి, రోజూవారీ స్థితి నిరుద్యోగం 8.54 శాతానికి పెరిగింది.
4. 1999–2000 నుంచి 2004–05 మధ్యకాలంలో వ్యవసాయేతర ఉపాధి వృద్ధిరేటు 4.7 శాతంగా నమోదైంది. ఈ వృద్ధి అధిక భాగం అసంఘటిత రంగంలో చోటు చేసుకుంది.
5. జి.డి.పి. వృద్ధి రేటులో పెరుగుదల ఏర్పడినప్పటికీ సంఘటిత రంగంలో ఉపాధి క్షీణించింది. తద్వారా చదువుకున్న యువతలో నిరాశ, నిస్పృహ పెరిగింది.

నిరుద్యోగం, అల్ప ఉద్యోగిత తగ్గింపునకు పథకాలు

భగవతి కమిటీ 1973లో ప్రభుత్వానికి నివేదిక సమర్పించిన తర్వాత ఉపాధి పెంపొందించడం ద్వారా అల్ప ఉద్యోగిత నిర్మూలించడానికి ప్రభుత్వం కింద పేర్కొన్న పథకాలను ప్రవేశపెట్టింది.

1. రూరల్ వర్క్స్ ప్రోగ్రామ్.
2. ఉపాంత రైతులు, వ్యవసాయ కార్మికుల అభివృద్ధి పథకంలో భాగంగా వ్యవసాయం, దాని అనుబంధ రంగాలకు సంబంధించి ఆయా కుటుంబాలకు సబ్సిడీతో కూడిన పరపతిని అందించారు. వ్యవసాయ అనుబంధాలకు సంబంధించి డెయిరీ, పౌల్ట్రీ, ఫిషరీ, హార్టికల్చర్ ఆపరేషన్స్‌ను ప్రోత్సహించడానికి తగిన చర్యలు చేపట్టారు.
3. చిన్న రైతుల అభివృద్ధి ఏజెన్సీలో భాగంగా సాంద్ర వ్యవసాయ పద్ధతులు అవలంబించడానికి, చిన్న రైతులు తమ కార్యకలాపాలను విస్తరించుకోవడానికి తగిన పరపతి కల్పించారు.
4. **ఆగ్రో–సర్వీసు కేంద్రాల ఏర్పాటు:** నిరుద్యోగ గ్రాడ్యుయేట్లు; మెకానికల్, అగ్రికల్చర్, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్, సంబంధిత రంగాల డిప్లొమా హోల్డర్లకు స్వయం ఉపాధి కల్పించడానికి ఈ పథకం తగిన చేయూతనిస్తుంది.
5. **సమీకృత మెట్ట వ్యవసాయ భూముల అభివృద్ధి:** ఈ పథకంలో భాగంగా భూసార పరిరక్షణ, భూమి అభివృద్ధి, నీటి వినియోగం తదితర పనులు చేపడతారు. ఈ పథకం కింద చేపట్టిన పనులు శ్రమ–సాంద్రతతో కూడినవై తగిన ఉపాధి అవకాశాలను సృష్టిస్తాయి.
6. **క్రాష్ స్కీం ఫర్ రూరల్ ఎంప్లాయ్‌మెంట్:** శ్రమ సాంద్రత, అధిక ఉత్పాదకతతో కూడిన అనేక గ్రామీణ ప్రాజెక్టులను చేపట్టడం ద్వారా అదనపు ఉపాధి కల్పన ఈ పథకం ముఖ్య ఉద్దేశం.

భారతదేశంలో నిరుద్యోగ సమస్యకు కారణాలు

- మానవ వనరుల ప్రణాళికలు సక్రమంగా రూపొందించకపోవడం.
- పారిశ్రామిక రంగంలో అభివృద్ధి వేగవంతం కాకపోవడం.
- పెరుగుతున్న జనాభాతోపాటు శ్రామికశక్తికి అదనంగా తోడవుతున్న జనాభాలో పెరుగుదల.
- ఉపాధి రహిత వృద్ధి.
- చిన్న తరహా, కుటీర పరిశ్రమల్లో రుగ్మత పెరగడం.
- మూలధన కల్పన రేటు తక్కువగా ఉండటం.
- లోపభూయిష్ట విద్యావిధానం.
- శ్రామికుల గమనశీలత తక్కువగా ఉండటం.
- మారుతున్న సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా శ్రామికులకు తగిన శిక్షణ అందించకపోవడం.
- వ్యవసాయ రంగ వృద్ధి రేటు తక్కువగా ఉండటం.

Spiral Model was developed by?

BANK EXAMS

COMPUTER AWARENESS

SDLC (Software Development Life Cycle)

SDLC, Software Development Life Cycle is a process used by software industry to design, develop and test high quality softwares. It is also called as Software development process.

» ISO/IEC 12207 is an international standard for software life-cycle processes. It aims to be the standard that defines all the tasks required for developing and maintaining software.

A typical Software Development life cycle consists of the following stages:

Stage1: Planning and Requirement Analysis
Stage 2: Defining Requirements
Stage 3: Designing the product architecture
Stage 4: Building or Developing the Product
Stage 5: Testing the Product
Stage 6: Deployment in the Market and Maintenance

SDLC Models

» Waterfall Model
» Iterative Model
» Spiral Model
» V-Model
» Big Bang Model

The other related methodologies are Agile Model, RAD Model, Rapid Application Development and Prototyping Models.

SDLC Waterfall Model



The sequential phases in Waterfall model are:

» **Requirement Gathering and analysis:** All possible requirements of the system to be developed are captured in this phase and documented in a requirement specification doc.

» **System Design:** The requirement specifications from first phase are studied in this phase and system design is prepared. System Design helps in specifying hardware and system requirements and also helps in defining overall system architecture.

» **Implementation:** With inputs from system design, the system is first developed in small programs called units, which are integrated in the next phase. Each unit is developed and tested for its functionality which is referred to as Unit Testing.

» **Integration and Testing:** All the units developed in the implementation phase are integrated into a system after testing of each unit. Post integration the entire system is tested for any faults and failures.

» **Deployment of system:** Once the functional and non functional testing is done, the product is deployed in the customer environment or released into the market.

» **Maintenance:** There are some issues which come up in the client environment. To fix those issues patches are released. Also to enhance the product some better versions are released. Maintenance is done to deliver these changes in the customer environment.

All these phases are cascaded to each other in which progress is seen as flowing steadily downwards (like a waterfall) through the phases. The next phase is started only after the defined set of goals are achieved for previous phase and it is signed off, so the name "Waterfall Model". In this model phases do not overlap.

SDLC Iterative Model



This model is most often used in the following scenarios:

v Requirements of the complete system are clearly defined and understood.

» Major requirements must be defined; however, some functionalities or requested enhancements may evolve with time.

» A new technology is being used and is being learnt by the development team while working on the project.

» Resources with needed skill set are not available and are planned to be used on contract basis for specific iterations.

» There are some high risk features and goals which may change in the future.

SDLC Spiral Model



» **Identification:** This phase starts with gathering the business requirements in the baseline spiral. In the subsequent spirals as the product matures, identification of system requirements, subsystem requirements and unit requirements are all done in this phase.

At the end of the spiral the product is deployed in the identified market.

» **Design:** Design phase starts with the conceptual design in the baseline spiral and involves architectural design, logical design of modules, physical product design and final design in the subsequent spirals.

» **Construct or Build:** Construct phase refers to production of the actual software product at every spiral. In the baseline spiral when the product is just thought of and the design is being developed a POC (Proof of Concept) is developed in this phase to get customer feedback.

» **Evaluation and Risk Analysis:** Risk Analysis includes identifying, estimating, and monitoring technical feasibility and management risks, such as schedule slippage and cost overrun.

Summary

» Waterfall and V model are traditional SDLC models and are of sequential type. Sequential means that the next phase can start only after the completion of first phase. Such models are suitable for projects with very clear product requirements and where the requirements will not change dynamically during the course of project completion.

» Iterative and Spiral models are more accommodative in terms of change and are suitable for projects where the requirements are not so well defined, or the market requirements change quite frequently.

» Big Bang model is a random approach to Software development and is suitable for small or academic projects.

» Agile is the most popular model used in the industry. Agile introduces the concept of fast delivery to customers using prototype approach.

MODEL QUESTIONS

1. Spiral Model was developed by?
   1) Bev Littlewood 2) Berry Bohem
   3) Roger Pressman 4) Victor Bisili
   5) None of Above
2. Which model is popular for students small projects ?
   1) Waterfall Model
   2) Spiral Model
   3) Quick and Fix model
   4) Prototyping Model
   5) None of Above
3. Which is not a software life cycle model?
   1) Spiral Model
   2) Waterfall Model
   3) Iterative Model
   4) Capability maturity Model
   5) V-Shape Model
4. Project risk factor is considered in ?
   1) Spiral Model
   2) Waterfall Model
   3) Prototyping Model
   4) Iterative enhancement Model
   5) None of Above
5. SDLC stands for?
   1) Software design life cycle
   2) Software development life cycle
   3) System design life cycle
   4) System development life cycle
   5) None of Above
6. SPIRAL model has?
   1) 3 Phases 2) 1 Phase
   3) 2 Phases 4) 4 Phases
   5) None of Above
7. SRS stands for?
   1) Software requirement specification
   2) Software requirement solution
   3) System requirement specification
   4) System requirement ossification
   5) None of Above
8. Waterfall model is not suitable for?
   1) Small Projects
   2) Complex Projects
   3) Accommodating change
   4) Diminutive Projects
   5) None of Above
9. RAD stands for?
   1) Rapid Application Development
   2) Relative Application Development
   3) Ready Application Development
   4) Repeated Application Development
   5) None of Above
10. RAD Model was purposed by?
    1) IBM 2) Motorola
    3) Microsoft
    4) Lucent Technologies
    5) None of Above
11. Software engineering aims at developing?
    1) Reliable Software
    2) Cost Effective Software
    3) Reliable and cost effective Software 4) All of above
    5) None of Above
12. A good specification should be?
    1) Unambiguous
    2) Distinctly Specific
    3) Functional 4) All of Above
    5) None of Above
13. Which of the following is a tool in design phase?
    1) Abstraction
    2) Refinement
    3) Information Hiding
    4) All of Above 5) None of Above
14. Information hiding is to hide from user, details ?
    1) That are relevant to him
    2) That are not relevant to him
    3) That may be maliciously handled by him
    4) That are confidential
    5) None of Above
15. Which of the following is required to communicate between two computers?
    1) Communications software
    2) Protocol
    3) Communications hardware
    4) Access to transmission medium
    5) All of the above
16. Devices is used to connect two similar LAN with same protocols
    1) Bridges 2) Router
    3) Gateway 4) Switch
    5) None of these
17. DSL is an example of a (n) _____ connection.
    1) Network 2) Wireless
    3) Slow 4) Broadband
    5) None of these

KEY

1) 2 2) 1 3) 4 4) 1 5) 2
6) 4 7) 1 8) 3 9) 1 10) 1
11) 3 12) 4 13) 4 14) 3 15) 5
16) 1 17) 4